

RNI NO. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY
నిజం మా విజన్

తెలుగు దినపత్రిక

17 వ వసంతంలోకి దిగ్విజయంగా..



**అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను...**

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణ పత్రిక"కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు :8341110143 - 8919586239



కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 211 | ఎడిటర్ : బి. వెంకటేశం | బుధవారం, నవంబర్, 6, 2024 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-


రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను అమలు చేయడమే..

## మా కర్తవ్యం

కులగణన సర్వేను తమ ప్రభుత్వం బాధ్యతగా భావించిందన్న సీఎం

కులగణనను మాటల్లో కాకుండా చేతల్లో చూపించాలనేది రాహుల్ ఆలోచన..



హైదరాబాద్,నవంబర్,5,తెలంగాణ పత్రిక : మనది రైజింగ్ తెలంగాణ... కాబట్టి దేశానికి రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను అమలు చేయడం మన కర్తవ్యమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని బోయిన పల్లి గాంధీ తత్వ చింతన కేంద్రంలో కులగణనపై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కులగణన సర్వేను ప్రభుత్వం బాధ్యతగా భావించిందన్నారు. కులగణనపై తమ పార్టీ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను నెరవేర్చడమే ప్రథమ కర్తవ్యమన్నారు. కులగణనను మాటల్లో కాకుండా చేతల్లో చూపించాలనేది రాహుల్ గాంధీ ఆలోచన అన్నారు.
కులగణనను త్వరితగతిన పూర్తి చేసి బీసీలకు అందాల్సిన రిజర్వేషన్లను అందిస్తామని స్పష్టం చేశారు. ఈ కులగణనను 2025 జనగణనలో పరిగణలోకి తీసుకోవాలన్నారు.



## దేశం గురించి నేను నిజం చెబితే...

# విభజించినట్లు అవుతుందా..?

- దేశంలో కులవ్యవస్థ, కులవివక్ష ఉందని అంగీకరిద్దాం: రాహుల్ గాంధీ
- కులగణన ద్వారా ఎవరి వద్ద ఎంత ఆస్తులు ఉన్నాయో తెలుతుంది
- తెలంగాణలోని కులగణన దేశానికి ఆదర్శంగా నిలుస్తుంది: రాహుల్ గాంధీ

హైదరాబాద్,నవంబర్,5,తెలంగాణ పత్రిక : దేశం గురించి తాను నిజం చెబితే... దేశాన్ని విభజించడం అవుతుందా? అని లోక్ సభలో ప్రతిపక్ష నేత, ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. తాను దేశాన్ని విభజించే ప్రయత్నం చేస్తున్నానని ఆరోపణలు చేయడం విడ్డూరమన్నారు. కానీ తాను నిజం చెబుతున్నానన్నారు. దేశంలో కులవ్యవస్థ, కులవివక్ష ఉందని ఒప్పుకుందామని వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లోని బోయినపల్లి గాంధీ తత్వ చింతన కేంద్రంలో కులగణనపై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కులగణన ద్వారా దళితులు, ఓబీసీలు, మహిళల సంఖ్యపై స్పష్టత వస్తుందన్నారు. కులగణన ద్వారా ఎవరి వద్ద ఎంత ఆస్తులు ఉన్నాయో తేలిపోతుందని పేర్కొన్నారు. కులగణన చేస్తామని తాను పార్లమెంట్ సాక్షిగా చెప్పానని గుర్తు చేశారు. తెలంగాణలో కులగణన చేపట్టడం అభినందనీయమని రాహుల్ గాంధీ అన్నారు. ఇది దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు.

కులగణన చేసి... జనాభాకు తగినట్లుగా రిజర్వేషన్లను పెంచుతా మని వెల్లడించారు. రిజర్వేషన్ల పరిమితిని తొలగిస్తామన్నారు. కులగణనను వ్యతిరేకించే వారు ప్రజల నుంచి వాస్తవాలను దాచాలని చూస్తున్నారని విమర్శించారు. కులగ ణన సందర్భంగా ఏ ప్రశ్నలు అడగాలనేది సామాన్యులే నిర్ణ యించాలన్నారు.
ఆ ప్రశ్నలను అధికారులు నిర్ణయించకూ డదన్నారు. కుల వివక్ష, కులవ్యవస్థ ఉన్నప్పుడు అసమానత లు కూడా ఎక్కువగానే ఉంటాయన్నారు. దేశం ఆర్థికంగా ఎదగాల ంటే కుల వివక్ష ఉండకూడదన్నారు.



తన నివాసానికి ప్రధాని మోదీ

## రావడంలో తప్పులేదు

ప్రధాని మోదీ తన నివాసానికి రావడంపై మరోసారి స్పందించిన సీజేఐ చంద్రచూడ్

విమర్శలపై మరోసారి వివరణ ఇచ్చిన సీజేఐ డీవీ చంద్రచూడ్

అది బహిరంగ భేటీయే కానీ వ్యక్తిగత సమావేశం కాదని స్పష్టీకరణ

న్యూఢిల్లీ, నవంబర్,5 : సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవైచంద్రచూడ్ నివాసంలో జరిగిన గణేశ్ పూజకు ప్రధాన మ ంత్రి నరేంద్ర మోదీ స్వయంగా హాజరు కావడంపై తీవ్ర రాజకీయ దుమారం రేగిన విషయం విదితమే. సీజేఐ నివాసంలో జరిగిన గణేశ్ పూజకు ప్రధాని మోదీ హాజరుకావడంపై ప్రతిపక్ష పార్టీలు, మేధావులు ఆక్షేపిస్తూ విమర్శలు చేస్తున్నారు. దీంతో వారి మధ్య భేటీ వివాదాస్పదం అయింది. ఈ వివాదంపై మరి కొన్ని రోజుల్లో పదవీ విరమణ అవుతున్న సీజేఐ జస్టిస్ చంద్రచూడ్ మరోసారి స్పందించారు. ఇంతకు ముందు లోక్‌సత్తా వార్షిక ఉపన్యాసంలో ఆయన దానిపై క్లారిటీ ఇచ్చారు.
పలు సందర్భాల్లో ముఖ్యమంత్రు లు, ప్రధాన న్యాయమూర్తులు కలుస్తుంటారని, అలానే ప్రధాన మంత్రులు, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తులు కలుస్తుంటారని, అయితే ఆ భేటీల్లో న్యాయపరమైన విషయాలు ఏవీ చర్చించబోమని వెల్లడించారు. తానుగతంలో అలహాబాద్ హైకోర్టు ప్రధాన న్యాయ మూర్తిగా బాధ్యతలు నిర్వహించిన సమయంలో తాను ముఖ్యమంత్రితో,ముఖ్యమంత్రి తనతో సమావేశం అవ్వడం జరిగిందని చెబుతూ.. రాష్ట్రాల ముఖ్యమం త్రులు, హైకోర్టు న్యాయమూర్తులు క్రమం తప్పకుండా సమావేశాలు కావడం ఒక ఆనవాయితీగా వస్తుందని పేర్కొన్నారు.

# రాహుల్ గాంధీజీ...

## అశోక్ నగర్ వచ్చి చూడండి: హరీశ్ రావు

- యువతను తప్పుదారి పట్టించారని విమర్శ
- విద్యార్థులను మీ ప్రభుత్వం కొట్టిస్తున్న విషయం తెలుసా? అని ప్రశ్న
- అశోక్ నగర్‌ను మీ ప్రభుత్వం 'శోక్' నగర్‌గా మార్చిందని చురక



హైదరాబాద్,నవంబర్,5, తెలంగాణ పత్రిక : ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ హైదరాబాద్‌లోని అశోక్ నగర్‌కు వచ్చి చూడాలని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు సవాల్ చేశారు. రాహుల్ గాంధీతో పాటు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో తెలంగాణ యువతను తప్పుదారి పట్టించిందని మండిపడ్డారు. అశోక్ నగర్‌లో విద్యార్థులపై పోలీసులు లాఠీఛార్జ్ చేస్తున్న వీడియోను హరీశ్ రావు ఎక్స్ వేదికగా పోస్ట్ చేసి... కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. మీరు (రాహుల్ గాంధీ) ఎన్నికలకు ముందు ఏ ప్రాంతంలో అయితే నిరుద్యోగ యువతను కలిసి మాట్లాడారో... అదే ప్రదేశంలో ఈ ప్రజాప్రభుత్వం వారిని పోలీసులతో కొట్టించిందని మీకు తెలుసా? అని రాహుల్ గాంధీని ఉద్దేశించి ట్వీట్‌లో పేర్కొన్నారు. హైదరాబాద్‌కు వస్తున్న మీరు ఒకసారి అశోక్ నగర్‌ను సందర్శించి అక్కడి విద్యార్థులతో మాట్లాడాలని... వారి ఆవేదనను వినాలని సూచించారు.

## సికింద్రాబాద్ ప్యారడైజ్ హోటల్‌లో కేటీఆర్ సందడి...

హైదరాబాద్,నవంబర్,5, తెలంగాణ పత్రిక : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సికింద్రాబాద్‌లోని ప్యారడైజ్ హోటల్‌లో సందడి చేశారు. ఇందిరాపార్క్ వద్ద ఆటో డ్రైవర్ల మహాధర్నాలో పాల్గొన్న అనంతరం మరికొందరు నేతలతో కలిసి కేటీఆర్ ప్యారడైజ్ హోటల్‌కు వెళ్లారు. ప్యారడైజ్ హోటల్లో హోటల్‌కు వచ్చే అందరిలాగా ఆయన టేబుల్‌పై కూర్చున్నారు. తోటి నాయకులతో కలిసి బిర్యానీ తిన్నారు. ఈ సమయంలో ఆయనను పలకరించేందుకు చాలామంది ఆసక్తి కనబరిచారు. కొందరు ఫొటోలు, సెల్ఫీలు తీసుకున్నారు. భోజనం చేసి తిరిగి వెళ్తున్నవారు... అటువైపు నుంచి లోనికి వెళ్తున్నవారు కేటీఆర్‌కు షేక్ హ్యాండ్ ఇస్తూ ముందుకు కదిలారు. "



# దూసుకురానున్న 'హైడ్రా' బుల్డోజర్లు!?

- నెక్ట్స్ ఫోకస్ హిమాయత్ సాగర్ వైపే
- ఆ తర్వాత ఉస్మాన్ సాగర్ జలాశయంపై దృష్టి...



హైదరాబాద్,నవంబర్,5, తెలంగాణ పత్రిక : గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని అక్రమ కట్టడాలపై హైడ్రా ఉక్కుపాదం మోపుతోన్న సంగతి తెలిసిందే. గ్రేటర్ పరిధిలోని చెరువుల, కుంటలు, ప్రభుత్వ స్థలాలు, పార్కులు, నాలాలు కబ్జా చేసి నిర్మించి అక్రమ కట్టడాలను నేలమట్టం చేస్తోంది.గత మూడు నెలల కాలంలో వందల నిర్మాణాలను హైడ్రా అధికారులు కూల్చేసారు. రాజకీయ ఒత్తిళ్లకు ఏమాత్రం ఆస్కారం లేకుండా సైలెంట్‌గా తన పని తాను చేసుకుపోయింది. అయితే హైడ్రా కూల్చివేతలపై కొన్ని వర్గాల నుంచి వ్యతిరేకత, హైడ్రా చట్టబద్ధతపై హైకోర్టు ప్రశ్నించిన నేపథ్యంలో గత కొన్ని రోజులుగా హైడ్రా కూల్చివేతలకు బ్రేక్ఇచ్చారు. అయితే ఇటీవల హైడ్రాకు చట్ట బద్ధత కల్పిస్తూ.. ప్రభుత్వం ప్రత్యేక ఆర్డినెన్స్ తీసుకురాగా గవర్నర్ ఆమోద ముద్ర వేయటంతో హైడ్రాకు హై పవర్స్ వచ్చినట్ల యింది. ఈ నేపథ్యంలో హైడ్రా బుల్డోజర్లు దూసుకొచ్చేందుకు సిద్ధమయ్యాయి. తాజాగా హైడ్రా అధికారులు హిమాయత్ సాగర్ ప్రాంతంపై ఫోకస్ పెట్టినట్లు తెలిసింది.
హిమాయత్ సాగర్ జలాశయం బఫర్ జోన్, ఎఫ్‌టీఎల్ గుర్తించేందుకు చర్యలు ముమ్మరం చేశారు. ఈ మేరకు నేషనల్ రిమోట్ సెన్సింగ్ ఏజెన్సీ, సర్వే ఆఫ్ ఇండియా రికార్డుల ఆధారంగా సర్వే చేయాలని హైడ్రా నిర్ణయించింది. 2010 నుంచి 2024 వరకు హిమాయత్ సాగర్ పరిస్థితిపై అధ్యయనం చేసేందుకు
అధికారులు సన్నాహాలు చేస్తోంది. అక్కడ భారీ ఎత్తున బిల్డింగులు నిర్మించటంతో వాటిపై ఫోకస్ పెట్టారు. హిమాయత్ సాగర్ సర్వే పూర్తి అయిన వెంటనే అక్రమ కట్టడాలను నేలమట్టం చేయనున్నట్లు తెలుస్తోంది.

## సల్మాన్ ఖాన్‌కు మరోసారి బెదిరింపులు..!

- ఈసారి సల్లూభాయ్‌కి రెండు ఆప్షన్స్ ఇచ్చిన ఆగంతుకులు!
- ముంబయి ట్రాఫిక్ పోలీసులకు లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ పేరిట సందేశం
- సల్మాన్ క్షమాపణ చెప్పాలి లేదా రూ. 5 కోట్లు చెల్లించాలని డిమాండ్
- అలా చేయకుంటే చంపేస్తామని బెదిరింపులు
- వారం వ్యవధిలో సల్మాన్ ఖాన్‌కు ఇది రెండో బెదిరింపు సందేశం



న్యూఢిల్లీ,నవంబర్,5 : బాలీవుడ్ నటుడు సల్మాన్ ఖాన్.. కృష్ణ జింకల వేట విషయమై గతకొంత కాలంగా లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ నుంచి వరుసగా బెదిరింపులు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. తాజాగా సల్లూభాయ్‌కి ఇదే కోవలో మరో బెదిరింపు సందేశం వచ్చినట్లు ముంబయి పోలీసులు వెల్లడించారు. అయితే, ఈసారి సల్మాన్‌కు ఆగంతుకులు రెండు ఆప్షన్స్ ఇచ్చినట్లు పోలీస్ వర్గాలు తెలిపాయి. ప్రాణాలతో ఉండాలంటే క్షమాపణ చెప్పాలి లేదా రూ.5 కోట్లు చెల్లించాలని డిమాండ్ చేశారు. కాగా, వారం వ్యవధిలో సల్మాన్ ఖాన్‌కు ఇది రెండో హత్య బెదిరింపు సందేశం కావడం గమనార్హం.

# విద్యార్థి మృతి బాధాకరం..

## విద్యార్థుల ఆరోగ్యం విషయంలో అధికారులు జాగ్రత్తలు వహించాలి-మంత్రి పొన్నం

నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక: మహాత్మా జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ స్కూల్స్ (బాలురు) నిర్మల్ లో 9 వ తరగతి చదువుతున్న అయాన్ హుస్సేన్ మంగళ వారం తెల్లవారుజామున ఫిట్స్ కారణంగా చనిపోవడం చాలా బాధాకరమని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ (మండలం) లోలం (గ్రామం) చెందిన విద్యార్థి ప్రతిరోజులాగే మంగళ వారం తెల్లవారుజామున నిద్రలేచిన తర్వాత గ్రౌండ్‌కి వెళ్లిన కాసేపటికే తనకు వణుకు పుడుతుందని పీఈటీకి సమాచారం అందించగా, వెంటనే మెడికల్ రూంలోకి తీసుకొని వెళ్ళే లోగా అతనికి ఫిట్స్ రావడం జరిగిందని స్కూల్ సిబ్బంది చెప్పారు.
వెంటనే నిర్మల్ లోని ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించాడని తెలిసిందన్నారు. అయాన్ హుస్సేన్ మృతి పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ సంతాపాన్ని వ్యక్తం చేస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలపై నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. అయాన్ హుస్సేన్ కుటుంబానికి రెండు లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా తో పాటు, కుటుంబంలో ఒకరికి ఔట్ సోర్సింగ్ ఉద్యోగం ఇస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, అనారోగ్యం ఉంటే తల్లిదండ్రులకు సరైన సమాచారం అందించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విద్యాశాఖ అధికారులకు సూచించారు.



# ఆర్థిక అక్షరాస్యత పైన అవగాహన కార్యక్రమం

## -రిజర్వ్ బ్యాంక్ అఫ్ ఇండియా సహకారంతో
## -సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
## -శ్రీ ధరణి స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ కల్లెపు శోభారాణి



**నర్సంపేట నవంబర్ 5( తెలంగాణ పత్రిక ప్రతినిధి)**వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం నల్లబెల్లి అర్బన్ మహిళా సమఖ్య భావనంలో లో శ్రీ ధరణి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రిజర్వ్ బ్యాంక్ అఫ్ ఇండియా సహకారంతో స్థానిక స్వయం సహాయక సంఘాల మహిళలకు, రైతులకు, యువకులకు ఆర్థిక అక్షరాస్యత పైన అవగాహన కార్యక్రమం మంగళవారం రోజున నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి లీడ్ బ్యాంక్ ఎఫ్.ఎల్.సి.సి యూనియన్ బ్యాంక్ కౌన్సిలర్ భాస్కర చారి మాట్లాడుతూ అందరు ఆర్థిక అక్షరాస్యత పైన పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని, సామాజిక భద్రత పథకాలైన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన మరియు ప్రధాన మంత్రి జీవనజ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, సిబిల్ స్కోర్, సుకన్య సమృద్ధి యోజన, పి. ఎం. ఇ. జి. పి, ఎన్. బి. ఎఫ్. సి, ఫిక్సిడ్ /టర్మ్, డిపాసిట్ అకౌంట్స్, రిక్యూరింగ్ డిపాజిట్ అకౌంట్, కరెంట్ అకౌంట్స్, బి. ఎస్.బి.డి, టాక్స్ లిబిలిటీ అఫ్ ఎఫ్టి /ఆర్డి ఆకౌంట్స్, అకౌంట్ ఓపెనింగ్ అండ్ హౌ టూ డూ ట్రాన్సక్షన్స్, కే. వై. సి, నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, ఇ-వాల్లేట్స్, యూ. పి. ఐ/ యూ. ఎస్. ఎస్. డి,/ఎ. ఇ. పి. ఎస్, లాకర్ ఫెసిలిటీ, లోన్ ఫెసిలిటీ, గవర్నమెంట్ స్కిమ్స్,సబ్సిడీ, గ్రీవెన్సీ రిడ్రస్స, ఆర్. బి - ఐ. ఒ. ఎస్, 2021, పేమెంట్స్ అండ్ సెటిల్మెంట్స్ ఇన్ ఇండియా, ఎన్. ఇ. ఎఫ్. టి, ఆర్. టి. జి. ఎస్, ఐ. ఎం. పి. ఎస్, బి. బి. పి. ఎస్, ఎన్.ఇ. టి. సి ఫాస్ట్ టాగ్ పథకాల పైన పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. అనంతరం లక్నెపల్లి ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ అసిస్టెంట్ రామ్ సింగ్ మాట్లాడుతూ సైబర్ మోసాల పట్ల ఖాతాదారులందరు అప్రమత్తంగా ఉండాలని మరియు సైబర్ శాఖ ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1930 మరియు డబ్బు సంపాదించుకోవడం ఎంత ముఖ్యమో, దాచుకోవడం ఎంత ముఖ్యమో, కాపాడుకోవడం కూడా అంతే ముఖ్యమని బ్యాంకు సంబంధిత ఓటీపీ, పిన్ మరియు వ్యక్తిగత అకౌంట్ వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దని, లింకులను నొక్కడం ఫార్వర్డ్ చేయడము చెయ్యకూడదని, సోషల్ మీడియాలో వ్యక్తిగత



పోస్టులు పెట్టేముందు చాలా వరకు తగు జాగ్రత్తలు తీసుకోవాలి సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన బాధితులు గోల్డెన్ అవర్ ని గుర్తుకు చేసుకొని వెంటనే 1930 నెంబర్ కి ఉచితంగానె కాల్ చేసి న్యాయం పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ. పి. జి. వి. బి. ఫీల్డ్ ఆఫీసర్స్ కిరణ్ నాయక్, అనిల్ కుమార్, ఎ. ఇ. ఓ. శ్రీకాంత్, మరియు సంస్థ ఫిల్డ్ కోఆర్డినేటర్ ఈదునూరి రమేష్, ప్రాజెక్ట్ కోర్డినేటర్.ముబీన్ ఖాన్, గ్రామ కార్యదర్శి దర్మేందర్, మహిళా సంఘ ప్రతినిధులు సి. సి. పద్మ, వి. ఓ. ఎ. మమత, సి. ఏ. యమున రైతు సంఘ సభ్యులు వీరాస్వామి, రమణ, సోమన్న, సంస్థ ఫీల్డ్ ఆఫిసార్ - సౌజన్య, కీర్తన, కళాకారులు సాంబరాజు, రాజేందర్, స్థానిక స్వయం సహాయక సంఘాల మహిళలు, యువకులు,రైతులు వ్యాపారులు మరియు బ్యాంక్ ఖాతా దారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మెదక్ జట్టు పై నిజామాబాద్ జట్టు విజయం



**నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 05**హెచ్సీఏ ఆధ్వర్యంలో కొనసాగుతున్న అండర్-23 క్రికెట్ టోర్నమెంట్లో మంగళవారం మెదక్ జట్టుపై నిజామాబాద్ జట్టు విజయం సాధించింది. తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్ కు దిగిన మెదక్ జట్టు 234 పరుగులు చేసింది. జట్టులో వేదాంత్ 52, దీక్షిత్ 44 పరుగులు చేశారు. నిజామాబాద్ బౌలర్ జశ్రీత్ మూడు వికెట్లు తీశాడు. అనంతరం బ్యాటింగ్ చేసిన నిజామాబాద్ జట్టు నిర్ణీత లక్ష్యాన్ని ఛేదించి రెండు వికెట్ల తేడాతో విజయం సాధించింది. జట్టులో హర్షవర్ధన్ సింగ్ 114 పరుగులతో నాట్ అవుట్ గా నిలిచి అద్భుత ప్రతిభను కనబరిచాడు. జట్టుకు కోచ్ గా సురేష్ బాబు, ఫీల్డింగ్ కోచ్ గా లలిత్ రెడ్డి, మేనేజర్ గా నయీం వ్యవహరిస్తున్నారు. బుధవారం జిల్లా జట్టు నల్గొండతో తలపడనుంది.

## ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆర్డిఓకి వినతి పత్రం: హాస్టల్లో మెనూ

# పాటించని వార్డెన్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

**తెలంగాణ పత్రిక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో** షాద్ నగర్ నియోజకవర్గ పరిధిలోని అన్ని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పేద విద్యార్థుల హాస్టళ్లలో ఉన్న సమస్యలపై ఆర్డిఓ గారికి ఏఐఎస్ఎఫ్ ఇంచార్జ్ ఆకాష్ నాయక్ వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆకాష్ నాయక్ మాట్లాడుతూ, హాస్టల్లో మెనూ ప్రకారం భోజనం అందించడం లేదని, కొంతమంది వార్డెన్లు నిబంధన ప్రకారం స్థానికంగా ఉండకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. జిల్లా స్థాయి అధికారులు కనీస పర్యవేక్షణ లేకుండా వార్డెన్లకు సహకరిస్తున్నారని, నాణ్యత లేని కూరగాయలు మరియు వంట సామాగ్రి వల్ల విద్యార్థులు సరిగా భోజనం పొందలేకపోతున్నారని పేర్కొన్నారు. ఇంకా, గిరిజన గర్ల్స్ హాస్టల్, బీసీ గర్ల్స్ హాస్టల్, ఎస్సీ గర్ల్స్ హాస్టల్లో 150 మందికి పైగా విద్యార్థులు ఉన్నా సరైన టాయిలెట్ సదుపాయాలు లేవని తెలిపారు. ఈ హాస్టళ్లకు ప్రభుత్వ భవనాలు నిర్మించాల్సిన అవసరం ఉందని, ప్రైవేట్ బిల్డింగ్లను వదిలి ప్రభుత్వ భవనాలు ఏర్పాటు చేయాలని ఇప్పటికే పలు వినతిపత్రాలు




అందజేశామని తెలిపారు. చలికాలం ప్రారంభమైన నేపథ్యంలో విద్యార్థులకు తక్షణమే దుప్పట్లు అందించాలని, హాస్టళ్లలో ఉన్న మరుగు దొడ్ల సమస్యలు వెంటనే పరిష్కరించాల్సిన అవసరం ఉందని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ షాద్నగర్ అధ్యక్షుడు నరేష్ రాథోడ్ సహా ఇతరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సకాలంలో పరీక్ష ఫీజు చెల్లించాలి

## - డిఐఈఓ రవీందర్ రెడ్డి

**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 05 (తెలంగాణ పత్రిక):** ఇంటర్మీడియట్ విద్యార్థులు సకాలంలో పరీక్ష ఫీజులు చెల్లించాలని జిల్లా ఇంటర్ విద్యాధికారి(డిఐఈఓ)రవీందర్ రెడ్డి కోరారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఇంటర్ బోర్డు పరీక్ష ఫీజు చెల్లించేందుకు ఎలాంటి అపరాధ రుసుము లేకుండా ఈ నెల 26 వరకు గడువును నిర్దేశించినట్లు చెప్పారు. ప్రథమ సంవత్సరం ఆర్ట్స్ అండ్ సైన్స్, ద్వితీయ సంవత్సరం ఆర్ట్స్ విద్యార్థులు రూ.520, ద్వితీయ సంవత్సరం సైన్స్ విద్యార్థులు, ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఒకేషనల్ విద్యార్థులు రూ.750 చెల్లించాల్సి ఉంటుందన్నారు. రూ.100 ఫైన్ తో డిసెంబర్ 4 వరకు, రూ.500ల ఫైన్ తో డిసెంబర్ 11 వరకు, రూ.1000 ఫైన్ తో డిసెంబర్ 18 వరకు, రూ.2000 ల ఫైన్ తో డిసెంబర్ 27 వరకు ఫీజు చెల్లించే అవకాశం ఉన్నట్లు చెప్పారు. విద్యార్థులంతా సకాలంలో ఫీజు చెల్లించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, మంచి మార్కులతో ఇంటర్మీడియట్లో ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు.



TELANGANA BOARD OF INTERMEDIATE EDUCATION
'Vidya Bhavan', Nampally, Hyderabad.

Rc.No.81/Exams-II/IPE March 2025. Date: 24-10-2024.

PRESS RELEASE

This is to notify that, the following are the Due Dates schedule for payment of Examination fee for First & Second year Regular students, Failed candidates (General and Vocational) and Attendance exempted Private candidates (without college study) for Arts/Humanities groups, to appear for Intermediate Public Examinations, March 2025.

| Sl. No. | Fee Particulars | Due Dates From | Due Dates To |
|---|---|---|---|
| 1 | Last date for payment of fee | 06.11.2024 | 26.11.2024 |
| 2 | Last date for payment of fee with a late fee of Rs.100/- | 27.11.2024 | 04.12.2024 |
| 3 | Last date for payment of fee with a late fee of Rs.500/- | 05.12.2024 | 11.12.2024 |
| 4 | Last date for payment of fee with a late fee of Rs.1,000/- | 12.12.2024 | 18.12.2024 |
| 5 | Last date for payment of fee with a late fee of Rs.2,000/- | 19.12.2024 | 27.12.2024 |

DETAILS OF EXAMINATION FEE – IPE MARCH 2024

| Sl. No. | Type | Exam. fee Amount |
|---|---|---|
| | FIRST YEAR – GENERAL Courses | |
| 1 | I year General Regular | Rs.520/- |
| | FIRST YEAR – VOCATIONAL Courses | |
| 2 | I year Vocational Regular (Theory 520 + Practicals 230) | Rs.750/- |
| | SECOND YEAR – GENERAL Courses | |
| 3 | II year General Arts | Rs.520/- |
| 4 | II year General Science (Theory 520 + Practicals 230) | Rs.750/- |
| | SECOND YEAR – VOCATIONAL Courses | |
| 5 | II year Vocational (Theory 520 + Practicals 230) | Rs.750/- |

(Issued Under the Orders of the Secretary, TGBIE, Hyderabad)

For SECRETARY

Note: This is not an advertisement item.

## హనుమాన్ దేవాలయం పై దాడిని ఖండించిన

# బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్






**తెలంగాణ పత్రిక /రంగా రెడ్డి బ్యూరో** శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఎయిర్పోర్ట్ కాలనీలో హనుమాన్ దేవాలయంపై జరిగిన దాడిని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్, తీవ్రంగా ఖండించారు. తెలంగాణ రాష్ట్రంలో హిందూ దేవాలయాలపై జరుగుతున్న వరుస దాడులపై ఆందోళన వ్యక్తం చేస్తూ, ఈ విధమైన సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే నిందితులను కఠినంగా శిక్షించాలని ఆయన అన్నారు. నిందితులను వెంటనే పట్టుకొని కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హనుమాన్ దేవాలయాన్ని హిందూ సంఘాలతో కలిసి సందర్శించిన బుక్క వేణుగోపాల్,అక్కడ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. హిందూ సమాజం పట్ల ఈ విధమైన దాడులు ఆపే విధంగా ప్రభుత్వం తక్షణం చర్యలు తీసుకోవాలని కోరారు.

## మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర సదస్సుకి

# బయలుదేరిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**తెలంగాణ పత్రిక, మిర్యాలగూడ నవంబర్ 05:** ఎమ్మార్పీఎస్ నల్గొండ జిల్లా అధ్యక్షులు రామంజి సైదులు ఆధ్వర్యంలో మిర్యాలగూడ నుండి హైదరాబాదుకు ర్యాలీగా బయలుదేరిన మాదిగలు విద్యా ఉద్యోగ ఆర్థిక రాజకీయ సామాజికంగా వెనుకబాటుకు రాజకీయ పార్టీలు ఆవలంబిస్తున్న విధానాలపై చర్చ అలాగే భవిషత్ కార్యాచరణ ప్రకటన కొరకు మంగళవారం నాడు హైదరాబాద్ హబ్సిగూడ సుప్రభాత్ హెూటల్ ఉదయం 11:00 గంటలకు నిర్వహించిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సదస్సుకు ముఖ్య అతిధులు మేడి పాపన్న, పాల్గొనిమాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ వర్గీకరణ కాకుండా మాదిగలను అనిచివేస్తూ దొరల రాజ్యం లో ఉన్నటువంటి విధి విధానాలపై రేపు జనవరిలో జరగబోయే చలో హైదరాబాద్ హలో మాదిగ కార్యక్రమాన్ని చేపట్టాలని మాదిగల దమ్ముంటే చూపించి మా హక్కులు మాకు కావాలని ఏబిసిడి వర్గీకరణ అయ్యేంతవరకు ఉద్యమం ఆగదని బిజెపికి పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్



కోర్ కమిటీ సభ్యులు కత్తుల తులసి దాస్, నూక మండలానికి పంగు కాశయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు బలుగూరి పౌలు, నగేష్ రాష్ట్ర నాయకులు మిర్యాలగూడ నియోజకవర్గ అధ్యక్షులు ఇంద్రపల్లి శ్రీనివాస్, దామరచర్ల మండల అధ్యక్షులు గద్దల సత్యం, వేములపల్లి మండల అధ్యక్షుడు వల్లపు దాస్ కిరణ్, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రేపు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రానికి మందకృష్ణ మాదిగ రాక

**తెలంగాణ పత్రిక ప్రతినిధి 6 నవంబర్** మహబూబ్నగర్ జిల్లా.ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ మీద సుప్రీంకోర్టు తీర్పు అనంతరం చోటు చేసుకున్న పరిణామాలు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఎస్సీ రిజర్వేషన్ల ఏబిసిడి వర్గీకరణ అమలు చేసి ప్రస్తుత విద్యా ఉద్యోగాల్లో వర్తింపజేసేలా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావడం కోసం ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా మాదిగల ధర్మ యుద్ధ మహాసభ సదస్సు రేపు గురువారం 7న మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని విజన్ ఫంక్షన్ హాల్ రైల్వే స్టేషన్ పక్కన నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ప్రతి గ్రామం మండలం నియోజకవర్గంలో నుండి మాదిగలు మరియు ఉపకులాల ప్రజలు పెద్ద ఎత్తున హాజరవుతానని సమాచారం.




# జర్నలిస్టుల సమస్యపై దృష్టి పెట్టాలి





**తెలంగాణ పత్రిక నవంబర్ (05) వట్టిపల్లి సంగారెడ్డి:**రాష్ట్ర సమాచార మరియు పౌర సంబంధాల శాఖ కమిషనర్ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఎస్.హరిష్ ను మంగళవారం నాడు సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ నేతృత్వంలో ప్రతినిధి బృందం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపింది. ఈ సందర్భంగా జర్నలిస్టుల ఆయా సమస్యలను వారు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లగా, మీడియా అకాడమీ ఛైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి సలహాలతో సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని హరిష్ తెలిపారు. ప్రతినిధి బృందంలో టీయూడబ్ల్యూజే ఉప ప్రధాన కార్యదర్శి కలకూరి రాములు, కోశాధికారి మోతె వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ. రాజేష్, తెలంగాణ రాష్ట్ర చిన్న, మధ్యతరగతి పత్రికల సంఘం అధ్యక్షులు యూసుఫ్ బాబు, రాష్ట్ర నాయకులు మాతంగి దాస్ లు కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు తదుపరి జర్నలిస్టుల సమస్యలను రాతపూర్వకంగా రాసి అందజేశారు

# శుక్రవారం గ్రామపంచాయతీ అభివృద్ధి పనులపై జాతీయ మానిటరింగ్ సభ్యుల పర్యటన

## గ్రామపంచాయతీ రికార్డులను ముందస్తుగా పరిశీలించిన మండల అధికారులు..

**తెలంగాణ పత్రిక ప్రతినిధి 6** నవంబరు మహబూబ్నగర్ జిల్లా .తేది 8/11/2024 నాడు జాతీయ మానిటరింగ్ సభ్యుల టీం నవాబ్ పేట మండల పరిధిలోని తెగలపల్లి గ్రామాలలో జరిగిన అభివృద్ధి మరియు సంక్షేమ పథలములపై అధ్యాయనము చేయుటకు తీగల పల్లి గ్రామానికి వస్తున్న సందర్భంగా నవబుపేట్ మండల అధికారులు ముందస్తుగా ఆ గ్రామ పంచాయతీలో నిర్వహిస్తున్న రిజిస్టర్లు మరియు అక్కడ జరిగిన పనులు పరిశీలించడం,జరిగింది. గ్రామంలోని నర్సరీ మరియు గ్రామ డంపు ఏరియా పరిశుభ్రత మరియు గ్రామ పంచాయతీలోని ఈజీఎస్ పనులకు సంబంధించిన రిజిస్టర్లను మరియు, గ్రామంలోని నర్సరీ కి సంబంధించిన రికార్డులను ఏపీవో మరియు పిపివి ఎంపీడీవో జయరాంపరిశీలించడం జరిగింది. రికార్డుల పరిశీలన మండల అధికారులు పర్యవేక్షించారు.

# విద్యార్థి మృతి దురదృష్టకరం -డీసీసీ అధ్యక్షుడు కుచాడీ శ్రీహరి రావు

## ఎంజేపి పాఠశాలను సందర్శించిన నిర్మల్ జిల్లా డీసీసీ, జిల్లా గ్రంధాలయ చైర్మన్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి-నవంబర్-5-తెలంగాణ పత్రిక:-** నిర్మల్ జిల్లా కేంద్రంలోని మినీ ట్యాంక్ బండ్ పక్కన ఉన్న ఎంజేపీ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న అయాన్ (14) అనే విద్యార్థి అనుమానస్పదంగా మృతి చెందిన విషయం తెలుసుకున్న డీసీసీ అధ్యక్షులు, గ్రంధాలయ చైర్మన్ పాఠశాలకు వెళ్లి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. బాలుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కలెక్టర్ మరియు మహాత్మ జ్యోతిబాపులే స్కూల్ జాయింట్ సెక్రటరీ తిరుపతి బాధ్యులను తక్షణమే సస్పెండ్ చేశారు. కుటుంబానికి ప్రభుత్వం తరపున 2లక్షల రూ. ఎక్సిగ్రేషియా, కుటుంబంలో ఒకరికి ఔట్ సోర్సింగ్ ఉద్యోగం, గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని పేర్కొన్నారు. విద్యార్థులు ధైర్యంగా ఉండాలని అన్ని విషయాలకు అందుబాటులో అండగా ఉంటామని వారిలో ఆత్మస్థైర్యం నింపారు. వీరి వెంట నిర్మల్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నాందేడపు చిన్ను, దేవరకోట



దేవస్థానం చైర్మన్ కొండ శ్రీనివాస్ నాయకులు కొంతం గణేష్, డా. ఈసవేని మనోజ్ యాదవ్, గడ్డం నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహిళా కాంగ్రెస్ సభ్యత్వాల నమోదులో నర్సంపేట మొదటి స్థానం

నర్సంపేట నవంబర్ 5( తెలంగాణ పత్రిక ప్రతినిధి)నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షురాలు సునీత రావు ఆదేశాల మేరకు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో నర్సంపేట మహిళా కాంగ్రెస్ సభ్యత్వాలు నర్సంపేట మొదటి స్థానంలో ఉన్నందుకు గాను మహిళలను బలోపేతం చేసి ఇంకా ముందంజలో ఉండాలని వారందరి సమక్షంలో వారికి ధన్యవాదాలు తెలుపుకుంటూ వారిని ప్రోత్సహించి మహిళా కాంగ్రెస్ సభ్యురాలు కచ్చితంగా మహిళా సభ్యత్వం చేయించుకోవాలని మాట్లాడుతూ.. జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ అన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ బ్లాక్ కమిటీ మండల కమిటీ సిటీ కమిటీ పాల్గొన్నారు.

# వడ్లను రోడ్లపై ఆరబెడితే చర్యలు తప్పవు. రేగోడు తాసిల్దార్ నరేష్

**రేగోడు, నవంబర్ 5 (తెలంగాణ పత్రిక)** రైతులు వరి కల్లాలు చేసిన తర్వాత వడ్లను రోడ్లపై ఆరబెడితే చర్యలు తప్పవని తహశీల్దార్ నరేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మండల రైతులకు తెలియజేయునది ఏమనగా వడ్లను రోడ్లపై ఆరబెడితే వాహనదారులకు రాత్రి వేళలో రోడ్డు ప్రమాదాలు రోడ్డు ప్రమాదాలు జరుగుతాయని ప్రమాదాలు నివారణ కోసం రైతులు రోడ్లపై వడ్లను ఆరబెట్టకూడదని రైతులకు తహశీల్దార్ సూచించారు.

తెలంగాణ పత్రిక
సంపాదకీయం

## కమ్ముతున్న వాయు కాలుష్యం..

శీతాకాలం సమీపిస్తుండటంతో ఢిల్లీ, హర్యానా, పంజాబ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలు మళ్లీ వాయు కాలుష్యానికి స్వాగతం ఇస్తున్నాయి. గత నెల ప్రధాని కార్యాలయం ఈ రాష్ట్రాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించింది. ఢిల్లీలో వాయు నాణ్యత క్షీణించకుండా తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించింది. వాహనాల కాలుష్యంతోపాటు, రోడ్లు, నిర్మాణాల దుమ్ముధూళి, ఘనవ్యర్థాల నిర్వహణ ఇవన్నీ గత కొన్నేళ్లుగా వాయు కాలుష్యానికి దారి తీస్తున్నాయని చర్చించారు. పంజాబ్, హర్యానాల్లో పంట వ్యర్థాలను మండించడం పెద్ద సమస్యగా తయారైంది. అక్టోబర్, నవంబర్ నెలలో కాలుష్యంలో 40% ఈ పంట వ్యర్థాలే కారణమవుతున్నాయి. ఈ ఏడాది పంజాబ్‌లో 19.52 మిలియన్ టన్నులు, హర్యానాలో 8 మిలియన్ టన్నుల వరి వ్యర్థాలను దగ్ధం చేస్తారని అంచనా. అయితే ఈ రెండు రాష్ట్రాలూ ఈ ఏడాది పంట వ్యర్థాలను దగ్ధం చేయకుండా నివారిస్తామని హామీ ఇచ్చాయి. గత ఏడాది నవంబర్‌లో సుప్రీం కోర్టు ఈ పంట వ్యర్థాల కాలుష్యంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. పంట వ్యర్థాలను దగ్ధం చేయకుండా పూర్తిగా నిలువరించాలని ఆదేశించింది. ఈ ఏడాది రాష్ట్రాల సంగతి ఎలా ఉన్నా కేంద్రం తప్పనిసరిగా చర్యలు తీసుకోవాలన్న డిమాండ్ వస్తోంది. 2023 పంటకోతల సీజన్‌లో పంజాబ్‌లో పంట వ్యర్థాల దగ్ధం సంఘటనలు 2022 తో పోలిస్తే 59% తగ్గాయి. అలాగే హర్యానాలో 2023లో 40% తగ్గాయి. కానీ ఉత్తరప్రదేశ్‌లో మాత్రం పంటవ్యర్థాల దగ్ధం సంఘటనలు 30% పెరగడం గమనార్హం. ఈ సమస్య నివారణకు ఆర్థిక రాయితీలు కల్పించడం, ఇతర చర్యలు తీసుకోవడం తప్పనిసరి. పంట వ్యర్థాలను 11.5 మిలియన్ టన్నుల వరకు దగ్ధం చేయకుండా పొలాల్లోనే వాటిని వినియోగించడం, మిగతా వ్యర్థాలను బయటకు తరలించడం చేస్తామని పంజాబ్ పేర్కొంది. దీంతో పాటు 2 మిలియన్ టన్నుల వరిగడ్డి వ్యర్థాలను ఎన్‌సిఆర్ రీజియన్‌లోని థర్మల్ పవర్ ప్లాంట్లలో మండించడానికి వినియోగిస్తున్నారు. అంటే వరిగడ్డి వ్యర్థాలను గుళికలుగా తయారు చేసి కార్బన్ వనరుగా వినియోగిస్తుంటారు. అయితే దీనికి కావలసిన యంత్రాలు రైతులకు అందుబాటులో లేవు. విద్యుత్ ప్లాంట్లలో పంట వ్యర్థాలను వినియోగించడం ఒక పరిష్కార మార్గమే అయినప్పటికీ, పొలం నుంచి పవర్‌ప్లాంట్‌కు ఈ వరిగడ్డి గుళికలను రవాణా చేసే వ్యవస్థ లేదు. పంటలకు కనీస మద్దతు ధర నిర్ణయించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కచ్చితమైన విధానాలు పాటించకపోవడం రైతులకు నష్టాలకు దారితీస్తోంది. సీజన్‌లో రెండు పంటలు వేస్తేనే కానీ తమకు నష్టాలు తీరవన్న ఉద్దేశంతో రైతులు వరిగడ్డిని దగ్ధం చేసి గోధుమ పంట సాగుకు సమాయత్తం అవుతుంటారు. అదే పంట వ్యర్థాల దగ్ధానికి దోహదమవుతోంది. వరికి బదులుగా పెసర వంటి పప్పు ధాన్యాల సాగును చేపట్టినా గిట్టుబాటు ధర లభించడం లేదు. అందువల్ల చేసేది లేక వరిని సాగు చేయవలసి వస్తోందని రైతులు చెబుతున్నారు. వరిగడ్డి దగ్ధం వల్ల ఉత్పన్నమయ్యే కాలుష్యాల నివారణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ రాజకీయాలను పక్కనపెట్టి సమష్టిగా కృషి చేస్తేనే కానీ సత్ఫలితాలు రావు. ఢిల్లీలో గత ఏడాది రికార్డు స్థాయిలో వాయు నాణ్యతా ప్రమాణాలు పడిపోయాయి. మళ్లీ గత కొన్ని రోజులుగా వాయు నాణ్యత క్షీణిస్తోంది. గత మూడు నెలల్లో మొదటిసారి ఎక్యుఐ (వాయు నాణ్యత ప్రమాణాలు) 200 నుంచి 300 మధ్యకు చేరుకుంది. ఐక్యుఎయిర్ 2023 నివేదిక ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా అత్యధిక కాలుష్య దేశాల్లో మన దేశం మూడో స్థానంలో ఉంది. దేశంలో సగటున క్యూబిక్ సెంటీమీటర్‌కు ఎయిర్‌బోర్న్ పర్టిక్యులర్ మేటర్ (ఎం.పి) 2.5 మైక్రోగ్రామ్స్ గాను, గాఢత 54.4 మైక్రోగ్రామ్స్ గాను కొనసాగుతోంది. గాలిలో కాలుష్యానికి కారణమయ్యే వివిధ రకాల వాయువులు, రసాయనాల మిశ్రమాన్ని ఎంపిగా పేర్కొంటారు. వాయు కాలుష్యం కారణంగానే మన దేశంలో సగటున సంవత్స రానికి రూ. 2.7 లక్షల కోట్ల ఆర్థిక నష్టం వాటిల్లుతోందని నివేదికలు చెబుతున్నాయి. స్థూల జాతీయోత్పత్తిలో ఇది 1.36 శాతం. వాహనాల నుంచి పరిశ్రమల నుంచి వెలువడే కర్బన ఉద్గారాలు, రసాయన వాయువులు, పరిశ్రమల నుంచి వెలువడే సల్ఫర్‌డైయాక్సైడ్, కార్బన్ డైయాక్సైడ్ కాలుష్యాలతో వాతావరణం పూర్తిగా కలుషితమవుతోంది. పంట వ్యర్థాలను దగ్ధం చేయడంతో శీతాకాలంలో ప్రజలకు శ్వాసకోశ స మస్యలు, గుండెజబ్బులు, అకాల మరణాలు సంభవిస్తున్నా యి. నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం (ఎన్‌సిఎపి) ప్రస్తుతం వాయు నాణ్యత పిఎంను 2.5 కంటే తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ లక్ష్యంలో కనీసం 20నుంచి 40 శాతం వరకైనా 2026 నాటికి సాధించవలసి ఉంది. ఈ మేరకు లక్ష్యాలను సాధించకపోతే ఢిల్లీలో ఎవరూ నివసించలేని దుర్భర పరిస్థితి దాపురిస్తుంది.

## ములుగు జిల్లా ములుగు మండల కేంద్రంలోని రిటైర్డ్ ఉద్యోగుల భవన్ లోనూతన మండలకమిటీనిర్మాణసదస్సునునిర్వహించడంజరిగింది.ముఖ్య అతిథి మందా కుమార్ మాదిగ,

**తెలంగాణ పత్రిక అక్టోబర్ 5(ములుగు జిల్లా ప్రతినిధి )**ఎస్సి వర్గీకరణను దేశంలో మేమే ముందు అమలు చేస్తమంటూనే అమలు చేయకుండా తీరని అన్యాయం చేస్తుండ్రు.కాంగ్రెస్ కమిటీల, కమిషన్లకు,కట్టుకథలు మానీ ఎస్సీ వర్గీకరణను రాష్ట్రంలో తక్షణమే అమలు చేయాలి మాలల ఒత్తిడికి తలొగ్గి సుప్రీం ధర్మాసన తీర్పును సైతం ధిక్కరిస్తూమాదిగలకు, ఉపకులాలకు ద్రోహం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై ఇగ యుద్ధమే.అందుకు జాతిని సిద్ధం చేసేందుకు చైతన్యం – నిర్మాణం పోరాటం.ములుగు మండల కేంద్రంలోని రిటైర్డ్ ఉద్యోగుల భవన్ లోనూతన మండలకమిటీనిర్మాణసదస్సునునిర్వహించడం జరిగింది.ఈ సదస్సుకు యం. యస్. పి ములుగు జిల్లా అధ్యక్షుడు మడి పెల్లి శాంబాబుమాదిగ,ఎమ్మార్పియన్.జిల్లాఅధ్యక్షుడు పుల్లూరు.కరుణాకర్.మాదిగ,అధ్యక్షతవహించగాముఖ్యఅతిథిలుగా:యం.యస్. పి జాతీయ నాయకులు మంద కుమార్ మాదిగ, బొడ్డు దయాకర్ మాదిగ, వేల్పుల సూరన్న మున్నూరుకాపు, ఎమ్మార్పియస్ జాతీయ అధికార ప్రతినిధి బొర్ర భిక్షపతి మాదిగ,ఎమ్మార్పియస్ రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీష్ మాదిగ తిరుగు పైడి మాదిగ మాదిగలు హాజరైమాట్లాడారు.కాంగ్రెస్ అంటేనే కాలయాపన అన్నట్టు మాలల ఒత్తిడికి తలొగ్గిముఖ్యమంత్రి,మాటలతో మాదిగలనుమభ్యపెడుతూ ఉద్యోగాలు రాకుండా జాతికి ద్రోహం చేస్తున్నారని, ద్రోహం చేస్తున్న వాళ్లకు తగిన గుణపాఠం చెప్పేందుకు పోరాటానికి సిద్ధం కావాలని పిలుపు.రేవంత్ రెడ్డినీ నమ్మితే ఎంత ద్రోహం చేస్తాడో మొన్నటికిమొన్నటీచర్ఉద్యోగాలనియామకాలతో రుజువైందని, ఇప్పుడు ఉన్న ఉద్యోగాలను కూడా రాకుండా కుట్రలు చేస్తున్నా, మౌనం



వహించడం కాదు భవిష్యత్తు తరాలబ్రతుకుకో సంయుద్ధంచెయ్యాల్సిందేనని అందుకు సైన్యాన్ని సమరానికి సమాయత్తం చేసేందుకు నిర్మాణాత్మకంగా బలోపేతం చేయాలని వినతి.సమావేశం అనంతరంఎమ్మార్పియస్,యం. యస్. పి,యం. యస్ ఫ్ మండల నూతన కమిటీ ఎన్నికచేయడంజరిగింది.ఎమ్మార్పియస్ ములుగు మండల అధ్యక్షుడు కోతి కార్తీక్ మాదిగ.ప్రధాన కార్యదర్శి ఓరుగంటి చంటీ మాదిగ ఉపాధ్యా అధ్యక్షుడు శనిగారపు శ్రీకాంత్ మాదిగయం. యస్ పి నూతన మండల అధ్యక్షుడు దూడపాక రాజు మాదిగ మండల అధికార ప్రతినిధి కలవాల శ్రీనివాస్ మాదిగ,ప్రధాన కార్యదర్శి కడారి రమేష్ మాదిగ, ఈ కార్యక్రమంలో గుగ్గిళ్ళ నరేందర్ మాదిగ, పాల్గొన్నవారుఎమ్మెస్పీ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గజ్జలప్ ప్రసాద్ మాదిగఎమ్మెస్పీపార్టీజిల్లాఉపాధ్యక్షుడు మరాఠీ రవీందర్ మాదిగ జిల్లా నాయకులు సుందరం మాదిగ,మునిగరపువీరస్వామి మాదిగ కొడారి సాంబయ్య మాదిగ కొడాలి కిరణ్ మాదిగ,రామస్వామి మాదిగ, పసుల శ్రీనివాస్మాదిగ,రాజు మాదిగ పారు నందుల శ్రీనివాస్ మాదవ్,తదితరులు పాల్గొన్నారు,

## ప్రాథమిక పాఠశాలలకు అప్రకటిత సెలవు

### ఉపాధ్యాయులు పాఠశాలకు హాజరుకాని వైనం..?



**కొల్చారం నవంబర్ 05: (తెలంగాణ పత్రిక** మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని ప్రాథమిక పాఠశాలలకు మంగళవారం సెలవు ప్రకటించారు. ఉపాధ్యాయులు ఉద్యోగులు బదిలీ సహజం బదిలీ జరిగినప్పుడు పాఠశాల సమయం తర్వాత బదిలీ అయిన ఉపాధ్యాయులకు ఉద్యోగులకు ఆత్మీయ వీడుకోలు సన్మానం సమావేశాన్ని నిర్వహించారు. కానీ అందుకు భిన్నంగా కొల్చారం మండలంలో ఉపాధ్యాయులు పాఠశాలకు సెలవు ప్రకటించారు మంగళవారం ఇటీవల ఆధార్న బదిలీలు భాగంగా బదిలీ అయిన ఎంఈఓ నీలకంఠం ఆత్మీయ సన్మాన వేడుకను ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు నిర్వహించారు. మంగళవారం మండలంలోని అన్ని ప్రాథమిక పాఠశాలలను మూసివేశారు. పొతంశెట్టిపల్లి చౌరస్తాలోని ఓ ఫంక్షన్ హాల్ లో విందులు వినోదాల తో ఉపాధ్యాయులు ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఎంఈఓ నీలకంఠం వీడ్కోలు వేడుకను నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఎంఈఓ సత్యనారాయణరావు జిల్లా విద్యాధికారి మండల ప్రత్యేక అధికారి ప్రొఫెసర్ రాధా కిషన్ హాజరయ్యారు. పాఠశాల పని సమయంలో విందులో వినోదాలలో పేరుతో ఉపాధ్యాయులు సెలవు ప్రకటించడంపై విద్యార్థులను ఇంటికి పంపడంతో విద్యార్థులు తల్లిదండ్రులు మండిపడుతున్నారు . ఉన్నతాధికారులైన ఎంఈఓ, డీఈవోలు వత్తాసు పలకడం ఏమిటని మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన యువజన సంఘాల నాయకులు విద్యార్థుల



తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయమై కొల్చారం ఎంఈఓ సత్యనారాయణరావును వివరణ కోరగా పాఠశాలలు మూసివేసి ఉపాధ్యాయులు వీడ్కోలు సమావేశానికి వచ్చిన మాట వాస్తవమేనన్నారు. ఉపాధ్యాయులపై జిల్లా పాలనాధికారి స్పందించి ఉపాధ్యాయులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు యువజన సంఘాల నాయకులు కోరుతున్నారు.

## పెన్షనర్ల సమస్య పై తాసిల్దార్ కు వినతిపత్రం అందజేత

**హుజురాబాద్ నవంబర్ 5 (తెలంగాణ పత్రిక)**తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ హుజురాబాద్ శాఖ ఆధ్వర్యంలో ఈరోజు స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు టాప్ర రాష్ట్ర శాఖ ఆదేశానుసారము పెన్షనర్ల పెండింగ్ సమస్యల పరిష్కారం కొరకు ధర్నా కార్యక్రమం నిర్వహించి తహసీల్దారు కోడెం కనకయ్యకి మెమోరాండం అందజేశారు. అనంతరము ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న టా ప్రా కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ మరియు గౌరవాధ్యక్షులు కట్ట నాగభూషణాచారి మాట్లాడుతూ పెండింగులో ఉన్న డిఏలను వెంటనే ప్రకటిస్తూ రెండవ పిఆర్సిని ప్రకటించి జూలై 2023 నుండి అమలుపరచాలని ప్రస్తుత ప్రభుత్వం తన మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలుపరచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా అర్హత కలిగిన ఈపిఎస్ పెన్షనర్లకు పెన్షన్ మంజూరు చేయాలని, పెన్షనర్ల కమ్యూటేషన్ తగ్గింపును 15 సంవత్సరముల నుండి 12 సంవత్సరములకు కుదించి స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్స్ మంజూరు చేస్తూ పెన్షనర్లకు కూడా ప్రత్యేక తెలంగాణ ఇంక్రిమెంట్ ఇవ్వాలని కోరారు. ప్రతి జిల్లాలో వెల్నెస్ సెంటర్ను ఏర్పాటు చేసి ఈహెచ్ ఎస్ స్కీం అమలుపరుస్తూ గ్రాట్యుటీ 20 లక్షలకు పెంచుతూ పెన్షనర్లకు మెడికల్ అలవెన్స్ 3000



రూపాయలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బోంగోని వెంకటయ్య, గరిగ చంద్రయ్య, సయ్యద్ మునీరుద్దీన్, బైరి ప్రకాష్, రాయికంటికి రామకృష్ణయ్య, హుజురాబాద్ శాఖ ప్రధాన కార్యదర్శి చీకట్ల సమ్మయ్య, కోశాధికారి మండల వీరస్వామి, గౌరవాధ్యక్షులు శీలం మల్లేష్, గౌరీశెట్టి సాంబయ్య, తాటిపాముల కనకయ్య, తౌటం శ్రీహరి, దొంత హరికిషన్, గాజర్ల బుచ్చిరాజం, గాజ గంగయ్య, అబ్దుల్ రహీం, తాళ్ల రామకిష్టం మరియు మూల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరం పేరుపై ఘరానా మోసం..

### అన్ని రకాల హెల్త్ చెకప్లు 270 రూపాయలు మాత్రమే..
### మా దగ్గర ఎలాంటి పర్మిషన్ తీసుకోలేదు..
### వైద్యాధికారి డాక్టర్ రత్న మనోహర్,

**(తెలంగాణ పత్రిక ఖమ్మం:తల్లాడ నవంబర్ 5)**మండలం పరిధిలోని మంగాపురం గ్రామంలో ఆరోగ్య హెల్త్ చెకప్ పేరుతో చారిటబుల్ ట్రస్ట్ భారీ మోసానికి పాల్పడ్డారు ప్రజల నుంచి అన్ని రకాల హెల్త్ చెకప్ లు 270 రూపాయలు మాత్రమే అని ప్రజలను నమ్మబలికారు. స్థానికులు బిజెపి మండల అధ్యక్షుడు ఆపద వెంకట రామారావు ఫిర్యాదు మేరకు మంగాపురం గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం నందు ఆరోగ్య హెల్త్ చెకప్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శిబిరం నిర్వహించారని ప్రజలకు అన్ని రకాల హెల్త్ చెకప్లు 270 రూపాయలు మాత్రమే అని గ్రామస్తులకు నమ్మించి వాళ్ళకి చెకప్లు చేస్తున్నారు గ్రామపంచాయతీ సెక్రటరీ,సిబ్బంది, మరియు మండల వైద్యాధికారి పర్మిషన్స్ ఏమైనా ఉన్నాయా అని అడిగిన అనంతరం మాది ఒక ప్రవేటు చారిటబుల్ ట్రస్ట్ అని ట్రస్ట్ పేరు పై మేము




జిల్లాలోని మండలం,ప్రతి గ్రామంలో హెల్త్ చెకప్ లు నిర్వహిస్తున్నామని వారు అన్నారు. చెక్కపులు పేరుపై 270 రూపాయలు ఎలా తీసుకుంటారు అని వారిని అడగగా ఇది మా సంస్థ చైర్మన్ ఆర్డర్ అని కావాలంటే వారి నెంబర్ ఇస్తాను ఫోన్ చేయమని వాళు వివరణ ఇచ్చారు. అనంతరం ఆపతి వెంకట రామారావు చైర్మన్ కుందూరు రవీందర్ రెడ్డిని ఆరోగ్య హెల్త్ చెకప్ లు పేరుపై అమాయకుల ప్రజల దగ్గర నుంచి డబ్బులు ఎలా వసూలు చేస్తున్నారని అడగగా ఫోన్ కట్ చేయడం జరిగిందని, అనంతరం ఆరోగ్య చారిటబుల్ ట్రస్ట్ అనే పేరుపై మోసం చేస్తున్న ముగ్గురు వ్యక్తులు, మహిళలు,ఫిర్యాదు ఎస్సై కొండలరావు కు అందించడం జరిగింది.

## నిర్దిష్టమైన తేమ శాతం ఉన్న ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలి

### అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 5. తెలంగాణ పత్రిక**మంగళవారం రోజున రాజంపేట, లింగంపల్లి, కామారెడ్డి మండలాల్లోని రాజంపేట, కొండాపూర్, గుండారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, నాణ్యమైన ధాన్యం కొనుగోళ్లు చేయడం జరుగుతుందని, దాన్యంలోని చెత్తను తొలగించాలని, నిర్దిష్ట తేమ శాతం ఉండాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని లారీల్లో ఆయా రైస్ మిల్లులకు తరలించాలని సెంటర్ ఇన్చార్జి లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, రైతులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అంధజేత

### -గొప్ప మనసు చాటుకున్న ఇందిరమ్మ కాలనీ వాసులు



**యాచారం నవంబర్ 05 (తెలంగాణ పత్రిక):**–బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసి మాల్ గ్రామ పంచాయతీకి సంబంధించిన ఇందిరమ్మ కాలని వాసులు తమ గొప్ప మనసును చాటుకున్నారు.యాచారం మండలం మాల్ గ్రామ పంచాయితీ ఇందిరమ్మ కాలనికి చెందిన కందనమోని శోభ (పూలబండి) 6 రోజుల క్రింద చనిపోయింది.ఇందిరమ్మ కాలనీ వాసులు ఆమె కుటుంబ సభ్యులకు అండగా నిలిచి,ఇంటికి 200 వేసి 63 కుటుంబాలు మొత్తం కలిపి 12600 రూపాయలు కుటుంబ సభ్యులకి అందజేశారు.ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాల్ టౌన్ అధ్యక్షులు గిరి గాలయ్య,కాంగ్రెస్ పార్టి సీనియర్ నాయకులు గొల్లపల్లీ భాస్కర్,దుసరి సత్తయ్య,ఉత్తర మహేష్,తన్నీరు అనిలు,గుంటి వెంకటేష్,గుంటి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్న అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ మిర్యాలగూడలో బీసీల నిరసన సెగ



**తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ నవంబర్ 05**:మిర్యాలగూడ ఎన్ఎస్పి క్యాంపులో ఇటీవల జరిగిన బీసీ సభలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. బీసీ సభకు హాజరైన మల్లన్న బీసీల సమస్యలపై కాకుండా కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నల్గొండ ఎంపీ రఘువీర్ రెడ్డి మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి ఎలా సహకారంతో ఎమ్మెల్సీ విజయం సాధించిన మల్లన్న అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ నాయకులు నోటికి నల్ల రిబ్బన్లు కట్టుకొని పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి రౌండ్ వరకు మౌన ప్రదర్శనతో ర్యాలీ నిర్వహించారు.వెంటనే హై కమాండ్ స్పందించి తీన్మార్ మల్లన్న పై పార్టీ నిబంధనలకు కట్టుబడి ఉండేలాగా తగిన చర్యలు తీసుకోవాలని ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు మహిళా నాయకులు వివిధ గ్రామాల చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఈ దఫా ఎన్నికలు ఎంత ఖరీదై ఉంటాయో..?

**- కాంగ్రెస్ సలహాదారులు షబ్బీర్ అలీ పై ఆశలు..?**
**-వచ్చే నెలలో స్థానిక సంస్థల ఎన్నికలు..?**
**-బడ నేతల చుట్టూ చక్కరలు కొడుతున్న నేతలు**
**- పోటా పోటీగా అభ్యర్థులు**







**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 5. తెలంగాణ పత్రిక**వచ్చే నెలలో ఎట్టి పరిస్థితుల్లో సర్పంచ్ ఎన్నికలు జరిపిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించడంతో ఆశావహుల్లో అలజడి మొదలైంది.ఎప్పటి నుంచో ప్రజల్లో ఉంటూ వారికి అవసరమైన సేవలు చేస్తున్న నాయకులు టికెట్ ను ఆశిస్తున్నారు. వారితో పాటు నిత్యం నీడలా నాయకుల వెన్నంటి ఉంటూ నియోజక వర్గాల ఇంచార్జిలు, డీసీసీ ప్రెసిడెంట్లకు సలాం చేసేవారు సైతం పోటీకి సై అంటున్నారు. ఒకరు ప్రజల్లో ఉంటూ ప్రజాసేవచేస్తున్న బ్యాచ్ అయితే, మరో బ్యాచ్? నియోజకవర్గాల ఇంచార్జిలను, ఆ పై స్థాయి వారిని నమ్ముకునే పోటీల్లో దిగుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండటం, రేవంత్ రెడ్డి లాంటి పక్కా మాస్ లీడర్ ఈ సారి సీఎంగా పదవిలో ఉండటంతో సర్పంచ్ ఎన్నికలలో పోటీకి మునుపెన్నడూ లేనంత ఆసక్తిని కలిగించే అవకాశాలున్నాయి.

**ఉమ్మడి జిల్లాలో 1080 గ్రామ పంచాయతీలు..**

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా 1080 గ్రామపంచాయతీలున్నాయి. వీటిలో నిజామాబాద్ జిల్లాలో 545 గ్రామ పంచాయతీలున్నాయి. వీటిలో పాతవి 530 కాగా, 15 కొత్త పంచాయతీలున్నాయి. అలాగే కామారెడ్డి జిల్లాలో 535 గ్రామ పంచాయతీలున్నాయి. వీటిలో 526 గ్రామపంచాయతీలు పాతవి కాగా, 9 కొత్త గ్రామపంచాయతీలున్నాయి. ఆయా గ్రామ పంచాయతీలకు గతంలో ఉన్న రిజర్వేషన్లలో ఈసారి భారీగా మార్పులు జరుగనున్నాయి. త్వరలో జరిగే ఎలక్షన్లకు పాత రిజర్వేషన్లు వర్తించవని అధికారులు చెపుతున్న మాట. రాష్ట్రంలో జరుగుతున్న బీసీ గణన తర్వాత రిజర్వేషన్లలో భారీ మార్పులు జరుగనున్నాయి. రిజర్వేషన్లలో బీసీలకు గతం కన్నా మెరుగైన రిజర్వేషన్లు దక్కే అవకాశాలున్నట్లు రాజకీయ విశ్లేషకులు చెపుతున్నారు. పురుషుల కన్నా అధిక సంఖ్యలో ఉన్న మహిళలకు ఈసారి అత్యధిక ప్రాధాన్యం దక్కనుంది.

**బీసీలకు సరైన న్యాయం ఈసారైనా దక్కేనా?**

స్థానిక సంస్థల రాజకీయాల నుంచి అసెంబ్లీ ఎన్నికల వరకు బీసీలకు అడుగడుగునా అన్యాయం జరుగుతోందనే ఆవేదన బీసీ వర్గాల్లో వినిపిస్తున్న మాట. బీసీల పై ప్రభుత్వాల వివక్ష వారి రాజకీయ అవకాశాలపై దెబ్బ కొడుతోందనే ఆక్రోషం ఎప్పటి నుంచో ఉంది. గ్రామీణ రాజకీయాల్లో సైతం బీసీ వర్గాలు అన్యాయానికి గురువుతున్నారనే అభిప్రాయాలకు బీసీ గణన తర్వాత ఓ పరిష్కారం దొరుకుతుందనే ఆశతో బీసీ వర్గాలు ఆశగా ఎదురు చూస్తున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికలకు ఇంకా సైరన్ మోగకపోయినా పంచాయతీ రాజ్ శాఖలో ఎన్నికలకు ముందు జరగాల్సిన ముందస్తు ఏర్పాట్లన్నీ చకచకా జరుగుతున్నట్లు తెలుస్తోంది.

**రాష్ట్ర నేతలతో టచ్ లో ఉంటున్న ఆశావహులు..**

స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వగానే టికెట్ కోసం తంటాలు పడే బదులు ఇప్పటి నుంచే ఫైరవీలు చేసుకోవాలనే ఆరాటం ఆశావహుల్లో ఎక్కువైంది. టీపీసీసీ ప్రెసిడెంట్ బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ ను కలుస్తూ ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే తమ ఆశను ఆయన చెవిన వేస్తున్నారని తెలిసింది. ఆయనెవరికీ మాటివ్వకపోయినా, ఎన్నికల షెడ్యూలైతే రిలీజ్ కానివ్వండని, రిజర్వేషన్ల ఖరారు జరిగాక అప్పుడు చూద్దామని దాటవేస్తున్నారే తప్ప ఇప్పటి వరకు ఎవరికీ పక్కాగా హామీ ఇవ్వడం లేదని సమాచారం. కామారెడ్డి జిల్లాకు చెందిన ఆశావహులు మాజీ మంత్రి, ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్ తో టచ్ లో ఉంటున్నారు. ఆయన కూడా ఎవరికీ హామీ ఇవ్వకుండా రిజర్వేషన్ల ఖరారు తర్వాత చూద్దామని టీపీసీసీ ప్రెసిడెంట్ చెప్పినట్లే చెపుతూ గ్రౌండ్ వర్క్ చేసుకోండని సూచిస్తున్నట్లు సమాచారం. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈసారి అభ్యర్థుల మధ్య పోటీ ఎలా ఉంటుందన్న విషయాన్ని పక్కన పెడితే కాంగ్రెస్ లో టిక్కెట్ కోసం పోటీ మాత్రం భయంకరంగా ఉండే అవకాశాలున్నాయని, అందరినీ ఎలా సర్దుబాటు చేయాలో తెలియని పరిస్థితి ఏర్పడటం ఖాయంగా భావిస్తున్నట్లు కాంగ్రెస్ పెద్దలు చెపుతున్నారు.

## పోతంగల్ లో ఉచిత కంటి వైద్య శిబిరం

**బోధన్ ఇంటర్నేషనల్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో..**



**తెలంగాణ పత్రిక పోతంగల్ నవంబర్ 5.** పోతంగల్ మండల కేంద్రంలోని మంగళవారం ఉచిత కంటి మోతి బిందు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కంటి శిబిరంలో 64 మందికి పరీక్షలు నిర్వహించగా వారిలో 21 మందికి మోతి బిందు ఉన్నట్లు లయన్స్ కంటి ఆసుపత్రి ఆప్తమాల్ అసిస్టెంట్ సతీష్ కుమార్ గుర్తించారు. మోతి బిందు ఉన్నవారికి లైన్స్ కంటి ఆసుపత్రికి బోధన్ కు తరలిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో, మాజీ ఎంపీపీ గంధపు పవన్ , క్యాంప్ ఇంచార్ హనుమంత్ రావు, లైన్స్ కంటి ఆసుపత్రి సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డిలకు న్యాయం జరగాలంటే పూర్తి వివరాలు అందించాలి




**తెలంగాణ పత్రిక నవంబర్ (05)వట్** పల్లితెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇంటింటి కుల గణన సర్వే లో రెడ్డి కులస్తులు తమ వివరాలు నమోదు చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం వట్ పల్లిలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రెడ్డి సామాజిక వర్గానికి ఆర్థికంగా సామాజికంగా విద్య, ఉపాధి రంగాల్లో సరైన న్యాయం జరగాలంటే ప్రతి ఒక్కరు తమ పూర్తి వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. ఈ విషయంపై ప్రతి ఒక్కరికి అవగాహన చేయాలనీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగినదన్నారు. రాష్ట్రంలో ఉన్నా అన్ని సంఘాలు ఏకతాటికి వచ్చి మన కులం ఐక్యత చాటాలని సూచించారు. రెడ్డి సంగం మండల అధ్యక్షుడు రాజు పటేల్ అన్నారు ఈ కార్యక్రమంలో పలు గ్రామాల రెడ్డిలు పాల్గొన్నారు

# విద్యార్థి మృతి బాధాకరం..

**విద్యార్థుల ఆరోగ్యం విషయంలో అధికారులు జాగ్రత్తలు వహించాలి-మంత్రి పొన్నం**




**నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక:–** మహాత్మా జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ స్కూల్స్ (బాలురు) నిర్మల్ లో 9 వ తరగతి చదువుతున్న అయాన్ హుస్సేన్ మంగళవారం తెల్లవారుజామున ఫిట్స్ కారణంగా చనిపోవడం చాలా బాధాకరమని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ (మండలం) లోలం (గ్రామం) చెందిన విద్యార్థి ప్రతిరోజులాగే మంగళవారం తెల్లవారుజామున నిద్రలేచిన తర్వాత గ్రౌండ్‌కి వెళ్లిన కాసేపటికే తనకు వణుకు పుడుతుందని పీఈటీకి సమాచారం అందించగా, వెంటనే మెడికల్ రూంలోకి తీసుకొని వెళ్ళే లోగా అతనికి ఫిట్స్ రావడం జరిగిందని స్కూల్ సిబ్బంది చెప్పారు. వెంటనే నిర్మల్ లోని ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించాడని తెలిసిందన్నారు. అయాన్ హుస్సేన్ మృతి పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ సంతాపాన్ని వ్యక్తం చేస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలపై నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. అయాన్ హుస్సేన్ కుటుంబానికి రెండు లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా తో పాటు, కుటుంబంలో ఒకరికి ఔట్ సోర్సింగ్ ఉద్యోగం ఇస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, అనారోగ్యం ఉంటే తల్లిదండ్రులకు సరైన సమాచారం అందించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విద్యాశాఖ అధికారులకు సూచించారు.

# రైతులకు ఇబ్బంది కలకుండా ధాన్యం కొనుగోలు చేపట్టాలి జిల్లా అదనపు కలెక్టర్ నగేష్



**మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్05: తెలంగాణ పత్రిక** దాన్యం కొనుగోలులోరైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా కొనుగోలు చేసేందుకు యంత్రాంగం సిద్ధంగా ఉందని అదనపు కలెక్టర్ నగేష్ తెలిపారుమంగళవారం మెదక్ జిల్లా హవేలీ ఘనపూర్ మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టామని అన్నారు. రైతులకు ఇబ్బంది తలెత్తకుండా జిల్లాలో కొనుగోళ్లు చేపట్టాలని దాన్యం కొనుగోళ్లు జరుగుతున్న తీరును పరిశీలించి, రైతులకు ఏమైనా సమస్యలుంటే అక్కడికక్కడే పరిష్కరించాలని అధికారులకు సూచించారు.జిల్లాలో 490 సెంటర్లు ప్రారంభించడం జరిగిందని ఇప్పటివరకు 1870 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని రవాణా సంబంధిత విషయాల్లో ప్రణాళిక బద్ధంగా వ్యవహరించి పగడ్బందీగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. సన్న, దొడ్డు రకం దాన్యం బస్తాలు విడివిడిగా భద్ర పరచాలని, రకాలు గుర్తించడానికి వీలుగా చేరిగిపోకుండా గుర్తులు వేయాలని పేర్కొన్నారు. కొనుగోలు చేసిన దాన్యం ట్యాగింగ్ చేసిన మిల్లులకు రవాణా చేసేందుకు, రవాణాకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హవేలీ ఘన్పూర్ తాసిల్దార్, సింధు రేణుక డిప్యూటీ తాసిల్దార్ నవీన్ కొనుగోలు కేంద్రాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో ఒంటిపూట బడులు - అమలు, వేళలు ఇలా



**బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, నవంబర్,05)**రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం సమగ్ర కుటుంబ సర్వే కోసం తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో కుల గణన అంశాన్ని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఈ ప్రక్రియ కోసం టీచర్ల సేవలను వినియోగించుకోనుంది. దీంతో, రాష్ట్రంలోని బడులను ఒంటి పూట నిర్వహించాలని నిర్ణయించారు. ఈ నెల 6వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఒంటి పూట బడులు జరగనున్నాయి. బడులు నిర్వహించే సమయాలను అధికారులు ఖరారు చేసారుఒంటి పూట బడులుతెలంగాణలో పేరెంట్స్ కు బిగ్ అలర్ట్. వేసవి కాలం రాకముందే ఒంటి పూట బడులు అమలు కానున్నాయి. ఈ మేరకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ నెల 6వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా కుల గణన మొదలు కానుంది. సమగ్ర కులగణన కోసం 36,559 మంది సెకండరీ గ్రేడ్ టీచర్లతో పాటు 3,414 ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్లను ప్రభుత్వం నియమించింది. అలాగే మరో 8 వేల మంది ఇతర సిబ్బందిని కూడా ఈ ప్రక్రియలో భాగం చేసింది. దీంతో సర్వే పూర్తయ్యే వరకు ప్రైమరీ స్కూళ్లు ఒక్కపూటే నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.టీచర్లకు కొత్త విధులుదీంతో, ఇక ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు టీచర్లు స్కూళ్లలో పనిచేయాలి. అనంతరం కులగణన కోసం ఇంటింటికీ వెళ్లాలి. ప్రతి

# సుల్తానాబాద్ మండల అభివృద్ధికి కృషి

**-జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అన్నయ్య గౌడ్**
**-మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు**



**సుల్తానాబాద్,నవంబర్–05 (తెలంగాణ పత్రిక):**పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్, సుల్తానాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు లను సుల్తానాబాద్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో, అధికారులు, ఈజీఎస్ సిబ్బంది ఘనంగా సన్మానించడం జరిగింది. గతంలో స్థానిక సంస్థల్లో ప్రజా ప్రతినిధులుగా పనిచేసిన అనుభవంతో మండల అభివృద్ధికి తమ వంతు సహాయ, సహకారాలు అందిస్తామని అన్నయ్య గౌడ్, ప్రకాష్ రావు లు ఈ సందర్భంగా తెలిపారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సహకారంతో గ్రామాల్లో సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కారానికి, మౌలిక సదుపాయాల కల్పనకు, అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిలుక సతీష్,ఎంపీడీవో దివ్యదర్శనరావు, ఈజీఎస్ ఏపిడి సత్యనారాయణ, విజిలెన్స్ ఆఫీసర్ కొమురయ్య, అంబుడ్స్ మెన్ శివప్రసాద్, ఎంపీఓ సమ్మిరెడ్డి, ఏపీవో మల్లీశ్వరి, ఈజీఎస్ ఎస్ఆర్పి, కార్యాలయ సూపరిండెంట్ ఫక్రుద్దీన్, బాబా, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థి మృతి ఘటనపై జిల్లా కలెక్టర్ సీరియస్

**విధులలో నిర్లక్ష్యం వహించిన నలుగురు ఉద్యోగులను సస్పెండ్**
**నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి–నవంబర్–5–తెలంగాణ పత్రిక:–** పట్టణంలోని మహాత్మా జ్యోతిబా పూలే పాఠశాలలో 9వ తరగతి విద్యార్థి షేక్ అయాన్ మృతి చెందడం బాధాకరమని, ఘటనకు సంబంధించి నిర్లక్ష్యం వహించిన అధికారులను సస్పెండ్ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపూలే పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి షేక్ అయాన్ మృతి చెందడంతో ఘటనకు సంబంధించి ఆర్డిఓ రత్న కళ్యాణి ఆధ్వర్యంలో విచారణ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. విచారణ కమిటీ నివేదిక ఆధారంగా విధుల్లో నిర్లక్ష్యం వహించిన పాఠశాల ప్రిన్సిపల్ ఎం.సంతోష్, ఉపాధ్యాయుడు టి. రమేష్, పీఈటీ పెంటన్న, హెల్త్ సూపర్వైజర్ సుజాత లను విధుల నుంచి సస్పెండ్ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం అయితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# దాశరధి మహాకవి చిత్రపటానికి కి నివాళులు అర్పించిన తాటికొండ సీతయ్య




**తుంగతుర్తి: నవంబర్ 5. ( తెలంగాణ పత్రిక ) ప్రతినిధి :** తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి షేక్ జానీ.తుంగతుర్తి మండల కేంద్రంలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తాటి కొండ సీతయ్య ఎక్స్. ఎంపీపీ బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు మంగళవారం రోజున దాశరధి మహాకవి కి నివాళులు అర్పించిన అనంతరం వారు మాట్లాడుతూ.నా తెలంగాణ కోటి రతనాల వీణ.. అని గళ మెత్తి తెలంగాణ అస్తిత్వాన్ని ఏలూగే త్తి చాటిన మహాకవి, దాశరధి కృష్ణమా చార్య అని అన్నారు, తెలంగాణ సాయుధ పోరాటం లో నిజాం కు వ్యతిరేకంగా పోరాడిన వీరుడు దాశరధి.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన అవసరాన్ని ప్రజల్లో రేకెత్తించిన స్ఫూర్తి దాత దాశరధి గారి త్యాగాలను భవిష్యత్ తరాలకు తెలియ చేసి వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషిచేద్దామని అన్నారు.. తుంగతుర్తి %ఎతీం% పార్టీ కార్యాలయంలో వారి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమం లో జిల్లా %ఎతీం% పార్టీ నాయకులు గుండగానీ రాములుగౌడ్.గునిగంటి సంతోష్ గుండగానీ దుర్గయ్య. గోపగాని శ్రీనివాస్.ఉప్పుల నాగమల్లు బొంకూరి మల్లేష్..సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు

## పర్శ హన్మాండ్లు ను పరామర్శించిన తోట ఆగయ్య..



**గంభీరావుపేట ,తెలంగాణ పత్రిక నవంబర్ 5:**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం శ్రీగాధ గ్రామానికి చెందిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు తండ్రి నర్సయ్య ఆదివారం రోజున మృతిచెందగా సోమవారం రోజున బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య పర్శ హన్మాండ్లు కుటుంబాన్ని ఓదార్చి పరామర్శించారు

# ఉపాధ్యాయునిలకు ఘన సన్మానం




**తెలంగాణ పత్రిక పోతంగల్ నవంబర్5.**పోతంగల్ మండలంలోని బదిలీపై వెళ్తున్న జల్లాపల్లి ఫారం ఉర్దూ మీడియం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వజహద్ ఉన్నిసాతో పాటు ఉపాధ్యాయురాలకు సామాజిక సేవ కార్యకర్త మాజీ మండల కోఆప్షన్ నెంబర్ ఎంఏ. హకీమ్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ ఉద్యోగులు బదిలీలో భాగంగా వారిని ఘనంగా సన్మానించడం జరిగిందన్నారు వారు చేసిన సేవలను మరవలేమని గుర్తు చేశారు. అనంతరం నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎంఈఓకు ఎల్. శంకర్ కు హకీమ్ తో పాటు గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నవారు సేరు సజ్జత్ శంకర్ వాజిద్ వసీం బాబా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# అసౌకర్యాలకు నిలయం - కొత్తగూడా బాయ్స్ స్పోర్ట్స్ స్కూల్ వసతి గృహం

## నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్న వసతి గృహం వార్డెన్ వసతి గృహంలో సరైన వసతులను తక్షణమే కల్పించాలని విద్యార్థుల తల్లిదండ్రుల డిమాండ్









**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- నవంబర్ 5. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-** బాలుర వసతి గృహంలో కలుషిత ఆహారం, కలుషిత నీరువాడకం వలన, విష జ్వరాల బారిన పడుతున్నారని, విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్న సంఘటన ఆలస్యంగా వెలుగులోనికి వచ్చింది. వివరాల్లోకి వెళితే, కొత్తగూడా గిరిజన మండల కేంద్రంలోని, దాదాపు 250 మంది పై చిలుకు, విద్యార్థులు గల మోడల్ బాయ్స్ స్పోర్ట్స్ స్కూల్ వసతి గృహంలో, కలుషితమైన ఆహారం తిని, నీరు త్రాగడం వలన, తమ పిల్లలకు విష జ్వరాలు ప్రబలుతున్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. వసతి గృహంలోనీ ప్రాంగణంలో పరిసరాల పరిశుభ్రత ను గాలి పొదిలేసిన వార్డెన్. నిర్లక్ష్యం వైఖరితో వ్యవహరిస్తున్న ప్రభుత్వ ఉన్నతాధికారుల యంత్రాంగం. దానికి తోడు వసతి గృహం యొక్క తలుపులు కిటికీలు సరియైన రీతిలో లేకపోవడం చేత, పగటిపూట కోతులతో, రాత్రి వేళల్లో దోమలతో, విద్యార్థులు క్షణం క్షణం, భయం భయంతో బిక్కు బిక్కుమంటూ కాలం వెళ్ళదీయాల్సిన పరిస్థితి దాపురించింది. దోమలు రాకుండా కిటికీలకు కనీసం జాలీలను కూడా ఏర్పాటు చేయకపోవడంతో, వసతి గృహం యొక్క వార్డెన్ నిర్లక్ష్య వైఖరి స్పష్టంగా తేట తెల్లమవుతుంది. కోతులు స్థానాలు చేసిన నీటితోటి మా పిల్లలు స్థానాలు చేయడం, ఆ నీటిని మంచినీరుగా వాడకం ఎంతో దారునమని విద్యార్థుల తల్లిదండ్రులు అంటున్నారు. ఒకే రూములో 30 మంది విద్యార్థులు నిద్రించడం ఆరోగ్యకరమా ? ఇది సరైన తీరేనా? అని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. ఇదే స్థానంలో ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలు ఉంటే, ఇదే తీరుగా అరకొర వసతుల మధ్యన ఉండనిస్తారా? మా పిల్లలు, వారి పిల్లల లాంటివారు కాదా? అని ప్రశ్నిస్తున్నారు. నిరుపేద విద్యార్థులు అంటే ఇంత చులకన భావమా? ప్రభుత్వ అధికార యంత్రాంగం, ఎంత నిర్లక్ష్య వైఖరి ప్రదరిస్తుందో? తేట తెల్లమవుతుందని, విద్యార్థుల తల్లిదండ్రులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ ఉన్నతాధికారుల యంత్రాంగం తక్షణమే స్పందించి, వసతిగృహాన్ని సందర్శించి, విద్యార్థుల కు కావలసిన వసతులను సమకూర్చే విధంగా చర్యలను చేపట్టాలని, వీరితోపాటుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కూడా, విద్యార్థుల తల్లిదండ్రులు, కొత్తగూడ మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# పురుగుల మందు తాగి వ్యక్తి మృతి



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ నవంబర్ 05:మిర్యాలగూడ దివిజన్ లక్ష్మీపురం గ్రామానికి చెందిన పాతకోటి సైదులు పురుగుల మందు తాగి మృతి చెందారు. వివరాల ప్రకారం పాతకోటి సైదులు (55) లక్ష్మీపురం గ్రామానికి చెందిన వ్యక్తి ఆలగడప చెరువు వద్ద చేపల కాపరిగా కూలి పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు 20 సంవత్సరాల క్రితం మృతిని భార్య చనిపోయింది, మూడు సంవత్సరాల క్రితం చిన్న కుమారుడు చనిపోయాడు అప్పటినుండి ఒంటరిగా జీవనం కొనసాగిస్తూ మనస్థాపం చెంది తన గ్రామంలోని రామాలయం గుడి వద్ద పురుగుల మందు త్రాగడంతో స్థానికులు గమనించి వెంటనే మిర్యాలగూడ ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించగా వైద్యులు పరీక్షించి మార్గమధ్యలోనే చనిపోయాడని నిర్ధారించారు. మృతుని కుమారుడు యులేందర్ ఇచ్చిన దరఖాస్తు పై కేసు నమోదు చేసి శవాన్ని పోస్టుమార్టం అనంతరం కుమారునికి అప్పగించారు మిర్యాలగూడ రూరల్ ఎస్సై పి.లోకేష్ వివరాలు తెలిపారు.

# వైద్య విభాగంతో రోగులకు సమర్థవంతమైన సేవలు అందాలి ...

## అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ గర్భిణీ మహిళల ఏ.ఎన్.సి. రిజిస్ట్రేషన్ పై దృష్టి సారించాలి



**(తెలంగాణ పత్రిక ఖమ్మం ప్రతినిధి నవంబర్ 5)**జిల్లాలో ప్రభుత్వ వైద్య విభాగం ద్వారా రోగులకు సమర్థవంతమైన సేవలు అందించాలి మంగళవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వైద్య ఆరోగ్య శాఖపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 26 పి.హెచ్.సి. లు, 4 అర్బన్ పి.హెచ్.సి. లలో అందుబాటులో ఉన్నాయి మందుల వివరాలతో బోర్డులను రేపటి వరకు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఖమ్మం జిల్లాలో వైద్య శాఖ పట్ల ప్రత్యేక శ్రద్ధ జిల్లా యంత్రాంగం చేపట్టిందని, ఎక్కడ చిన్న పొరపాటు, తప్పు జరిగినా కఠినంగా చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు మెడికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ సంబంధించి జిల్లాలో ప్రైవేటు ఆసుపత్రుల తనిఖీ చేసి రిజిస్ట్రేషన్, రెన్యువల్స్, అక్కడ ఉన్న సౌకర్యాలను పరిశీలించి, నవంబర్ చివరి నాటికి నివేదిక సమర్పించాలని అన్నారు. పి.సి.పి.ఎన్.డి.టి క్రింద స్కానింగ్ సెంటర్ల తనిఖీలు వారం రోజులలో పూర్తి చేయాలని అన్నారు.ప్రతి పి. హెచ్.సి. లో బయో మెట్రిక్ అటెండెన్స్ ద్వారా వైద్యులు, సిబ్బంది హాజరు నమోదు చేయాలని, పి. హెచ్.సి. వారీగా సిబ్బంది హాజరు వివరాలను సమర్పించాలని అదనపు కలెక్టర్ అన్నారు. ఫీల్డ్ స్థాయిలో వెళ్ళే సిబ్బంది లైవ్ లోకేషన్ తీసుకోవాలని అన్నారు హై రిస్క్ ప్రెగ్నెన్సీ కేసుల ప్లానింగ్ పక్కగా జరిగేలా చూడాలని అన్నారు. గర్భిణీ మహిళలకు అంగన్వాడి కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందాలని, అనీమియా ఉన్న మహిళల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. మొదటి కాన్పు జరిగే మహిళలను సాధారణ ప్రసవాల దిశగా ప్రోత్సహించాలని, వారిచే సబ్ సెంటర్ల పరిధిలో అవసరమైన వ్యాయామం, యోగా చేయించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డా. బి. కళావతి బాయి, జిల్లా టిబి అధికారి డా. వి. సుబ్బారావు, డిప్యూటీ డి.ఎం.అండ్ హెచ్.ఓ. డా. సైదులు, వైద్య ఆరోగ్య అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# రెడ్డిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీకి చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





**మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 05:** తెలంగాణ పత్రిక నర్సాపూర్ మండల పరిధిలోని రెడ్డి పల్లి ఆసుపత్రి తనిఖీలో భాగంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్హాహా ఆసుపత్రిలో పలుహా వార్డులను పరిశీలించి పేషెట్స్ తోహా ఆసుపత్రి పనితీరుపైహా రోజువారి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి సిబ్బంది అటెండెన్స్ నుహా పరిశీలించగా డాక్టర్స్, సిబ్బంది అందరూ విధులలోహా ఉన్నారని డాక్టర్స్ బయోమెట్రిక్ అటెండెన్స్ ద్వారా వారి విధివిధానాలను పరిశీలించడం జరుగుతుందని సిబ్బంది విధులకు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పీహెచ్సీ ఆస్పత్రి ఆవరణలో ఆస్పత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని రోగులకు మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చూడాలని వైద్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట పి హెచ్సి వైద్యాధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాటానికి మాలలంతా కదలి రండి,

## దగ్గుపాటి బాబురావు




**తెలంగాణ పత్రిక హుజూర్నగర్ నియోజకవర్గ ఇన్చార్జి నవంబర్ 05హుజూర్** నగర్ టౌన్ హాల్ నందు, దగ్గుపాటి బాబురావు అధ్యక్షతన మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి, మరియు మాల మానాడు వ్యవస్థాపకులు స్వర్గీయ పీవీ రావు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది . అనంతరం దగ్గుపాటి బాబురావు మాట్లాడుతూ నేడు ఉదయం 10 గంటలకు హుజూర్ నగర్ పట్టణంలో గల కౌండిన్య ఫంక్షన్ హాల్ నందు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో నూతన నియోజకవర్గ అధ్యక్షుడుని ఎన్నిక ఏడు మండలాల అధ్యక్ష ఎన్నికలు జరుగునని ఏడు మండలాల మాల నాయకులు అందరూ పాలుగొనాలని హుజూర్ నగర్ నియోజకవర్గంలో ఉన్న ఏడు మండలాల మాల నాయకులు మాలలు మాల అభిమానులు మాల సోదరీమణులు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాటం నిర్మాణం చేయాలని ముఖ్య నాయకులు సందేశం ఇచ్చారు. ఇట్టి సమావేశానికి సంప్రదించాల్సిన నెంబరు 9010439879.9966147316, మాల మహానాడు నాయకులు. పోతుల జ్ఞానయ్య. ఇట్టి మల్ల బెంజి,ఇట్టి మల్ల శీను. గొట్టుముక్కల రాములు దాసరి పున్నయ్య, కామల్ల క్రాంతి, దారా బాబురావు, పాశం కోటమ్మ. చప్పిడి సావిత్రి . దాసరి నరేందర్. జెట్టి ప్రసాద్. కందుల వెంకటేశ్వర్లు,పాశం నరసింహారావు. బొల్లెద్దు అరుణ్. లక్కమల్ల రాము,ఇట్టి మల్ల వినోదు. కోల్లపూడి ప్రవీణ్, కామల్ల రాజా,ఉండేటి బాబు,ఉండేటి కిషోర్ ,ఎర్ర మల్ల సైదులు.మాడుగుల దశరథ. కోలపూడి రవి, ఉండేటి ప్రవీణ్ తుమ్మ కుమ్మ అరుణ్,రెంటాల జోసఫ్ చేపూరీ కార్తీక్ .శేఖర్.దార్ల ప్రసంగి.దార్ల తులసీరామ్. జెట్టి వెంకటనర్స్.ముడుసు నాగరాజు. గంపల సురేష్.కంకణాల శ్రావణ్ కుమార్.శీను, పాల్గొనడం జరిగింది,

# వ్యవస్థలో మార్పు కోసమే మండిలి ఎన్నికల్లో పోటీ: ఎమ్మెల్సీ అభ్యర్థి మాదానం గంగాధర్




**నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 05**వ్యవస్థల్లో మార్పు రావాలని కోరుకుంటూ కూర్చుంటే రాదని, ప్రత్యక్ష ప్రయత్నం ద్వారానే అది సాధ్యమని పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి మాదానం గంగాధర్ అన్నారు. నగరంలోని ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రస్తుత రాజకీయాల్లో యువత అనివార్యమని, ఇందుకోసమే తాను డీఎస్పీ పదవికి రాజీనామా చేసి ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో నిలుస్తున్నానని అన్నారు. పోలీసు అధికారిగా 26 ఏళ్లపాటు పనిచేసిన అనుభవాన్ని ప్రజా సమస్యల పరిష్కారానికి ఉపయోగిస్తానని అన్నారు. నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, మెదక్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలో నిలుస్తున్న తనను ఆశీర్వదించాలని కోరారు. 1998లో సర్వీసులోకి..జిల్లాలోని ఆర్మూర్ కు చెందిన మాదానం గంగాధర్ 1998లో 22 ఏళ్ల వయస్సులో ఎస్సైగా ఉద్యోగం సాధించారు. ప్రమోషన్ లతో డీఎస్పీ స్థాయికి చరారు. ఆయన అందించిన అసాధారణ సేవలను గుర్తించిన ప్రభుత్వాలు కఠిన సేవా పథకం, ఉత్తమ సేవా పథకం, ముఖ్యమంత్రి సర్వోన్నత పథకాలను అందించాయి. ఇప్పటి వరకు ఆయన 200 వరకు రివార్డులు తీసుకున్నారు.

# జిన్నారం నారాయణ కాలేజ్ గుర్తింపు రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐగా ధర్నా చేయడం జరిగింది

**తెలంగాణ దినపత్రిక ఆందోల్ నియోజకవర్గం (నవంబర్ 5)**జిల్లా అధికారులు స్పందించి జిన్నారంలో ఉన్న నారాయణ గర్ల్స్ జూనియర్ కాలేజ్ క్యాంపస్ అమ్మాయి మరణం పైన విచారణ జరిపించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్ డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్ మాట్లాడుతూభారత విద్యార్థి ఫెడరేషన్( ఎస్ఎఫ్ఐ )ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఉన్న జిన్నారం లో నారాయణ గర్ల్స్ జూనియర్ కాలేజీ క్యాంపస్ లో నిన్న రాత్రి 7 గంటలకు వైష్ణవి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరము చదువుతుంది అమ్మాయి రెండో ఫ్లోర్లో ఉంటుంది కానీ వైష్ణవి అనే అమ్మాయి మూడో అంతస్తులో ఉరి వేసుకుని చనిపోయింది కనీసం తల్లిదండ్రులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా అమ్మాయిని హాస్పిటల్ కి తీసుకెళ్లడం జరిగింది అక్కడికి వెళ్లేసరికి అమ్మాయి ప్రాణాలు కోల్పోయింది తర్వాత విద్యార్థిని తల్లిదండ్రులకు ఫోన్ చేసి మీ అమ్మాయి హాస్పిటల్ తీసుకొచ్చాం రండి అని చెప్పారు తప్ప మరణించింది అని చెప్పలేదు విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలని కోటి రూపాయలు డిమాండ్ చేస్తూ నారాయణ కళాశాల గేటు ఎదుట %వాఖీ×% విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. అమ్మాయి కుటుంబానికి న్యాయం చేయాలని జిల్లాలో ఉన్నంత తాధికారులు తక్షణమే ఆ కళాశాలలో అమ్మాయిలు ఎందుకు చనిపోతున్నారని పూర్తిగా విచారణ జరిపించి నారాయణ గర్ల్స్ క్యాంపస్ కళాశాల గుర్తింపును రద్దు చేయాలని ఐక్య విద్యార్థి సంఘాలుగా డిమాండ్ చేస్తున్నాంఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దత్తు రెడ్డి, ఎస్ఎఫ్ఐనాయకులు , సంపత్ ,శ్రీను తదితరులు పాల్గొన్నారు

# ఎం జె ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడుగా ఒగ్గు విశాఖ



**తెలంగాణ పత్రిక హుజూర్నగర్ నియోజకవర్గ ఇన్చార్జి నవంబర్ 05**మాదిగ జర్నలిస్టుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడిగా హుజూర్నగర్ నియోజకవర్గం గరిడేపల్లి మండలం సర్వారం గ్రామానికి చెందిన ఒగ్గు విశాఖను ఎంజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు గాదె రమేష్ నియమించినట్లు వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో రమేష్ మాట్లాడుతూ సుప్రీంకోర్టులో ఏ బి సి డి లు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు వచ్చిన మరుక్షణమే తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి సుప్రీంకోర్టు తీర్పు ను స్వాగతిస్తూ అన్ని ఉద్యోగ నియామాల్లో ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తామని చెప్పి నేటికీ అమలు చేయకుండా జాప్యం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. నూతనంగా ఎన్నికైన ఎంజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఒగ్గు విశాఖ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు గాదె రమేష్ రాష్ట్ర నాయకులు మోలుగూరిగోపి ప్రత్యేకకృతజ్ఞతలు తెలిపారు పడిశాల రఘుకి ఎస్సీ వర్గీకరణ అమలు పరచడమే ఎంజేఎఫ్ లక్ష్యమని ఈ నేపథ్యంలో ఏ బి సి డి లు వర్గీకరణ కోసం మాదిగ జర్నలిస్టులు అంత ఐక్యతగా ఉండి మందకృష్ణ మాదిగ నేతృత్వంలో కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంజేఎఫ్ జిల్లా గౌరవ సలహాదారులు బంక వెంకటరత్నం బరిగెల వీరయ్య మాదిగ జర్నలిస్టులు చిలక సైదులు రవి నిమ్మాది వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పాన్ గల్: ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా దినోత్సవ కార్యక్రమం



**తెలంగాణ పత్రిక:** పానుగల్ మండలం ప్రతినిధిపాన్ గల్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తల నెల వారి సమీక్ష సమావేశాన్ని మండల వైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ కార్యకర్తలకు ప్రతి శుక్రవారం నిర్వహించే ఫ్రైడే.. డ్రై డే గురించి గర్భిణీ స్త్రీల రక్తహీనతల గురించి పలు రకాల సలహాలు, సూచనలు ఇచ్చారు. ప్రతి ఆశా కార్యకర్త వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రామయ్య, %మీాన్వూ% వైద్యాధికారులు శ్రీకాంత్, నాగరాజ్, సూపర్ వైజర్స్ సుమనశ్రీ, శాంతమ్మ, హెల్త్ అసిస్టెంట్స్, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కుటుంబ సర్వేకు సర్వం సిద్ధం:కలెక్టర్



**నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 05**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ నెల 6 నుంచి చేపట్టనున్న సమగ్ర కుటుంబ సర్వేకు జిల్లా అధికారులు సర్వం సిద్ధం చేశారు. ఇప్పటికే ఉపాధ్యాయులు, ఆశా వర్కర్లకు, సిబ్బందికి శిక్షణ కూడా అందజేశారు. మంగళవారం డివిజన్ల వారీగా విధులు నిర్వహించే ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్ల తుది జాబితాను ప్రకటించారు. ఆర్మూర్ డివిజన్లో 946 మంది, బోధన్ డివిజన్లో 563 మంది, నిజామాబాద్ డివిజన్లో 758 మంది ఎన్యుమరేటర్లను నియమించారు. అలాగే ఆర్మూర్ లో 110, బోధన్ లో 72, నిజామాబాద్ లో 86 మంది సూపర్వైజర్లను నియమించారు. ఆర్మూర్, బోధన్, నిజామాబాద్, భీమ్ గల్ మున్సిపాలిటీల వారీగా కూడా సిబ్బందిని సిద్ధం చేశారు.

# ఇందిరమ్మ కమిటీలో రాజకీయ జోక్యం తగదు...

**- బీఎస్పీ చిన్నంబావి మండల అధ్యక్షుడు బొల్లి కురుమయ్య**

వనపర్తి జిల్లా,చిన్నంబావి మండల ప్రతినిధి(తెలంగాణ పత్రిక)05పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు, ఇంటి స్థలాలు ఇవ్వాలని బీఎస్పీ మండల అధ్యక్షుడు కురుమయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గంలో సుమారు 2 లక్షల 50 వేల ఓటర్లు ఉన్న నియోజకవర్గాలకు 3000 ఇండ్లు ఎలా సరిపోతాయని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు, ఇంటి స్థలం లేక, పేదలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు, అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్ల కమిటీలు రాజకీయాలకు అతీతంగా వేయాలని, అలాకాకుండా కమిటీల ఎంపికకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు సంబంధించి ఆయా గ్రామాలు వారిగా సిట్టింగ్ ఎమ్మెల్యేలు సూచించిన తన కార్యకర్తల పేర్లను సిఫారసులు చేస్తున్నారని అది సరైనది కాదన్నారు, ఈనెల 6వ తేదీ నుండి ప్రతి నియోజకవర్గంలో అర్హులైన పేదలందరికీ గ్రామాలలో అధికారులు ఇంటింటికి తిరిగి



సర్వే నిర్వహించి ఎవరు అసలైన లబ్ధిదారులు గుర్తించి రాజకీయాలకు అతీతంగా ఇండ్లు మంజూరు చేసి ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అలా జరగని ఎడల బిఎస్పీ పార్టీ తరపున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ను కలిసిన గౌడ సంఘం నాయకులు

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, నవంబర్-05 (తెలంగాణ పత్రిక): పెద్దపెల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా ఇటీవల నియామకమైన అంతటి అన్నయ్య గౌడ్ ను కొలానూర్ గ్రామ గౌడ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా వారి నివాసంలో కలిసి ఘనంగా సన్మానించారు. గౌడ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని నాయకులు కోరగా, మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే విజయ రామణారావు సహకారంతో గౌడ సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు బైరి రవి గౌడ్, తోట తిరుపతి గౌడ్,సిరిశెట్టి సారయ్య గౌడ్,తోట అనిల్ గౌడ్,పూల సదయ్య గౌడ్, మరక శ్రీనివాస్ గౌడ్,సదయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ట్రాఫిక్ నియంత్రణపై ఉన్నత అధికారులతో సమీక్షా నిర్వహించిన: ఎమ్మెల్యే ధన్ పాల్

నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 05 నిజామాబాద్ నగరంలో ట్రాఫిక్ నియంత్రణ కై అర్బన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిజామాబాదు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పా గంగారెడ్డి,మున్సిపాల్ కమిషనర్ దిలీప్ కుమార్,ట్రాఫిక్ ఏసీపీ నారాయణలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. విచ్చలవిడిగా ఫుట్ ఫాత్ నిర్మాణాలు కబ్జాలు చేయడం వలన ట్రాఫిక్ నియంత్రణ కావడం లేదని తక్షణమే అక్రమ నిర్మాణాలను తొలగించాలని మున్సిపల్ కమిషనర్ ను,ట్రాఫిక్ ఏసీపీని ఆదేశించారు. నగరంలో రోడ్లపై కూరగాయలు,తోపుడు బండ్లతో వ్యాపారాలు కొనసాగించడం వలన అత్యవసర సమయాల్లో అంబులెన్సు కూడా వెళ్ళలేని పరిస్థితి ఉందని వీధి వ్యాపారాలు చేసుకునే వారిని తక్షణమే రైతు బజారులోకి మార్చాలని అధికారులను ఆదేశించారు.నగరంలో పలు చోట్ల చెత్త వ్యర్థలను సరిగా తొలగించడం లేదని మార్కెట్ వంటి పరిసరాలలో కుప్పలు తెప్పలుగా చెత్త పేరుకుపోయి ఉండటం వల్ల,డ్రైనేజీ వ్యర్థలను పూర్తిగా తొలగించని కారణంగా ప్రజలు



అనారోగ్య బారిన పడాల్సి వస్తుందని ఇలాంటివి పునరావృతం కాకుండా మున్సిపల్ అధికారులు ప్రతేక చొరవ తీసుకోవాలన్నారు.అభివృద్ధికి,నాయకులు,ప్రజలు అధికారులు అందరు సమన్వయంతో పని చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ. వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ నగరంలో అర్ధరాత్రి మెడికల్ షాప్ లో భారీ చోరీ

.నిజామాబాద్ జిల్లా (తెలంగాణ పత్రిక ) నవంబర్ 05 నిజామాబాద్ నగరంలోని ఖలీల్వాడి ప్రాంతంలో వరణ్య మెడికల్ షాప్ లో చోరీ జరిగింది. సోమవారం అర్ధరాత్రి బైక్ పై వచ్చిన ముగ్గురు మెడికల్ షాప్ లో చొరబడి రూ.ఐదు లక్షలు ఎత్తుకెళ్లారు. ఒకటోవ టౌన్ ఎస్సై.మొగులయ్య ఘటనా స్థలాన్ని పరిశీలించారు.కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.



# మృతుని కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సహాయం

**- భవన నిర్మాణ కార్మికులను ప్రభుత్వం చిన్న చూపు చూస్తుంది.**
**- ప్రమాద బీమా రూ.10 లక్షలు.. సాధారణ మరణానికి రూ.5 లక్షలివ్వాలి**
**- మండల భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు చెరుకు నారాయణ**

సిద్దిపేట/చిన్న కోడూరు, నవంబర్ 05 (తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం అల్లీపూర్ భవన నిర్మాణ కార్మికుడు కనకయ్య మేస్త్రి ఇటీవల మరణించడం జరిగింది. వారి భార్య భారత కు రూ.10 వేలు ఆర్థిక సాయం మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా మండలం భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు చెరుకు నారాయణ మాట్లాడుతూ కనకయ్య మరణం ఎంతో బాధాకరమైన విషయమని అన్నారు. ప్రభుత్వం బిల్డింగులు, కల్వాట్లు, సిసి రోడ్లు కార్మికుడు పనిచేయకుంటే ప్రభుత్వం ఏం చేస్తదని సవాల్ విసిరారు. భవన నిర్మాణ కార్మికులు పనులు బంద్ చేస్తే ప్రభుత్వం ఏం చేస్తుందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ఇచ్చే సంక్షేమ బోర్డు నిధులు మాకు సక్రమంగా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. మా పిల్లలకు ఉద్యోగాలురావు.. మమ్ములను చిన్నచూపు చూడడం ఎంతో బాధాకరమైన విషయం అన్నారు. మాకు



ఇచ్చే లేబర్ కార్డు బెనిఫిట్ లు మాకు ఇవ్వాలని, మీ సేవలో కార్డులు రెన్యువల్ కావడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. కార్మికులకు అన్యాయం జరుగుతుందని, రూ.10 లక్షల ప్రమాద బీమా కల్పించాలన్నారు. కుటుంబంలో డెలివరీకి లక్ష రూపాయలు, మ్యారేజ్ గిఫ్ట్ 1,50,000 సాధారణ మరణంకు రూ.5 లక్షలు, 60 సంవత్సరాలు నిండిన వారికి నెలకు రూ.5వేలు పించన్ అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రమేష్, లింగయ్య, నరసయ్య, రాజు, లింగం, రాజు, రాజమల్లు, చిన్న మల్లయ్య, రాజమల్లు, నరసింహులు, లింగం, శ్రీనివాస్, రాయమల్లు, అల్లిపూర్ గ్రామ భవన నిర్మాణ సంఘం అధ్యక్షులు నీలయ్య, 19 అధ్యక్షులు మండల కమిటీ సభ్యులు సభ్యులు అల్లీపూర్ గ్రామ సంఘ సభ్యులు అందరూ పాల్గొన్నారు.

# వికటించిన వైద్యం వ్యక్తి మృతి....

**- రూ 1 లక్ష 25 వెలకు కుదిరిన బేరం**

నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 05ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యం వికటించి వ్యక్తి మృతి చెందిన ఘటన నగరంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్లితే... నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని తుర్దా పూర్ గ్రామానికి చెందిన మంఘలరపు మహేందర్ (41) భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నట్లు తెలిపారు. వ్యవసాయం పనులు చేసుకుంటారు. అయితే ఈ నెల 3న రాత్రి దమ్ము వస్తుందని నగరంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతున్నక్రమంలో సోమవారం రాత్రి అతని సోదరుడు రాత్రి 12 గంటల సమయంలో వెళ్లి చూడగా బాగానే ఉన్నారని,తనతో కాసేపు మాట్లాడాడని నాపోయాడు.గంట వ్యవధిలోనే ఆసుపత్రి సిబ్బంది వచ్చి మీ అన్నయ్య మృతి చెందారు అంటూ తెలిపారు. దీంతో తమకు న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. దీంతో నగర పోలీసులు,బెటాలియన్



సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు.వెంటనే ఆసుపత్రి యాజమాన్యం బాధిత కుటుంబ సభ్యులతో బేరం మొదలు పెట్టింది. చివరికి రూ.లక్షా 25వేలకు బేరం కుదుర్చినట్లు సమాచారం.

# పొగాకు వాడకం నివారణపై సాంస్కృతిక సారదుల కళా ప్రదర్శన

బోయినిపల్లి, తెలంగాణ పత్రిక నవంబర్ 5: రాజన్న సిసిల్ల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో బోయినిపల్లి మండలం కొత్తపేట గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారథి పొత్తూరి రాజు కళా బృందం కళా ప్రదర్శన ఇచ్చారు.డ్రగ్స్,తంబాకు మత్తు పదార్థాలకు యువత బానిస కావద్దని,పొగాకు వాడకం వల్ల జీవితాలు పాడు అవుతాయని ,అదేవిధంగా తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీ ల ను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పాట,మాట ద్వారా చక్కని కళా ప్రదర్శన ఇచ్చారు. అదేవిధంగా గ్రామంలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరు కూడా గ్రామపంచాయతీ సిబ్బందికి తడి పొడి చెత్తను వేరువేరు చేసి గ్రామపంచా సిబ్బందికి అందించాలని అదేవిధంగా పరిసరాల పరిశుభ్రత సీజనల్ వ్యాధులపై చక్కని పాటలు పాడి ప్రజలను చైతన్య పరిచారు. అదేవిధంగా సీజనల్ వ్యాధులు పట్ల ప్రతి ఒక్కరు తగు జాగ్రత్తగా ఉండాలని , తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. స్వచ్ఛదనం పచ్చదనంపై గ్రామ ప్రజలకు పాటల ద్వారా అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో



సాంస్కృతిక సారథి వేములవాడ టీం లీడర్ పొత్తూరి రాజు. కళాకారులు గడ్డం దేవయ్య పూడూరు సంజీవ్ అంతర్పుల ఝాన్సీ లావణ్య కిన్నర శ్రీలత అనుముల శిరీష , గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు విక్రయించాలి

**- మద్దతు ధర పొందాలి**
**- కొనుగోలు కేంద్రాల సందర్శనలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక నవంబర్05:రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల కేంద్రంలోని గ్రామంలో రైతులు తాము పండించిన పంట ఉత్పత్తులను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపు నిచ్చారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్ద బోనాల, చిన్న బోనాల, ముష్టిపల్లి, సర్దాపూర్ ల్లోని కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని కోరారు. ఆయా కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించామని తెలిపారు. జిల్లాలో ఐకేపీ, మెప్మా, పీఏ సీ ఎస్, డీసీఎంఎస్ విభాగాల ఆద్వర్యంలో ఇప్పటికే 246 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని వెల్లడించారు. సీసీఐ ఆద్వర్యంలో దాదాపు ఐదు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని తెలిపారు. వరి, పత్తి పండించిన రైతులు తమ పరిధిలోని కేంద్రాలకు పంట ఉత్పత్తులను తరలించాలని సూచించారు.





# నైనాల కట్టపై ముళ్ళ చెట్లు తొలగింపు...

( తెలంగాణ పత్రిక) నెల్లికుదురు నవంబర్ 5: మండలంలోని నైనాల గ్రామం చెరువు కట్టపై రాకపోకలకు ఇబ్బందిగా మారిన ముళ్ళ చెట్లు,పొదలను జాగిరి యాకసాయిలు ఆధ్వర్యంలో మంగళవారం జెసిబి తో తొలగించారు.ఈ సందర్భంగా మెప రాష్ట్ర నేత తోట రమేష్ మాట్లాడుతూ.. రైతులు,రైతు కూలీలు, ఇతరులు చెరువు కట్టపై నుంచి వెళ్తుంటార అన్నారు.ముళ్ళ కంపచెట్ల మూలంగా దారి మూసుకుపోయిందని యాకసాయిలు నేతృత్వంలో చెట్లు తొలగింపు అభినందనీయమన్నారు. సహకరించిన వారిలోనాయకులు యాసం రమేష్, పెరుమాండ్ల సమరం, ఆకుల లింగయ్య, తోట యాకయ్య, తోట నరసయ్య, చెడిపాక యాకయ్య, దండేపల్లి సోమయ్య, తోట సురేష్, కే.సంతోష్ తదితరులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# జెవివి-సైన్స్ సంబరాల పోస్టర్ ఆవిష్కరణ..

( తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి నవంబర్ 5:జెవివి చెకుముకి సైన్స్ సంబరాల పోస్టర్లు కరపత్రాలను స్థానిక హై స్కూల్ లో మంగళవారం జన విజ్ఞాన వేదిక కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జెవివి బాధ్యులు మాట్లాడుతూ..రాష్ట్రవ్యాప్తంగా రేపు(గురువారం) జరగనున్న టాలెంట్ టెస్ట్ లో భాగంగా ఇనుగుర్తి హై స్కూల్లో సైతం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.ప్రతిభ కనబర్చిన వారిని మండల,జిల్లా, రాష్ట్ర స్థాయికి ఎంపిక చేస్తారన్నారు.కార్యక్రమంలోఎంఇఒ రూపా రాణి,జేవీవీ బాధ్యులు పొన్నం కవిత, చిన్నాల కట్టయ్య,గంజి వీరేందర్ రెడ్డి, చెకుముకి కన్వీనర్ వెనసగందుల చంద్రమోహన్,హెల్త్ కన్వీనర్ బూర రజినీకాంత్,అన్నం యాకయ్య, ప్రవీణ్ కుమార్, సోషల్ వెల్ఫేర్



పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ ఆషా, ఉపాధ్యాయులు హమీన్ కౌస్, ఫిజికల్ డైరెక్టర్ ప్రణయ్, స్వప్న, వెంకమ్మ పాల్గొన్నారు.

# అంబేద్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, నవంబర్, 05)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం విలాసాగర్ గ్రామంలో ఈ రోజు అంబేద్కర్ యువజన సంగం నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది.నూతన కమిటీ అధ్యక్షునిగా సుంకపాక విక్రం బాబు, ఉపాధ్యక్షులు జోగు శంకర్, అధ్యక్షులుగా సుంకపాక ప్రవీణ్, జోగు రవీందర్, దుమల రామస్వామి, కోశాధికారిగా సుంకపాక



సురేష్,ప్రధాన కార్యదర్శులుగా కొంకటి సతీష్, జిల్లెల్ల మధు, కార్యదర్శిగా బొడ్డు అనిల్, సలహాదారులుగా సుంకపాక లక్ష్మణ్, కల్లేపల్లి సతీష్,దావా కనుకయ్య, సభ్యులుగా దమ్మ వెంకటరమణ, పార్లపల్లి మధు,సుంకపాక అంజయ్య, కొంకటి మధు, బొడ్డు శంకర్, లను ఎన్నుకోవడం జరిగినది

# నిరుపేద కుటుంబానికి అండగా కాంగ్రెస్ పార్టీ నాయకులు

## - పర్వాతనేని వరప్రసాద్, సాయిల నరసింహారావు(నర్సీ)



**అశ్వారావుపేట నియోజకవర్గ ప్రతినిధి, నవంబర్ 5, (తెలంగాణ పత్రిక)** మండల పరిధిలోని మందలపల్లి గ్రామం ప్రకాష్ నగర్ కాలనికి చెందిన చింతలచెరువు అంజలి స్కూల్ లో పిల్లలకు మధ్యాహ్నం వంట చేస్తూ జీవనం సాగిస్తుంది. ఇటీవల ప్రమాదవశాత్తు కిందపడిపోవడంతో కాలు విరిగిపోయి ఇబ్బందులు పడుతూ, నిరుపేద కుటుంబం కావడం తో నాటు వైద్యం చేయించిన ఫలితం లేకపోవడంతో మెరుగైన వైద్యం అందిస్తే నయం అవుతుందని వైద్యులు సూచించారు. పేద కుటుంబం కావడంతో చేసేది ఏమిలేక మంచానికే పరిమితమై నడవలేని పరిస్థితిలో ఉన్నారు. అంతేకాక నెలకు వచ్చే వృద్ధాప్య పెన్షన్ డబ్బులు 2000 కనీసం మందులకు కూడా సరిపోక ఆ కుటుంబం అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఆ కుటుంబం పడుతున్న బాధలను చూసిన మాజీ హై స్కూల్ చైర్మన్ చింతలచెరువు వెంకటేష్, మాజీ వార్డ్ నెంబర్ ఎస్ కే రఫీ ఇరువురు కలిసి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పర్వతనేని వరప్రసాద్, సాయి నరసింహారావు దృష్టికి తీసుకెళ్లగ వారు వెంటనే స్పందించి మంగళవారం వారి నివాసానికి వెళ్లి అంజమ్మ ను పరామర్శించారు. ఇప్పటివరకు తమ దృష్టికి ఎందుకు తీసుకు రాలేదని అడిగారు. అలాగే వికలాంగుల పెన్షన్ కు ఎందుకు అప్లై చేసుకోలేదని అడగాగ అప్లై తెలియలేదని ఆమె వారికి వివరించగా వెంటనే వారు పంచాయతీ కార్యదర్శి కి ఫోన్ చేసి వికలాంగుల సర్టిఫికెట్ కొరకు ఏమేమి కావాలో వివరాలు అడిగి తెలుసుకొని వారికి వివరించారు. ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి వికలాంగుల పెన్షన్ వచ్చేలా కృషి చేస్తాము అని హామీ ఇచ్చారు. ఈ క్రమంలో వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి ఏ అవసరం ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని తెలిపి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఏస్సి సెల్ అధ్యక్షుడు చింతలచెరువు పెద్ద వెంకన్న, యువ నాయకులు సుగసాని శ్రీధర్, అడపా శివ, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు మోరంపూడి నరసింహారావు, మోరంపూడి గోపి, జంజునూరి కిరణ్, దుద్యాల వెంకన్న, చింతలచెరువు సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఎదగాలి ఇంతకు ఇంతై-ఏలాలిఈ జగమంత

## ,వ ఒడుగలా యాదవ రెడ్డి బర్త్ డే వేడుకలు..



**( తెలంగాణ పత్రిక) నెల్లికుదురు నవంబర్ 5:** ఆపద లో ఉన్నవారు ఎవరు వచ్చినా పార్టీలకతీతంగా ఆదుకుంటావు. అందరూ నీవాళు ్లగా భావిస్తావు. నిస్వార్థంగా సేవ చేస్తావు. ఇంత మంచి మనసున్న నీవు నిండు నూరేళ్లు జీవించాలని, ఉన్నత పదవులు అధిష్టించి మంచి పేరుతో వెయ్యేళ్ళు వర్ధిల్లాలి. అంటూ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎడెల్ల యాదవ రెడ్డి బర్తడే పురస్కరించుకుని పలువురు ఆకాంక్షించారు. మండలంలోని పార్వతమ్మ గూడెం యాదవ రెడ్డి స్వగృహంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎడెల్ల పుట్టినరోజు వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించాయి. యాదవ రెడ్డిని శాలువాలు పుష్పగుచ్చాల తో ఘనంగా సన్మానించి మిఠాయిలు తినిపించి,పంపిణీ చేశారు. ఆయన తో కేక కట్ చేయించారు. ఈ సందర్భంగా యాదవ రెడ్డి మాట్లాడుతూ.. తన పై ఆధారాభిమానాలు కురిపించి బర్త్ డే వేడుకల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. మీ ఆకాంక్షల మేరకు నడుచుకుంటానన్నారు. కార్యక్రమంలో కార్యక్రమంలో వెళ్ళిపోదురు ఇనుగుర్తి మండల అధ్యక్షులు ఏ సముద్రం మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి నెల్లికుదురు ఇనుగుర్తి పార్టీ మండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, కూరెల్లి సతీష్, మాజీ జెడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు,గోవర్ధన్, మట్ట వెంకటరెడ్డి,జెల్ల సోమయ్య,దండంపెల్లి సైదులు,రత్నపురం యాకయ్య వివిధ గ్రామాల పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నారాయణ హై స్కూల్ "వరంగల్ ఒలంపియాడ్ " బ్రాంచ్ నందు ఘనంగా నారాయణ ప్రీమియర్ లీగ్ ప్రారంభోత్సవం కార్యక్రమం







**హన్మకొండ జిల్లా ప్రతినిధి : నవంబర్ 05(తెలంగాణ పత్రిక)**నారాయణ హై స్కూల్ వరంగల్ ఒలంపియాడ్ బ్రాంచ్ నక్కలగుట్ట నందు పాఠశాల ప్రిన్సిపాల్ వంగల అలేఖ్య ఆధ్వర్యంలో నారాయణ ప్రీమియర్ లీగ్ ప్రారంభోత్సవం జరిగింది . ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డి జీ ఎం రిజ్వానా మాట్లాడుతూ క్రీడల ద్వారా విద్యార్థి యొక్క మానసిక మరియు శారీరక ఆరోగ్యం ఎదుగుదలకు ఎంతగానో తోడ్పడుతుందని అని తెలిపారు అదేవిధంగా విద్యార్థులు క్రీడా స్ఫూర్తితో క్రీడ పోటీలలో పాల్గొనాలని మాట్లాడుతూ, క్రీడలలో గెలుపు ఓటములు అనేది సహజమని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు . ఈ కార్యక్రమంలో డీజీఎం రిజ్వానా, ప్రిన్సిపల్ వంగల అలేఖ్య, కోఆర్డినేటర్స్ సాయి కృష్ణ, హారిక, శిరీష, అకాడమీ డీన్ రాజశేఖర్, వైస్ ప్రిన్సిపల్స్ షాహిని, కరుణశ్రీ,ఏవో నాగరాజు, పిఈటి చిర్ర సుమన్ గౌడ్ తదితర ఉపాధ్యాయుల బృందం పాల్గొనడం జరిగిందని తెలిపినారు

# టెన్షన్ టెన్షన్.. హై టెన్షన్

## వాహనదారులకి ప్రమాదాలకి నిలయంగా మారిన వైరా బస్టాండ్..




**(తెలంగాణ 'పత్రిక ఖమ్మం: వైరా నవంబర్ 5)** అధికారుల నిర్లక్ష్యం ప్రజాప్రతినిధుల పట్టింపు లేని ధోరణితో వైరా నియోజకవర్గ కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో నిత్యం ప్రమాదాలకు నిలయంగా మారుతుంది ఎప్పుడు ఎటువైపు ప్రమాదం ముంచుకొస్తుందో తెలియని పరిస్థితి. సరేనా సూచిక బోర్డులు, లేకపోవడంతో అష్ట కష్టాలు పడుతున్న వాహనదారులు, వాహనదారులు అత్యధిక వేగంతో వస్తుండడంతో తల్లాడ నుంచి బస్టాండ్ లోకి వెళుతున్న బస్సులు మరియు ఖమ్మం నుంచి సత్తుపల్లి వెళ్లే బస్సులు రోడ్డు మీదకు రావడంతో సరైన సూచికలు లేకపోవడంతో వాహనదారులు బస్సులు వచ్చేది గమనించకపోవడంతో ప్రమాదంలో జరుగుతున్నాయి ఇంతకుముందు ప్రమాదాలు జరిగిన సంఘటన కూడా ఉన్నాయి. కాబట్టి ఇప్పటికైనా అధికారులు స్పందించి సూచిక బోర్డులు ఏర్పాటు చేయవలసిందిగా స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# రేషన్ షాపుల ఆకస్మిక తనిఖీ చేసిన డిప్యూటి తాశీల్దార్





**బెల్లంపల్లి, నవంబర్ 5, (తెలంగాణ పత్రిక):** కాసిపేట మండలంలోని దేవాపూర్, లంబాడితండ తదితర ప్రభుత్వ రేషన్ శాపులను మంగళవారం రోజున డిప్యూటి తహశీల్దార్ స్రవంతి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్రవంతి మాట్లాడుతూ, షాపు నిర్వాహకులు సమయపాలన పాటించాలి, వచ్చిన స్టాక్, రోజు వారిగా స్టాక్ వివరాలు, వాటి ధరలు నోటీస్ బోర్డు పై ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే జిల్లా పౌర శాఖ అధికారి, రేషన్ షాపు నిర్వాహకులు వారి మొబైల్ ఫోన్ నంబర్లను సైతం కార్డుదారులకు అందుబాటులో ఉండేలా బోర్డు పై పెట్టాలని తెలియచేశారు. రెండు రోజుల్లోగా నిబంధనల మేరకు ఏర్పాటు చేయకుంటే చర్యలు వుంటాయని అన్నారు. ప్రజా పంపిణీ లో ఎలాంటి అక్రమాలు, పొరపాట్లు లేకుండా పేదలకు సరుకులు అందేలా నిర్వాహకులు చూడాలని సూచించారు.

# పోక్సో కోర్టు ప్రత్యేక ప్రాసిక్యూటర్ గా రాంబావ్



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 05 (తెలంగాణ పత్రిక):**-జిల్లాలో లైంగిక నేరాలకు వ్యతిరేకంగా పిల్లలపై అత్యాచారం రక్షణ ( ఫోక్సో) కేసులను వేగవంతమైన విచారణ చేయడానికి, ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక న్యాయస్థానానికి ప్రత్యేక ప్రాసిక్యూటర్ గా ఏ రాంబావ్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం మంచిర్యాల జిల్లా జడ్జి బోయ శ్రీనివాసులును మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంచిర్యాల బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు అభినందనలు తెలియజేశారు.

# కోరుట్లలో ప్రాణదాత కటుకం గణేష్ కు ఘన సన్మానం



**కోరుట్ల తెలంగాణ పత్రిక, నవంబర్ 5.** అంజలి మీడియా గ్రూప్, అందరి టీవీ పదవ వార్షికోత్సవం సందర్భాన్ని పురస్కరించుకొని జాతీయ సేవా రత్న-2024 అవార్డును అందుకున్న ప్రాణదాత కటుకం గణేష్ ను కోరుట్ల పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘం అధ్యక్షుడు గుంటుక ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే కాకుండా హైదరాబాద్ లాంటి పెద్ద పెద్ద నగరాలలో అవసరం ఉన్నవారికి రక్తాన్ని రక్తదాతలతో ఇప్పించిన గణేష్ ఎన్నో అవార్డులను తీసుకోవడమే కాకుండా జాతీయస్థాయి సేవారత్న అవార్డును అందుకొని కోరుట్ల పట్టణానికే కీర్తి ప్రతిష్టలు తెచ్చాడని పలువురు కొనియాడారు. అన్ని దానాలకన్నా రక్తదానం గొప్పదని, అత్యవసర సమయంలో ఒకరు రక్తదానం చేస్తే ముగ్గురిని కాపాడవచ్చునని, అదేవిధంగా అత్యవసర సమయంలో యువత ముందుండి ఎంతోమంది ప్రాణాలు కాపాడాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎంబేరి నాగభూషణం, జిందం లక్ష్మీనారాయణ, పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘం అధ్యక్షుడు గుంటుక ప్రసాద్, ప్రధాన కార్యదర్శి బండ్ల రవికుమార్, సహాయ కార్యదర్శి కుమారస్వామి, కోశాధికారి అందే రాజ్ కుమార్, జిల్లా అధ్యక్షులు రుద్ర శ్రీనివాస్, పద్మశాలి నాయకులు గడ్డం మధు, జిల్లా ధనుంజయ్, ముల్క ప్రసాద్, చెన్న విశ్వనాథం,యువత అధ్యక్షులు జక్కుల ప్రవీణ్, వయో వృధుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎక్కల దేవి గంగాధర్, పద్మశాలి మహిళా విభాగం అధ్యక్షురాలు మచ్చ కవిత తదితరులు పాల్గొన్నారు.

# వెన్నేపల్లి లో దివ్యంగులకు ఉచిత బస్ పాస్ పంపిణీ



**హుజురాబాద్ నవంబర్ 5 (తెలంగాణ పత్రిక)**కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం వెన్నేపల్లి గ్రామపంచాయితీ కార్యాలయంలో మంగళవారం రోజున మ్యాకల రాజు ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా వచ్చిన హుజురాబాద్ డిఎమ్ చేతులమీదుగా దివ్యంగులకి ఉచిత బస్ పాస్ లు పంపిణీ చేశారు, ముఖ్యఅతిథిగా వచ్చిన హుజురాబాద్ డిఎమ్ కు శాలువాతో సన్మానించారు. అనంతరం హుజూరాబాద్ డిపో మేనేజర్ రవీంద్రనాథ్ మాట్లాడుతూ దివ్యంగులు ఆర్టీసీ ఉచిత బస్ పాస్లు వినియోగించుకోవాలి. ఆర్టీసి బస్సులో ప్రయాణం సురక్షితం అని,ఆర్టీసీ బస్సులో ప్రయాణించడం వల్ల తక్కువ ఖర్చుతో ప్రయాణం చేయవచ్చునని, ట్రాఫిక్ సమస్యను నియంత్రించడం,పర్యావరణం కాలుష్యం తగ్గుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలోపశువైద్యులు విజేందర్ రావు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంత సుధాకర్,ఆర్టీసీ సిబ్బంది సాయి చరణ్,హరీష్, కొత్త మల్లారెడ్డి, గ్రామ పంచాయితీ కారోబార్ గడ్డం రమేష్ ,దివ్యాంగులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయిలో జడ్చర్ల పోలీస్ స్టేషన్ కి 6వ స్థానం




**తెలంగాణ పత్రిక ప్రతినిధి 6** మహబూబ్నగర్ జిల్లా . %జజు×=% పోర్టల్ ద్వారా పోయిన 459 మొబైల్ ఫోన్లు కనుగొని సంబంధిత వ్యక్తులకు అందించినందున జడ్చర్ల పోలీసు స్టేషన్ రాష్ట్ర స్థాయిలో 6 వ స్థానం వచ్చినందున, జడ్చర్ల ఇన్స్పెక్టర్ ఆది రెడ్డిని డీజీపీ కార్యాలయానికి పిలిచి, ప్రశంసించిన రాష్ట్ర డీజీపీ జితేందర్ రాష్ట్ర స్థాయిలో జడ్చర్ల పోలీస్ స్టేషన్ కి 6వ స్థానం వచ్చినందున, జిల్లా ఎస్పీ శ్రీమతి డి జానకి ఐపీఎస్ ఆది రెడ్డి ని ప్రశంసించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ మొబైల్ ఫోన్లు కనుగొనడం, వాటిని సంబంధిత వ్యక్తులకు అప్పగించడం ద్వారా ప్రజలకు మంచి సేవను అందించారు. ఫోన్ మిస్ అయిన పేద మరియు మధ్యతరగతి కుటుంబాల వారికి ఇది చాలా ఊరట కలిగించే విషయం అని ఎస్పీ జానకి అన్నారు.

# బెల్లంపల్లి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే అవగాహన కార్యక్రమం

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆర్డీవో హరికృష్ణ



**బెల్లంపల్లి, నవంబర్ ఐదు (తెలంగాణ పత్రిక)** బెల్లంపల్లిలో మంగళవారం పురపాలక సంఘం ఆధ్వర్యంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆర్డిఓ హరికృష్ణ హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం నుంచి చేపడుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో సిబ్బంది చేయాల్సిన పనులను ఆర్డీవో వివరించారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ కమిషనర్, శ్రీనివాసరావు మున్సిపల్ చైర్ పర్సన్ శ్వేతా శ్రీధర్, కౌన్సిలర్లు మున్సిపల్ అధికారులు సర్వే సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విశ్వ తెలంగాణ పత్రిక ఎడిటర్ ను సన్మానించిన కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్



**కోరుట్ల తెలంగాణ పత్రిక, నవంబర్ 5.** జగిత్యాల జిల్లా కోరుట్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ విశ్వ తెలంగాణ పత్రిక ఎడిటర్ కొండ నవీన్ పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఆయన మాట్లాడుతూ విశ్వ తెలంగాణ పత్రిక ప్రజల సమస్యలను నిర్భయంగా బయటకు తేవాలన్నారు. ఈ కార్యక్రమం లో ఐజేయు జిల్లా కార్యదర్శి అల్లె రాము, ప్రెస్ మిత్రులు కోడూరి ప్రేమ్ కుమార్, కట్టెకోల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి పిల్లలకు పోషక ఆహారం పై అవగాహన




**తెలంగాణ పత్రిక కోటగిరి నవంబర్ 5.** కోటగిరి మండలం కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అంగన్వాడి పిల్లలకు పోషకాహారం పై ఉమ్మడి మండలాల అంగన్వాడీ టీచర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. పిల్లలందరికీ పోషక ఆహారం అందించాలని సిడిపిఓ జానకి పేర్కొన్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పోషణ లోపంతో సెంటర్ ఉన్న పిల్లను గుర్తించాలన్నారు. ప్రతి రోజుకు 4 సార్లు పిల్లల బరువు చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ రాంబాబు, ఆరోగ్య సూపర్వైజర్ సావిత్రి, అంగన్వాడి సూపర్వైజర్లు ,సుమలత మనీ, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

# పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు



తెలంగాణ పత్రిక నవంబర్ 05 రాయికోడ్ మండల పరిధిలోని నాగ్వార్ గ్రామంలో మంగళవారం పశువులకు గాలి కుంటి వ్యాధి టీకాలను పంపిణీ చేసినట్లు పశు వైద్య అధికారి డాక్టర్ పాండ్యన్ తెలిపారు పశు సంపదను కాపాడుకోవడానికి ప్రభుత్వం ఉచితంగా గాలికుంటు వ్యాధి టీకాలను పంపిణీ చేసిందని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారుఈ కార్యక్రమంలో మండల పశువైద్య సిబ్బంది మైనో గాన్ , దేవదాస్ , సిబ్బంది పెంపకందారులు తదితరులు పాల్గొన్నారు.

# మరో స్పార్టకస్ నల్లా నర్సింహులు...

నల్లా నరసింహులు



పాతికేండ్ల కిందట ఉమ్మడి వరంగల్ జిల్లా పాలకుర్తిలో మేడే ఉత్సవాలలో ఎండ్లబండ్ల ప్రభలతో రెడ్ షర్ట్స్ వాలీంటర్లు, కార్యకర్తలు ప్రవాహంలా సాగుతున్నారు. గ్రామం మొత్తం తోరణాలతో ఎరుపెక్కింది. కళాకారులు ఆలపించిన విప్లవ గీతాలతో జనసంద్రం హోరెత్తునట్లుగా ఉంది. విద్యార్థి సంఘం కార్యక్రమాల్లో అప్పుడప్పుడు పాల్గొంటున్న నేను, ప్రతి మేడే రోజున ఇంటి వద్ద వేపచెట్టు చిటారు కొమ్మకు ఎర్రజెండా కట్టి ఆనందించడం మాత్రమే తెలుసు. మేడే కార్యక్రమం జరిగిన తీరు చూస్తే కామ్రేడ్ నల్లా నర్సింహులు రాసిన సాయుధ పోరాటం - జ్ఞాపకాలు పుస్తకంలోని కొన్ని ఘటనలు, అమరుల త్యాగాలు, గాధలు గుర్తొచ్చాయి. ఆ పుస్తకాన్ని అంతకముందు సాయుధ పోరాట యోధుడు కామ్రేడ్ జీడి సోమనర్సయ్య అందించారు. తర్వాత గూడూరుకు వెళ్లిన సందర్భంలో ఆ గ్రామానికి చెందిన ఓ కళాకారుడు (ఎరుకల) నాలుగు పాటలు పాడి నన్ను ఉత్తేజ పర్చాడు. అందులో ఒకటి,

> " కడవెండి గ్రామాన నల్లోల నర్సిమ్మ,
> పేర్జెప్పి గుంజికొట్టెరా దొరగాడ,
> నీకైన మొనగాడురా.."

ఈ పాట ఆ కళాకారుడి నోట విన్నప్పుడు నిజంగా ఒంటిపై రోమాలు నిక్కబొడిచినట్లు అనిపించింది. ఆనేక మంది నోట నర్సింహులు గొప్ప తనం గూర్చి అనాటి తరంచే వినే అవకాశం లభించడం విశేషమే మరి.! 1993 వరకు ఈ నేలపై తిరిగాడిన నర్సింహులు మరో స్పార్టకస్ అనడంలో ఎలాంటి సందేహం లేదు. స్పార్టకస్ లాగే బానిసత్వంలో మగ్గుతున్న ప్రజల స్వేచ్ఛ వాయువుల కోసం నికరంగా నర్సింహులు పోరాడారు. మరణం తప్పదని తెలిసినా, మూడు కేసుల్లో ఉరిశిక్ష ఖారారైనప్పటికీ ఉన్నతాశయం కోసం ఉక్కు మనిషిలా నిలబడ్డాడు. విస్నూర్ దేశ్ ముఖ్ రామచంద్రారెడ్డి తల్లి జానమ్మ దొర్సాని కడ వెండిలో భూస్వామిగా ప్రజలను వెట్టికి పీడించింది. అలా పీడనకు గురైన కడవెండి గ్రామంలో నల్లా లచ్చమ్మ, లచ్చయ్య దంపతులకు సెప్టెంబర్ 02, 1926 న నర్సింహులు జన్మించారు. వీరిది చేనేత కార్మిక కుటుంబం. ఆ రోజుల్లో ఉర్దూ మీడియంలో ఏడవ తరగతి చదివిన నర్సింహులు ఉపాధి కోసం జానమ్మ దగ్గర గుమాస్తాగా కొంతకాలం పని చేశాడు. జానమ్మ ఆగడాలను చూసి చలించిన నర్సింహులు 17 వ ఏటా తిరుగు బావుట ఎగురవేశాడు. అందుకు ఎర్ర జెండాయే సరైన మార్గమని నమ్మి విప్లవ బాట ఎంచుకున్నాడు. జనగాం ప్రాంతంలో నల్లా నర్సింహులు పేరు ప్రతి ఇంట అనాడు వినిపించింది. ఆయన దళం వచ్చిందంటే భూస్వాములు ఇల్లు విడిచి పారిపోయిన ఘటనలు అనేకం ఉన్నాయి. ఒకే రోజు ఆరేడు రజాకార్ కేంద్రాలపై, భూస్వాముల ఇండ్లపై దాడులు చేసి సంచలనాలకు కేంద్ర బిందువుగా మారాడు.

## మహాసభ ఏర్పాటు.. కార్యదర్శిగా నర్సింహులు....

1944 అక్టోబరు 2న గాంధీ జయంతి సందర్భంగా కడవెండిలో ఏర్పాటు చేసిన కమిటీకి దావీదు రెడ్డి అధ్యక్షుడిగా, నల్లా నర్సింహులు కార్యదర్శిగా దొడ్డి మల్లయ్య, మచ్చ రామయ్య, మాచర్ల కొండయ్య సారధ్యంలో ఎన్నికయ్యారు. 1945 ఫిబ్రవరిలో పాలకుర్తిలో బహిరంగ సభ ఏర్పాటు చేశారు. పార్టీ నాయకుడు ఆరుట్ల రామచంద్రా రెడ్డిని చంపేందుకు విస్నూర్ దేశ్ ముఖ్ రామచంద్రారెడ్డి పాలకుర్తికి గుండాలను పంపాడు. సభ ప్రారంభ దశలో గుండాలు అలజడి సృష్టించడంతో వాలంటీర్లు వారిని తన్ని తరిమారు. ఆరుట్లను మారువేశంలో మరోచోటకు తరలించారు. మొండ్రాయికి చెందిన జాటోతు దర్యా నాయక్, నల్లా నర్సింహులు ఆ రాత్రి కొండాపురం వెళ్లి నిద్రించారు. పాలకుర్తి కుట్ర కేసు చరిత్రలో నిలిచింది. కొద్ది కాలంలోనే జనగాం తాలుకా ఆంధ్ర మహాసభ అధ్యక్షుడిగా రాగి నర్సింహులు, ఉపాధ్యక్షుడిగా బుచ్చిరెడ్డి, కార్యదర్శిగా నల్లా నర్సింహులు ఎన్నికయ్యారు. కడవెండి దొరసానికి చెందిన 80 పుట్ల వరి ధాన్యాన్ని జప్తు చేయించటంలో నర్సింహులు ప్రధాన సూత్రధారి. పాత్ర దారి కూడా. దీంతో దొర అని పిలుపించుకున్న జానమ్మ తన కొడుకు విస్నూర్ దేశ్ ముఖ్ తో కలిసి మోహన్ రెడ్డి, నర్సింహులును హత్య చేయాలని కుట్ర చేశారు.

## కొమరయ్య మరణం.. నెరవేరని దొరసాని లక్ష్యం!..

అప్పటి వరకు జరిగిన పరిణామాలను రాష్ట్ర పార్టీకి వివరించేందుకు జూలై 03న నర్సింహులు హైదరాబాద్ వెళ్లి రాష్ట్ర పార్టీ ఆర్గనైజర్ ఎస్వీకె ప్రసాద్ ను కలిశాడు. జూలై 4న కడవెండిలో దేశ్ ముఖ్ గుండాలు అల్లర్లు సృష్టించారు. కమ్యూనిస్టు కార్యకర్తల ఇండ్లపై రాళ్లతో దాడి చేశారు. ఇదే సమయంలో స్థానిక నాయకుడు యర్రంరెడ్డి మోహన్ రెడ్డి సారథ్యంలో వందమంది కార్యకర్తలు ర్యాలీ చేపట్టారు. మోహన్ రెడ్డి లక్ష్యంగా చేసుకుని కాల్పులు జరిగాయి. కాల్పుల్లో దొడ్డి కొమురయ్య చనిపోయాడు, కొమురయ్య అన్న మల్లయ్య, మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. మోహన్ రెడ్డిని, నర్సింహులును చంపాలన్న దొరసాని లక్ష్యం మాత్రం నెరవేరలేదు. నెత్తురొడిన ఘటన తెలంగాణ వ్యాప్తంగా అగ్ని రాజేసింది. కొమరయ్య వీర మరణంతో రైతాంగ పోరాటం సాయుధ పోరాటంగా మలుపు తిరిగింది.

## జైలు నుంచి తప్పించుకొని....

పోరాట క్షేత్రంలో కీలకంగా మారిన నర్సింహులును 1946 అక్టోబర్ నెలలో అరెస్టు చేసి ధర్మాపురం క్యాంప్ కు తరలించారు. 18 రోజుల తరువాత జనగాం మేజిస్ట్రేట్ ముందు హాజరు పరచి నల్లగొండ జైలుకు తరలించారు. ఆ తరువాత హైదరాబాద్, మహబూబ్ నగర్ జైళ్లకు పంపారు. 1947 జనవరిలో జైలు నుంచి నల్లా నర్సింహులు, యర్రంరెడ్డి మోహన్ రెడ్డి తప్పించుకొని కర్నూలు నుండి విజయవాడ చేరుకున్నారు.

## గెరిల్లా శిక్షణ....

విజయవాడ వెళ్లిన నర్సింహులు, మోహన్ రెడ్డి అక్కడే ఉండి గెరిల్లా శిక్షణ పొందారు. కృష్ణా జిల్లాలో ఓ గ్రామంలో పార్టీ కీలక నేతలు పుచ్చలపల్లి సుందరయ్య, భీం రెడ్డి నర్సింహారెడ్డి, తదితర నేతలతో కలిసి ఆయుధ శిక్షణ తీసుకున్నారు. కొండపల్లి గుట్టల్లో శిక్షణ ముగించుకొని జనగాం ప్రాంతానికి చేరుకున్నారు. దేవరుప్పుల గ్రామంలో మోహన్ రెడ్డి షెల్టర్ తీసుకోగా, నర్సింహులు బంజర గ్రామానికి వెళ్లాడు. పార్టీ వ్యతిరేకులు అందించిన సమాచారంతో మోహన్ రెడ్డి అరెస్టయి మూడు కేసులు మోపబడి హైదరాబాద్ సెంట్రల్ జైలుకు పంపబడ్డాడు. మోహన్ రెడ్డితో నర్సింహులు లేకపోవడంతో అరెస్టు కాలేదు.

## శత్రువులపై దాడుల పరంపర...

కడవెండి గ్రామంలో ఉద్యమాన్ని అణచివేయాలని లక్ష్యంతో భూస్వాములకు, పోలీసులకు తొత్తుగా మారిన పట్వారి ఈటూరు నరసింహారావును శిక్షించేందుకు దళం సిద్ధమైంది. 1947 నవంబర్ నెలలో ఓ రోజు తెట్టే కుంట పొలం వద్దకు బయల్దేరిన నరసింహారావును అక్కడే మాటు వేసిన దళం పట్టుకుంది. దేహశుద్ధి చేయడంతో నర్సింహారావు చనిపోయాడు. కోలుకొండ గ్రామంలో దేశ్ముఖ్ ఏజెంట్లు రంగయ్య, అబ్దుల్ నబీ, ఈరవెన్ను గ్రామంలో ఓ భూస్వామిని వారి దళం చంపేసింది. దేవరుప్పుల గ్రామంలో దేశ్ముఖ్ మరో ఎజెంటు అబ్బసలీని చితకబాదారు. కోమాళ్లపల్లి భూస్వామి ప్రతాప్ రెడ్డిని 60 మందితో కూడిన దళం దాడి చేసి చంపేసింది. అనేకచోట్ల శత్రువులపై దాడి చేసి గుణపాఠం నేర్పారు. జనగాం తూర్పు ప్రాంతంలో జైత్ర యాత్రలు ప్రారంభించారు. 11 మందితో కూడిన దళం గ్రామాలు తిరుగుతూ ఉంటే ప్రజలు బ్రహ్మరథం పట్టారు. 100 గ్రామాల్లో ఈ జైత్రయాత్ర కొనసాగింది. భూస్వాముల ఇళ్లపై దాడులు చేసి తుపాకులు, ఆయుధాలు సమకూర్చుకున్నారు.

## తప్పిన ప్రాణాపాయం....

1949 ఫిబ్రవరి 26న పాలకుర్తి మండలం చెన్నూరు గ్రామంలో గునుగుంట్ల వీరయ్య ఇంట్లో ఉన్న దర్యా నాయక్, నర్సింహులును మంచుప్పుల క్యాంపు మిల్ట్రీ పోలీసులు అరెస్టు చేసి తిరుమలగిరి సైనిక బెటాలియన్ కార్యాలయానికి పంపారు. 27న కేంద్ర హోంశాఖ ద్వారా దొరికిన కమ్యూనిస్టులు కాల్చి చేయాల్సిందిగా కేంద్ర మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రకటించాడు. కానీ సైనిక అధికారులు 26న అరెస్ట్ చేయబడ్డ నరసింహులుకు కేంద్ర ఉత్తర్వు వర్తించదని కాల్చి చంపలేదు. మార్చి 2న జనగాం పోలీసులకు అప్పగించారు. జనగాం తాలూకాకు చెందిన కొంతమంది భూస్వాములు రూ.10 వేలు వసూలు చేసి ఉన్నతాధికారికి లంచంగా అందజేశారు. నర్సింహులును చంపాలని ప్రాధేయ పడ్డారు. లాకప్లో నిర్బంధించ బడ్డా నర్సింహులు చూసేందుకు పెద్ద సంఖ్యలో ప్రజలు తరలొచ్చారు. పోలీసులు లాఠీఛార్జి చేసిన కూడా ప్రజలను అదుపు చేయలేకపోయారు. ప్రజాదరణ చూసిన పోలీసులు నరసింహులు చంపే సాహసం చేయలేదు. నర్సింహులును అన్ని రకాల చిత్రహింసలకు గురి చేశారు. తర్వాత నల్లగొండ జైలుకు తరలించారు. నల్లగొండలో చంపాలని కలెక్టర్ జోగప్ప నిర్ణయాన్ని ఎస్పి ధనరాజు అంగీకరించకపోవడంతో మరోసారి ప్రాణాపాయం తప్పింది.

## మూడు కేసుల్లో ఉరిశిక్షలు...

అరెస్టు కాబడిన నల్ల నర్సింహులును నల్లగొండ, హైదరాబాద్ సెంటర్ జైలు, ఔరంగాబాద్ జాల్నా, సెంట్రల్ జైలుకు తరలించారు. ప్రమాదకర వ్యక్తి, జైలు నుంచి తప్పించుకున్న వ్యక్తి అనే కారణాలతో కాళ్లకు గొలుసులు, ఇనుప కడ్డీలు వేశారు. ఇవేవీ ఆయన కార్యచరణను నివారించలేకపోయాయి. కనీస సౌకర్యాల కోసం జైల్లలో ఆందోళన చేపట్టి సాధించుకున్నారు. నాలుగు కేసుల్లో విచారణ జరిపి ఒక కేసులో మూడేళ్ల శిక్ష, మిగతా మూడు కేసుల్లో ఉరిశిక్షలు ఖరారయ్యాయి.

## జైలులో ఎర్ర జెండా ఎగుర వేత...

చైనా విప్లవ విజయోత్సవ సభను జైలులో నిర్వహించారు. రెడ్ క్లాత్ పై సున్నంతో సుత్తి కొడవలి వేసి ఎర్ర జెండాను ఎగరవేశారు. ఈ ఘటనతో జైలు అధికారులు ఉలిక్కిపడ్డారు. జెండాను తొలగించే ప్రయత్నం చేయగా, తీవ్రస్థాయిలోనే అధికారుల చర్యల్ని ఎదుర్కొన్నారు. వీరి పట్టుదల చూసిన అధికారులు బిత్తరపోయారు. ఎర్రజెండాను ముట్టుకునే సాహసం చేయలేకపోయారు.

## 12 మంది ఉరిశిక్షలపై....

జనవరి 22, 23, 1950 న 12 మందిని విప్లవకారులను ఉరితీతకు అధికారులు ప్రయత్నం చేస్తున్న క్రమంలో ఆ సమాచారాన్ని బయటకు అందించింది నర్సింహులే. హైకోర్టుకు విచారణకు వెళ్ళిన క్రమంలో ఓ కానిస్టేబుల్ ద్వారా పార్టీ నాయకులైన ఎస్.వి.కే ప్రసాద్, దేవులపల్లి వెంకటేశ్వరరావుకు 12 మంది పేర్లతో సహ సమాచారం చేరవేశారు. ఈ విషయం బొంబాయి ట్రేడ్ యూనియన్ నాయకులకు, బ్రిటన్ కమ్యూనిస్టు పార్టీ నాయకులకు సమాచారం చేరవేయడంతో ఉరితీతలపై అంతర్జాతీయస్థాయిలో ఆందోళనలు, పోరాటాలు, నిరసనలు వెల్లువెత్తాయి. ఫలితంగా 12 గంటల ముందు ప్రభుత్వం ఉరి శిక్షలను నిలుపుదల చేసింది.

## హైకోర్టు నుంచి పరారీ....

1950 మే 3న హైకోర్టుకు విచారణకు హాజరైన నర్సింహులు మరో కామ్రేడ్ తో కలిసి పరారయ్యాడు. ఈ ఘటనతో స్వయంగా ఆనాటి ముఖ్యమంత్రి వెల్లోడి స్పందించారు. వారితో సహా100 మంది పోలీసు బలగాలు, ఇతర ఉన్నతాధికారులు హైకోర్టును సందర్శించి ఘటన స్థలిని పరిశీలించారు. నల్లా నరసింహులు తప్పించుకున్న వైనంపై ఆరా తీశారు. ఈ ఘటనకు 30 మందిని బాధ్యులు చేసి కేసు నమోదు చేశారు.

## టైగర్ ఆఫ్ ది తెలంగాణ..

నల్లగొండ జిల్లా ఎస్పీ ధనరాజు జైలులో సైనిక గవర్నర్ జెయస్ చౌదరికి నర్సింహులును పరిచయం చేశాడు. టైగర్ ఆఫ్ ది తెలంగాణగా నల్లా నర్సింహులును పేర్కొన్నాడు. దీంతో ఆయన నర్సింహులు గురించి ప్రత్యేకంగా వివరాలు అడిగి తెలుసుకుని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఇప్పటికీ ఈ ప్రాంతంలో ఆయనను టైగర్ ఆఫ్ ది తెలంగాణ అని చెబుతారు.

## వడ్లకోండలో అరెస్టు..

హైకోర్టులో తప్పించుకున్న నర్సింహులు నల్లమల అడవుల్లో ఉద్యమాన్ని ఉధృతం చేసాడు. అనేక మంది ముఖ్య నాయకులతో కలిసి పోరాటాలు నిర్మించారు. ఆయనతో పాటు నర్సింహులు భార్య వజ్రమ్మ సాయుధ పోరాటంలో పాల్గొంది. అజ్ఞాత జీవితం గడిపింది. నల్లమల అడవుల నుంచి జనగాం ప్రాంతానికి వచ్చారు నర్సింహులు. 1955 మార్చి 5 న ఈ ప్రాంత నాయకులైన ఏసిరెడ్డి నరసింహ రెడ్డి, ముకుందారెడ్డితో కలిసి వడ్లకొండ గ్రామంలో పట్టుబడ్డారు. అరెస్టు చేసిన పోలీసులు జనగాం నుంచి సికింద్రాబాద్ తరలించారు. నర్సింహులు విడుదల కోసం హైకోర్టులో బొంబాయి లాయర్లు డేనియల్ లతీఫ్, గణేష్ లు పుచ్చలపల్లి సుందరయ్య తీవ్రంగా కృషి చేశారు. మూడు కేసుల్లో రెండు కేసులను రద్దుచేసి ఒక కేసులో ఉరిశిక్ష ఖరారు చేశారు. ఈ కేసులో సుప్రీం కోర్టుకు అప్పీలు వెళ్లిన నేపథ్యంలో హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టు బలపరిచింది.

## ఉరి శిక్ష రద్దు.. విడుదల...

ఏడాది కాలం తర్వాత బూర్గుల రామకృష్ణ ప్రభుత్వం ఉరిశిక్షను యావజ్జీవంగా మార్చింది. కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య స్వయంగా జామిన్ ఇచ్చి నర్సింహులును పెరోల్ పై విడుదల చేయించారు. మూడు సంవత్సరాల జైలు జీవితం తర్వాత ఆయన బయటకొచ్చారు. 1959 జనవరి 26న (గణతంత్ర దినోత్సవం సందర్భంగా) నర్సిహులు విడుదలయ్యారు. 23 సంవత్సరాల 15 రోజుల జైలు శిక్ష రద్దయింది. 67 ఏళ్లు జీవించిన ఆ ఆదర్శమూర్తి 50 ఏళ్లపాటు ఉద్యమ జీవితాన్ని ఆచరించారు. విప్లవాగ్ని నర్సింహులు నవంబర్ 5, 1993న తుదిశ్వాస విడిచారు.

- మామిండ్ల రమేష్ రాజా
రాష్ట్ర కార్యదర్శి
సిపిఐ (యంయల్) లిబరేషన్,
తెలంగాణ,
సెల్ : 7893230218

# సిపిఎం పాన్గల్ మండల నూతన కమిటీ ఎన్నిక

తెలంగాణ పత్రిక: పానుగల్ మండలం ప్రతినిధి భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు (సిపిఐఎం) పాన్గల్ మండల 8వ మహాసభలు కేఎన్ఆర్ ఫంక్షన్ హాల్ కొత్తపేట క్రాస్ రోడ్ దగ్గర నిర్వహించడం జరిగింది, మహాసభలకు ముఖ్య అతిథులుగా పాల్గొన్న సీపీఐఎం జిల్లా కార్యదర్శి ఎం డి జబ్బర్ గారు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, పుట్ట ఆంజనేయులు, బాల్ రెడ్డి గార్ల సమక్షంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది,సిపిఎం పార్టీ పాన్గల్ మండల నూతన కార్యదర్శిగా బాల్యానాయక్, కమిటీ సభ్యులుగా భగత్ %స్త్ర% వెంకటయ్య %ఎ% వెంకటయ్య నీలం ఆంజనేయులు %జ% భాస్కర్ రేమద్దుల, జములయ్య కృష్ణయ్య తెళ్లరాల్లపల్లి, అనిత తెళ్ళారాల్లపల్లి తాండ, భీమయ్య కేతపల్లి, సూర్యవంశం రాము బుసిరెడ్డిపల్లి11 మందితో ఏకీగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు కోసం.



ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలకు శ్రీకారం చుట్టాలని. ప్రజా పోరాటాలలో ముందుండాలని నేతలు నూతన కమిటీకి సూచించారు,

# పారా బాయిల్డ్ రైస్ మిల్లర్లకు ధాన్యం కేటాయించాలి

**- త్వరలో బ్యాంక్ గ్యారంటీ అందజేస్తాం**
**- అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ కు వినతి పత్రం అందజేసిన పారా బాయిల్డ్ రైస్ మిల్లర్లు**



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక నవంబర్5:జిల్లాలో ఖరీఫ్ సీజన్ 2024-25 ధాన్యం తమకు కేటాయించాలని పారా బాయిల్డ్ రైస్ మిల్లర్లు అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ కు మంగళవారం వినతి పత్రం అందజేశారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లో అదనపు కలెక్టర్ ను పారా బాయిల్డ్ రైస్ మిల్లర్లు కలిశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు. తమకు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా కేటాయించే ధాన్యానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నిబంధనల ప్రకారం బ్యాంక్ గ్యారంటీ త్వరలోనే అందజేస్తామని తెలిపారు. తమకు కేటాయించే ధాన్యానికి మాత్రమే బ్యాంక్ గ్యారంటీ ఇస్తామని స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాల ద్వారా పాత గన్ని బ్యాగుల్లో ధాన్యం పంపాలని, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు ఇచ్చే బియ్యానికి సరిపడా కొత్త గన్ని బ్యాగులు ఇవ్వాలని, తమకు సన్న ధాన్యం కేటాయించవద్దని కోరారు. 2023-24 రబీ సీజన్ నిల్వల ప్రాతిపదికన పారా బాయిల్డ్ రైస్ మిల్లులకు ధాన్యం కేటాయించాలని అదనపు కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో పారా బాయిల్డ్ రైస్ మిల్లుల సంఘం బాధ్యులు పాల్గొన్నారు.

# అర్హులైన దివ్యాంగులకు ఉపకరణాలు అందేలా పటిష్ట కార్యాచరణ

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**- ధాన్యం కొనుగోలుకు పటిష్ట చర్యలు తీసుకోవాలి**



పెద్దపల్లి ప్రతినిధి,నవంబర్-05 (తెలంగాణ పత్రిక) :పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో దివ్యాంగులకు ఏర్పాటు చేసిన నిర్ధారణ శిబిరం, ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్.జిల్లాలోని అర్హులైన దివ్యాంగులకు అవసరమైన ఉపకరణాలు అందే విధంగా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపెల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో అలింకో సంస్థ ఆధ్వర్యంలో దివ్యాంగుల పంపిణీ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక నిర్ధారణ శిబిరాన్ని తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, నవంబర్ 5, 6, 7 తేదీలలో జిల్లాలో దివ్యాంగుల ఉపకరణాల పంపిణీ కోసం ప్రత్యేక నిర్ధారణ శిబిరాలను 3 అసెంబ్లీ సెగ్మెంట్లలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రత్యేక నిర్ధారణ శిబిరానికి వచ్చిన ప్రతి దివ్యాంగుడికి అర్హత మేరకు అవసరమైన ఉపకారణాలు అందేలా వివరాలు పక్కాగా నమోదు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ కట్టుదిట్టంగా నిర్వహించాలని అన్నారు. కొనుగోలు కేంద్రానికి వచ్చే రైతుల వివరాలను రిజిస్టర్ లో నమోదు చేయాలని, ప్రతి రోజు వడ్ల తేమ శాతం రికార్డు చేయాలని, ప్రమాణాల ప్రకారం 17 శాతం తేమ రాగానే వడ్లు కొనుగోలు చేయాలని అన్నారు.కొనుగోలు చేసిన వడ్ల వివరాలను వెంటనే ఓ.పి.ఎం.ఎస్ లో నమోదు చేస్తూ రైతులకు త్వరగా ధాన్యం డబ్బులు చెల్లింపులు జరిగేలా చూడాలని కలెక్టర్ సూచించారు. వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో వర్షం వస్తే రైతులకు ధాన్యం నష్టపోకుండా వెంటనే టార్పాలిన్ కవర్లు అందజేయాలని కలెక్టర్ సూచించారు.అనంతరం కమాన్ పూర్ మండలం పెర్కపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల్, మార్కెట్ సెక్రటరీ పృథ్వీరాజ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సజావుగానే ధాన్యం కొనుగోళ్లు

**- అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్**
**- బొప్పాపూర్ లో కొనుగోలు కేంద్రం తనిఖీ**



ఎల్లారెడ్డిపేట, తెలంగాణ పత్రిక నవంబర్ 5:ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలో సజావుగానే ధాన్యం సేకరణ కొనసాగుతుందని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ స్పష్టం చేశారు. ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.మొత్తం ఎంత మంది రైతులు ధాన్యం కేంద్రంలో పోశారు? ఇప్పటిదాకా ఎన్ని క్వింటాళ్లు ధాన్యం సేకరించారని జిల్లా పౌర సరఫరాల అధికారిని ఆరా తీశారు. రైతులకు ఇబ్బందులు రాకుండా అన్ని వసతులు కల్పించామని తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ మాట్లాడారు. రైతులందరూ తమ ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి, మద్దతు ధర పొందాలని సూచించారు. కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. దళారులకు విక్రయించవద్దని కోరారు.ఇక్కడ జిల్లా సహకార అధికారి రామకృష్ణ, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సొసైటీగా ఎన్నికైన గుంపెన సహకార సంఘం



ద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి నవంబర్ 05 ( తెలంగాణ పత్రిక )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండలం గుంపెన సహకార బ్యాంకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉత్తమ సొసైటీ గా, గుంపెన సహకార సంఘం ఎన్నిక అవ్వడం జరిగింది, ఈ సందర్భంగా సెంట్రల్ బ్యాంక్ సి.ఇ.ఓ చేతుల మీదుగా ప్రశంస పత్రం మరియు సిల్డ్ ను గుంపెన సహకార సంఘం అధ్యక్షులు బోయినపల్లి సుధాకర్ రావు అందుకోవడం జరిగింది.

## ఇన్ఫోసిమ్ స్వచ్ఛంద సంస్థ ప్రోగ్రాం మేనేజర్ కి వీడ్కోలు..



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి,తెలంగాణ పత్రిక నవంబర్5: రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని ఇన్ఫోసిమ్ స్వచ్ఛంద సంస్థ ప్రోగ్రామ్ మేనేజర్ రాజశేఖర్ కు ఘనంగా వీడుకోలు కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రాజెక్టు డైరెక్టర్ సత్రవేణి మహేష్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా హెచ్ఐవి ఏఐడీఎస్ బాధిత ప్రజలకు అమూల్యమైన సేవలు అందించారని మహేష్ గుర్తు చేస్తూ వారి సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ పురుషోత్తం జనరల్ సెక్రెటరీ రాజు ఆనందం కల్పన జ్యోతి రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే అధికారులతో కలెక్టర్ బేటి

**-శిక్షణ పొందని ఎన్యుమరేటర్లు ఉంటే తక్షణమే శిక్షణ ఇవ్వాలి**

**- సర్వే కు అవసరమైన మెటీరియల్ వెంటనే ఏన్యుమరేటర్లకు అందజేయాలి**

**- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



వనపర్తి జిల్లా ప్రతినిధి నవంబర్ 05 తెలంగాణ పత్రిక : వనపర్తి జిల్లా నవంబర్ 6 నుండి ఏన్యూమరేటర్ బ్లాక్ వారిగా కుటుంబ జాబితా రూపొందించాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే అధికారులతో బేటి అయ్యారు. మంగళవారం సాయంత్రం వరకు ప్రతి ఎన్యుమరేటర్ ఉత్తరువులు కాపీ అందాలని ఇంకా ఎవరైనా శిక్షణ పొందని ఎన్యుమరేటర్లు ఉంటే తక్షణమే శిక్షణ ఇవ్వాలని జిల్లా ప్రణాళిక అధికారిని ఆదేశించారు. నవంబర్ 9 నుండి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రారంభం కానందున నవంబర్6 నుండి 8వ తేదీ లోపు బ్లాకులలో కుటుంబాల జాబితా సిద్ధం చేసి ప్రతి ఇంటిపై సమాచారం స్టిక్కర్ ను అతికించాలని ఆయన సూచించారు.ప్రతి ఏన్యుమరేటర్ బ్లాక్ పరిధిలోను చూపాల్సిన బాధ్యత గ్రామీణ ప్రాంతాల్లో అయితే పంచాయతీ సెక్రటరీ.మున్సిపాలిటీలో అయితే వార్డు ఆఫీసర్లు.బిల్ కలెక్టర్లు. జవాన్ లు బాధ్యత తీసుకోవాలని సూచించారు.సర్వే కు అవసరమైన మెటీరియల్ వెంటనే అందరూ ఏన్యుమరేటర్లకు అందజేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా అదనపు స్థానిక సంస్థలు లోకల్ బాడీస్ కలెక్టర్ సంచిత్ గంగవార్.వనపర్తి జిల్లా మీడియా పౌరు సమాచార అధికారి సీతారాం నాయక్.సిపిఓ భూపాల్ రెడ్డి.కలెక్టరేట్ పరిపాలన అధికారి భాను ప్రకాష్.జిల్లా సంక్షేమ అధికారి రాలు లక్ష్మమ్మ.తసిల్దార్ కిషన్. తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం సేకరణ వేగవంతం చేయాలి..

**-జిల్లా కలెక్టర్ ఆశిష్ సా%శీ%గ్వాన్**



కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 5. తెలంగాణ పత్రికవరి ధాన్యం సేకరణ వేగవంతం చేయాలని, రైతులకు సమస్యలు రాకుండా తక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం రోజున లింగంపేట్ మండలం కేంద్రం, మంగారం గ్రామం, నాగిరెడ్డి పేట్ మండలం తాండూర్ గ్రామాల్లోని వరి ధాన్యం కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం ను పరిశీలించి కాంటా వేయాలని, బస్తాల్లో నింపిన ధాన్యం ను సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని అన్నారు. రైతులకు సంబంధించిన వరి ధాన్యం సేకరణ, బ్యాంకు ఖాతా, తదితర వివరాలను ట్యాబ్ లో నమోదు చేయాలని అన్నారు. రైతులకు రెండు, మూడు రోజుల్లో చెల్లింపులు జరిగేవిధంగా చూడాలని అన్నారు. అనంతరం లింగం పేట్ బావిని కలెక్టర్ పరిశీలించి, టూరిజం స్పాట్ గా అభివృద్ధి చేయాలని, కాటేజ్ లు ఏర్పాటుకు ప్రతిపాద్దించాలని అన్నారు. బావిలో ఉన్న చెత్తను తొలగించాలని, సమీపంలో మొక్కలు నాటి సంరాక్షించాలని అన్నారు. నాగన్న బావి చూడడానికి వచ్చిన పాఠశాల చిన్నారులతో మాట్లాడుతూ, పురాతన బావి గురించి తెలుసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ ప్రభాకర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రాజేందర్, ఇన్చార్జి జిల్లా పౌర సరఫరాల అధికారి నరసింహ రావు, జిల్లా సహకార అధికారి రాం మోహన్, స్థానిక తహసీల్దార్లు, ఎంపీడీఓలు, తదితరులు పాల్గొన్నారు.

## కులగణన దేశంలోనే చారిత్రాత్మకం...

**- సర్వేను ప్రజలంతా విజయవంతం చేయాలి**

**-కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్**



ఉమ్మడి కరీంనగర్ బ్యూరో, నవంబర్ 05 (తెలంగాణ పత్రిక) :కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు నవంబర్ 6 నుంచి తెలంగాణ వ్యాప్తంగా కులగణన ప్రారంభం కానుందని, ఈ సర్వే దేశంలోనే చారిత్రాత్మకంగా నిలుస్తుందని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. మంగళవారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, నాయకులు ఈ సర్వేను విజయవంతం చేసేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రజల జీవితాల్లో మరింత వెలుగులు నింపేందుకే ఈ సర్వేను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నదని తెలిపారు. సర్వేకు ప్రజలంతా సహకరించాలని, ప్రతి ఒక్కరి వివరాలు నమోదు చేసుకోవాలని కోరారు. సమాజంలోని సంపదను అన్ని వర్గాలకు సమానంగా పంచాలన్నదే రాహుల్ గాంధీ సిద్ధాంతమని, అందుకోసమే కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేపడుతున్నదని చెప్పారు. తెలంగాణలో నిర్వహిస్తున్న కుల గణన దేశంలోనే రోల్ మోడల్ గా నిలవబోతున్నదని తెలిపారు. పెండింగ్ లో ఉన్న దశాబ్దాల ప్రజల కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తున్నదని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం సంవత్సరాలుగా జన గణన చేపట్టకుండా నిర్లక్ష్యం చేస్తున్నదని మండిపడ్డారు. తెలంగాణ ప్రభుత్వం కులగణన నిర్వహిస్తుండడంతో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెరుగుతుందని తెలిపారు. తప్పకుండా కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి దేశవ్యాప్తంగా కులగణన చేపట్టే పరిస్థితి వస్తుందని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నారని పేర్కొన్నారు. సర్వేతో సమాజంలో ఉన్న అన్ని వర్గాలకు సమన్యాయం, సమాన హక్కులు లభిస్తాయని, ఏ ఒక్కరికీ నష్టం కలుగకుండా చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. ఊరూరా కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, ప్రజా ప్రతినిధులు ఈ సర్వేలో భాగస్వాములు కావాలని సూచించారు. ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా సహాయ సహకారాలు అందించాలని వెలిచాల రాజేందర్ రావు కోరారు.

## మంత్రి సీతక్కను కలిసిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 5. తెలంగాణ పత్రిక హైదరాబాద్‌లో మంగళవారం తెలంగాణ పంచాయతీ రాజ్ శాఖమంత్రి సీతక్కని షబ్బీర్ అలీ కలిశారు. ఈ సందర్భంగా, కామారెడ్డి నియోజకవర్గానికి ప్రత్యేక నిధులు కావాలని కోరుతూ వినతి పత్రం అందచేయడం జరిగింది. మంత్రి వెంటనే స్పందిస్తూ 20 కోట్ల సి ఆర్ ఆర్ నిధులు మంజూరు చేయడం జరిగింది.

## సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఎంసిపిఐ (యు) జాతీయ సెమినార్ ను జయప్రదం చేయండి

**- ఎం సి పి ఐ (యు) పార్టీ మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్ యాదవ్**



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- నవంబరు 5. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- నవంబర్ 7న, హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగు జాతీయ సెమినార్ ను జయప్రదం చేయండి. ప్రస్తుత రాజకీయ పరిస్థితులు మతోన్మాదపాసిస్టు, కార్పొరేట్ శక్తుల ప్రమాదం- వామపక్ష కమ్యూనిస్టు శక్తుల కర్తవ్యం అనే అంశంపై ఎంసీపీఐ(యు) పార్టీ జాతీయ కమిటీ పిలుపుమేరకు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో, నవంబర్ 7న జాతీయ సెమినార్ ఏర్పాటు చేయడం జరిగిందని, దీనికి సంబంధించిన వాల్ పోస్టర్లు (గోడపత్రికలను )ఈరోజు గూడూరు మండల కేంద్రంలో ఆవిష్కరించడం జరిగింది. అనంతరం జరిగిన కార్యక్రమంలో నూకల ఉపేందర్ ఎంసిపిఐ(యు) పార్టీ మహబూబాద్ జిల్లా సహాయ కార్యదర్శి మాట్లాడుతూ.. కేంద్రంలో అధికారంలో ఉన్న మైనార్టీ బిజెపి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, పాలిస్తున్న తీరు పూర్తిగా భారత రాజ్యాంగ విలువలను నిర్వీర్యం చేసే, మనువాద ఫాసిస్టు పాలన కు పునాదులు వేస్తున్నాయని, తీవ్రవాదం అణిచివేత పేరుతో అర్బన్ నక్సలైట్లు అనే ముద్ర వేసి, కవులు, కళాకారులు, రచయితలు, మేధావులు, కార్యకర్తలను అరెస్టు చేసి, జైల్లో సంవత్సరాల తరబడి ఉంచడం జరుగుతుందని, తప్పుడు కేసులు పెట్టి జైల్లో పెట్టడం వలన ఫాదర్ స్టాన్ స్వామి, ప్రొఫెసర్ జీఎన్. సాయిబాబా, లాంటి వాళ్ళ మరణం ఈ ప్రభుత్వం నియంతృత్వ విధానాన్ని బట్టబయలు చేస్తున్నదని, ప్రజల మౌలిక సమస్యలు అయినా విద్యా, వైద్యం, ఆహారం, గృహవసతి, ఉద్యోగం, ఉపాధి, సహజ వనరుల పరిరక్షణ, పర్యావరణం పరిరక్షణ చేయాల్సిన ప్రభుత్వాలు. అడవులను సహజ సంపదను పర్యావరణాన్ని విధ్వంసం చేస్తున్న కార్పొరేట్ శక్తులు ఆదాని, అంబానీ తదితరులకు అండగా ఉండి, ప్రశ్నించే శక్తులను నిర్దాక్షిణ్యంగా, భౌతికంగా, నిర్మూలిస్తున్న విధానం, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఫాసిస్టు పాలన విధానం స్పష్టంగా కనిపిస్తుందని, అందుకే ప్రస్తుత రాజకీయాలు వామపక్ష కమ్యూనిస్టు శక్తుల కర్తవ్యం అనే నినాదంతో, జరుగుతున్న జాతీయ సెమినార్ విజయవంతం చేయాలని అన్నారు. ప్రజలను ప్రజాస్వామ్యవాదులకు, విద్యార్థి, మేధావి వర్గాల కు విజ్ఞప్తి చేస్తూ.. ఈ సదస్సులో ఎం సిపిఐ(యు) జాతీయ కార్యదర్శి మద్ది కాయల అశోక్, కిరణ్ జిత్ శకాన్ ,(పంజాబ్) ఆర్ఎంపిఐ పార్టీ ప్రధాన కార్యదర్శి మంగత్రామ్ పాస్లా, సిపిఐ పార్టీ కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య గౌరవాధ్యక్షురాలు విమలక్క, సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ ప్రజాపంద మాస్ లైన్ నాయకులు సాదినేని వెంకటేశ్వరరావు, వేములపల్లి వెంకట్రామయ్య, కేజీ రామచందర్, తదితర జాతీయ నాయకులు పాల్గొంటారని, ఈ సెమినార్ ను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి బందెల వీరస్వామి, నాయకులు ఈసం రామయ్య గుండ గాని సత్తయ్య కటకం బుచ్చి రామయ్య పిట్టల కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యతలు పాటించాలి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ నవంబర్ 5 ( తెలంగాణ పత్రిక) నాచారం వార్డ్ కార్యాలయం నుండి ఎర్రగుంట ఎస్సీ ఎస్టీ కమ్యూనిటీ హాల్ వరకు మంజూరైన 54 లక్షల రూపాయల సిమెంటు రోడ్డు నిర్మాణ పనులలో భాగంగా మంగళవారం పోచమ్మ గుడి నుండి ఎస్సీ ఎస్టీ కమ్యూనిటీ హాల్ వరకు జరుగుతున్న సిమెంటు రోడ్డు నిర్మాణ పనులను కార్పోరేటర్ శాంతి సాయిజెన్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇంజనీర్ రూప వర్క్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ బి ఆర్ ఎస్ నాయకులు సాయి చంద్రశేఖర్ టేకులపల్లి రామచందర్ దాసరి కర్ణ మంగోల్ శివ విఠల్ యాదవ్ కట్ట బుచ్చన్న గౌడ్ మల్లేష్ చిలుక శంకర్ దానం వాసు కుమార్ లడ్డు కెప్టెన్ చిరు తదితరులు పాల్గొన్నారు

## సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు ముందుకు రావాలి

**-నేరాల నియంత్రణ చేదనలో సీసీ కెమెరాల పాత్ర కీలకం**

**-ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్ ని తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ**



ఇల్లంతకుంట - నవంబర్ 05 (తెలంగాణ పత్రిక) నేరాల నియంత్రణ, కేసుల చేదనలో సీసీ కెమెరాల పాత్ర కీలకమని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. మంగళవారం మండలంలోని వల్లంపట్ల గ్రామంలో గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల నేరాలను నియంత్రించవచ్చునని, ఏ చిన్న సంఘటనలు జరిగిన వెంటనే సీసీ కెమెరాల ధ్వారా వెంటనే తెలుసుకోవచ్చని అన్నారు. అలాగే గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, వ్యాపారస్థులు సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలని కోరారు. అనంతరం ప్రజలు ట్రాఫిక్ రోడ్డు నియమాలు పాటించి, ద్విచక్ర వాహణ దారులు హెల్మెట్ ధరించాలని సూచించారు. అనంతరం మండలకేంద్రంలోని పోలీస్ స్టేషని తనిఖీ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సీఐ మొగిలి, ఎస్. ఐ శ్రీకాంత్ గౌడ్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గోపాల మిత్ర ఆధ్వర్యంలో పశువులకు ఉచిత పశువైద్య శిబిరం



జగదేవపూర్, నవంబర్ 05, (తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం జగదేవపూర్ మండలంలోని బస్వాపూర్ గ్రామంలో మంగళవారం పశుగణాభివృద్ధి సంస్థ పశు సంవర్ధక శాఖ సంయుక్తంగా డాక్టర్ జెస్సి ఆధ్వర్యంలో గోపాల మిత్రుల సహకారంతో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 18- పశువులకు గర్భ నిర్ధారణ పరీక్షలు, 22-పశువులకు సాధారణ చికిత్సలు, 2-పశువులకు గర్భకోశ వ్యాధి నివారణ చికిత్సలు, 24-దూడలకు నట్టల నివారణ మందులు అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ జెస్సి మాట్లాడుతూ రైతుల ఆర్థిక ప్రగతిలో పాడి పశువులు ముఖ్య పాత్ర పోషిస్తాయని, ఒక గేదె ఒక ఎకరం పొలంతో సమానమని రైతులకు వివరించారు. పశు సంపదలో పశుగణాభివృద్ధి ద్వారా విధులు నిర్వహిస్తున్న గోపాలమిత్రలు కీలక పాత్ర పోషిస్తున్నారని, రైతులు వారి సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మునిగడప ఎల్ఎస్ఏ సిద్దయ్య, వివిస్వామి, గోపాలమిత్ర సూపర్వైజర్ భాస్కర్ గౌడ్, గోపాలమిత్రులు గౌరయ్య, యాదగిరి సర్వర్ ఖాన్, కనక స్వామి, పాడి రైతులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కేంద్రహెూం శాఖ సహాయ మంత్రికి వినతి పత్రం...

**- అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని**




కొడిమ్యాల, ప్రతినిధి నవంబరు 05 (తెలంగాణ పత్రిక)కొడిమ్యాల మండల కేంద్రంలోనీ భారతీయ జనతా పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కరీంనగర్ కార్యాలయంలో కేంద్రహెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను బిజెపి నాయకులు శాలువాతో సన్మానించి అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని వినతి పత్రం అందించారు.కొడిమ్యాల గ్రామం నుండి గోవిందారం గ్రామం మీదుగా తాండ్రాల వరకు డబుల్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని మంత్రికి వినతి పత్రం అందజేశారు.రోడ్డు నిర్ధాణంతో రవాణా సౌకర్యం పెరగటంతో కొడిమ్యాలతోపాటు చుట్టుపక్కల గ్రామాలు అభివృద్ధి చెందుతాయని వినతి పత్రంలో పెర్కొన్నట్లు తెలిపారు.సానుకూలంగా స్పందించిన మంత్రి సర్వే చేయించి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చినట్లు బీజేపీ నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల నాయకులు.రాజేశం,దేవేందర్.తిరుపతిరెడ్డి,సత్యానా రాయణ, జనార్ధన్,భూమేష్,శ్రీనివాస్, దేవయ్య,రామస్వామి.రాకేష్ గౌతంరెడ్డి.అశోక్. కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# గొర్ల మందల పై కుక్కల దాడి, 12 గొర్రెలు మృతి

**- తమను ప్రభుత్వం మే ఆదుకోవాలి కాపరి పుల్ల స్వామి యాదవ్**

నవంబర్ 05, (తెలంగాణ పత్రిక)చేగుంట: మెదక్ జిల్లా చిన్న శంకరంపేట్ మండల్ కుర్మ పల్లి గ్రామానికి చెందిన పుల్ల స్వామి తన సహెూదరుడు గొర్రెలను కొట్టంలో కొట్టి , స్వామి దుర్గయ్య కలిసి భోజనం చేయడానికి ఇంటికి వెళ్లి వస్తున్న సమయంలో గొర్రెల కొట్టంలో అరుపులు వివరించడంతో, మేము వెళ్లేసరికి అక్కడ ఉన్న గొర్రెలపై కుక్కలు దాడి చేస్తునాయి, రాత్రి 10 గంటల సమయంలో, 12 గొర్రెలను చంపితిన్నాయి , గొర్రెల కాపరిలు పుల్ల దుర్గయ్య, పుల్ల స్వామి మాట్లాడుతూ తన చుట్టుపక్కల ఉన్న కంపెనీలో పనిచేసే కార్మికులు తమకు నచ్చినప్పుడు, మాంసాన్ని తెచ్చుకుంటూ తింటూ, వాటి వ్యర్థ పదార్థాలను, చుట్టుపక్కల పడి వేయడంతో అక్కడ ఉన్న కుక్కలు గొర్ల కొట్టాల వద్దకు మాంసాన్ని



తెచ్చుకున్ని తింట్టు అక్కడ ఉన్న గొర్ల మంద పై విరుచుకు పడయన్ని గొర్ల కాపరి ఆవేదన వ్యక్తం చేశారు, ఇప్పటికైనా ప్రభుత్వం, అట్టి కంపెనీలపైన తగిన చర్యలు తీసుకొని తమను ఆదుకోవాలని వారు కోరారు,

# ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల పై సాంస్కృతిక సారథి కళాకారుల కళాప్రదర్శన

ముస్తాబాద్, తెలంగాణ పత్రిక నవంబర్ 5: రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యములోముస్తాబాద్ మండలం తుర్కపల్లి గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారథి ఎడమల శ్రీధర్ రెడ్డీ కళా బృందం కళా ప్రదర్శన ఇవ్వడం జరిగింది .తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు మహిళ కు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణం ఆరోగ్య శ్రీపథకం 10లక్షల పెంపు వంట గ్యాసు 500 వరకు అందించడం అర్హులైన రైతులందరికీ రెండు లక్షల వరకు రుణమాఫీ రెండు వందల యూనిట్లు ఉచిత కరెంటు గృహ జ్యోతి మహాలక్ష్మి పథకాలు వివరిస్తూ స్వచ్ఛ ధనం పచ్చదనం వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ప్రాణ వాయువును అందించే పచ్చని చెట్లు ప్రతీ ఒక్కరూ వారి ఇంటి ముందర పెంచుకోవాలని ప్లాస్టిక్ కవర్ వాడకం ఆరోగ్యానికి హానికర మని అలాగే వాన కాలం లో వచ్చే వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా వుండాలని కావలసిన జాగ్రతలు తీసుకోవాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని స్వచ్ఛత పాటించి ఈగలు దోమలు వృద్ధి చెందకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని మన సిరిసిల్ల జిల్లా దేశం లోనే ప్రథమ స్థానం వుండేలా ప్రజలందరూ సహకరించాలని ప్లాస్టిక్ నిషేధం పచ్చదనం



పెంపు స్వచ్ఛ ధనం పై గ్రామ ప్రజలకుపాటల ద్వార అవగాహన కల్పించడం జరిగింది.కార్యక్రమములోగ్రామ కార్యదర్శి,సిరిసిల్ల జిల్లా టీమ్ లీడర్ ఎడమల శ్రీదర్ రెడ్డి కళాకారులు శ్రీరాముల రామచంద్రం ,గడ్డం శ్రీనివాస్ ,గుగ్గిల్ల పర్ష రాములు ,వంతడుపుల గణేశ్ ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ఉచిత గాలికుంటు టీకాలు పంపిణీ...

తెలంగాణ పత్రిక పోతంగల్. నవంబర్5. పోతంగల్ మండలంలోని సుంకిని గ్రామంలో ఆవు గేదె జాతి పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉచిత గాలి కుంటు టీకాలు పశువుల పెపకందారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.అనంతరం టీకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కోటగిరి మార్కెట్ ఛైర్మన్ గాయక్వాడ్ హన్మంతు, పంచాయతీ కార్యదర్శి రాము, పశు వైద్యులు డాక్టర్ సురేష్ కుమార్, సిబ్బంది సుధీర్ గౌడ్, గోపాల మిత్ర నగేశ్,సాయిలు,రియాజ్, పశుపెంపకందారులు పాల్గొన్నారు



# బెల్లంపల్లి అటవి డివిజన్ లో దేవాపూర్ రేంజ్ ను కలపాలి

**- రెగ్యులర్ ఐఎఫ్ఎస్ అధికారిని నియమించాలి**

**- ఎంసిపిఐ(యు)పార్టీ జిల్లా కమిటి డిమాండ్**



బెల్లంపల్లి, నవంబర్ 5 (తెలంగాణ పత్రిక):బెల్లంపల్లి నియోజకవర్గంలో గల బెల్లంపల్లి అటవీ డివిజన్ ను ఆనుకొని ఉన్న దేవాపూర్ అటవీ రేంజ్ ను బెల్లంపల్లి డివిజన్ లో విలీనం చేయాలని, కోనోకార్పస్ మొక్కలను వెంటనే తొలగించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అటవిశాఖ కన్జర్వేటర్ శాంతారం, అటవిశాఖ జిల్లాకార్యాలయంలో సూపరింటెండెంట్ మల్లయ్య కు ఎంసిపిఐ(యు)పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, బెల్లంపల్లి అటవీ డివిజన్ రాష్ట్రం లోనే అన్నింటికన్నా పెద్ద డివిజన్ గా పేరు ఉండేదని, ఈ డివిజన్ లో తిర్యాని, బెల్లంపల్లి, కుష్ణపల్లి, రెబ్బెన, ఆసిఫాబాద్ రేంజ్ లు ఉండేవని, జిల్లాల విభజన లో భాగంగా బెల్లంపల్లి అటవీ డివిజన్ లో గల ఆసిఫాబాద్ , తిర్యాని, రెబ్బెన రేంజ్ లు ఆసిఫాబాద్ జిల్లా లోకి చేర్చారని, దీంతో బెల్లంపల్లి డివిజన్ లో నేడు బెల్లంపల్లి, కుష్ణపల్లి రేంజ్ లు మాత్రమే ఉన్నాయని, దీంతో ఈ డివిజన్ ఉనికి ప్రశ్నార్థకంగా మారిందని, కొందరు అధికారులు కావాలని బెల్లంపల్లి అటవీ డివిజన్ ను ఎత్తివేసేందుకు కుట్రపూరితంగా ప్రయత్నాలు చేస్తున్నట్లు తమ పార్టీకి సమాచారం అందిందని, తెలిపారు. ప్రస్తుతం బెల్లంపల్లి డివిజన్ ను అనుకొని ఉన్న దేవపూర్ అటవీ రేంజ్ ఇక్కడకు 35 కిలోమీటర్ల దూరాన గల మంచిర్యాల అటవీ డివిజన్ లో ఉండడంతో వివిధ పనుల రీత్యా మంచిర్యాలకు అటవీ ఉద్యోగులు, సిబ్బంది వెళ్లాలంటే తీవ్ర ఆర్థిక వ్యయప్రయాసలతో పాటు సమయం కూడా వృధా అవుతుందని అన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికార యంత్రాంగం వెంటనే స్పందించి బెల్లంపల్లి డివిజన్లో దేవపూర్ రేంజ్ ను విలీనం చేయాలని, తెలిపారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా పల్లె, పట్టణాల పచ్చదనం, సుందరీకరణ కోసం కోనో కార్పస్ మొక్కలను రోడ్లకు మధ్యలోని డివైడర్ లలో, పల్లె, ప్రకృతి వనాలలో, విద్యాలయాలలో తదితర స్థలాల్లో ఈ మొక్కలను నాటారని, వృక్ష శాస్త్రజ్ఞుల సైతం వీటివల్ల ఆస్తమా, చర్మ వ్యాధులతో పాటు ఇతర జబ్బులు వస్తాయని, భూగర్భ జలాలు కూడా అడుగంటుకు పోతాయని, ఇవి కొన్నిమీటర్ల లోతుకు వెళ్లడం వల్ల అండర్ గ్రౌండ్ డ్రైనేజి, పైప్ లైన్, వైరింగ్ సిస్టం లు కూడా దెబ్బతింటాయని, విద్యాలయాల్లో వేలాది మంది విద్యార్థులు ఉంటారని, వెంటనే వీటిని తొలగించాలని, పైన పేర్కొన్న విషయాలలో స్థానిక ఎమ్మెల్యే గడ్డం వినోద్, వెంటనే స్పందించి తక్షణ చర్యలు చేపట్టాలని కోరుతున్నాము. లేనియెడల ఎంసిపిఐ(యు) పార్టీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున పోరాట కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

# హత్య కేసును నీరు కారుస్తున్నారు...

**- కేసు నుండి నిందితులను తప్పించే ప్రయత్నం...**

**- డబ్ల్యూజేఐ నేతలతో కేంద్ర మంత్రిని కలిసిన ఇల్లందు బాధిత విలేకరి సుదర్శన్**

కరీంనగర్ ప్రతినిధి,నవంబర్ 05, తెలంగాణ పత్రిక:తనను హత్య చేసేందుకు ప్రయత్నించిన వ్యక్తులను అరెస్టు చేసే విషయంలో పోలీసులు విచారణ పేరిట కాలయాపనచేస్తున్నారని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండల విలేఖరి నిట్ట సుదర్శన్ కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ దృష్టికి తెచ్చారు.ఈ కేసులో తనకు న్యాయం జరుగుతుందన్న నమ్మకం లేకుండా పోయిందన్నారు. తనపై జరిగిన హత్యోదంతంలో పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ చేపట్టే విధంగా సంబంధిత ఉన్నతాధికారులకుసూచన చేయాలని సుదర్శన్ కేంద్ర మంత్రిని అభ్యర్థించారు. మంగళవారం బిఎంఎస్ అనుబంధ వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా నాయకులు న్యాలకొండ అనిల్ రావ్, తాడూరు కరుణాకర్, శివనాద్రి ప్రమోద్ కుమార్, టి సత్యనారాయణ, దారం జగన్నాథరెడ్డి, ఆడెపు లక్ష్మీనారాయణ, మొగురం రమేష్ తదితరులతో ఆయన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ను కలిశారు.అక్టోబర్ 17న తనపై జరిగిన దాడికి సంబంధించి సూత్రాదారుల్లో స్థానిక ఎమ్మెల్యే అనుచరులు , రౌడీ షీటర్లు, డీఎస్పీ సమీప బంధువు ఉండడంతో కేసును నీరుగార్చేందుకు శత విధాలా ప్రయత్నాలు జరుగుతున్నాయనిసుదర్శన్ కేంద్ర మంత్రి దృష్టికి తెచ్చారు.స్థానిక డీఎస్పీ మొదటి నుండి కేసును నీరుగార్చేందుకు, నిందితులను కేసు నుండి తప్పించేందుకు ప్రయత్నిస్తున్నారని సుదర్శన్ ఆరోపించారు.ఎమ్మెల్యేసమీప బంధువు నాగేశ్వరరావు, అనుచరుడు ఆముదాల ప్రసాద్ ఈ కేసులో ఏ-8 గా ఉన్న విషయాన్ని బాధితుడు కేంద్ర మంత్రి దృష్టికి తీసుకువచ్చే ప్రయత్నం చేశారు. తనపై దాడికి సంబంధి స్పష్టమైన ఆధారాలు వీడియో



ఫుటేజ్ రూపంలో ఉన్నప్పటికీ,అందులో కొందరిని కేసులో పేర్కొనకుండా డీఎస్పీ కిందిస్థాయి పోలీసులపై ఒత్తిడి తీసుకు వస్తున్నారని సుదర్శన్ ఆరోపించారు. తనపై దాడికి పాల్పడిన వారిపై హత్య, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు కాగా, ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసువిచారణ బాధ్యత డిఎస్పీపై ఉన్నప్పటికీ, ఆయన ఆ బాధ్యతను విస్మరించారని అన్నారు.సమాజంలో జరిగే తప్పులను ఎత్తిచూపే జర్నలిస్టులపై ఏకంగా దాడులు, హత్యా యత్నాలు జరుగుతున్నా ... అందుకు సంబంధించిన వీడియోలు కళ్ల ముందు కనబడుతున్నా ... అధికార ఎమ్మెల్యే అండదండలు, పోలీసు ఉన్నతాధికారుల ఆశీస్సులతో తనపై జరిగిన హత్య కేసు నీరు కార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని సుదర్శన్ కేంద్రమంత్రికి తెలిపారు. కేసులో పేర్కొన్న నిందితుల ఫోన్ డేటా పరిశీలిస్తే ... వారికి అండగా ఉన్న రాజకీయ నాయకులు, పోలీసు ఉన్నతాధికారుల పాత్ర బయట పడుతుందని,కనుక ఆ దిశగా విచారణ జరిగేలా చూడాలని సుదర్శన్ కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు.ఈ విషయంలో నిష్పాక్షిక విచారణ జరిగేలా చూసేందుకు, సంబంధిత అధికారులతో మాట్లాడతానని కేంద్ర మంత్రి బండి సంజయ్ సుదర్శన్ తో పాటు, డబ్ల్యూజేఐ ప్రతినిధి బృందానికి హామీ ఇచ్చారు.

# చెట్టును ఢీకొన్న విద్యార్థుల ఆటో..

**- డ్రైవర్ అజాగ్రత్త వల్లే ప్రమాదం జరిగిందని ఆరోపణ**

**- తీవ్రంగా గాయపడ్డ ఆరుగురు విద్యార్థులను సిద్దిపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలింపు**

దుబ్బాక ప్రతినిధి, నవంబర్ 05 (తెలంగాణ పత్రిక): చేతిలో పుస్తకాలు పట్టుకుని బడికి బయలుదేరిన విద్యార్థులు క్షతగాత్రులయ్యారు. సిద్దిపేట జిల్లా దుబ్బాకలో ఈ దుర్ఘటన మంగళవారం జరిగింది. స్థానికులు తెలిపిన సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి.దుబ్బాకలోని గాయత్రి వివేకానంద పాఠశాలలో చదువుతున్న 13 మంది విద్యార్థులు మంగళవారం ఉదయం కమ్మర్పల్లి గ్రామం నుంచి రోజు మాదిరిగా ఎపి23ఎక్స్ 4908 నెంబర్ గల ఆటోలో పాఠశాలకు బయలుదేరారు. విద్యార్థులు ఆటోలో ప్రయాణిస్తున్న క్రమంలో దుబ్బాక శివారులోని ఎల్లమ్మ ఆలయం వద్ద చెట్టును ఢీ కొట్టింది. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న 13మందికి ప్రాణాపాయం తప్పింది. ఈ ప్రమాదంలో ఆరుగురు



విద్యార్థులకు తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం సిద్దిపేట జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మిగితా విద్యార్థులను దుబ్బాకలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్లో చెర్పించినట్లు సమాచారం. ఆటోడ్రైవర్ అజాగ్రత్త వల్లే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు, బాధిత విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్రంగా ఆరోపణలు చేస్తున్నారు.

# ఇంటి ఇంటికే జీవన్ ప్రమాన్ కార్యక్రమం

బెల్లంపల్లి, నవంబర్ 04, (తెలంగాణ పత్రిక) బెల్లంపల్లి పట్టణం లోని 2 వ వార్డులో ఉన్నటువంటి విశ్రాంత సింగరేణి కార్మికులకు,వయో వృద్ధులకు పూర్తి ఉచితంగా, ప్రతి సంవత్సరం బ్యాంక్ లో అందచేయవల్సిన జీవన్ ప్రమాణ్/లైవ్ సర్టిఫికెట్ నమోదు ప్రక్రియ, సింగరేణి హెల్త్ కార్డ్ రెన్యువల్ ను 2 వ వార్డు కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు నిచ్చకోల వంశీ కృష్ణ బస్తీలోని ప్రతి ఇంటి ఇంటికి తిరుగుతూ స్వయంగా వయో వృద్ధుల వివరాలు ఆన్లైన్ ద్వారా నమోదు ప్రక్రియను ప్రారంభించాడు. అనంతరం వంశీ మాట్లాడుతూ వయోభారంతో ఉన్న వృద్ధులు ఇంటర్నెట్ సెంటర్ కి వెళ్ళటం జీవన్ ప్రమాన్ నమోదు చేయించుకోవడం ఇబ్బందికరంగా మారిందనే విషయాన్ని తెలుసుకొని బస్తి వాసుల కొరకు ప్రత్యేకంగా ఈ ప్రక్రియను ప్రారంభించానని తెలిపారు. బస్తి ప్రజలు ప్రతి ఒక్కరు ఈ అవకాశం ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇలా



ఇంటి వద్దకే వచ్చి జీవన్ ప్రమాన్ వివరాలు నమోదు చేయటం పైన బస్తి వయోవృద్ధులు ఎంతో సంతోషించారు.

# చెకుముకి సైన్స్ సంబరాలు 2024, పోస్టర్ ఆవిష్కరణ

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- నవంబరు 5. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- గూడూరు మండల కేంద్రంలోని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గూడూరు బాలుర నందు, జన విజ్ఞాన వేదిక తెలంగాణ వారు నిర్వహించే, చెకుముకి సైన్స్ సంబరాలు-2024 పోస్టర్ ను, గూడూరు మండల ఎంఈఓ. జె. రవికుమార్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర ఎఫ్ఎసి ప్రధానోపాధ్యాయులు బి. సదాశివ లు ఆవిష్కరించారు. చెకుముకి టాలెంట్ పరీక్షలు పాఠశాల స్థాయిలో నవంబర్ 7 '2024, మండల స్థాయిలో నవంబర్ 21'2024, జిల్లాస్థాయిలో నవంబరు 28' 2024న పరీక్షలు నిర్వహించబడును. ఈ కార్యక్రమంలో గూడూరు మండల సైన్స్ సంబరాల నిర్వహకులు, డి. అనిల్ కుమార్, జి. శ్రీనివాస్, ఈ. సునీత, ఎం. శ్రీధర్, శరత్ బాబు, వెంకటేశ్వర్లు, యాక లక్ష్మి,



సులోచన, సంధ్యారాణి, ప్రమీల లు పాల్గొన్నారు.

# అసలైన అర్హులను గుర్తించడానికే సమగ్ర కుటుంబ సర్వే



మెట్టుపల్లి, 05 నవంబర్ ( తెలంగాణ పత్రిక ) సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజల సహకరించాలి- కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావురాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అసలైన అర్హులకు అందించడానికే కాంగ్రెస్ ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే చేపడుతోందని, ప్రజలు ఈ సర్వేకు సంపూర్ణంగా సహకరించాలని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావు కోరారు. మంగళవారం పాత్రికేయులకు పత్రిక ప్రకటనను ఆయన విడుదల చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కుల గణన ఇంటింటి సమగ్ర సర్వేకు సర్వం సిద్ధమైందన్నారు. ఈ నెల 6 నుంచి ప్రారంభం కానున్న సామాజిక, విద్య, ఆర్థిక, ఉపాధి, రాజకీయ, కుల సర్వేలో రాష్ట్రవ్యాప్తంగా 80 వేల మంది సేవలను వినియోగించుకోవాలని సర్కారు నిర్ణయించిందని తెలిపారు. ఈ నెల 6 నుంచి మూడు వారాల పాటు కుల గణన సమగ్ర సర్వే నిర్వహించనున్నారన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా రాష్ట్రంలో సమగ్ర సర్వే నిర్వహించకపోవడంతో అసలైన అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడం లేదని ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఇంటింటి సర్వే నిర్వహించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడానికి అసలైన అర్హులను గుర్తించడం జరుగుతుందన్నారు. సర్వే కోసం ఇంటింటికి వచ్చే అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి సంపూర్ణంగా సహకరించి అడిగిన ప్రతి వివరాలను అందించాలని కోరారు. అదేవిధంగా ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ళను అందించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇంటి నిర్మాణం పేరిట అర్హులకు కాకుండా కేవలంతో పార్టీ నాయకులు, కార్యకర్తలకు మాత్రమే ఇళ్లను అందించారని విమర్శించారు. తమ ప్రజా ప్రభుత్వం అర్హులు అయిన ప్రజలను గుర్తించి పేదలకు మాత్రమే ఇండ్లను అందిస్తామని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని కోరుట్ల నియోజకవర్గం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# మున్నూరు కాపు హామ్ సంఘం అధ్యక్ష కార్యవర్గ ఏకగ్రీవ ఎన్నిక

మెట్టుపల్లి, 05 నవంబర్ ( తెలంగాణ పత్రిక ) మెట్పల్లి మహాలక్ష్మి ఆలయ వద్ద మున్నూరు కాపు హం సంగం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు చెదల సత్యనారాయణ ని మరియు ఉపాధ్యక్షులు బండారి శంకర్ మరియు జిల్లా రైతు విభాగం అధ్యక్షులు ఎలిశెట్టి గంగారెడ్డి ను ఘనంగా శాలువతో మెట్పల్లి మున్నూరు కాపు ఆమ్ సంఘం వారు ఘనంగా సన్మానం చేశారు .అనంతరం జిల్లా కార్యదర్శిగా మెట్పల్లి మాజీ కౌన్సిలర్ ఉజ్జగిరి శ్రీనివాస్ ని నియమిస్తూ జిల్లా అధ్యక్షులు చెదల సత్యనారాయణ నియమాక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియామకమైన ఉజ్జగిరి శ్రీనివాస్ ని పలువురు అభినందించారు. సాల్వతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు ఆ%శీ% సంఘం గౌరవ అధ్యక్షులు శ్రీహరి, మాస ప్రవీణ్, కౌన్సిలర్ వజ్జల బుచ్చిరెడ్డి ,గాజా రాజారెడ్డి, గోనెల రాజారెడ్డి ,కూన



గోవర్ధన్, రాజశేఖర్, మొరపు జలంధర్ ,మహేందర్, నందగోపాల్, నారాయణ మరియు అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

# కేటీఆర్ సేన ఎన్నిక....

**- కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్**

ముస్తాబాద్ నవంబర్ 05 (తెలంగాణ పత్రిక)ముస్తాబాద్ మండలం నామపూర్ గ్రామంలో ముస్తాబాద్ మండల అధ్యక్షుడు వంగూరు దిలీప్ ఆధ్వర్యంలో , గ్రామ అధ్యక్షుడు తాడేపు అనిల్ , మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కొత్తపల్లి నారాయణ , మైనార్టీ సెల్ అధ్యక్షుడు వకీల్ సమక్షంలో మంగళవారం కేటీఆర్ సేన గ్రామ అధ్యక్షుడిని మరియు సోషల్ మీడియా అధ్యక్షులను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్ పాల్గొన్నారు. కేటీఆర్ సేన మండల ఉపాధ్యక్షులు కరెడ్ల మల్లారెడ్డి , కేటీఆర్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం స్వామి బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జహంగీర్ కేటీఆర్ సేన గ్రామ అధ్యక్షుడు యారపు అశోక్, ఉపాధ్యక్షుడి గుణాల రాజా గౌడ్ నియమించడం జరిగింది ఈ కార్యక్రమంలో శాఖ ఉపాధ్యక్షుడు



బాలచంద్రం మరియు ప్రధాన కార్యదర్శి కాడమంచి దేవేందర్ పార్టీ సీనియర్ నాయకులు రామ స్వామి, రాజబాబు, పున్నమి శేఖర్ , మెరుగు ఆకాష్, కోదూరి మనీష్ ఆకారం అరుణ్ పాల్గొన్నారు

# పత్తి సిసి కొనుగోలు కేంద్రం ప్రారంభం...

**- రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నా, నెక్కొండ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఎడ్ల నరేష్ రెడ్డి**

పెద్ద గూడూరు/ కొత్తగూడా/ గంగారం:- నవంబర్ 5. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- గూడూరు మండల రైతులు నెక్కొండలో ప్రారంభమైన, సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలనీ, గూడూరు మండల కేంద్రానికి చెందిన, నెక్కొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎడ్ల నరేష్ రెడ్డితో పాటుగా, చైర్మన్ రావుల హరీష్ రెడ్డిలు అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నెక్కొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ రైతులకు సేవలు అందించడమే లక్ష్యంగా, పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించేందుకు కృషి చేస్తుందన్నారు. సీసీఐ కొనుగోలు కేంద్రంలో, పత్తిని విక్రయించే రైతులు తమతో ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా



బుక్, పట్టాదారు పాసుపుస్తకం లేదా పహాని పట్టుకుని రావాలని కోరారు. అదేవిధంగా ప్రతి మద్దతు ధర ఎనిమిది శాతం తేమ ఉంటే రూ.7521, 9% తేమ ఉంటే 7445, 10 శాతం తేమ ఉంటే రూ. 7370 ధర ఉంటుందని తెలిపారు.

# అర్ధాంతరంగా నిలిపి వేసిన రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలి

**-బిఆర్ఎస్ నాయకులు ఆకుల మధుసూదన్**

గంగాధర టౌన్, నవంబర్ 05, (తెలంగాణ పత్రిక) : గంగాధర కేంద్రంలోని మధురనగర్ చౌరస్తాలో మంగళవారం బిఆర్ఎస్ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు ఆకుల మధుసూదన్ మాట్లాడుతూ కొండాపూర్ నుండి విలాసగర్ వయా చిన్న ఆచంపల్లి వరకు రోడ్డు నిర్మాణం కొరకు అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం 2022 సంవత్సరంలో ఆర్అండ్బి శాఖ ద్వారా రెండు కోట్ల డెబ్బై ఆరు లక్షల రూపాయల నిధులను మంజూరు చేసింది. ఇట్టి పనులను పూర్తి చేయడానికి శ్రీ శ్రీనివాస కన్స్ట్రక్షన్ కంపెనీకి పనులను అప్పగించింది. ఈ పనుల్లో భాగంగా అచంపల్లి నుండి విలాసాగర్ వరకు 3 కిలో మీటర్ల వరకు పనులు చేసి మిగిలిన 1200 మీటర్ల మేర రోడ్డు చిన్న ఆచంపల్లి వరకు పనులను చేయకుండా అర్ధాంతరంగా నిలిపి వేశారని, నిధులు ఉండి కూడా కాంట్రాక్టర్ పనులను ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. అర్ధాంతరంగా నిలిపివేసిన పనులను వెంటనే ప్రారంభించాలని, లేని పక్షంలో



ఆర్అండ్బి అధికారులు స్పందించి మిగిలిన పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు కంకణాల విజేందర్ రెడ్డి, మెచినేని నవీన్ రావు, వేముల దామోదర్, జోగు సాగర్, బిఆర్ఎస్ నాయకులు రామిడి సురేందర్, వేముల అంజి, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**- వడ్ల కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి**
**- పిఎసిఎస్ వైస్ చైర్మన్ పిస్క అమరేందర్**
**- దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు**
**- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విరుపాక శ్రీనివాస్ రెడ్డి**

కుకునూరుపల్లి, నవంబర్ 05,(తెలంగాణ పత్రిక):ప్రభుత్వం ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిఎసిఎస్ వైస్ చైర్మన్ పిస్క అమరేందర్ పేర్కొన్నారు. కుకునూరుపల్లి మండల కేంద్రంలో కుకునూరుపల్లి, లకుడారం, మంగోలు గ్రామాలలో ఆయన మంగళవారం వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రాంభించారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ఆయన కోరారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విరుపాక శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వమే రైతుల వద్దకు వచ్చి ధాన్యం కొనుగోలు చేయడం మంచి పరిణామమని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు ఉపయోగించుకోవాలని ఆయన



పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు కిరణ్ చారి, కందుకూరి ఐలయ్య, కాచం నవీన్, మాజీ ఎంపీటీసీలు ఇండ్ల కనకయ్య, భూమాగౌడ్, రెడ్డమైన రవీందర్, తూమ్ మహేందర్, తూమ్ శ్రీకాంత్ రెడ్డి, పిఏసీఎస్ డైరెక్టర్ నర్సింహాచారి, కొప్పునూరి వీరేశం, మల్లం ఐలయ్య గ్రామ శాఖ అధ్యక్షులు కొంతం కర్ణాకర్ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారికి నిత్య కళ్యాణం

తెలంగాణ పత్రిక హుజూర్నగర్ ఇన్చార్జి నవంబర్ 05 శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానం, మట్టపల్లి మహాక్షేత్రం నందు మంగళవారం శ్రీ స్వామి వారికి నిత్య కళ్యాణం దేవాలయ అర్చకులు తూమాటి రామాచార్యులు, పద్మనాభాచార్యులు, లక్ష్మీనరసింహ మూర్తి, ఆంజినేయచార్యులు వార్లచే శాస్త్రోతముగా నిర్వహించబడినది. ఇట్టి కళ్యాణంలో ఉప్పల ఎల్లయ్య అరుణ దంపతులు పాల్గొన్నారు.



# నూతన ఎంపీడీఓకు శాలువ సన్మానం...

ముస్తాబాద్ నవంబర్ 05 (తెలంగాణ పత్రిక)మంగళవారం రోజున ముస్తాబాద్ ఎంపీడీఓ కార్యాలయంలో ముస్తాబాద్ ఎంపీడీవో గా నూతనంగా వచ్చిన బీర్ల బీరయ్య కు శాలువా కప్పి సన్మానించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో గొల్ల,కురుమ సంఘ నాయకులు రాగం నాగరాజు, బైతినవీన్, కోడే శ్రీనివాస్, కంతుల బాలయ్య, తాడేపు రవి, శీల శ్రీనివాస్, జిగిరి కుమార్, బండారి యాదగిరి, కంతుల రాజు, తాడెపు అనీల్ , బైతి మల్లేష్, తదితరులు పాల్గొన్నారు



# టెన్షన్ టెన్షన్.. హై టెన్షన్...

**- వాహనదారులకి ప్రమాదాలకి నిలయంగా మారిన వైరా బస్టాండ్..**

(తెలంగాణ 'పత్రిక ఖమ్మం: వైరా నవంబర్ 5) అధికారుల నిర్లక్ష్యం ప్రజాప్రతినిధుల పట్టింపు లేని ధోరణితో వైరా నియోజకవర్గ కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో నిత్యం ప్రమాదాలకు నిలయంగా మారుతుంది ఎప్పుడు ఎటువైపు ప్రమాదం ముంచుకొస్తుందో తెలియని పరిస్థితి. సరేనా సూచిక బోర్డులు, లేకపోవడంతో అష్ట కష్టాలు పడుతున్న వాహనదారులు, వాహనదారులు అత్యధిక వేగంతో వస్తుండడంతో తల్లాడ నుంచి బస్టాండ్ లోకి వెళుతున్న బస్సులు మరియు ఖమ్మం నుంచి సత్తుపల్లి వెళ్లే బస్సులు రోడ్డు మీదకు రావడంతో సరైన సూచికలు లేకపోవడంతో వాహనదారులు బస్సులు వచ్చేది గమనించకపోవడంతో ప్రమాదంలో జరుగుతున్నాయి



ఇంతకుముందు ప్రమాదాలు జరిగిన సంఘటన కూడా ఉన్నాయి.కాబట్టి ఇప్పటికైనా అధికారులు స్పందించి సూచిక బోర్డులు ఏర్పాటు చేయవలసిందిగా స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# అదిక ధరలు అదుపు చేయలేక కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు వత్తాసు పలుకుతుంది

నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 05 రోజురోజుకు నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని వాటిని అదుపు చేయలేక కేంద్ర ప్రభుత్వం చేతులెత్తేయడంతో పాటు కార్పొరేట్ కంపెనీలకు వర్తస్ పలుకుతున్నారని ఫలితంగా పేద,మధ్యతరగతి ప్రజల రోజురోజుకు పెరుగుతున్నాయని ఈరోజు సిపిఎం పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి రమేష్ బాబు అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల విత్తనాలు పెరగకపోవటంతో పాటు ప్రజల ఆదాయాలు పెరగకుండా ఉపాధి కల్పించకుండా ప్రజల జీవన ప్రమాణాలు ఏ విధంగా పెరుగుతాయని ఆయన అన్నారు.సమస్యలను ప్రశ్నిస్తే విద్రోహులుగా చిత్రీకరిస్తూ ఆచారం చేస్తున్నారని అన్నారు.మరొకవైపు కార్పొరేట్ కంపెనీల ఆదాయాలు రోజురోజుకు పెరిగిపోతూ ప్రపంచంలోనే అత్యంత కుబేరులుగా తయారవుతున్నారని వీటి మూలంగా పేద,ధనిక వ్యత్యాసాలు పెరిగిపోయి సమాజంలో అశాంతి తుందని ఆయన విమర్శించారు.ఈ వ్యత్యాసాలను తగ్గించడానికి ప్రజా సంక్షేమం



కోసం నిధులను కేటాయించటం తో పాటు ఉపాధి అవకాశాలను పెంచటానికి,కార్మిక వర్గం వేతనాలు కనీస అవసరాలు తీరే విధంగా నిర్ణయించటానికి ఐక్య పోరాటాలకు సిద్ధపడాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్,సిఐటియు నాయకులు గణేష్ , కార్తీక్ ,సందీప్ బుచ్చన్న, మరియు గంగారం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# వేణుగోపాల స్వామి దేవాలయంలో కార్తీక పూజలు

చేర్యాల, నవంబర్ 05, (తెలంగాణ పత్రిక): ఎంతో ప్రాధాన్యతను సంతరించుకున్న కార్తీక మాస పూజలు చేర్యాల పట్టణంలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో నిత్యం ఘనంగా జరుగుతున్నాయి. సూర్యోదయానికి ముందే అభ్యంగన స్నానాలు చేసి దేవాలయములో ఉదయం, సాయంత్రం కార్తీకదీపాలను వెలిగించి కార్తీక పురాణం పఠించి జపాలు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు శేషాచార్యులు, రాజుస్వాములు మాట్లాడుతూ ఈ కార్తీకమాసంలో ప్రతి రోజు సాయంత్రం ఆరు గంటలకు ఆకాశదీపం ఆవిష్కరించి గుడి మొత్తం దీపోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అరవై సంవత్సరాల నుండి వంశపారంపర్యంగా ఈ ఆనవాయితీ కొనసాగుతుందని ఆయన అన్నారు. జపం చేయడం వల్ల భక్తితో పాటు సైన్సు ప్రకారం ఆరోగ్యంతో పాటు చురుకుదనం ఉంటుందని అన్నారు. ప్రతిరోజు సాయంత్రం గంట సేపు జరిగే కార్యక్రమంలో భక్తులు పాల్గొని శివకేశవుల సంపూర్ణ కటాక్షం పొందాలని ఆయన కోరారు.



మంగళవారం జరిగిన కార్యక్రమంలో భక్తులు సరోజినీ, హరిణ, పద్మ, లక్ష్మీ, సునీత, ఎంబయ్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కాంటాలను ప్రారంభించాలి

చేర్యాల, నవంబర్ 05, (తెలంగాణ పత్రిక): పదిహేను రోజుల క్రితం వరి కోతలు ప్రారంభమై ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలించిన ఏ ఒక్క రైతు ధాన్యాన్ని ఇప్పటి వరకు కొనుగోలు చేయలేదని, వెంటనే కొనుగోలు ప్రారంభించాలని సిపిఎం మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో అన్నారు. మంగళవారం మండలంలోని కమలాయపల్లి గ్రామ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించిన సందర్భంగా మాట్లాడుతూ పోటా పోటీలుగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డిలు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారని, కానీ రైతు ధాన్యాన్ని ఇంకా కొనుగోలు చేయడం లేదని అన్నారు. వెంటనే కొనుగోలు చేపట్టి కాంటాలు ప్రారంభించాలని, ప్రైవేట్ వ్యాపారులకు అమ్ముకుంటూ రైతులు నష్టపోతున్నారని అన్నారు. ఐకెపి, కో-ఆపరేటివ్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. వెంటనే ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డిలు



చొరవ తీసుకొని కొనుగోలు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో రైతుల పక్షాన పోరాటాలు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొర్రె శ్రీనివాస్, బట్టు నరసయ్య, శనిగరం తిరుపతి, కాళీ మల్లేశం, బైటి ఎల్లయ్య, ఖాళీ ఐలేని, ఏంటే శ్రీనివాస్, మల్లం బిక్షపతి, కర్రె రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఉపయోగపడేలా..
# సమగ్ర సర్వే చేపెట్టాలి

## - పేదలకు నష్టం కలుగకుండా అధికారులు చొరవ చూపాలి
## - ఐద్వ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి వెల్గొండ పద్మ

తెలంగాణ పత్రిక నవంబర్ 5, జగిత్యాల ప్రతినిధి : ప్రజలకు,ముఖ్యంగా పేదలకు ఉపయోగపడే విధంగా,ఎలాంటి తప్పులు లేకుండా అధికారులు సమగ్ర సర్వే చేపట్టాలని ఐధ్వా జగిత్యాల జిల్లా. ప్రధాన కార్యదర్శి వెల్గొండ పద్మ అన్నారు. మంగళవారం పద్మ జగిత్యాల లో విలేకరులతో మాట్లాడుతూ నేటి నుండీ జరిగే తెలంగాణ సమగ్ర కుటుంబ సర్వేను ప్రభుత్వ అధికారులు పేద వారికి, మధ్యతరగతి, సామాన్య కుటుంబాలకు ఎలాంటి నష్టం కలుగకుండా సర్వే ఫామ్ లో తప్పులు లేకుండా నమోదు చేయాలన్నారు. చిన్న విషయం తప్పుగా నమోదు చేసిన అది పేద మధ్యతరగతి, సామాన్య కుటుం బాలకు నష్టం కలిగిస్తుందని తెలిపారు. గతం బీఆర్ ఎస్ ప్రభుత్వం అధికారం లోనికి రాగానే సమగ్ర



సర్వేను చేసిందని, ఆ సర్వే పేదలు, మధ్య తరగతి, సామాన్య కుటుంబాలకు నష్టం కలిగించిం దని ఆరోపించారు. గ్యాస్ కనెక్షన్ లేకున్నా ఉన్నట్టుగా,ఉండటానికి ఇల్లు స్థలం లేకపోయినా, ఇల్లు స్థలం ఉన్నట్టు గా, సమగ్ర సర్వే ఫామ్ లో ఇలాంటి ఎన్నో తప్పులు నమోదు చేశారని దాంతో పేదవారు ఎమ్మార్వో ఆఫీస్ ల చుట్టూ తిరిగిన ఆ తప్పులు సరికావడంలేదని పద్మ పేర్కొన్నారు. ప్రభుత్వం నుండి కరెక్షన్ ఆప్షన్ వస్తే చేస్తామ0టూ అధికారులు దట వేస్తున్నారని ఆమే మండిపడ్డారు. ఇలాంటి తప్పుడు నమోదు వల్ల ప్రభుత్వం సంక్షేమ పథకాలకు అనర్హులు అని ప్రభుత్వ అధికారులు తేల్చి చెప్పడంతో వారు నిరాశ చెందుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి జరుగ్వాల్సిన సర్వే దాదాపు 10 సంవత్సరాల తరువాత కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందని ఈ సర్వే ప్రతి కుటుంబానికి ప్రయోజనకారిగా ఉండాలని,అందుకు సర్వే సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలని ఐద్వ జిల్లా ప్రధాన కార్యదర్శి వెల్గొండ పద్మ కోరారు.

## అభిమానులకు గుడ్ న్యూస్..
# ఓటీటీలోకి 'దేవర'




యంగ్ టైగర్ ఎన్టీఆర్ అభిమానులకు గుడ్ న్యూస్. సెప్టెంబర్ 27న విడుదులై బ్లాక్ బస్టర్ హిట్ సాధించిన దేవర మూవీ త్వరలోనే ఓటీటీలోకి రాబోతోంది. వెండితెరపై రికార్డు కలెక్షన్స్ రాబట్టిన ఈ మూవీ, ఇప్పుడు ఓటీటీ ఫ్లాట్ ఫామ్ లోనూ అలరించేందుకు సిద్ధమైంది. నవంబర్ 8 నుంచి నెట్‌ఫ్లిక్స్ వేదికగా ఈ మూవీ ప్రసారం కానుంది. కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం దాదాపు రూ.500 కోట్ల వరకు వసూల్ చేసింది.

## జై హనుమాన్‌లో రానా?..
## కథను మలుపుతిప్పే పాత్రేనా?



'జై హనుమాన్' సినిమాపై అంతకంతకూ అంచనాలు పెంచేస్తున్నాడు దర్శకుడు ప్రశాంత్‌వర్మ. ఇటీవలే ఇందులో హనుమాన్‌గా 'కాంతార'ఫేం రిషబ్‌శెట్టిని పరిచయం చేస్తూ విడుదల చేసిన ఫస్ట్‌లుక్ పోస్టర్ ఆడియన్స్‌ని ఓ రేంజ్‌లో ఆకట్టుకున్నది. తాజాగా ఇప్పుడు మరో సర్‌ప్రైజ్ ఇచ్చారు ప్రశాంత్‌వర్మ. నటుడు రానా, రిషబ్‌శెట్టితో కలిసి దిగిన ఫొటోను తన ఎక్స్(ట్విటర్)లో పంచుకుంటూ.. దానికి 'జై జై హనుమాన్' అని క్యాప్షన్ జోడించి, రిషబ్‌శెట్టి, రానా దగ్గుబాటి, ప్రశాంత్ సినిమాటిక్ యూనివర్స్‌ను కోట్ చేశారు. దీంతో ఇప్పుడు ఈ ఫొటో ఫిల్మ్ సర్కిల్స్‌లో చర్చనీయాంశమైంది. రానా ఈ ప్రాజెక్ట్‌లో భాగం అవుతున్నాడని ఈ పోస్ట్ చెప్పకనే చెప్పింది. ఒక వేళ చేస్తే అది కథను మలుపుతిప్పే పాత్రే అవుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## ప్రభాస్ 'స్పిరిట్'లో
# డబుల్ ధమాకా...



ప్రభాస్ సినిమాల లైనప్ చూస్తూ ఉంటే అందరికీ మైండ్ బ్లాంక్ అవుతుందేమో. సలార్, కల్కి 2898 ఏడీ అంటూ చాలా తక్కువ గ్యాప్‌లో తీసుకు వచ్చిన ప్రభాస్ 2025లో రాజాసాబ్, ఫౌజీ సినిమాలతో సందడి చేయనున్నాడు. ప్రభాస్ సినిమాల గురించి రోజూ ఏదో ఒక వార్త మీడియాలో చక్కర్లు కొడుతూనే ఉంది. ప్రభాస్ చాలా సినిమాలు చేస్తున్నా ఎక్కువ శాతం మంది సందీప్ రెడ్డి వంగ దర్శకత్వంలో చేయబోతున్న 'స్పిరిట్' కోసం వెయిట్ చేస్తున్నారు. అర్జున్ రెడ్డి, యానిమల్‌తో ట్రెండ్ సెట్ చేసిన దర్శకుడు సందీప్ రెడ్డి 'స్పిరిట్'ను సైతం అదే తరహాలో వైల్డ్‌గా రూపొందించే అవకాశాలు ఉన్నాయి. ప్రభాస్‌ను ఇప్పటి వరకు చూసిన దానికి పూర్తి విభిన్నంగా స్పిరిట్‌లో చూసే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే ఈ సినిమా ఒక పోలీస్ స్టోరీ అంటూ దర్శకుడు అధికారికంగా క్లారిటీ ఇచ్చారు. ఇదే సమయంలో సినిమాలో ప్రభాస్ డ్యుయెల్ రోల్ అనే వార్తలు వస్తున్నాయి. డ్యుయెల్ రోల్ గురించి ఇంకా అధికారికంగా క్లారిటీ రాలేదు. అప్పుడే హీరోయిన్స్ విషయమై మీడియా వర్గాల్లో, ఇండస్ట్రీ వర్గాల్లో చర్చ మొదలైంది. స్పిరిట్ కోసం దర్శకుడు సందీప్ ఇద్దరు హీరోయిన్స్‌తో చర్చలు జరుపుతున్నాడట. ప్రభాస్ రెండు ఏజ్ గ్రూప్ పాత్రల్లో కనిపించబోతున్నాడని, అందుకే ఒక పాత్రకు జోడీ లేడీ సూపర్ స్టార్ నయనతారను, మరో పాత్రకు జోడీగా నేషనల్ క్రష్ రష్మిక మందన్నాను ఎంపిక చేసేందుకు చర్చలు జరుపుతున్నారని తెలుస్తోంది. నయనతారతో ప్రభాస్ 'యోగి' అంటూ సందడి చేశాడు.

ఇక సందీప్ గత చిత్రం యానిమల్‌లో రణబీర్ కపూర్ కి జోడీగా రష్మిక మందన్నా నటించింది. కనుక ఆమెను రిపీట్ చేయాలని సందీప్ భావిస్తున్నాడట. ఇప్పటి వరకు హీరోయిన్స్ విషయమై యూనిట్ సభ్యుల నుంచి ఎలాంటి క్లారిటీ ఇవ్వలేదు.. కానీ చర్చలు జరుగుతున్నట్లుగా లీక్‌లు ఇస్తున్నారు. స్పిరిట్ షూటింగ్ మామూలుగా అయితే ఈ ఏడాదిలోనే షురూ కావాల్సి ఉంది. ఆగస్ట్ వరకే స్క్రిప్ట్ పూర్తవుతుందని, షూటింగ్ కూడా స్టార్ట్ చేస్తామని అప్పట్లో సందీప్ రెడ్డి సోదరుడు అన్నాడు. కానీ ఇంత వరకు స్పిరిట్ గురించి, షూటింగ్ అప్డేట్ గురించి అధికారికంగా అప్డేట్ ఇవ్వలేదు.



## 17 ఏండ్ల తర్వాత..
## ప్రభాస్‌తో జతకట్టనున్న
# నయనతార..?

సూపర్‌స్టార్లకు జోడీగా సూపర్‌స్టారే ఉండాలి. అప్పుడే తెరకు నిండుదనం. నయనతార ఇంటికి నిర్మాతలు క్యూ కట్టేది కూడా అందుకే. షారుక్, రజనీకాంత్ లాంటి సూపర్‌స్టార్లకు సరైన జోడీ నయనతారే అని ఇప్పుడు చాలామంది దర్శక, నిర్మాతల భావన. అందుకే దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా కూడా రీసెంట్‌గా నయనతారను కలిశారట. 'స్పిరిట్' కథ కూడా వినిపించాడట. ఆమెక్కూడా కథ, పాత్ర బాగా నచ్చాయని వినికిడి. ప్రభాస్ 'స్పిరిట్'లో నయన్ నటించనున్నట్టు గతంలోనే వార్తలొచ్చాయి. అయితే.. అందులో నిజం ఎంతుందో తెలీక, అది రూమర్‌గానే మిగిలిపోయింది. ఇప్పుడైతే ఆ వార్త గట్టిగానే వినిపిస్తున్నది. సాధారణంగా సందీప్‌రెడ్డి కథల్లో కథానాయిక పాత్రకు మంచి ప్రాధాన్యత ఉంటుంది. పాత్ర తీరుతెన్నులు కూడా కొత్తగా ఉంటాయి. అందుకే నయన్ జాక్‌పాట్ కొట్టేసిందని పలువురు అభిప్రాయపడుతున్నారు. 2007లో వచ్చిన 'యోగి' సినిమాలో ప్రభాస్‌తో జతకట్టింది నయనతార. ఇప్పుడు 'స్పిరిట్'లో ఆమె నటిస్తే.. 17ఏండ్ల తర్వాత ప్రభాస్ తో నటించినట్టవుతుంది.

## బరువు పెరగండి అంటూ నెటిజన్ కామెంట్..
# సీరియస్ అయిన సమంత



టాలీవుడ్ స్టార్ నటి సమంత గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. తన అందం, అభినయంతోపాటు నటనతో కోట్లాది మంది అభిమానులను సొంతం చేసుకుంది. అనారోగ్య సమస్యల కారణంగా ఏడాదికాలంగా సినిమాలకు బ్రేక్ తీసుకున్న సామ్.. ప్రస్తుతం మళ్లీ ప్రొఫెషనల్ లైఫ్‌లో బిజీ అవుతోంది. తాను నటించిన 'సిటాడెల్: హనీ బన్నీ' సిరీస్‌తో ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమైంది. ఈ సిరీస్ ప్రొమోషన్స్‌లో పాల్గొంటోంది. ఇందులో భాగంగా సోమవారం తన ఇన్‌స్టా వేదికగా ఆస్క్ మీ ఎనీ థింగ్ సెషన్ నిర్వహించింది. అభిమానులతో సరదాగా కాసేపు ముచ్చటించింది. అభిమానులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలిచ్చింది. ఈ క్రమంలో ఓ నెటిజన్ సమంతను ఆసక్తికర ప్రశ్న వేశారు. కాస్త బరువు పెరగాలని విజ్ఞప్తి చేశారు. 'ప్లీజ్ మేడం, కాస్త బరువు పెరగండి' అంటూ నమస్కరిస్తున్న ఎమోజీతో కామెంట్ పెట్టారు. సదరు అభిమాని రిక్వెస్ట్‌పై సమంత తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. 'మళ్ళీ బరువు గురించే ప్రశ్న. మయోసైటిస్ కారణంగా వైద్యుల సూచనల మేరకు ప్రస్తుతం నేను చాలా స్ట్రిక్ట్ యాంటీ ఇన్‌ఫ్లమేటరీ డైట్‌లో ఉన్నాను. అందువల్లే నా బరువు ఇలా ఉంది. నా ఆరోగ్య పరిస్థితుల వల్ల నేను ఇలానే ఉండాలి. ఇతరులను జడ్డ్ చేయడం ఆపండి. మనం2024లో ఉన్నాం. దయచేసిన అవతలి వాళ్లను కూడా బతకనివ్వండి' అంటూ గట్టిగా సమాధానం ఇచ్చింది. ప్రస్తుతం ఈ వార్త నెట్టింట తెగ వైరల్ అవుతోంది. సమంత ప్రధాన పాత్రల్లో నటిస్తున్న స్పై యాక్షన్ సిరీస్ "సిటాడెల్: హనీ బన్నీ'. ఇందులో వరుణ్ ధావన్ కథానాయకుడిగా నటిస్తుండగా.. 'ది ఫ్యామిలీ మ్యాన్', 'ఫర్జీ' లాంటి విజయవంతమైన సిరీస్‌లను అందించిన రాజ్ అండ్ డీకే ఈ వెబ్ సిరీస్‌కు దర్శకత్వం వహిస్తున్నారు. ప్రియాంక చోప్రా నటించిన హాలీవుడ్ బ్లాక్ బస్టర్ వెబ్ సిరీస్ 'సిటాడెల్'కు రీమేక్‌గా ఈ సిరీస్ రాబోతుంది. ఈ సిరీస్ అమెజాన్ ప్రైమ్ వేదికగా నవంబర్ 7 నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఇక విడుదల తేదీ దగ్గరపడటంతో వరుస ప్రమోషన్స్ చేస్తుంది చిత్రబృందం. ఈ సిరీస్‌లో కే కే మీనన్, సిమ్రాన్, సాకిబ్ సలీమ్, సికందర్ ఖేర్, సోహమ్ మజుందార్, శివన్‌కిత్ పరిహార్ మరియు కష్వీ మజ్ముందర్ తదితరులు ఇందులో కీలక పాత్రల్లో నటించారు.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State.
Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

## ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు కల్పించాలి




**- జిల్లా ప్రధాన కార్యదర్శి సుంచు నరేందర్**

ములుగు, నవంబర్ 05, (తెలంగాణ ప్రతిక):తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ములుగు మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని ములుగు, తునికి బొల్లారం, ఆర్అండ్ఆర్ కాలనీ, బండ తిమ్మాపూర్, సింగన్న గూడ, కొత్తూరు, శ్రీరాంపూర్, లక్ష్మక్క పల్లి, వంటిమామిడి పాఠశాలలో సంఘ సభ్యత్వ క్యాంపెయిన్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి సుంచు నరేందర్, రాష్ట్ర కౌన్సిలర్ రాజులు మాట్లాడుతూ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు కల్పించాలని, కుల గణన విధులను కేవలం ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు మాత్రమే కేటాయించడాన్ని ఖండిస్తూ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పాఠశాల నిర్వహించి మధ్యాహ్న భోజనం పెట్టించిన తర్వాత సెన్సెస్ విధులకు హాజరు కావాలని ఉత్తర్వులు ఇచ్చారని, మధ్యాహ్నం సర్వేకు వెళ్లితే గ్రామస్తులు ఎవ్వరు అందుబాటులో ఉండరని తెలిపారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులందరికి సర్వే విధులు కేటాయించాలని, ఉదయం పూట సర్వే నిర్వహించి, పాఠశాలలకు ఆటంకం కలగకుండా నిర్వహించే విధంగా కుల గణన ఉత్తర్వులను సవరించి విడుదల చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో జోన్ కన్వీనర్ శ్రీనివాస్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విద్యాధర్ రెడ్డి, రాజ నర్సింహ, సీనియర్ నాయకులు యూసఫ్, నర్సింహా రావు, భాస్కర్ పాల్గొన్నారు

## వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన పిఎసిఎస్ చైర్మన్



చేర్యాల, నవంబర్ 05, (తెలంగాణ ప్రతిక): పిఎసిఎస్ ఆధ్వర్యంలో మండలంలోని దానం పల్లి, దొమ్మాట, గుర్జకుంట, కడవేరుగు గ్రామాలలో ఏర్పాటుచేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను పిఎసిఎస్ చైర్మన్ మెరుగు కృష్ణ గౌడ్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, దళారుల చేతుల్లో మోసపోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు కొమ్ము రవి, బత్తిని నరసింహులు, ఉడుముల బాల్రెడ్డి, కొమ్ముల బాల నరసయ్య, తాళ్లపల్లి నర్సయ్య, కడవేరుగు ఏఈఓ, ఆయా గ్రామాల రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రం లోని ఈవీఎం గోదాంను పరిశీలించడం జరిగింది

**-జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**



కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 5 తెలంగాణ ప్రతికమంగళవారం రోజున స్థానిక ఈవీఎం గోదామును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, ఆర్డీఓ రంగనాథ్ రావు, ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

## బాలికల గురుకులంలో వైద్యశిబిరం..



( తెలంగాణ ప్రతిక) ఇనుగుర్తి నవంబర్ 5: స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహంలో ఆర్ బి ఎస్ డా.శివరాం ఆధ్వర్యంలో మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎనీమియా ముక్తభారత్ కార్యక్రమంలో భాగంగా 8,9,10 తరగతుల విద్యార్థినిలకు రక్తహీనత లోపాన్ని గుర్తించేందుకు క్యాంపు నిర్వహించామన్నారు. 122 మందికి హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించి తగిన సూచనలు చేసినట్లు తెలిపారు. కొందరికి అవసరమైన మందులు అందించి మరికొందరిని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రానికి రిఫర్ చేసినట్లు చెప్పారు. పాఠశాల ప్రిన్సిపల్ జి. జయశ్రీ, వైస్ ప్రిన్సిపల్ ఆర్.బి.సి సిబ్బంది సునీత, ఏ.ఎన్. ఎం లు సుమలత, హేమలత, ఆశా కార్యకర్తలు పద్మ, రజిత, నాగమణి పాల్గొన్నారు.

# మీ అనుమతులు ఎంత..? తవ్వకాలు జరిపేది ఎంత...

**- ప్రభుత్వం భూమిలోఅక్రమంగా గ్రానైట్ తవ్వకాలు..??**

కేసముద్రం ప్రతినిధి, నవంబర్5( తెలంగాణ ప్రతిక)కేసముద్రం మండలంలోని కాట్రపల్లి గ్రామ శివారులో ఉన్న శ్రీ సాయి బాలాజీ గ్రానైట్ యాజమాన్యం ప్రభుత్వం భూమి లో అక్రమంగా రెవిన్యూ నియమ నిబంధనలు అతిక్రమించి ప్రభుత్వ భూమిని కబ్జా చేసి అక్రమంగా గ్రానైట్ తవ్వకాలు చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రానైట్ రాయి పగలకొట్టడానికి వాడే విషపూరితమైన కెమికల్ రసాయన పదార్థాలతో కలిసిన నీటిని అర్పణపల్లి గ్రామ వట్టి వాగులోకి మోటర్ల ద్వారా నీటిని తరలిస్తున్నారు. వ్యవసాయ పంట పొలాల భూములను రైతుల దగ్గర కొనుగోలు చేసి నాన్ అగ్రికల్చర్ కి మార్చుకోకుండా యథేచ్చగంగా గ్రానైట్ తవ్వకాలు చేస్తున్నారు. అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్నారు క్వారీలో పని చేసే కార్మికులకు లేబర్ సేఫ్టీ లేకుండా బిక్కు బిక్కుమంటూ కార్మికులు ప్రాణాలు అరిచేతిలో పెట్టుకొని పనులు చేస్తున్నారు ... సర్టిఫికెట్ కలిగిన బ్లాస్టర్ లేకుండా బాంబ్ బ్లాస్టింగ్ చేస్తూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. మైన్స్ సేఫ్టీ నియమ నిబంధనల ప్రకారం మేనేజర్, ఫస్ట్ క్లాస్, సెకండ్ క్లాస్ మేనేజర్స్, సర్టిఫికెట్ కలిగిన బ్లాస్టర్, ఫోర్ మెన్ సూపర్ వైజర్స్ సర్టిఫికెట్ కలిగిన వారితో, వారి పర్యవేక్షణలో గ్రానైట్ తవ్వకాలు జరగాలి కానీ మైన్స్ సేఫ్టీ నియమ నిబంధనలు అతిక్రమించి కార్మికులతో అనుభవం లేని వారితో గ్రానైట్ తవ్వకాలు జరుపుతున్నారు... గతం లో ఈ గ్రానైట్ క్వారీలో అనుభవం లేని వారితో బ్లాస్టింగ్ చేయడం వలన ప్రమాదాలు జరిగినట్లు సందర్భలు ఉన్నాయి అని స్థానికులు ఆరోపిస్తున్నారు,పర్యావరణం అనుమతులు లేకుండా పొల్యూషన్ చేస్తూ గ్రానైట్ తవ్వకాలు చేస్తున్నారు అని స్థానికులు ఆరోపణలు చేస్తున్నారు. గతంలో ఈ గ్రానైట్ క్వారీ పై డైరెక్టర్ జనరల్ మైన్స్ సేఫ్టీ అధికారులకు(గ్రామానికి చెందిన యూనకులు ఫిర్యాదు చేయగా గ్రానైట్ క్వారిని మైన్స్ సేఫ్టీ అధికారులు తనిఖీలు చేయగా మైన్స్ సేఫ్టీ నియమ నిబంధనలను గ్రానైట్ తవ్వకాలు చేస్తున్నారని మహబూబాబాద్ జిల్లా మైనింగ్ అధికారులకు నోటీసులు జారీ చేసి గ్రానైట్ సిజ్ చేయాలని అధికారులు తెలిపారు అని స్థానికులు చెబుతున్నారు.ఇప్పటికైనా రెవెన్యూ,మైనింగ్, ఇరిగేషన్ సంబంధిత శాఖ అధికారులు స్పందించి నియమ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న గ్రానైట్ క్వారీ పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



# విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి....

**- పెండింగ్ స్కాలర్ షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు విడుదల చేయాలి**

**- ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వెలుగు శ్రావణ్**

కేసముద్రం ప్రతినిధి, నవంబర్5( తెలంగాణ ప్రతిక)విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో, పెండింగ్ స్కాలర్ షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు విడుదల చేయకపోవడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, జూనియర్ కళాశాలలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వెలుగు శ్రావణ్ అన్నారు.మంగళవారం కేసముద్రం మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వెలుగు శ్రావణ్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు రూ. 7650 వేల కోట్ల రూపాయలు విడుదల చేయకపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు అనేక ఆర్థికపరమైన అవస్థలు ఎదుర్కొంటూ తీవ్ర మానసిక ఆవేదన చెందుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఫీజు బకాయిల విడుదల చేయడంలో నిర్లక్ష్యం చేస్తుందని ఎన్నికల ముందు పదే పదే మాట్లాడి కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఫీజు బకాయిలు మొత్తం ఒకే సారి విడుదల చేస్తామని చెప్పి నేడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి 10 నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్స్ బకాయిలు విడుదల చేయడంలో నిర్లక్ష్యం చేయడం సరికాదని, సర్కారు ఫీజులు చెల్లింపులు చేయకపోతే విద్యార్థుల చదువులు కొనసాగేదెలా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అదేవిధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయడంలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడంలో, విద్యారంగంలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం పేద విద్యార్థుల పట్ల సవతి తల్లి ప్రేమను కనబరుస్తుందని, విద్యార్థుల పట్ల వివక్ష చూపిన ప్రభుత్వాలు మనుగడ సాధించలేవని అన్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలను మొత్తం విడుదల చేయాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయడంతో పాటు రవాణా సౌకర్యం కల్పించాలని, ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, నిరుపయోగంగా ఉన్న కళాశాల ప్లే గ్రౌండ్ ను ఉపయోగం లోకి తీసుకురావాలని, అదేవిధంగా విద్యారంగంలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి శరత్, జిల్లా నాయకులు చిలువేరు వికాస్, ఎఐఎస్ఎఫ్ మండల నాయకులు ముద్రకోల అనిల్ కుమార్, సిగాని రణదీప్, బి. నరేష్, జూనియర్ కళాశాల కమిటీ సభ్యులు ఎం. గణేష్, దయాకర్, వెంకన్న, శివ చరణ్, శ్రావ్య, శారీన్, రాజేశ్వరి, కావ్య శ్రీ తదితరులు పాల్గొన్నారు.




# నెలల తరబడి వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్న క్వారీ కార్మికులు

**- నిబంధనలు అమలు చేయకుండా కార్మిక చట్టాల ఉల్లంఘనకు పాల్పడుతున్న క్వారీ యజమాన్యాలు**

**- అసిస్టెంట్ లేబర్ కమిషనర్ కు ఎఐసిటియు నాయకుల ఫిర్యాదు**

కేసముద్రం ప్రతినిధి, నవంబర్ 5( తెలంగాణ ప్రతిక)మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న గ్రానైట్ క్వారీలు, కంకర క్రషర్ మిల్లుల్లో పనిచేస్తున్న కార్మికులకు నెలల తరబడి వేతనాలు ఇవ్వకుండా యాజమాన్యాలు వెట్టిచాకిరి చేయిస్తున్నారని ఎఐసిటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్రిపెల్లి మొగిలి, జాటోత్ బిచ్యానాయక్ లు ఆరోపించారు. క్వారీ, క్రషర్ కార్మికుల సమస్యలపై మహబూబాబాద్ లో మంగళవారం అసిస్టెంట్ లేబర్ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కేసముద్రంలో వారు మాట్లాడుతూ జిల్లాలో ఉన్న క్వారీలు, క్రషర్ మిల్లుల్లో పనిచేస్తున్న కార్మికుల పరిస్థితిని తెలుసుకునేందుకు ఈనెల 3, 4 తేదీల్లో మా కార్మిక సంఘం ఆధ్వర్యంలో సర్వే నిర్వహించినట్లు తెలిపారు. ఈ సర్వేలో కార్మికులకు మూడు నుంచి ఆరు నెల వేతనాలను క్వారీ యాజమాన్యాలు ఇవ్వడంలేదనే విషయాన్ని గుర్తించినట్లు వారు తెలిపారు. ఆరు నెలలుగా వేతనాలు లేకుండా కార్మికులతో వెట్టిచాకిరీ చేయిస్తున్నారని ఆరోపించారు. క్వారీలో పని వదిలిపెట్టి వెళితే బకాయి ఉన్న వేతనాలు ఇవ్వకపోవడంతో నెలల తరబడి వేతనాలు ఇవ్వకున్నప్పటికీ అలాగే క్వారీల్లో పనిచేయాల్సిన దుస్థితి కార్మికులకు నెలకొందని చెప్పారు. అలాగే కార్మిక చట్టాలను క్వారీల్లో, క్రషర్ మిల్లుల్లో అమలు చేయడంలేదని అన్నారు. కార్మికులకు నియామకపత్రాలు ఇవ్వడంలేదని, క్వారీలో మేస్త్రీ, జాకీ విధానాలను అమలు చేస్తూ కార్మికులకు రావాల్సిన ప్రయోజనాలను అందకుండా యాజమాన్యాలు కుట్రలు పన్నుతున్నాయని ఆరోపించారు. జాకీల పేరుతో దినసరి కూలీలుగా పరిగణిస్తూ ఏళ్ల తరబడి కార్మికులతో వెట్టిచాకిరీ చేస్తున్నారని దుయ్యబట్టారు. కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్, బీమా సదుపాయాలను అమలు చేయడంలేదని తెలిపారు. నెలవు రోజుల్లోను అదనపు పనిని చేయిస్తూ శ్రమదోపిడీ చేస్తున్నట్లు ఆరోపించారు. కార్మికుల శ్రమను దోచుకుంటూ యాజమాన్యాలు కోట్ల రూపాయలు సంపాదిస్తున్నప్పటికీ కార్మికులకు మాత్రం వేతనాలు సకాలంలో ఇవ్వకపోవడంతో పండుగలకు కూడా పస్తులుంటున్న దయనీయ పరిస్థితి నెలకొందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గ్రానైట్ క్వారీల్లో, క్రషర్ మిల్లుల్లో కార్మికులకు ప్రతీ నెల వేతనాలను చెల్లించే విధంగా, చట్టాలను పకడ్బందీగా అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.



# అక్రమ వెంచర్ల పై చర్యలు తీసుకోవాలి....

**- సిపిఎం కొమురవెల్లి మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి ఆధ్వర్యంలో వెంచర్ పరిశీలన**

కొమురవెల్లి, నవంబర్ 05, (తెలంగాణ ప్రతిక): సిద్దిపేట జిల్లా అయినాపూర్ గ్రామ రెవెన్యూ పరిధిలో గల రాసులాబాద్ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నటువంటి దుర్గమ్మ గుడి దగ్గర డిటిపిసి లేఔట్ ను సిపిఎం మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి బృందం మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ డిటిపిసి లేఔట్ సర్వే నెంబర్ 258 వ్యవసాయ భూమిని వ్యవసాయ భూమిగా మార్చి అక్కడ బాయి ఉండే దానిని కూడాపూడ్చిఈరోజు డిటిపిసి లేఔట్ గల ప్లాట్లుగా మార్చిన పరిస్థితి ఉందిని, ఈ ప్లాట్ల విషయంలో గతంలో ప్రభుత్వ ఇరిగేషన్, రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖలు ఈ భూమి డిటిపిసి లేఔట్ కు పనికిరాదని, ఈ భూమి సుమారు ఐదు ఫీట్ల వరకు మట్టి పోసిన పరిస్థితి ఉందని తెలిపారు. ఈ మట్టిపై మూడు ఫీట్లలో నీళ్లు వస్తున్నాయని, వాళ్ళ పోసిన మట్టిలోనే జెసిబి గుంత తీస్తే నీళ్లు కనబడుతున్నాయని పేర్కొన్నారు. మళ్లీ సర్వే చేసి డిటిపిసి వారు ఇరిగేషన్ వారు సంబంధిత అధికారులు కాలువకు హద్దులు పెట్టి తప్పుడు పద్ధతిలో ప్రజలను మోసం చేసేటట్టు డిటిపిసికి మళ్ళీ అప్రూవల్ అవడం కరెక్ట్ అయిన పద్ధతి కాదని, దీనికి ప్రధాన బాధ్యులు పంచాయతీ కార్యదర్శి, డిటిపిసి అధికారి ఇప్పటికైనా ఈ భూమిని పరిశీలించి డిటిపిసి ఇచ్చిన అనుమతులను రద్దుచేసి గ్రామ పంచాయతీకి రోడ్డు దిక్కు ప్లేసులు ఇవ్వాలని, ఇదే కాకుండా పైన గుగ్గిలకుంట చెరువు దానిలో నుండి వచ్చే మత్తడి ప్రధాన నీటి ఒత్తిడి మొత్తం ఈ డిటిపిసి లేఔట్ పైనుండే నీళ్లు వెళ్ళుతాయన్నారు. ఆ భూమి మొత్తం నీటితో ఉన్నటువంటి ప్లేసు బాయిని కూడా పరిశీలించి దానిని హద్దులాలు ఏర్పాటు చేయాలని, లేనిపక్షంలో గ్రామంలో ప్రజలను ఏకం చేసి ప్రభుత్వంపై అవినీతి అధికారులపై పోరాటం చేయాల్సిన పరిస్థితులు వస్తాయని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తాడూరి రవీందర్, తేలు ఇస్తారీ, బాలకిషన్, కానుగుల రాజు, సున్నం యాదగిరి, కర్రోళ్ల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# కొనుగోలు కేంద్రాల పరిశీలించిన అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్

నిజామాబాద్ జిల్లా (తెలంగాణ ప్రతిక ) నవంబర్ 05 భీమ్‌గల్ మండలంలోని బాబాపూర్, చెంగల్, బడా భీమ్‌గల్, పల్లికొండ గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, డీఆర్డీవో సాయాగౌడ్ మంగళవారం పరిశీలించారు. ధాన్యాన్ని ఆరబెట్టి కేంద్రాలకు తీసుకురావాలని రైతులకు సూచించారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ షబ్బీర్, ఏవో వంశీకృష్ణ, ఏఈవో భార్గవ్, ఏపీఎం రవీందర్, సెర్ప్ అధికారులు కుంట శ్రీనివాస్, నరేష్, రఘుపతి, నాయకులు స్వామి, రమేష్, గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్, హనుమకొండ జిల్లాల అభివృద్ధిపై చర్చలో పాల్గొన్న ఎంపీ డా. కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**హనుమకొండ జిల్లా ప్రతినిధి : నవంబర్ 05(తెలంగాణ పత్రిక)**వరంగల్ జిల్లా అభివృద్ధి పై నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి, మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖ, జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన వరంగల్ జిల్లా అభివృద్ధిపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ... దేవూనూరు, నారాయణగిరి, ముప్పారం, ఎర్రబెల్లి గ్రామాల రైతులకు చెందినటువంటి పట్టా భూములను ఫారెస్ట్ అధికారులు అటవీ భూములుగా పరిగణిస్తూ ఆయా రైతులను పంట పొలాల్లోకి అనుమతించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. గతంలో కలెక్టర్ స్వయంగా సర్వే నిర్వహించి వాటిని పట్టా భూములుగా పరిగణించినప్పటికీ ఫారెస్ట్ అధికారులు రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని మంత్రి దృష్టికి ఎమ్మెల్యే తీసుకెళ్లారు. ఫారెస్ట్ అధికారులకు తగు ఆదేశాలు ఇవ్వాల్సిందిగా ఇన్చార్జి మినిస్టర్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి కోరారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి చెందిన ఏడు గ్రామాల మధ్య గుండా నేషనల్ హైవే 163 రోడ్డు నిర్మాణం జరిగిందని దీంతో గ్రామాలు రెండుగా విడిపోవడం జరిగిందని పేర్కొన్నారు. ప్రజలు వివిధ పనుల నిమిత్తం రోడ్డు దాటుతున్న క్రమంలో ప్రమాదాల బారిన పడి మరణిస్తున్నారని తెలియజేశారు. ఆయా గ్రామాలకు ఇరువైపులా సర్వీస్ రోడ్డు నిర్మించాలని, అవసరమైన గ్రామాల్లో ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు లేదా అండర్ బ్రిడ్జిలను నిర్మించాలని, హైవేలకు ఆనుకొని ఉన్న గ్రామాలకు లైటింగ్ ఏర్పాటు చేసేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నేషనల్ హైవే అథారిటీకి రిప్రజెంటేషన్ పంపించి త్వరితగతిన సమస్య పరిష్కారం అయ్యే విధంగా చూడాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు కోరారు. ధర్మసాగర్ రిజర్వాయర్, దేవనూరు గుట్టలను కలుపుతూ ఎకో టూరిజంగా అభివృద్ధి చేస్తామని గతంలో ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన మేరకు అభివృద్ధి చేయాలని కోరారు. అందుకు సంబంధించి త్వరలో కన్సల్టెన్సీ నియమించి డిపిఆర్ తయారు చేయవలసిందిగా కోరారు. గతంలో ధర్మసాగర్ మండలం, ఎలుకుర్తి వద్ద సైనిక్ స్కూల్ మంజూరు అయినప్పటికీ ఏళ్లు గడుస్తున్నా ఇంకా సైనిక్ స్కూల్ ప్రారంభం కలవడం లేదని అన్నారు. వెంటనే సైనిక్ స్కూల్ ఏర్పాటుకు చర్యలు చేపట్టే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కేంద్రానికి లేక పంపి త్వరితగతిన పనులు పూర్తి చేసే విధంగా చూడాలని ఎమ్మెల్యే కోరారు. నష్కల్ నుండి వరంగల్ నగరానికి రెండు రైల్వే బైపాస్ లైన్లు, ఒకటి నగరానికి నార్త్ వైపు నుండి మరొకటి సౌత్ వైపు నుండి రైల్వే డిపార్ట్మెంట్ ప్రతిపాదనలు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికే ఓఆర్ఆర్ మంజూరు కావడం జరిగిందని దీంతో నగరం యొక్క అభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు. ఈ సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి అలైన్మెంట్ మార్చి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసే విధంగా, కేంద్ర ప్రభుత్వానికి లేక పంపాలని ఎమ్మెల్యే కోరారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి చెప్పిన సమస్యలపై ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. త్వరలోనే ఆ పనులు పూర్తి అయ్యే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు. సమావేశంలో ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ.. వరంగల్ సమగ్రాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య అన్నారు. హైదరాబాద్ తర్వాత రెండో రాజధాని వరంగల్ నగర అభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. వరంగల్ కు మంజూరైన సైనిక్ స్కూల్ పనులు ప్రారంభించాలని గతంలో ఢిల్లీలో కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ని కలిసి లేఖను అందజేసినట్లు తెలియజేశారు. సైనిక్ స్కూల్ పాత పద్ధతిలోనే పనులు ప్రారంభించాలని కోరారు. కేంద్రం నుండి ప్రధానమంత్రి మిత్రా ఫండ్స్ తీసుకువచ్చి అభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలు,జిల్లా ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# హుండీల లెక్కింపు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 5. తెలంగాణ పత్రిక**మాచారెడ్డి మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చుక్కాపూర్ లో విజయ రామారావు సహాయ కమిషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ నిజామాబాద్ ఆధ్వర్యంలో సుమారు రెండు నెలలకు గాను హుండీలు లెక్కింపు కార్యక్రమము జరిగినది ఇందులో రూపాయలు %=o%. 259680/-, నాణెములు %=o. 31278/- %మొత్తం %=o%. 290958/-హుండీలో నుండి వచ్చినవి ఇట్టి కార్యక్రమంలో జిల్లా దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ విజయ రామారావు ఈవో శ్రీధర్ రావు, జూనియర్ అసిస్టెంట్ సంతోష్ కుమార్, ఆలయ అర్చకులు సిబ్బంది మరియు కామారెడ్డి చుక్కాపూర్ లింగన్నపేట్ సేవా సమితి మహిళలు పాల్గొన్నారు.

## కేంద్ర సహాయ మంత్రికి వినతి పత్రం అందజేసిన మల్యాల గ్రామస్తులు



**చందుర్తి మండలం.తెలంగాణ పత్రిక.నవంబర్ 05**రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం మల్యాల గ్రామంలో గ్రామ బిజెపి శ్రేణులు , గ్రామస్తులు పలు అభివృద్ధి పనుల కోసం కేంద్రమంత్రి బండి సంజయ్ ని మర్యాద పూర్వకంగా కలిసారు. బండి సంజయ్ రుద్రంగి వెళుతున్న తరుణం లో మల్యాల గ్రామంలో కలిసి గ్రామ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మల్యాల గ్రామస్తులు ,బిజెపి శ్రేణులు, యువకులు తదితరులు పాల్గొన్నారు

# నవంబర్ 8 న జరుగు ధర్మ యుద్ధ సన్నాక సదస్సును విజయవంతం చేయండి



**ధర్మసాగర్ నవంబర్ 5 (తెలంగాణ పత్రిక):** ధర్మసాగర్ మండల కేంద్రంలోని ఎస్ సి బిసి కాలనీ సమీపంలో బొడ్డు శాంతి సాగర్ ఎం ఆర్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మంద రాజు మాదిగ ఎం ఆర్ పి ఎస్ ఎం ఎస్ పి జిల్లా కో ఆర్డినేటర్ విచ్చేసి మాట్లాడుతూ ఈ నెల 8న ధర్మసాగర్ మండల కేంద్రంలో జరుగు ధర్మ యుద్ధం మహాసభ సన్నాహక సదస్సు నిర్వహించడం జరుగుతుందని ధర్మసాగర్ ,వేలేరు, భీమదేవరపల్లి, ఎలుకతుర్తి, హసన్ పర్తి, హనుమకొండ, కాజీపేట, మండలాలలో ఉన్న ఎం ఆర్ పి ఎస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ ఎం ఎస్ పి అనుబంధ సంఘాల నాయకులు ఏక్ శంకర్ మాదిగ ఎం.ఆర్.పి.ఎస్ రాష్ట్ర కార్యదర్శి ,గద్దల సుకుమార్ మాదిగ ఎం.ఆర్.పి.ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు ,గంగారపు శ్రీనివాస్ మాదిగ ఎం ఎస్ పి హనుమకొండ జిల్లా అధికార ప్రతినిధి ,కొట్టే కళ్యాణ్ మాదిగ ఎం.ఆర్.పి.ఎస్ మండల్ నాయకులు ,చిలక రాజు మాదిగ ఎం.ఆర్.పి.ఎస్ మండల్ నాయకులు, మాచర్ల బాబు మాదిగ వి హెచ్ పి ఎస్ మండల కన్వీనర్ ,చిలుక సాంబయ్య మాదిగ, మాచర్ల వెంకటేష్ మాదిగ,మునగాల శ్రీను మాదిగ, నక్క రమేష్ మాదిగ,బొడ్డు క్రాంతి రణదేవ్ మాదిగ, కొట్టే బాబు మాదిగ,పొన్నాల స్టాలిన్ మాదిగ, కనకం ప్రకాష్ మాదిగ ,తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ దేవాలయం అభివృద్ధికి కృషి చేస్తాం..

## - మున్సిపల్ చైర్ పర్సన్ గందే రాధిక



**హుజురాబాద్ నవంబర్ 5 (తెలంగాణ పత్రిక)**హుజురాబాద్ పట్టణంలోని స్థానిక పోచమ్మ దేవాలయం గర్భగుడి ప్రాంగణంలో సీసీ ఫ్లాట్ ఫారం అభివృద్ధి పనులకు హుజురాబాద్ మున్సిపల్ చైర్మన్ గందె రాధిక శ్రీనివాస్ కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. అభివృద్ధి పనులకు సహకరించిన మున్సిపల్ చైర్మన్ మరియు స్థానిక 5వ, 4వ వార్డు కౌన్సిలర్లను ఆలయ కమిటీ మెంబర్లు శాలువాలు కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ రాధిక మాట్లాడుతూ పట్టణం మొత్తానికి కలిపి ఉన్న ఏకైక పోచమ్మ దేవస్థానం ఇదే అన్నారు. దేవస్థానంకి రోజు రోజుకి భక్తుల తాకిడి పెరుగుతున్నందున దానికి అనుగుణంగా మా మున్సిపల్ పాలకవర్గం సహకారంతో దశల వారిగా మరింత అభివృద్ధి పనులకు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు అపరాజ ముత్యంరాజు, ప్రతాప తిరుమల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య , మున్సిపల్ ఏ ఈ సాంబరాజు, మరియు ఆలయ కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.

# భద్రకాళి దేవాలయానికి బిహెచ్ ఓజి సర్టిఫికెట్ ను అందజేసిన నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫ్యామిలీ హెల్త్ %ఁ% వెల్ఫేర్ ఇనిస్టిట్యూట్




**హనుమకొండ జిల్లా ప్రతినిధి : నవంబర్ 05(తెలంగాణ పత్రిక)**వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానానికి మంగళవారం ఉదయం హైదరాబాదు సంజీవరెడ్డి నగర్ లో గల నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫ్యామిలీ హెల్త్ %ఁ% వెల్ఫేర్ ఇనిస్టిట్యూట్లో తెలంగాణా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చేతుల మీదుగా ఆలయ సహాయ కమీషనర్ %ఁ% కార్యనిర్వహణాధికారి శేషు భారతికి ఈట్ రైట్ ప్లేస్ ఆఫ్ వర్షిప్ సర్టిఫికెట్ ( బి హెచ్ ఓ జి)ను అందజేశారు. ఇట్టి సర్టిఫికెట్ ను వివిధ రకాలైన తనిఖీలు, ఆడిట్లు నిర్వహించిన తదుపరి శిక్షణ పొందిన సిబ్బందికి, నాణ్యత ప్రమాణాలతో ఉన్న ముడి సరుకులను వినియోగించిన వారికి, ప్రసాదములు తయారు చేయు ప్రదేశంలో పరిశు భ్రత పాటించిన వారికి, సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రత ఇటువంటి ప్రమాణాలు పాటించిన వారికి మాత్రమే భారత ప్రభుత్వ ఆహార పరిరక్షణ ప్రమాణాల అధికారిక సంస్థచే 2024 ఫిబ్రవరి మాసంతో ఈ దేవస్థానమునకు జారీచేయడం జరిగినది. అట్టి సర్టిఫికెట్ ను మంత్రి చేతుల మీదుగా ప్రధానం చేశారు.

# ఎ వి ఎన్ ఇంజినీరింగ్ కళాశాలలో సి ఎస్ సి ఇండియా నైపుణ్య శిక్షణ




**ఇబ్రహీంపట్నం నవంబర్ 05 (తెలంగాణ పత్రిక ):-**ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఎ వి ఎన్ ఇంజినీరింగ్ కళాశాల కౌన్సిల్ ఫర్ స్కిల్స్ అండ్ కాంపిటెన్సీస్,విశాఖపట్నం మధ్య నైపుణ్య శిక్షణ అవగాహన ఒప్పందం జరిగింది. ఈ సందర్భంగా సి ఎస్ సి ఇండియా సలహాదారు రామ్మోహన్ రావు,కళాశాల ప్రిన్సిపాల్ డా. %××%నాగేశ్వర రెడ్డి తో అవగాహన పత్రాలు మార్చుకున్నారు. ఈ ఒప్పందం కింద ఎస్సి,ఎస్టి విద్యార్థులకు సి-డీ ఎ సి,ఐ.ఈ.ఈ.ఈ,ఎన్ ఐ ఈ ఎల్ ఐ టి ద్వారా ఉచిత శిక్షణ అందించడంతో పాటు, విద్యార్థులకు,ఉపాధ్యాయులకు 3డి ప్రింటింగ్,రోబోటిక్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ వంటి సాంకేతిక పాఠ్యాంశాలు అందిస్తామని తెలిపారు. కళాశాల సౌకర్యాలను వినియోగించుకొని విద్యార్థులు భారత పౌరులుగా,పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని కళాశాల సెక్రటరీ నవీన్ రెడ్డి ఆకాంక్షించారు.

# సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మందుల సామేలు



**తుంగతుర్తి : నవంబరు 5. ( తెలంగాణ పత్రిక ) ప్రతినిధి:** తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి షేక్ జానీ. సోమవారం రోజున తేది:04.11.2024 న వ్యవసాయ మార్కెట్ కమిటీ తిరుమలగిరి పరిధిలో సీసీఐ కొనుగోలు కేంద్రాలను తుంగతుర్తి శాసన సభా సభ్యులు గౌరవనీయులు శ్రీ మందుల సామేల్ గారు సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి పత్తి తేమశాతం 8% నుండి 12% లోపు తేమశాతం ఉండేవిధముగా చూసుకుంటూ దళారులకు పత్తి అమ్మి నష్టపోకుండా ప్రభుత్వ మద్దతు ధర రూ. 7521/- రూపాయలు పొందవలసినదిగా రైతు సోదరులకు తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యాక్రమానికి మండల పార్టి అధ్యక్షులు మిల్ యాజమాన్యం సీసీఐ - తిరుమలగిరి సెంటర్ ఇంచార్జి బైలాల్ గిరీష్ గారు మార్కెట్ కార్యదర్శి డి. శ్రీదర్ గారు మార్కెట్ సిబ్బంది మరియు రైతు సోదరులు పాలుగొనడం జరిగింది.

# తుంగతుర్తి యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో చెవిటి వెంకన్నకు ఘన సన్మానం



**తుంగతుర్తి :నవంబర్ 5. ( తెలంగాణ పత్రిక ) ప్రతినిధి:** తుంగతుర్తి నియోజకవర్గం ఇన్చార్జి షేక్ జానీ. తుంగతుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ గారి నివాసంలో వారిని మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానం జరిగింది రాబోయే రోజుల్లో చట్టసభల్లో ఉండాలని అలాగే ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉండాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలంగాణ యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా స్టేట్ కోఆర్డినేటర్ కొండారాజు, తెలంగాణ యువజన కాంగ్రెస్ నాయకులు కొమ్ము జోహార్, తెలంగాణ యువజన కాంగ్రెస్ నాయకులు కోరుకొప్పుల నరేష్ గౌడ్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సోషల్ మీడియా సూర్యాపేట జిల్లా అధ్యక్షులు రామడుగు నవీన్, అక్కినపల్లి నరేష్, మద్దిరాల మండల కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ పులిగిర్ల లింగన్న, మిట్ట గడుపుల నవీన్, తుంగతుర్తి మండల మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ ఎండి అబ్దుల్, దుశెట్టి శ్రీకాంత్ గౌడ్, చింతకుంట్ల హరీష్, మరికంటి వెంకటేష్, బొంకూరి రంజిత్, సందు వంశీ యాదవ్, మరికంటి అశోక్, కొండగడుపుల నవీన్, ఉప్పుల మహేష్, కుంభం మహేష్, వెంకటేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాన పథకానికి విరాళం

## విరాళం అందించిన చంద్రహాస్ దంపతులకు రసీదు అందిస్తున్న ఆలయ అధికారులు



**కొమురవెల్లి, నవంబర్ 05, (తెలంగాణ పత్రిక):**కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న నిత్య అన్న ప్రసాద వితరణ పథకానికి పలువురు భక్తులు మంగళవారం విరాళం అందించారు. ఈ సందర్భంగా సిద్దిపేట చింతల చంద్రహాస్ శాశ్వత నిత్య అన్నదాన మహారాజా పోషకత్వానికి రూ. 1,00,116, నిత్య అన్నదాతకు రూ. 10,116, శాశ్వత కళ్యాణానికి రూ. 5,016, శాశ్వత పూజ ధాతకు రూ. 1,116, విరాళంగా అందించారు. అలాగే ఆలయ ఆధ్వర్యంలో వంద గదుల సత్ర భవన సముదాయంలో రెండు గదుల నిర్మాణానికి విరాళం అందించ నున్నట్లు వాగ్దానం చేశారు. ఈ మేరకు ఆలయ ఏఈఓ బుద్ధి శ్రీనివాస్, సూపరిండెంట్లు శ్రీరాములు, సురేందర్ రెడ్డి, ప్రధాన అర్చకుడు మహాదేవుని మల్లికార్జున్, మహాదేవుని మనోహర్ స్వామివారి ప్రసాదం అందించారు.

# దాశరధి మహాకవి చిత్రపటానికి కి నివాళులు అర్పించిన తాటికొండ సీతయ్య



**తుంగతుర్తి: నవంబర్ 5. ( తెలంగాణ పత్రిక ) ప్రతినిధి :** తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి షేక్ జానీ. తుంగతుర్తి మండల కేంద్రంలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తాటి కొండ సీతయ్య ఎక్స్. ఎంపీపీ బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు మంగళవారం రోజున దాశరధి మహాకవి కి నివాళులు అర్పించిన అనంతరం వారు మాట్లాడుతూ. నా తెలంగాణ కోటి రతనాల వీణ.. అని గళ మెత్తి తెలంగాణ ఆస్తిత్వన్ని ఏలూగే త్తి చాటిన మహాకవి, దాశరధి కృష్ణమాచార్య అని అన్నారు, తెలంగాణ సాయుధ పోరాటం లో నిజాం కు వ్యతిరేకంగా పోరాడిన వీరుడు దాశరధి.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన అవసరాన్ని ప్రజల్లో రేకెతించిన స్ఫూర్తి దాత దాశరధి గారి త్యాగాలను భవిష్యత్ తరాలకు తెలియ చేసి వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషిచేద్దామని అన్నారు.. తుంగతుర్తి బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వారి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమం లో జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుండగానీ రాములుగౌడ్. గునిగంటి సంతోష్ గుండగానీ దుర్గయ్య. గోపగాని శ్రీనివాస్. ఉప్పుల నాగమల్లు బొంకూరి మల్లేష్ సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ తో బాధపడుతున్న నిరుపేద మహిళకు ఆర్థిక సాయం...

## మాజీ జెడ్పిటిసి సభ్యురాలు బొర్రా ఉమాదేవి



**(తెలంగాణ పత్రిక ఖమ్మం: వైరా నవంబర్ 3)** మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డుకు చెందిన మంకెన రాణి, గత కొంతకాలంగా క్యాన్సర్ తో బాధపడుతున్న మహిళ నిరుపేద కుటుంబం కావడంతో వైద్యం చేయించుకోవడానికి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకొని వైద్యం ఖర్చుల కోసం మాజీ జెడ్పిటిసి సభ్యురాలు బొర్రా ఉమాదేవి 20,000 మరియు ఇటీవల ప్రమాదంలో గాయపడ్డబత్తుల నరసింహారావు కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సాయం చేసినారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దార్న రాజశేఖర్ , కుతాటి వాసు, దుగ్గిరాల ఎలీషా, దుగ్గిరాల సామేలు, దుగ్గిరాల జాకోబు, దుగ్గిరాల బాబు, ,మంకెన శరన్ తదితరులు పాల్గొన్నారు

# అక్రమ డిప్యూటేషన్లను వెంటనే రద్దు చేయాలి

- గతంలో కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తే రద్దు చేశారు
- మళ్లీ డిప్యూటేషన్లను జిల్లా విద్యాశాఖ అధికారి ఇవ్వడం సిగ్గుచేటు.
- భారతీయ విద్యార్థి మోర్చ బి వి ఏం రాష్ట్ర కార్యదర్శి జీవియం విఠల్




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 5. తెలంగాణ పత్రిక** అక్రమ డిప్యూటేషన్లను వెంటనే రద్దు చేయాలనీ గతంలో కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తే రద్దు చేశారని జిల్లా విద్యాశాఖ అధికారి మళ్లీ డిప్యూటేషన్లను ఇవ్వడం సిగ్గుచేటని భారతీయ విద్యార్థి మోర్చ ( బి వి ఏం ) రాష్ట్ర కార్యదర్శి జీవియం విఠల్ రాష్ట్ర కార్యదర్శి జీవియం విఠల్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ స్కూళ్లలో పనిచేస్తున్నటువంటి కొంత మంది ఉపాధ్యాయులు కావాలని వారికి కావాల్సిన చోటకు డిప్యూటేషన్లను జిల్లా విద్యాశాఖ అధికారి సహకారంతో వేసుకుంటున్నారన్నారు. గతంలో ఇదే విషయమై కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తే కొన్ని డిప్యూటేషన్లను జిల్లా అధికారికి రద్దు చేయమని చెప్పడం జరిగిందన్నారు. అందులో ఒకటి రెండు మాత్రమే రద్దుచేసి మళ్లీ అదే విధంగా ఉపాధ్యాయులకు డిప్యూటేషన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ డిప్యూటేషన్ వలన ప్రభుత్వ పాఠశాలలలో చదువుకుంటున్న పిల్లలు చదువుకు దూరం అయ్యే అవకాశం కనిపిస్తుందన్నారు. పిల్లలు ఉన్న పాఠశాలలో విద్యాబోధన చేయాల్సిన ఉపాధ్యాయులు. పిల్లలు తక్కువ ఉన్న పాఠశాలలకు వారికి భారం కాకుండా చూస్తూ దూరప్రాంతాల నుంచి రావడానికి ఇబ్బందికరంగా ఉండడం వలన డిప్యూటేషన్ తీసుకుంటున్నారన్నారు. ఈ డిప్యూటేషన్ పూర్తిగా విరుద్ధంగా జరుగుతున్నాయనీ, చాలామంది ఉపాధ్యాయులు సమయ పాలన పాటించకుండా ఇష్టం వచ్చిన టైంలో పాఠశాలకు వెళ్లి వస్తున్నారన్నారు. విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయులు రియల్ ఎస్టేట్, వ్యాపారాలు, బిజినెస్ లు చేస్తూ ప్రభుత్వ విద్యా వ్యవస్థను గాలికి వదిలేస్తున్నారు. దీంట్లో మండల శాఖ అధికారులు హస్తముందని తెలుపుతున్నాము అన్నారు. కావున అక్రమ డిప్యూటేషన్లను వెంటనే రద్దు చేయాలని అలాగే విద్యాశాఖ అధికారి పై చర్యలు తీసుకోవాలని భారతీయ విద్యార్థి మోర్చ గా డిమాండ్ చేస్తున్నాం అన్నారు. కలెక్టర్ వెంటనే స్పందించి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరుతున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రవితేజ, జిల్లా ఉపాధ్యక్షులు అర్బస్ ఖాన్, ఇంచార్జ్ బుల్లెట్, నాయకులు శివ ,శ్రావణ్, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ ఎదుట ఆత్మహత్యయత్నం



**కోరుట్ల తెలంగాణ పత్రిక, నవంబర్ 5.** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఎదుట షారుఖ్ అనే యువకుడు మంగళవారము మధ్యాహ్నాము ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నం చేసుకోవడం కలకలం రేపింది. షారుక్ అనే యువకుడు పోలీస్ స్టేషన్ వద్ద కాసేపు ఉండి గేటు దాటి బయటకు వెళ్లారు. తన వెంట తెచ్చుకున్న పెట్రోలు ఒంటిపై పోసుకొని ఆత్మహత్యాయత్నం పాల్పడ్డాడు.పూర్తి వివరాలు ఇంకా తెలియ వలసి ఉంది.

## ఉచిత చిరల పంపిణీ



**హన్మకొండ జిల్లా ప్రతినిధి : నవంబర్ 05(తెలంగాణ పత్రిక)**వరంగల్ జిల్లా ఉర్సు, నక్కలపల్లి పోచంమైదన్, శ్యాంపేట లో ఎఫ్ ఎం ఎం సాంఘీక సేవా సంస్థ ఆద్వర్యంలో ఉచిత చీరల పంపిణి చేయడం జరిగింది. దీనిలో భాగంగా వనం సి ఇ ఓ సిస్టర్ నిర్మల మేనేజర్ అజయ్ కుమార్ అసిస్టెంట్ మేనేజర్ కుమ్మరి రవికుమార్, కో..ఆర్డినేటర్ అనిత మరియమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా స్ఫూర్తితో క్రీడల్లో రాణించాలి

క్రీడల్లో గెలుపు ఓటములు సహజం
ఏరియా జిఎం జి దేవేందర్



**మందమర్రి, నవంబర్ 05 (తెలంగాణ పత్రిక):**–క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఓటమితో కుంగిపోకుండా భవిష్యత్తు విజయాల కోసం సరైన ప్రణాళికలు రచించి, క్రీడల్లో మెలుకువలు పాటిస్తూ, క్రీడా స్ఫూర్తితో విజయాలు సాధించాలని సింగరేణి ఏరియా జిఎం జి దేవేందర్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని సింగరేణి ఉన్నత మైదానంలో వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ (డబ్ల్యూపిఎస్ జిఏ) ఆధ్వర్యంలో, రెండు రోజుల పాటు నిర్వహించనున్న కంపెనీ స్థాయి ఫుట్ బాల్ టోర్నమెంట్ ప్రారంభ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రీడలతో మానసిక, శారీరక ఉల్లాసంతో పాటు శరీర దృఢత్వం కలుగుతుందని, ప్రతి ఒక్కరు తమకు నచ్చిన క్రీడల్లో రాణించాలని సూచించారు. క్రీడాకారులు అందరూ క్రీడా స్ఫూర్తితో క్రీడల్లో పాల్గొని, గెలుపు ఓటములను సమానంగా భావించాలన్నారు. కంపెనీ స్థాయి పోటీలలో గెలుపొందిన క్రీడాకారులు కోల్ ఇండియా పోటీలలో పాల్గొని, తమ ప్రతిభను కనబరిచి, సింగరేణికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. రెండు రోజులపాటు జరగనున్న



పోటీలలో గెలుపొందిన వారికి చివరిరోజు నవంబర్ 6న బహుమతి ప్రధానం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, సిఎంఓఏఐ ఏరియా కార్యదర్శి పైడీశ్వర్, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, స్పోర్ట్స్ సమన్వయకర్త సీనియర్ పిఓ ఎం కార్తీక్, స్పోర్ట్స్ సూపర్వైజర్ కార్పొరేట్ పాస్నెట్, స్పోర్ట్స్ సూపర్వైజర్లు జాన్ వెస్లీ, సిహెచ్ అశోక్, హెచ్ రమేష్, పి శ్రీనివాస్, నరేందర్ రెడ్డి, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ ఎస్ శివకృష్ణ, జనరల్ కెప్టెన్ సాక శ్రీనివాస్, అన్ని ఏరియాల క్రీడాకారులు, అధికారులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.




# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించనున్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

-రైతు క్షేమమే ప్రభుత్వ ధ్యేయం
-మంచాల మండల వ్యవసాయ సొసైటీ బ్యాంక్ చైర్మన్ వెదిరె హన్మమంత్ రెడ్డి
-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వింజమూరి రాంరెడ్డి



**మంచాల నవంబర్ 05 (తెలంగాణ పత్రిక):**–మంచాల మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి బుధవారం రోజు ప్రారంభించనున్నారు.మంచాల మండల కేంద్రంలో ప్రారంభించబోయే దాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంచాల మండలం వ్యవసాయ సొసైటీ బ్యాంక్ చైర్మన్ వెదిరె హన్మ మంత్ రెడ్డి,మంచాల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వింజమూరి రాంరెడ్డి,బ్యాంక్ డైరెక్టర్ జెనిగె వెంకటేష్ యాదవ్,మంచాల మాజీ ఎంపీటీసీ ఎడ్మ నరేందర్ రెడ్డి మంగళవారం రోజు పరిశీలించారు.ఈ సందర్భంగా చైర్మన్ హన్మమంత్ రెడ్డి మాట్లాడుతూ రేపు మంచాల మండలంలోని పలు గ్రామాల్లో దాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడానికి ముఖ్య అతిథిగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి వస్తున్నారు అని అన్నారు.ముందుగా లోయపల్లి గ్రామంలో మొదలుకొని,బోడ కొండా గ్రామంలో,మంచాల మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ప్రారంభిస్తారు అని అన్నారు.అనంతరం మంచాల మండలం ఎంపీడీవో కార్యాలయంలో బుగ్గ రామలింగేశ్వర స్వామి జాతర ఏర్పాట్లపై సమీక్ష సమావేశం ఉంటుంది అని,తర్వాత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టబోయే కులగనన సర్వే గురించి అన్ని శాఖల అధికారులతో సమావేశం ఉంటుంది అని అన్నారు.మంచాల మండలంలో ఏర్పాటు చేయబోయే ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలి అని పిలుపునిచ్చారు.ప్రభుత్వం వరి ధాన్యానికి ప్రకటించే మద్దతు ధరకు రైతులందరూ వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు కొనుగోలు చేయాలి అన్నారు.కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందనీ,రైతు క్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కమిషన్ ఏర్పాటు హర్షనీయం

బిసి నేత జిల్లా అధ్యక్షులు పెద్దపల్లి సత్యనారాయణ



**మందమర్రి, నవంబర్ 05 (తెలంగాణ పత్రిక):**–రాష్ట్రంలోనీ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ కుల గణనకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయడం హర్షనీయమని బీసీ కుల సంఘాల ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు పెద్దపల్లి సత్యనారాయణ తెలిపారు. మంగళవారం పట్టణంలోని పాత బస్టాండ్ జయశంకర్ చౌరస్తాలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బీసీ కుల గణనకు కమిషన్ ఏర్పాటు చేయడం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి, కమిషన్ ఏర్పాటుకు కృషి చేసిన బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న కుల గణనలో బీసీ కులస్థులందరు పాల్గొని, కుల గణనకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ కుల సంఘాల ఐక్య వేదిక నాయకులు బండారి రాజేశం, అంకం రాజ్ కుమార్, మడిపల్లి వెంకటేశ్వర గౌడ్, డాక్టర్ శంకరయ్య, గాజుల ప్రతాప్, సింగతి రంగనాథ్, దూలం రవి, కంది ప్రసాద్, బైరాజు శ్రీనివాస్, ఎనగందుల శ్రీనివాస్, విద్యాసాగర్ లు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ప్రోత్సాహాన్ని అందించిన ఆర్కిడ్స్ పాఠశాల చైర్మన్




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 5. తెలంగాణ పత్రిక**కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఆర్కిడ్స్ పాఠశాలలో మంగళవారం ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు నగదు ప్రోత్సాహన్ని పాఠశాల ప్రిన్సిపాల్, చైర్మన్ గోవర్ధన్ రెడ్డి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15 రోజులకు ఒకసారి ఒక క్లాస్ ను సందర్శించి ఆ క్లాసులో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులను గుర్తించి వారికి నగాదు ప్రోత్సాహాన్ని అందించడం జరుగుతుందని, దీని ద్వారా తోటి విద్యార్థులు మంచి క్రమశిక్షణ కలిగి, విద్యను అభ్యసించడంలో చురుకుదనం ప్రదర్శిస్తారని అన్నారు. మంగళవారం ఐదవ తరగతి పికాక్ సేక్షన్ ను సందర్శించి అందులో తాను అడిగిన ప్రశ్నలకు తడబడకుండా సమాధానాలు చెప్పిన రిషి, అమూల్యాలకు నగదు ప్రోత్సాహాన్ని అందించడం జరిగిందన్నారు.

# మెస్ చార్జీలు పెంపు పట్ల హర్షం వ్యక్తం చేసిన ముళ్ళపూడి



**అశ్వారావుపేట నియోజకవర్గ ప్రతినిధి, నవంబర్ 5, (తెలంగాణ పత్రిక)**వసతి గృహాలలో చదువుకుంటున్న విద్యార్థులకు వ్యక్తిగత శుభ్రతకు, మెస్ చార్జీలను 40% రాష్ట్ర ప్రభుత్వం పెంచడాన్ని మండల కాంగ్రెస్ నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు, సేవా రత్న గ్రహీత ముళ్ళపూడి వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో హర్షం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెస్ చార్జీలను 40% పెంచడం వలన రాష్ట్రంలోని 7,65,000 మంది విద్యార్థులకు మేలు జరుగుతుందని ఇంత గొప్ప సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నందుకు బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కు, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వం విద్యార్థులకు తగిన వసతులు కల్పించడంలో ఘోరంగా విఫలమైందని విమర్శించారు. వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా వ్యక్తిగత పరిశుభ్రత, నాణ్యమైన ఆహారం అందించాలని సదుద్దేశంతో దృఢ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులందరూ మంచిగా చదువుకొని, ఉన్నత శిఖరాలను అధిరోహించి సమాజంలో పేరు ప్రఖ్యాతలు సంపాదించుకోవాలని ఆయన విద్యార్థులను కోరారు. మెస్ చార్జీలు పెంపుదల పట్ల విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు.

# సమాజానికి, రైతులకు ఉపయోగపడే ప్రాజెక్టులు రూపొందించాలి

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి నవంబర్ 05 (తెలంగాణ పత్రిక)కొత్తగూడెం :** ఈనెల 18, 19, 20 తేదీలలో అన్నపురెడ్డిపల్లిలో జరిగే జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థిని విద్యార్థులు సమాజానికి, రైతులకు ఉపయోగపడే ప్రాజెక్టులు రూపొందించేటట్లుగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీ జితేష్ వి పాటిల్ తెలిపారు. వైజ్ఞానిక ప్రదర్శన పై జిల్లాలోని సైన్స్ ఉపాధ్యాయులకు పాత కొత్తగూడెంలోని జిల్లా విద్యాశిక్షణ కేంద్రంలో ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ వైజ్ఞానిక ప్రదర్శన కేవలం అలంకరణ కోసం కాకుండా దాని ద్వారా విద్యార్థులు గుణాత్మకమైన వ్యవసాయ వేత్తలుగా, శాస్త్రవేత్తలుగా తయారయ్యేటట్లుగా ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించి మంచి ప్రాజెక్టుల రూపొందించాలని సూచించారు. వైజ్ఞానిక ప్రదర్శనలోని ఉప అంశాలైన ఆహారం ఆరోగ్యం పరిశుభ్రత, గణిత నమూనాలు, వ్యర్థాల నిర్వహణ, వనరుల నిర్వహణ, సహజ వ్యవసాయం, రవాణా మరియు సమాచార వ్యవస్థ, విపత్తు నిర్వహణ అనే అంశాలను వివరిస్తూ వాటిలో ఎటువంటి ప్రాజెక్టులు రూపకల్పన చేయవచ్చు అనే అంశాలను విశదీకరించారు. అంతేగాక జిల్లాలో ప్రత్యేకంగా చేపట్టిన మునగ సాగు, వర్షపునీటి గుంటల తయారీ, అలాగే సాంప్రదాయ నిర్మాణ పద్ధతులు వంటి వాటి గురించి వివరిస్తూ వీటిలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఆలోచనత్మకమైన ప్రాజెక్టులను తయారుచేసి విద్యార్థిని విద్యార్థులను భావిభారత శాస్త్రవేత్తలుగా ఎదిగేటట్లుగా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. వెంకటేశ్వర చారి, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ. నాగరాజ శేఖర్, జిల్లా సైన్స్ అధికారి ఎస్. చలపతి రాజు, రిసోర్స్ పర్సన్ లు సంపత్ కుమార్, చంద్రశేఖర్, తో పాటు జిల్లాలోని అన్ని పాఠశాలల నుండి సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# తుంగతుర్తి మండల సిపిఎం పార్టీ మండల కార్యదర్శిగా బుర్ర శ్రీనివాసు ఎన్నిక




**తుంగతుర్తి : నవంబర్ 5. తెలంగాణ పత్రిక ప్రతినిధి :** తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి షేక్ జానీ.సిపిఎం పార్టీలో సుదీర్ఘంగా ఉంటూ ప్రజా సమస్యల మీద నిరంతరం పోరాడుతూ సిపిఎం పార్టీ సిద్ధాంతాన్ని పునికి పుచ్చుకొనిఆ పార్టీ ఆశయాల కోసం అంకితమై పని చేస్తున్న నిజాయితీపరుడుగా ఉంటూ అనునిత్యం ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుతున్న బుర్ర శ్రీనివాస్ ను సోమవారం జరిగిన తుంగతుర్తి మండల మహాసభలో తిరిగి ఏకగ్రీవంగా మండల కార్యదర్శిగా ఎన్నిక కావడం జరిగింది ఆయన ఎన్నిక పట్ల సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ మల్లు నాగార్జున రెడ్డి మరియు కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు కోట గోపి చెరుకు యాక లక్ష్మి జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం కందాల శంకర్ రెడ్డి తోపాటు పార్టీ మండల కమిటీ సభ్యులు పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు

# వివేకవర్ధనిలో దాశరథి వర్ధంతి వేడుకలు



**కేసముద్రం ప్రతినిధి, నవంబర్ 5( తెలంగాణ పత్రిక)**మండలంలోని శ్రీ వివేకవర్ధని హైస్కూల్ లో మంగళవారం దాశరధి కృష్ణమాచార్యుల వర్ధంతి వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ దాశరధి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం యాకాంతం గౌడ్ మాట్లాడుతూ నా తెలంగాణ కోటి రతనాల వీణ అంటూ తెలంగాణ గొంతును తన సాహిత్యం ద్వారా వినిపించిన మహాకవి దాశరధి అన్నారు. నిజాం ప్రభువును ఎదిరిస్తూ, తెలంగాణ విముక్తి కోసం అనేక రచనలు చేశాడన్నారు. దాశరధి కృష్ణమాచార్య మన మహబూబాద్ జిల్లా చిన్న గూడూరు గ్రామంలో జన్మించాడన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డమీది నవీన్ కుమార్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు వాగులో పడి మహిళ మృతి



**నిర్మల్ జిల్లా లోకేశ్వరం నవంబర్ 05 (తెలంగాణ పత్రిక):** కాల కృత్యాలు ముగించుకోవడానికి వెళ్లి ప్రమాదవశాత్తు వాగులో పడి మహిళా మృతి చెందిన ఘటన మంగళవారం లోకేశ్వరం మండలంలో చోటుచేసుకుంది. లోకేశ్వరం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని మన్మద్ గ్రామానికి చెందిన ఆష్టం సత్తవ్వ (69) సోమవారం తన కోడలు భూమవ్వ, మనవడు పునీత్ రెడ్డితో కలిసి తమ వ్యవసాయ భూమిలోకి పత్తి ఏరడానికి వెళ్ళింది. ఈ క్రమంలో కాల కృత్యాలు తీర్చుకోవడానికి పక్కనే ఉన్న సుద్దవాగు వైపు వెళ్లిందని ఎంతకూ రాకపోవటంతో కోడలు, మనమడు వెతుకగా ఆచూకీ లభించలేదు. దీంతో విషయం కుటుంబ సభ్యులకు తెలుపగా మంగళవారం సత్తవ్వ కుమారులు సతీష్ రెడ్డి, చిన్నారెడ్డిలు సుద్దవాగులో గాలింపు చర్యలు చేపట్టగా సత్తవ్వ మృతదేహం లభించటం జరిగింది. ఇట్టి విషయమై మృతురాలి కుమారుడు ఆష్టం చిన్నారెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై అశోక్ తెలిపారు.

# సీఎంఆర్ సేకరణలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన పాలసీకి మిల్లర్ల సహకరించాలి

### రాష్ట్ర పౌరసరఫరాల ప్రిన్సిపల్ కార్యదర్శి,పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్. చౌహాన్

### నల్గొండ జిల్లా రైస్ మిల్లర్లు రాష్ట్రానికే ఆదర్శంగా... కలెక్టర్ ఇలా త్రిపాఠి




**తెలంగాణ పత్రిక,నల్లగొండ నవంబర్ 05:**మంగళవారం డి.ఎస్ చౌహాన్ నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఉదయాదిత్య భవన్లో జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.రాబోయే రోజుల్లో మిల్లింగ్ ఇండస్ట్రీ బలపడాల్సిన అవసరం ఉందని, రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త విధానం వల్ల ఇటు రైతులు,అటు ప్రజలు, మిల్లర్లు అందరూ సంతోషంగా ఉండాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం ఈ వానాకాలం సేకరించే ధాన్యం విషయంలో అనేక మార్పులు తీసుకొచ్చిందని, సన్నధాన్యానికి రైతులకు క్వింటాలకు 500 రూపాయల బోనస్ ఇస్తున్నదని, మిల్లింగ్ చార్జీలను నాలుగింతలు పెంచడం జరిగిందని, కేవలం 10 శాతం బ్యాంకు గ్యారంటీతో సీఎంఆర్ కేటాయించడం జరుగుతున్నదని, పెండింగ్లో ఉన్న మిల్లర్ల మిల్లింగ్ చార్జీలు, ట్రాన్స్పోర్ట్ చార్జీలను సాధ్యమైనంత త్వరగా చెల్లించడం జరుగుతుందని తెలిపారు. సన్నధాన్యానికి రాష్ట్ర ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ఇస్తున్నదని, రెండు కోట్ల 80 లక్షల మంది రాష్ట్రంలోని రేషన్ కార్డుదారులకు సన్నబియ్యాన్ని ఇవ్వాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశం అని ,ఇందుకోసం మిల్లర్లు, అధికారులందరూ అంకితభావంతో పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు. గత 5 సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న 900 కోట్ల రూపాయల ట్రాన్స్పోర్ట్ చార్జెస్ ను కేంద్రం నుంచి తీసుకురావడం జరిగిందని, ఇకపై మిల్లర్లకు వచ్చే ప్రతి బెనిఫిట్ ను సకాలంలో అందిస్తామని ఆయన తెలిపారు. ఖరీఫ్, రబీ సిఎంఆర్ లో నల్గొండ జిల్లా ముందు ఉందని, ఖరీఫ్ 99 శాతం ,రబీ 75% సీఎంఆర్ పూర్తి చేయటం పట్ల ఆయన అభినందించారు .తక్కినది కూడా పూర్తి చేయాలని ఆయన కోరారు. ఇకపై మిల్లర్లు సీఎంఆర్ చెల్లింపులో డిఫాల్ట్ అన్న పదమే రాకుండా చూసుకోవాలని కోరారు. బ్యాంకు గారెంటీ అన్నది కేవలం సీఎంఆర్ వరకు మాత్రమేనని ,ఎలాంటి బాకీ కి సంబంధం లేదని, మిల్లరు ఎప్పుడు సీఎంఆర్ చెల్లిస్తే అప్పుడు బ్యాంకు గ్యారంటీ విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. బ్యాంకు గ్యారంటీతో పోలిస్తే మిల్లర్లకు వచ్చే లాభం మూడు శాతం ఎక్కువ ఉందని ఆయన చెప్పారు. మిల్లర్లకు రాష్ట్ర ప్రభుత్వం తరపున పూర్తి సహాయ, సహకారాలు అందిస్తామని తెలిపారు.గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ,ఉమ్మడి నల్గొండ జిల్లా ధాన్యం సేకరణ నోడల్ అధికారి అనిత రామచంద్రన్ మాట్లాడుతూ రైతులకు ఇబ్బంది కలగకుండా ధాన్యం సేకరణ చేయాలని కోరారు. రైతు ప్రాధాన్యంగా రైతును దృష్టిలో పెట్టుకొని ఇటు మిల్లర్లు ,అటు అధికారులు కృషి చేయాలని, అన్ని కేంద్రాలలో ట్రాన్స్పోర్ట్ ,ట్రక్స్, తేమ వంటి సమస్యలు లేకుండా పరిష్కరించాలని, ధాన్యం సేకరణను దగ్గరుండి పర్యవేక్షించాలని కోరారు.జిల్లా మిల్లర్ల సంఘం అధ్యక్షులు నారాయణ మాట్లాడుతూ సన్నరకంధాన్యానికి ఓటీఆర్ నిర్ణయించాలని, పెండింగ్లో ఉన్న మిల్లింగ్ చార్జెస్ వెంటనే రిలీజ్ చేయించాలని, పెండింగ్ లో ఉన్న ఖరీఫ్ ,రబీ సిఎంఆర్ చెల్లింపుకు వెసులుబాటు కల్పించాలని, ఒకటి రెండు టన్నుల చెల్లించాల్సి ఉన్న 33 మిల్లులను డిఫాల్ట్ లో పెట్టకుండా వారికి కూడా సీఎంఆర్ కేటాయించాలని కోరారు.మిర్యాలగూడ రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు గౌరీ శ్రీనివాస్ మాట్లాడుతూ ఓ టి ఆర్ సాధ్యం కానీ పక్షంలో ప్రోత్సాహం ఇవ్వాలని, గతంలో పెండింగ్లో ఉన్న చార్జీలు అన్నిటిని ఇప్పించాలని ,ప్రభుత్వం నుండి పూర్తి సహకారాన్ని కోరుతున్నామని, ప్రభుత్వ సహకారంతో బాయిల్డ్ రైస్, రా రైస్, సిఎంఆర్ డెలివరీ సకాలంలో చేస్తామని, చిన్నచిన్న సమస్యలన్నిటిని పరిష్కరించాలని కోరారు.అనంతరం కమిషనర్ జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ ధాన్యం సేకరణ లో తాలు, తరుగు, తేమ వంటివి నియంత్రించాలని, ప్రతి ధాన్యం కేంద్రానికి ధాన్యాన్ని శుభ్రం చేసే యంత్రాలు ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా మెకనైజ్డ్ క్లీనర్లు ఏర్పాటు చేయాలని, ధాన్యం సేకరణ వేగవంతం చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని తక్షణమే తరలించాలని, నిబంధనలకు లోబడి తేమ ఉంటే వెంటనే తరలించాలని, సన్న, దొడ్డు రకాలను వేరువేరుగా గుర్తించి కొనుగోలు చేయాలని, ధాన్యం సేకరణలో ఎలాంటి వ్యతిరేకత లేకుండా చూసుకోవాలని, లీగల్ మెట్రాలజీ అధికారులు కొనుగోలు కేంద్రాలకు వెళ్లి కాంటాలను తనిఖీ చేయాలని ఆదేశించారు.అంతకు ముందు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ నల్గొండ జిల్లా రైస్ మిల్లర్లు రాష్ట్రానికే ఆదర్శంగా ఉన్నారని ,అడిగిన వెంటనే ప్రభుత్వం విధించిన షరతులతో బ్యాంకు గ్యారంటీకి అనుమతించడం జరిగిందని తెలిపారు.అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ 2024-25 వానకాలం ధాన్యం కొనుగోలుపై వివరాలు సమర్పించారు.జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరీష్, వ్యవసాయ శాఖ జెడి శ్రవణ్, డిఆర్డిఓ నాగిరెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి ఛాయాదేవి, ఎల్డిఎం శ్రామిక్, జిల్లా సహకార శాఖ అధికారి పత్య నాయక్ , రైస్ మిల్లర్ల ప్రతినిధులు, ఏపీఎంలు, అసిస్టెంట్ రిజిస్టర్ లు,తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.



## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్ మను చౌదరి

**చేర్యాల, నవంబర్ 05, (తెలంగాణ పత్రిక):**మంగళవారం సాయంత్రం సిద్ధిపేట జిల్లాలో చేర్యాల మండలంలోని నాగపురి, పెద్ద రాజు పేట గ్రామాలలో గల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి ఆకస్మికంగా సందర్శించారు. కోనుగోలు కేంద్రాలలో రైతులతో మాట్లాడారు. అకాల వర్షాల బారిన పడకుండా పంటను కోసిన తర్వాత సెంటర్లలో నానకుండా టార్పాలిన్ కవర్లు, రైతులు గవర్నమెంట్ నిర్ణయించిన ప్రకారం తేమశాతం రాగానే వెంటనే లారీలలో ఎక్కించాలని కలెక్టర్ ను రైతులు విజ్ఞప్తి చేశారు. సన్న రకాల వరి ధాన్యానికి గవర్నమెంట్ 500 రూపాయల బోనస్ ప్రకటించినందున సన్నవరి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు సపరేట్ సెంటర్లు, దింపుకునేందుకు సపరేటు మిల్లులను ఎంపిక చేసుకోవాలని అధికారులకు సూచించారు. అన్ని సెంటర్లలో సరిపడినన్ని గన్ని బ్యాగులు, టార్పాలిన్ కవర్లు, తేమశాతం కొలిచే యంత్రాలు, వరి తాలు తీసే యంత్రాలు, బరువు తూకే యంత్రాలు ప్రతిది సరిపడా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు. కేంద్ర ఇన్చార్జి అధికారులతో మాట్లాడారు. ఈ ఐకెపీలో లోడ్ చేస్తున్న వరిధాన్యాన్ని జగదేవ్ పూర్ మండలకేంద్రంలోని పవనసుత మిల్లులో దిగుమతి చేస్తున్నట్లు కలెక్టర్కు తెలిపారు. ఇప్పటివరకు కొనుగోలు చేసిన ధాన్యం టాబ్ ఎంట్రీ, రికార్డులను పెద్దమొత్తంలో వరి ధాన్యంకి సరిపడినంత ప్రదేశాన్ని కూడా ఎంపిక చేసుకోవాలని, హమాలీలు ఎల్లప్పుడూ కొనుగోలు కేంద్రాల్లో ఉండి ధాన్యాన్ని వెంట వెంటనే లోడ్ చేయాలని, రైతులకు ధాన్యాన్ని కొనుగోలు చేసిన వారంలోపే తప్పనిసరిగా డబ్బులు ఖాతాల్లో జమవుతుందని తెలియజేశారు. వరి కోనుగోలు కేంద్రాల్లోని నేరుగా ధాన్యాన్ని ఆరబెట్టడం వల్ల ఎక్కువ సమయం పడుతుందని, వ్యవసాయ క్షేత్రాలలో ఆరబెట్టి తీసుకొస్తే వెంటనే కొనుగోలు చేసే అవకాశం ఉంటుందని సూచించారు. రైతులకు ఎక్కడ ఎలాంటి ఇబ్బంది కలగకుండా కొనుగోలు కేంద్రాలలో చివరి గింజ వరకు విజయవంతంగా కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.



కలెక్టర్ వెంట పిడి డిఆర్డిఏ జయదేవ్ ఆర్య, సివిల్ సప్లై డిఎం ప్రవీణ్, సివిల్ సప్లై ఆఫీసర్ తనూజ, అడిషనల్ డిఆర్డిఏ బాలకిషన్, ఏపిఎంలు, ఆయా కేంద్రలా ఇన్చార్జులు, బీఓఎ, సిసిలు తదితరులు హాజరయ్యారు.

### సిద్దిపేట్ టూ టౌన్ సిఐని కలిసినా చిన్నకోడూరు మండల తెలంగాణ పత్రిక రిపోర్టర్.



**చిన్నకోడూర్. ( తెలంగాణ పత్రిక). నవంబర్. 5**సిద్దిపేట జిల్లా,సిద్దిపేట పరిధిలోని. సిద్దిపేట టూ టౌన్ సిఐ ఉపేందర్ ని కలిసిన చిన్నకోడూరు మండల తెలంగాణ పత్రిక రిపోర్టర్.ఈ సందర్భంగా సీఐ ఉపేందర్ మాట్లాడుతూ సమాజంలో ప్రభుత్వాలకు ప్రజలకు మధ్య వారధిగా ఉండడమే విలేకరుల పాత్ర అని ఈ సందర్భంగా ఉపేందర్ మాట్లాడారు ఈ కార్యక్రమంలో తెలంగాణ పత్రిక చిన్నకోడూరు మండల రిపోర్టర్ జంగాపల్లి స్వామి పాల్గొన్నారు

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



తెలంగాణ పత్రిక, ఏటూరునాగారం, నవంబర్ 05 :-తెలంగాణ రాష్ట్ర పంచాయితీ రాజ్ మరియు గ్రామీనాభివృద్ధి,స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క గారి ఆదేశాల మేరకు ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు మంగళవారం రోజున సీఎంఆర్ఎఫ్ చెక్కులను కన్నాయిగూడెం మండలంలోని బుట్టాయిగూడెం గ్రామానికి చెందిన సునార్కని శంకరయ్య తండ్రి లక్ష్మయ్య 60వేల రూపాయలు చెక్కును,ముప్పనపల్లికి చెందిన తిప్పనపల్లి సమ్మయ్య తండ్రి పోషయ్య 60వేల రూపాయలు,లక్ష్మిపురం గ్రామానికి చెందిన బోట సర్వేష్ 12వేల రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి. అప్సర్ పాషా,మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జాడి రాంబాబు,కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు తాటి రాజబాబు,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చీదరి సుమన్,జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ సాంబశివ,జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అబ్బు రమేష్,మండల కో ఆర్డినేటర్ దుర్గం ప్రభాకర్,ముప్పనపల్లి గ్రామ అధ్యక్షులు దాసరి నర్సింగరావు, జిల్లా బీసీ నాయకులు కటకం మల్లయ్య,ఎండి. షాయక్,మండల నాయకులు వనపర్తి రామయ్య,చింతకుట్ల వెంకటయ్య, ముదురుకోళ్ల బిక్షపతి,మంచాల సత్యం,కంచె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి, సైబర్ క్రైమ్, ఆన్లైన్ మోసాల పట్ల, ట్రాఫిక్ రూల్స్ పై. అవగాహన సదస్సు

**చిన్నకోడూర్. ( తెలంగాణ పత్రిక ). నవంబర్. 5** సిద్దిపేట జిల్లా, సిద్దిపేట్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోగల చిన్నకోడూరు మండలం జక్కాపూర్ గ్రామంలో. సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాల పట్ల అలాగే గంజాయి ట్రాఫిక్ నియమ నిబంధనలపై సిద్దిపేట పోలీస్ కమిషనర్ బిఆర్ అనురాధ మేడం ఆధ్వర్యంలో జక్కాపూర్ గ్రామస్తులకు మరియు యూత్ సభ్యులకు ప్రజా ప్రతినిధులకు జరిగే మోసాల పట్ల కనువిప్పు అనే కార్యక్రమాన్ని తెలియపరుస్తూ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో సిద్దిపేట్ వన్ టౌన్ సిఐ శ్రీను, చిన్నకోడూర్ ఎస్సై బాలకృష్ణ, పలువురు సిబ్బంది పాల్గొని అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీస్ శాఖ జక్కాపూర్ గ్రామస్తులకు సూచించారు




## వృద్ధులకు పండ్లు స్వెటర్లు పంపిణీ చేసిన తెలంగాణ పత్రిక రిపోర్టర్

**చిన్నకోడూరు ( తెలంగాణ పత్రిక). నవంబర్. 5** సిద్దిపేట జిల్లాలో వృద్ధులకు, యాచకులకు పండ్లు స్వేటర్లు పంపిణీ చేసిన తెలంగాణ పత్రిక, చిన్నకోడూరు మండల్ రిపోర్టర్ జంగాపల్లి స్వామి ముదిరాజ్. రిపోర్టర్ గానే కాకుండా. సామాజిక సేవా కార్యక్రమంలో పాలుపంచుకొని వృద్ధులకు పండ్లు సెటట్లు పంపిణీ చేసిన జంగా పెల్లి స్వామి ముదిరాజ్ తెలంగాణ పత్రిక రిపోర్టర్.ఈ కార్యక్రమంలో రిపోర్టర్ మిత్ర బృందం పాల్గొన్నారు



## వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

### -8 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాలు




ఇబ్రహీంపట్నం నవంబర్ 05 (తెలంగాణ పత్రిక):-ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో 8 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మంగళవారం రోజు శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాలు చేయడం జరిగింది.ఇబ్రహీంపట్నం టౌన్ లోని డీ సి ఎం ఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది.అలాగే తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో 8వ వార్డు,మన్నె గూడ లో టీ జి ఐ ఐ సి నుండి 2 కోట్ల 20 లక్షల నిధులతో అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి శంకుస్థాప చేయడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు డవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాం రెడ్డి,అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్,మున్సిపల్ చైర్మన్ లు మల్ రెడ్డి అనురాధ రాం రెడ్డి,కప్పరి శ్రవంతి చందు,పీసీసీ ప్రధాన కార్యదర్శి మహిపాల్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్ రెడ్డి,సీనియర్ నాయకుడు ఈ సి శేఖర్ గౌడ్,వైస్ చైర్మన్ లు గుండ్ల పల్లి హరిత ధన్ రాజ్ గౌడ్,బర్ల మంగ జగదీష్,మున్సిపల్ అధ్యక్షులు ఆకుల ఆనంద్,కొత్త కుర్మ మంగమ్మ శివ కుమార్,కౌన్సిలర్ లు,కో ఆప్షన్ సభ్యులు,వివిధ అనుబంధ సంఘాల నాయకులు,నియోజకవర్గం లోని రాష్ట్ర,జిల్లా,బ్లాక్,మండల,మున్సిపల్ నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి వృద్ధురాలు మృతి



కేసముద్రం ప్రతినిధి, నవంబర్ 5( తెలంగాణ పత్రిక)కేసముద్రం విలేజ్ చైతన్య నగర్ కాలనీలో వృద్ధురాలు పురుగుల మందు తాగి ఆత్మహత్య పాల్పడిన సంఘటన చోటుచేసుకుందని స్థానిక ఎస్సై మురళీధర్ రాజ్ తెలిపిన వివరాల ప్రకారం చైతన్య నగర్ కాలనీకి చెందిన కొమ్ము ముత్తమ్మ భర్త ముత్తయ్య వయసు 63( కూలి) సంవత్సరాలు ముత్తమ్మకు గత కొద్ది రోజులుగా అస్తమ అనారోగ్యంతో బాధపడుచు ఇంట్లో ఎవరూ లేని సమయంలో సోమవారం రాత్రి ఇంట్లో ఉన్నటువంటి పురుగుల మందు త్రాగి ఆత్మహత్యకు పాల్పడగా చికిత్స నిమిత్తం మహబూబాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స పొందుతూ అర్ధరాత్రి చనిపోగా తన కొడుకు కొమ్ము అనిల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని స్థానిక ఎస్సై మురళీధర్ రాజ్ తెలిపారు.

## కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన

### డిఎం హరి కృష.

చిన్నశంకరంపేట నవంబర్ :05 తెలంగాణ పత్రిక కుర్మ పల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డిఎం హరికృష్ణ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వద్ద నుంచి ధాన్యం కొనుగోలు మొదలైందని ప్రభుత్వం కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉన్నది రైతులు ఎవరు అధైర్యపడవద్దని రైతులకు ధాన్యం పరిశుభ్రం చేసుకోవడానికి ప్యాడి క్లీనర్ అందజేసిన కూడా శుభ్రం వరి ధాన్యం కొనుగోలు జరుగుతుందని రైతులకు ఎవరికీ ఇబ్బంది లేకుండా కొనుగోలు ప్రక్రియ ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొనుగోలు నిర్వాహకులు రైతులు అమాలీలు పాల్గొన్నారు



## ఆత్మహత్య చేసుకున్న సింగరేణి కార్మికుడు

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 05 (తెలంగాణ పత్రిక):- జిల్లాలోని రామకృష్ణాపూర్ పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీపంలో మంగళవారం రైలు కిందపడి సింగరేణి కార్మికుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మందమర్రిలోని మూడో జోన్ కు చెందిన గురిజాల మొగిలి (60) రవీంద్ర ఖని రైల్వే స్టేషన్ సమీపంలో డౌన్ లైన్ పై గుర్తుతెలియని రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడు గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతుండగా, ఆరోగ్యం కుదుట పడకపోవడంతో జీవితంపై విరక్తి చెంది, ఆత్మహత్యకు పాల్పడ్డాడని భావిస్తున్నట్టు రైల్వే పోలీసులు తెలిపారు. మృతుడు మందమర్రి ఏరియాలోని కేకే ఓసిపిలో విధులు నిర్వహిస్తున్నాడు. ఈ మేరకు రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# వర్గీకరణపై కాంగ్రెస్ ప్రభుత్వం నాన్చుడు ధోరణి వీడాలి

## వర్గీకరణ పై మరో పోరాటం తప్పదు
## ఎంజేఎఫ్ రాష్ట్ర సధస్సును జయప్రదం చేయండి
## ఎంజేఎఫ్ జాతీయ ఇన్చార్జ్ తిప్పరపు లక్ష్మణ్ మాదిగ



**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 05, (తెలంగాణ పత్రిక):**సుప్రీంకోర్టు ఏబిసిడి వర్గీకరణపై స్పష్టంగా రాష్ట్రాలకు అధికారం ఇస్తే తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి దానిని నాన్చుడు ధోరణితో కాలయాపన చేస్తున్నారని ఎంజెఎఫ్(మాదిగ జర్నలిస్టు ఫోరం) జాతీయ ఇన్చార్జి తిప్పారపు లక్ష్మణ్ మాదిగ అన్నారు. మంగళవారం గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ యార్డులో ఉమ్మడి మెదక్ జిల్లా ఎంజెఎఫ్ సదస్సు రాష్ట్ర కార్యదర్శి మరాటి కృష్ణమూర్తి అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటం సుప్రీంకోర్టులో జరిగిన చర్చల అనంతరం ఏబిసిడి వర్గీకరణ అంశాన్ని పూర్తిగా రాష్ట్రాలకు అప్పగించిందన్నారు. అసెంబ్లీలో రెండు సభలో సీఎం రేవంత్ రెడ్డి వర్గీకరణ మొట్టమొదటిగా తెలంగాణలో అమలు చేస్తామని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికీ మరొక కమిటీ వేసి కాలయాపన చేస్తున్నారన్నారు. దీని ద్వారా ఎన్నో ఏళ్ల నుంచి ఎదురుచూస్తున్న మాదిగ ఉపకులాల నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. ఇప్పటికీ ఇంకా మాదిగలను మోసం చేయాలని పాలకవర్గాలు చేస్తున్న కుట్రలను తిప్పికొట్టేందుకు మరో పోరాటానికి సిద్ధం కావాల్సిన అవసరం ఉందన్నారు. దానిలో భాగంగానే ఎమ్మార్పీఎస్ అన్ని విభాగాలను బలోపేతం చేసే దిశగా సమాయత్తం చేస్తున్నామని అన్నారు. ఈ నెలలో మేడ్చల్ జిల్లాలో జరిగే రాష్ట్ర సదస్సు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల బాబు, డప్పు రామస్వామి ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జ్, దేవరంపల్లి అశోక్, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇంచార్జ్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎం విజయ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇందూరి కృష్ణ, మరియు సిద్దిపేట, మెదక్ జిల్లాల ఉపాధ్యక్షులు, నావజీవన్ రావు, గందమోళ్ళ శివ, బాలసాయి హరిప్రసాద్, మురళి మరియు జిల్లాలా కార్యవర్గ సభ్యులు, యాదగిరి, రమేష్, జంగయ్య, శ్రీనివాస్, సాగర్, దేవదాస్, రమేష్, బాబు,రాజు తదితరులు పాల్గొన్నారు.

# కాలభైరవ స్వామి ఆలయంలో నాలుగవ రోజు ఆకాశదీపాలంకరణ



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 5 ( తెలంగాణ పత్రిక)** ఉప్పల్ హెచ్ఎండిఏ లేఅవుట్ భగయత్ నందు స్వయంభుగా వెలసిన కాలభైరవ స్వామి ఆలయంలో కార్తీక మాస పూజలు ఘనంగా జరుగుతున్నాయి, కార్తీక మాసాన్ని పురస్కరించుకుని మంగళవారం సాయంత్రం ఆలయంలో ఆకాశదీపాన్ని అర్చకులు రామకృష్ణ పూజలు చేసి భక్తుల మధ్యన ఆకాశదీపాన్ని అలంకరించారు, అనంతరం కాలభైరవ స్వామికి పూజ చేసి తీర్థ ప్రసాదాలు అందించారు, ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు,

# గ్రామ సర్పంచ్ లా పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి

## చేసిన పనులకు బిల్లులు అడిగితే అరెస్ట్ లు చేస్తారాకాంగ్రెస్ ప్రభుత్వం అరెస్ట్ లు,అక్రమ నిర్బంధాలతో పరిపాలన కొనసాగిస్తుంది. కొత్త ప్రభుత్వం గ్రామ పంచాయతీలను నిర్వీర్యం చేస్తుంది.కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించక పోవడం శోచనీయం.గత ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి.

**తెలంగాణ పత్రిక, మంగపేట(మధుకర్),నవంబర్05:**-గ్రామ పంచాయతీలకు నిధులుకేటాయించి,స్థానిక సంస్థలను,గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించి,పాత బిల్లులను చెల్లించి స్థానిక సంస్థలను బలోపేతం చేయాలని భారాసా ములుగునియోజకవర్గ సీనియర్ నాయకులు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ డిమాండ్ చేశారు.ఈమేరకు ఆయన బుధవారం పాత్రికేయులతో మాట్లాడారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తరువాత నూతన రాష్ట్రంలో ప్రజలకు అనుకూలంగా పరిపాలన సౌలభ్యం కోసం బంగారు తెలంగాణ కొరకు ఏం చేయాలని ఆలోచనతో మేధావుల,ఉన్నతాధికారుల సూచనలతో తెలంగాణ రాష్ట్రం సమూలంగా ప్రక్షాళన చేస్తూ అభివృద్ధి చెందాలని కృత నిశ్చయంతో తెలంగాణ రాష్ట్ర మొట్టమొదటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఒక దృఢ సంకల్పంతో తెలంగాణ రాష్ట్రంలో నూతన ఉరవడి తీసుకురావాలని ఆకాంక్ష తోటి అలాగేమారుమూల ప్రాంతాలలో కూడా అభివృద్ధి పట్టణాల వలె జరగాలని పట్టుదలతో తండాలను గుడాలను 500 జనాభా పైబడిన తండాలను ప్రత్యేక గ్రామపంచాయతీలుగా గుర్తిస్తూ తండాలలో గూడాలలో వారిదే స్వయం పరిపాలన చేసుకునే విధంగా గ్రామపంచాయతీలుగా ఆనాటి ముఖ్యమంత్రి వర్యులు 12768 గ్రామ పంచాయతీలకు 223 నూతనగ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసినారన్నారు.తదనంతరం రాష్ట్రంలో అభివృద్ధి అన్ని రంగాలలో కొత్తగా ఏర్పడిన పంచాయతీలు కూడా అభివృద్ధి జరగాలని లక్ష్యంతో పల్లెల్లోవైకుంఠధామాలు,పల్లె ప్రకృతి వనాలు,సైడ్ డ్రైనేజీల నిర్మాణం,సిసి రోడ్లు ఇంకా అనేక రకాలుగా నూతన పథకాలు ప్రవేశపెట్టినారు అని అన్నారు.ఇందులో భాగంగా గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయిస్తూసర్పంచులకు అన్ని రకాల అధికారాలు విధులు కల్పించి అనేక రకాల అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినారన్నారు.ఆయా గ్రామాలలో సర్పంచులు ఉన్నత అధికారుల సూచన మేరకు ప్రభుత్వం నిబంధన ప్రకారం గ్రామాలలో అభివృద్ధి పనులు చేయగా వాటికి సకాలంలో బిల్లులు రాక సర్పంచులు అనేక రకాలుగా ఇబ్బందులకు గురి అవుతున్నారు అని అంతేకాకుండా గ్రామాలలో అభివృద్ధి కుంటి పడకుండా ఉండాలని ప్రజలకు సేవ చేయాలని ఆలోచనతో ఎన్ని ఇబ్బందులు ఉన్నా అప్పులు తెచ్చి సైతం గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేసినారని ఈ సందర్భంగా. తెలియజేశారు. కానీ ఈనాటి కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత గ్రామ పంచాయతీలలో చేసిన అభివృద్ధి పనులకు నేటికి కూడా బిల్లులు ఇవ్వకుండా కొత్త ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించకపోవడం దారుణమని అన్నారు. సాధారణ ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా కాంగ్రెస్ పార్టీ



నాయకులు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే గ్రామ పంచాయితీలకు,సర్పంచ్ లకు పెండింగ్ బకాయిలు పూర్తిగా సకాలంలో చెల్లిస్తాం అని ఇచ్చిన హామీని 11నెలలుగా అమలు చేయకపోవడం దారుణం అని ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ పంచాయితీలకు,సర్పంచ్ లకు చెల్లించాల్సిన పాత బకాయిలనుకాలయాపన చేయకుండా,గత ప్రభుత్వం మీద ఉన్న రాజకీయ కక్షతో వారి మీద నెపం వేయకుండా వెంటనేపంచాయితీలకు,సర్పంచ్ లకు నిధులు, బకాయిలు పూర్తిగా సకాలంలో విడుదల చేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ప్రతి నెల ఒకటవ తేదీన ఉద్యోగులకు జీతాలు చెల్లిస్తామని అదే అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి నేడు ఆ మాట కట్టుబడి ఉండాలని అన్నారు పరిశుద్ధ కార్మికులకు రెండు మూడు నెలలకు ఒకసారి జీతాలు వస్తున్నాయి అని కావున గ్రామీణ,పంచాయతీరాజ్ శాఖ మాత్యులు సీతక్క చొరవ తీసుకొని గ్రామపంచాయతీ కార్మికులకు గ్రామపంచాయతీలకు సకాలంలో నిధులు చెల్లించి సర్పంచులకు పెండింగ్ బిల్లులను వెంటనే ఇప్పించే విధంగా చొరవ చూపాలని ఈ సందర్భంగా కోరారు.

# రాష్ట్రస్థాయి పరుగు పందెం పోటీలకు ఎంపికైన పోరుమల్ల విద్యార్థి



మేడిపల్లి, నవంబర్ 5 (తెలంగాణ పత్రిక) మేడిపల్లి మండలం పోరుమల్ల గ్రామంలోని జెడ్.పి.హెచ్.ఎస్ విద్యార్థి జి మనోహర్ కరీంనగర్ లో జరిగిన ఎస్.జి.ఎఫ్ 800 మీటర్ల పరుగు పందెం అంతర్ జిల్లాస్థాయిలో ద్వితీయ స్థానం పొంది, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయ్యాడు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఏ.కరుణ, ఉపాధ్యాయులు శంకర్, హరికిరణ్, వేణుమాదవ్, రమేష్, నరేందర్, మల్లేషంగౌడ్, శ్రీనివాసు, పి.ఈ.టి అశోక్, విద్యార్థి మనోహర్ ను అభినందించి, శుభాకాంక్షలు తెలిపి, రాష్ట్రస్థాయిలో కూడా పథకం సాధించాలని ఆకాంక్షించారు.

# సమగ్ర ఇంటింటి సర్వేకు ఏర్పాట్లు పూర్తి

## సర్వే విజయవంతానికి ప్రజలంతా సహకరించాలి
## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి-నవంబర్-5-తెలంగాణ పత్రిక:-** సమగ్ర ఇంటింటి సర్వే నిర్వహణకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం నుంచి జిల్లాలో సమగ్ర ఇంటింటి సర్వేను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ సర్వే నిర్వహణకై 637 మంది ఎస్జీటీ ఉపాధ్యాయులతో సహా మొత్తం 1914 మంది ఎన్యుమరేటర్లతో కూడిన బృందాలు 396 గ్రామ పంచాయితీల ఆవాసాలలోని ప్రతి ఇంటిని సర్వే చేయడం జరుగుతుందని అన్నారు. 1812 ఎన్యుమరేషన్ బ్లాకుల్లో సర్వేను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎన్యుమరేటర్లు నిర్వహించిన సర్వే వివరాలను పరిశీలించడానికి 191 మంది సూపర్వైజర్లను నియమించినట్లు పేర్కొన్నారు. సర్వేలో భాగంగా ప్రజలందరి నుంచి సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ, కుల తదితర వివరాలను సేకరించనున్నట్లు తెలిపారు. రేపటి నుంచి ఈ నెల 8వ తేదీ వరకు సర్వేకు సంబంధించి హౌస్ లిస్టింగ్ ప్రక్రియను చేపట్టి, ఆ వెంటనే 15 నుంచి 17 రోజుల వ్యవధిలో సమగ్ర ఇంటింటి సర్వేను పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఇందుకోసమై ప్రజలంతా తమ ఆధార్, రేషన్, పట్టా పాస్ బుక్ తదితర గుర్తింపు పత్రాలను అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. ఇంటి యజమాని అందుబాటులో లేకపోతే ఇతర కుటుంబ సభ్యులు గుర్తింపు పత్రాలను సర్వే బృందానికి సమర్పించవచ్చని తెలిపారు. సమగ్ర సర్వేపై పూర్తి వివరాలకు తాహసిల్దార్ కార్యాలయంలోని కంట్రోల్ రూమ్ నంబర్ ని సంప్రదించాలని సూచించారు. జిల్లాలోని ప్రజలంతా సమగ్ర ఇంటింటి సర్వేకు పూర్తి సహాయ సహకారాలు అందించి సర్వేను విజయవంతం చేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.








# తెలుగు విశ్వవిద్యాలయంకు పాల్కురికి సోమనాథుని పేరే పెట్టాలి

## -సీపీఐ జాతీయ కార్యదర్శి, నారాయణ సహా పలువురికి సోమనాథ కళా పీఠం విజ్ఞాపన!

**పాలకుర్తి,నవంబర్5(తెలంగాణ పత్రిక ):**తెలుగు విశ్వవిద్యాలయంకు తెలంగాణ ఆదికవి, తొలి విప్లవ కవి పాల్కురికి సోమనాథుని పేరే పెట్టాలని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ, మాజీ ఎమ్మెల్యేలు సీహెచ్ రాజారెడ్డి, వన్నాల శ్రీరాములు, సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు అబ్బాస్ ఆలీ, తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యులు దుస్స జనార్దన్ సహా పలువురికి సోమనాథ కళా పీఠం విజ్ఞాపన! అందచేసింది. తెలంగాణ సాయుధ పోరాట యోధుడు నల్లా నరసింహులు విగ్రహ ప్రతిష్ఠాపన సందర్భంగా పాలకుర్తికి వచ్చిన పై ప్రముఖులను ప్రత్యేకంగా పీఠం కార్యవర్గం కలిసింది. ఈ మేరకు వారికి వేర్వేరుగా వినతి పత్రాన్ని అందచేసింది. ఇందుకు వారు సానుకూలంగా స్పందించారు. తెలుగు విశ్వ విద్యాలయానికి సోమనాథుని పేరు పెట్టే విధంగా ప్రభుత్వం పై




వత్తిడి తెస్తాను చెప్పారు.విజ్ఞాపన అందించిన బృందంలో సోమనాథ కళా పీఠం అధ్యక్షుడు డా. రాపోలు సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు డా. మార్గం లక్ష్మీ నారాయణ, మాచర్ల సారయ్య, దేవసాని కృపాకర్, దాసరి జనార్దన్, గుమ్మడి రాజుల సాంబయ్య, సుంకరి భిక్షపతి, చిట్యాల యాకయ్య, మార్గం సాయి సందీప్ తేజ, మాచర్ల పుల్లయ్య, మాన్యపు భుజేంద ర్, పోగు శ్రీనివాస్, బైరు భార్గవ్, అశోక్, నల్లా నరసింహులు కూతురు చింతకింది అరుణ, మంజుల తదితరులు ఉన్నారు.

# పదోన్నతి పత్రాలు అందజేత

మందమర్రి, నవంబర్ 05 (తెలంగాణ పత్రిక):-సింగరేణి ఏరియాలోని కాసీపేట 2 గనులో విధులు నిర్వహిస్తున్న 92 మంది బదిలీ వర్కర్లకు జనరల్ మజ్దూర్ పదోన్నతి పత్రాలు అందజేశారు. మంగళవారం గని పై నిర్వహించని కార్యక్రమానికి గని మేనేజర్ జి లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా హాజరై, కార్మికులకు పదోన్నతి పత్రాలు అందించారు. ఈ సందర్భంగా గని మేనేజర్ జి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, బదిలీ వర్కర్ నుండి జనరల్ మజ్దూర్ లుగా పదోన్నతి పొందిన కార్మికులకు ముందుగా శుభాకాంక్షలు తెలిపారు. గనిలో పని ప్రదేశాల్లో రక్షణ పద్ధతులు విధులు నిర్వహించి, ఆధిక ఉత్పత్తి సాధించడంలో కార్మికులు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ద్విచక్ర వాహనం పై విధులకు వచ్చే సమయంలో సైతం హెల్మెట్ ధరించాలని, కార్మికులు



గైర్హాజరు శాతం తగ్గించి, సింగరేణి ఉత్పత్తికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో గని ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి గొల్ల శ్రీనివాస్, గని రక్షణాధికారి రవిశంకర్, గని ఉన్నతాధికారులు, కార్మికులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించండి-ఎమ్మెల్యే

## దళారులను నమ్మి మోసపోవద్దు-మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావ్ పాటిల్

నిర్మల్ జిల్లా ప్రతినిధి-నవంబర్-5-తెలంగాణ పత్రిక:- మంగళవారం ముధోల్ మండలం లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో చించాల, వెంకటాపూర్, ముధోల్, విట్టోలి, బోరేగాం వడ్తాల్, చింతకుంట, కారేగాం, గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రామారావు పాటిల్ మరియు భైంసా ఏఎంసి మార్కెట్ కమిటీ చైర్మన్ సిందే ఆనందరావు పటేల్ మరియు పి.ఏ.సి.ఎస్ చైర్మన్ తీగల వెంకటేష్ గౌడ్, వైస్ చైర్మన్ అంబేకర్ సాయిరాం పాల్గొన్నారు. వరి పండించిన రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని అలాగే ప్రభుత్వ ఆదేశాల మేరకు వరి కేంద్రాల్లో క్వింటల్ ఏ గ్రేడ్ వరి రకం ధాన్యానికి రూ.2320 బి గ్రేడ్ క్వింటాల్ వరి రకం దాన్యానికి రు 2300. ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. రైతులు ప్రైవేట్ వ్యాపారుల దగ్గరకు వెళ్లి నష్టపోకుండా ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలోనే ధాన్యాన్ని విక్రయించాలన్నారు.







# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన సిఐ చంద్రమోహన్

నర్సంపేట నవంబర్ 5( తెలంగాణ పత్రిక ప్రతినిధి)వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం చెన్నారావుపేట మండల కేంద్రంలోని చెన్నారావుపేట,ఉప్పరపల్లి కోనాపురం, గ్రామాలను ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించనున్న కొనుగోలు కేంద్రాలను నెక్కొండ సిఐ చంద్రమోహన్ సందర్శించి పరిశీలించడం జరిగింది. రైతులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు సూచించారు.



# మహిళల రక్షణ భద్రత కొరకే షీ టీమ్

## విద్యార్థినిలు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకోవాలి



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 05 (తెలంగాణ పత్రిక):**- మహిళల రక్షణ భద్రతకే పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, అది తమ బాధ్యతఅని షీ టీమ్ సిబ్బంది తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్, ఐపిఎస్, ఐజీ ఆదేశాల మేరకు మంగళవారం జిల్లాలోని జైపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు సైబర్ క్రైమ్, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, పోక్సో చట్టం, షీ టీమ్స్, మహిళా చట్టాలు, భద్రత, ఆత్మహత్య లు, చదువుపై శ్రద్ధ, సెల్ ఫోన్ వినియోగం వల్ల ఏర్పడే అనర్థాలు మొదలగు విషయాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షీ టీం సిబ్బంది మాట్లాడుతూ, సమాజంలో జరుగుతున్న పరిణామాల పట్ల మహిళలు, బాలికలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఉన్నత శిఖరాలు అధిరోహించటానికి చదువు తప్ప వేరే మార్గం లేదని తెలిపారు. విద్యార్థులు కష్టపడి ఇష్టంతో చదివి వృత్తిలో నైపుణ్యత సంపాదించుకుని మంచి ఉద్యోగాల్లో స్థిరపడాలన్నారు. అమ్మాయిలని ఎవరైనా వేధింపులకు గురి చేసిన ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ చేసినట్లు అయితే వెంటనే రామగుండం షీ టీమ్ నంబర్ 6303923700 లేదా డయల్ 100, స్థానిక పోలీసులకు ధైర్యంగా ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు. ఎటువంటి విషయాలు ఉన్న తల్లిదండ్రులతో ధైర్యంగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. విద్యార్థినిలు నేటి కాలంలో సెల్ ఫోన్ వినియోగం ఎక్కువైంది చాలామంది సోషల్ మీడియాకు అలవాటుపడి సమయాన్ని వృథా చేసుకోవడం జరుగుతుందని, విద్యార్థి దశలో సెల్ ఫోన్ వినియోగం తగ్గించుకుని, చదువుపై శ్రద్ధ కనబరచాలని సూచించారు. విద్యార్థులు చిన్నతనం నుండే చదువుపై శ్రద్ధ కనబరచాలి, చదువుతూనే ఏదైనా సాధించవచ్చునని ఉద్యోగాల్లో ఉన్నత స్థితిలో ఉంటారని తెలిపారు. ఉన్నత ఆశయాలు చదువులో ముందంజ సమాజంలో గొప్ప పౌరులుగా తీర్చి దిద్దడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులకు యుక్త వయస్సు లో తాత్కాలిక ఆనందాల కోసం



ఆకర్షణలకు ప్రలోభాలకు గురై భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని, చిన్న చిన్న విషయాలకు ఆవేదనకు గురై, కృంగి పోయి, ఒత్తిడికి లోనై ఆత్మహత్యలకు పాల్పడవద్దన్నారు. క్రమశిక్షణ, పట్టుదల తో సామర్థ్యం, బాధ్యతతో పనులు నిర్వహించుకోవడం,పెద్దలను తల్లిదండ్రులను గౌరవించడం మొదలగు విషయాలను అలవర్చుకోవాలన్నారు. బాలికలను, మహిళలను వేధింపులకు గురిచేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా షీ టీం సిబ్బంది శ్రావణ్ కుమార్, జ్యోతి, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మల్లన్న ఆలయంలో కార్తీక దీపోత్సవం



**కొమురవెల్లి, నవంబర్ 05, (తెలంగాణ పత్రిక):**మంగళవారం కార్తీక మాసం పురస్కరించుకొని నాలుగవ రోజున స్వామివారి మహా మండప అవరణలో కార్తీక దీపోత్సవం సందర్భంగా నాగ చవితి పర్వదినం ఉన్నందున స్వామి వారి ఉత్సవ మూర్తుల ఎదుట సర్వ సూక్త పారాయణము, మన్యుసూక్త పారాయణం గావించి దీపోత్సవం జరిగినది. ఈ కార్యక్రమంలో మహిళలు అలాగే వివిధ ప్రాంతాల నుండి మల్లన్న దర్శించుకునేందుకు వచ్చిన భక్తులు దీపోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం ఆలయ అర్చకులు సుహాసినుల%శీ%దరికీ ఆశీర్వచనం, తాంబూలం, తీర్థ ప్రసాదములు అందించారు.

## బిర్యానీ తిని యువతి మృతి:



నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక : కొన్ని రోజుల క్రితం హైదరాబాద్ లో మోమోస్ తిని ఓ మహిళ మరణించిన ఘటన మరవక ముందే మరో విషాదం జరిగింది. నిర్మల్ జిల్లా కేంద్రంలో బిర్యానీ తిని ఫుడ్ పాయిజన్ తో యువతి మరణించింది. ఈ నెల 2న బోథ్ మండల కేంద్రానికి చెందిన సెయింట్ థామస్ స్కూల్ సిబ్బంది లో ఒకరు 15-20 మంది నిర్మల్లోని గ్రిల్ నైన్ రెస్టారెంట్లో చికెన్ మండీ బిర్యానీ తిన్నారు. ఆ వెంటనే వాంతులు చేసుకోవడంతో ఆసుపత్రిలో చేర్పారు. చికిత్స పొందుతూ ఇవాళ పూల్ కలి బైగా(19) మృతి చెందింది.

# 2024 సం. నకు ఉత్తమ ఓటరు హోఅవగాహన ప్రచార అవార్డుకు నామినేషన్ల ఆహ్వానం

**తెలంగాణ పత్రిక,నల్లగొండ నవంబర్ 05:**ప్రజాస్వామ్యంలో ఓటు విలువ, ఓటు హక్కు వినియోగించుకోవడం పై 2024 సంవత్సరంలో ఓటర్లకు అవగాహన పెంపొందించి చైతన్య పరచడానికి కృషి చేసిన ఉత్తమ ప్రచారానికి సంబంధించి, భారత ఎన్నికల సంఘం మీడియా అవార్డులను ప్రకటించింది.మీడియా హౌస్ ల నుండి 2024 సం.నకు ఉత్తమ ఓటరు అవగాహన ప్రచార అవార్డుకు నామినేషన్స్ ను ఆహ్వానిస్తున్నారు.ఈ అవార్డులు నాలుగు విభాగాల్లో ఉన్నాయి. ప్రింట్ మీడియా, టెలివిజన్, రేడియో, ఆన్లైన్ సోషల్ మీడియాకు ఒక్కొక్కటి చొప్పున ఇవ్వనున్నారు. హోఓటరు హక్కులపై అవగాహన పెంపొందించడం, ఎలక్షన్ టెక్నాలజీ అంశాలను ప్రచారం చేయడం వంటి అంశాల్లో ప్రాముఖ్యతను చూపిన మీడియా సంస్థలను గుర్తించడం ఈ అవార్డుల ప్రధాన లక్ష్యం.ఈ అవార్డులను జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా, 2025 జనవరి 25వ తేదీన అందజేయనున్నారు.ప్రచార నాణ్యత, ఖచ్చితత్వం, ప్రజా పరిజ్ఞానం, ఓటర్లకు సరైన సమాచారాన్ని అందించడం, ప్రత్యేక కథనాలు, చర్చలు హోవంటి హోఅంశాల ఆధారంగా ఈ అవార్డులను నిర్ణయిస్తారు.ప్రతి విభాగంలో పాల్గొనే సంస్థలు తమ ప్రచారం యొక్క సారాంశం, ప్రచురణ లేదా ప్రసారం యొక్క వార్త ఇతర సంబంధిత ప్రచార కార్యకలాపాలతో సహా నిజ ప్రతులను సమర్పించాల్సి ఉంటుంది డిసెంబర్ 10,2024హోలోగా తమహోసిఫార్సును రాజేష్ కుమార్ సింగ్, అండర్ సెక్రటరీ (కమ్యూనికేషన్), ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా, నిర్వచన్ సదన్, అశోక రోడ్, న్యూ ఢిల్లీ...110001 చిరునామాకు పంపాల్సి ఉంటుంది.ఈమెయిల్లో %ఎఎఒఖు-ఎఅఐఅఅఅశీఅ ఏఎఏఅ. స్త్రశీజ.ఱఅ% కు పంపవచ్చని, హిందీ లేదా ఇంగ్లీష్ కాకుండా ఇతర భాషలలో ఉన్నట్లైతే హోఆంగ్ల అనువాదాన్ని కూడా జతపరచాలి. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా (%జుజు×%) ప్రకటించిన 2024 ఉత్తమ ఓటరు హోఅవగాహన ప్రచార అవార్డుకు గాను హోక్రింది చూపిన నిబంధనలు మరియు షరతులు వర్తిస్తాయి.ప్రింట్ మీడియా, టెలివిజన్, రేడియో, ఆన్లైన్/సోషల్ మీడియా విభాగాల్లో హోఅవార్డులు అందిస్తారన్నారు. ప్రతి విభాగంలో ఉన్నత ప్రమాణాలు హోతీసుకున్న ప్రసార సమయం, సామర్థ్యం, మరియు ప్రజలపై చూపిన ప్రభావం వంటి అంశాలను పరిగణలోకి తీసుకుంటారు.హోప్రింట్ మీడియా ప్రచురించిన వ్యాసాల సంఖ్య, ఆర్టికల్స్ ప్రచురించిన ప్రింట్ ఏరియా స్క్వేర్ సెంటీమీటర్లు, మరియు పాఠకులలో అవగాహన కల్పించేందుకు చేసిన కార్యక్రమాల సమాచారాన్ని పిడిఎఫ్ సాఫ్ట్ కాపీ/వెబ్ అడ్రస్ లింక్/ఫుల్ సైజ్ ఫోటో కాపీ/ న్యూస్ పేపర్ ప్రింట్ కాపీ/ఆర్టికల్స్ సమర్పించాల్సి ఉంటుంది.టెలివిజన్, రేడియో ఎంట్రీలకు ప్రసారమైన కార్యక్రమం యొక్క వ్యవధి, ఫ్రీక్వెన్సీ, మొత్తం ప్రసార సమయం వివరాలను సిడి,డివిడి,లేదా పెన్ డ్రైవ్ ద్వారా సమర్పించాలి .హోఆన్లైన్/సోషల్ మీడియా పోస్ట్లు, బ్లాగ్లు, ట్వీట్లు, లేదా ఇతర సోషల్ మీడియా ప్రచారాల సమీక్షను, మరియు వాటి ప్రభావం వివరాలతో పిడిఎఫ్ సాఫ్ట్ కాపీ/వెబ్ అడ్రస్ లింక్/ ఆన్లైన్ యాక్టివిటీ వివరాలు సమర్పించాలి. 2024 సంవత్సరం లోనే ప్రసారం, ప్రచురణ లేదా ఆన్లైన్లో పోస్ట్ చేయబడాలని ,ఇతర భాషలలో సమర్పించినట్లైతే ఆంగ్ల అనువాదం తప్పనిసరి.ప్రతి ఎంట్రీ కి సంస్థ పేరు, చిరునామా, టెలిఫోన్, ఫ్యాక్స్ నంబర్లు, ఈమెయిల్ ,తదితర పూర్తి వివరాలతో 10 డిసెంబర్ 2024 లోగా పంపాలి. ప్రతి ఎంట్రీని ప్రచారం నాణ్యత, సరికొత్త ప్రచార పద్ధతులు,హోప్రజలపై సాధించిన ప్రభావం వంటి అంశాల ఆధారంగా ఆమోదిస్తారు.

# ప్రభుత్వ హాస్పిటల్ రోగులకు ఉచిత అల్పాహారం వితరణ

**లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మీల్స్ అండ్ వీల్స్ కార్యక్రమం...2 సంవత్సరాలు విజయవంతం కోఆర్డినేటర్ మాశెట్టి శ్రీనివాస్ డైమండ్ పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పెన్నులు పంపిణీ**





**తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ నవంబర్ 05:**మిర్యాలగూడ పట్టణంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతిరోజు ప్రభుత్వ హాస్పిటల్లో నిర్వహిస్తున్న ఉచిత అల్పాహార పంపిణీ మీల్స్ అన్ వీల్స్ కార్యక్రమం కోఆర్డినేటర్ మాశెట్టి శ్రీనివాస్ డైమండ్ మాట్లాడుతూ మంగళవారానికి 730 రోజులకు చేరుకుందని అన్నారు.నవంబర్ 9 2022 తేదీన కీర్తిశేషులు ముదుంబై రామానుజాచార్యులు అప్పటి లయన్స్ గవర్నర్ తీగల మోహన్ రావు చేతుల మీదుగా ప్రారంభమైన మీల్స్ %ం% వీల్స్ ఈరోజుకు రెండు సంవత్సరాలు పూర్తి చేస్తుందని తెలిపారు.తీగల మోహన్ రావు కే ఎన్ ప్రసాద్ పిజెఎస్,సిహెచ్ వి ప్రసాద్ పిజెఎస్,ప్రభాకర్ రెడ్డి గవర్నర్ల సహకారంతో నిర్విరామంగా మీల్స్ అండ్ వీల్స్ ప్రోగ్రాం కొనసాగుతుందని అన్నారు ఉచిత అల్పాహార పంపిణీ కార్యక్రమంలో దాతలు కీర్తిశేషులు బాలా నరసయ్య నాయుడు యం.శేఖర్ రెడ్డి లు దాతృత్వం వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయ గ్రహీత కీర్తిశేషులు ముదుంబై రామానుజాచార్యుల జ్ఞాపకార్థం వారి శ్రీమతి మంగతాయారు కుటుంబ సభ్యులు జడ్పీహెచ్ఎస్ బకల్వాడి హై స్కూల్ పదవ తరగతి 300 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పెన్నులు జామెంట్రీ బాక్సులు కే ఎన్ ప్రసాద్ పిజెడి, ఎంఈఓ బాలాజీ నాయక్ మరియు లయన్ లీడర్ల చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడలో ఉన్న 05 క్లబ్బుల పి.ఎస్.టిల సభ్యులు తరుణ క్లబ్ సామా శ్రీనివాస్ కేమా వెంకటేశ్వర్లు,వర్షిత హాస్పిటల్ ఎండి కూటాల రాంబాబు,బి.ఎం నాయుడు వారి కుటుంబ సభ్యులు మురహరి దంపతులు ముక్కపాటి వెంకటేశ్వర్లు లింగయ్య మల్లారెడ్డి వనిత క్లబ్ గీత సేవిత సుజాత స్వప్న మంగతాయి సుందరి నాగయ్య సింగు రాంబాబు గట్టు వెంకటేశ్వర్లు మధు డాక్టర్ రాజు బకల్వాడి స్కూల్ విద్యార్థులు హెడ్మాస్టర్ కరుణాకర్ రెడ్డి బారాసింగ్ వంశీ రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలాపూర్ లో కిడ్నాప్ కలకలం

**చాక్లెట్ ఆశ చూపి - బాలికను కిడ్నాప్ చేసి నాలుగు గంటలు బంధించి - అనంతరం వదిలి వెళ్లిన కిడ్నాపర్లు - మండల వ్యాప్తంగా చర్చనీయ అంశంగా ఘటన - ఘటనపై దర్యాప్తు జరుపుతున్న పోలీసులు - దుండగులను త్వరగా పట్టుకోవాలని కోరుతున్న గ్రామస్తులు**

దుబ్బాక (ప్రతినిధి,నవంబర్05(తెలంగాణ పత్రిక): పచ్చని పల్లెలో కిడ్నాప్ కలకలం ఆ గ్రామస్తులను కలవరింతకు గురిచేసింది. ముక్కు పచ్చలారని ఓ చిన్నారిని చాక్లెట్ ఆశ చూపి కారులో తీసుకెళ్లిన దుండగులు నాలుగు గంటల అనంతరం మళ్లీ తిరిగి గ్రామ సమీపంలో వదిలి వెళ్లడంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. కానీ ఈ ఘటనతో మండలం మొత్తం ఉలిక్కిపడింది. పిల్లల భద్రత గురించి తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. గ్రామస్తులు బాలిక తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం దౌల్తాబాద్ మండలం తిరుమలాపూర్ గ్రామానికి చెందిన రాములు లక్ష్మిల కుమార్తె పల్లవి స్థానిక ప్రాథమిక పాఠశాలలో 4వ తరగతి చదువుతోంది. కాగా సోమవారం పల్లవి 11 గంటల సమయంలో స్నేహితురాలు ఇంటికి నోట్ బుక్ కోసం వెళ్లగా కారులో వచ్చిన దుండగులు చాక్లెట్ ఇస్తామని నమ్మబలికారు. వద్దని పల్లవిబారించగా కారులోంచి దిగిన ఒక దుండగుడు పల్లవి తీసుకెళ్లి కారు డిక్కీలో వేసుకొని వెళ్లిపోయారు. ఉదయం సుమారు 12 గంటల ప్రాంతం నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు బాలికను కారులో బంధించి వివిధ ప్రాంతాలను తిప్పిన దుండగులు సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో తిరుమలాపూర్ గ్రామ సమీపంలో బాలిక పల్లవిని విడిచి వెళ్లారు. కాగా అనంతరం బాలిక కుటుంబ సభ్యులు దౌల్తాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు గ్రామంలో ఉన్న సిసిటీవీల పుటేజీల ఆధారంగా దర్యాప్తు జరుపుతున్నారు. దుండగులను త్వరగా పట్టుకోవాలి: బాలిక తండ్రి రాములు ప్రశాంతమైన పల్లెలో కిడ్నాప్ లకు పాల్పడే దుండగులు వచ్చి పిల్లలను తీసుకెళ్లడం తల్లిదండ్రులను తీవ్ర భయాందోళనకు గురిచేస్తుంది. నా బిడ్డకు ఇది పునర్జన్మ. ఇలాంటి ఘటన మళ్లీ పునరావృతం కాకుండా, మరి ఏ తల్లిదండ్రి బిడ్డల రక్షణ విషయంలో ఆందోళన చెందకుండా దుండగులను త్వరితగతిన పట్టుకొని తగిన శిక్ష విధించాలని కోరుతున్నారు.

# ధాన్యం కొనేది ఎప్పుడు..?



**నర్సాపూర్ (ప్రతినిధి నవంబర్:05( తెలంగాణ దినపత్రిక )-** కొనుగోలు కేంద్రాలు అలంకరణ కోసమే ప్రారంభించారు- సిపిఎం మెదక్ జిల్లా కార్యదర్శి కడారి నర్సమ్మ కొనుగోలు కేంద్రాలు అలంకరణ కోసమే ప్రారంభించినట్లు ఉందని సిపిఎం మెదక్ జిల్లా కార్యదర్శి కడారి నర్సమ్మ అన్నారు.మంగళవారం కౌడిపల్లి మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సుమారు నెలరోజులుగా కొనుగోలు కేంద్రాలకు రైతులు వడ్లు తీసుకొచ్చి తరుణంలో నేటికీ కొనుగోలు సెంటర్లలో ధాన్యం కొనుగోలు చేయకపోవడం సిగ్గుచేటని అన్నారు.రైతన్నలు దుక్కి దున్నింపట పండించి కలాల వడ్లకు తెచ్చి కొనుగోలు కాకపోవడంతో వడ్లకు కావలి కాయలేక రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వర్షాలు కురిసినప్పుడు కళ్లల్లో ఒత్తులు వేసుకుని ఒక్కో గింజను కాపాడుకునే దుస్థితి నెలకొందన్నారు. మరోవైపు నెలరోజులుగా ధాన్యం ఆరబెట్టడానికి తీసుకువచ్చిన టాపర్ల కిరాయిలు తడిసి మోపెడుతున్న ప్రభుత్వం మాత్రం అర్భంతంగా కేంద్రాలలో ఫోటోలు దిగారే తప్ప ఎక్కడ ఒక గింజ కూడా కొనుగోలు చేయలేకపోవడం సరైన పద్ధతి కాదన్నారు.మరో రెండు మూడు రోజుల్లో జిల్లాల్లోని కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనలేని పక్షాన సిపిఎం ఆధ్వర్యంలో రైతులతో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటం చేస్తామని హెచ్చరించారు.ఆమె వెంట డివిజన్ కార్యదర్శి కడారి నాగరాజు,సభ్యులు మల్లేశం,శేఖర్ రైతులు ఉన్నారు.

# చెకుముకి సంబరాలను విజయవంతం చేయండి

**- మండల చెకుముకి సంబరాల ఇన్చార్జ్ ధర్మప్రకాష్**





ధర్మసాగర్ నవంబర్ 5 (తెలంగాణ పత్రిక): సామాన్య ప్రజానీకం లో శాస్త్ర ప్రచారం చేస్తూ రాజ్యాంగం నిర్దేశించిన శాస్త్రీయ దృక్పథాన్ని ప్రజలు అలవర్చుకునేందుకు కృషి చేస్తున్న జనవిజ్ఞాన వేదిక సంస్థ, ఆధ్వర్యంలో హై స్కూల్ విద్యార్థులలో పాఠశాల దశనుండే ప్రశ్నించే తత్వాన్ని, విద్య పట్ల ఆసక్తిని కలిగించేందుకు పరిశీలనా శక్తిని పెంచడానికి శాస్త్రీయ దృక్పథాన్ని సృజనాత్మకతను అలవర్చేందుకు విద్యార్థుల్లో దాగి ఉన్న అంతర్గత శక్తులను వెలికి తీసేందుకు ప్రతి సంవత్సరం చెకుముకి సైన్సు సంబరాల పేర నాలుగు దొంతరలలో పాఠశాల స్థాయి నవంబర్ 7న, ధర్మసాగర్ మండల స్థాయి నవంబర్ 11న జిల్లా పరిషత్ బాలుర సెకండరీ పాఠశాలలో జిల్లాస్థాయి నవంబర్ 28న శ్రీనివాస రామానుజన్ కాన్సెప్ట్ స్కూల్ ఉనికిచెర్లలో ,రాష్ట్రస్థాయి డిసెంబర్ 14 ,15 ,16,అదిలాబాదులో నిర్వహిస్తున్నారని ఈ సంబరాలలో రాత క్విజ్ ఆక్టివిటీ విజువల్ క్రియేటివ్ ఎక్స్పరిమెంటల్ రాపిడ్ ఫైర్ లాంటి రౌండ్ లతో స్టేజీ క్విజ్ నవీన శాస్త్ర సాంకేతిక అంశాలపై సెమినార్లు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు వర్క్ షాప్ లు శాస్త్రవేత్తలతో ముఖాముఖి ఆకాశ దర్శనం ,సైన్స్ ఎగ్జిబిషన్లు ,మ్యాజిక్, మిరాకిల్స్ ఎక్స్పోజర్ సాంస్కృతిక కార్యక్రమాలు క్షేత్ర సందర్శనలు, ప్రతిభాపాటవ పోటీలు, సైన్స్ కార్నివాల్ ఇత్యాది ప్రదర్శనలు ఇలా ఎన్నెన్నో విజ్ఞానదాయక అంశాలు ఈ సంబరాల్లో ఉంటాయని ధర్మసాగర్ మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు ఇప్పటికే ప్రశ్న పత్రాలు పంపడం జరిగిందని ఇంకనూ ఏ పాఠశాల కైనా ప్రశ్న పత్రాలు కావలసి ఉంటే 9989732423 ఫోన్ ద్వారా సంప్రదించి ,ప్రశ్న పత్రాలను పొందవచ్చని ధర్మసాగర్ మండల చెకుముకి సంబరాల ఇన్చార్జి ధర్మ ప్రకాష్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

# ప్రేమ పేరుతో మోసం చేశాడని మహిళా ఆత్మహత్యాయత్నం



**లక్షెట్టిపేట (తెలంగాణ పత్రిక ప్రతినిధి)**బెల్లంపల్లి మండలం పెరికపల్లె కు చెందిన పనాస మమత ను సూరారం గ్రామానికి చెందిన బిల్ల రమేష్ అనే వ్యక్తి ప్రేమ పేరుతో తనను మోసం చేశాడని మంగళవారం ఇంటి ముందు పురుగుల మందు డబ్బాతో బైఠాయించి ఓ మహిళ ఆత్మహత్యాయత్నం చేశారు. పెళ్లి అయిన ఆమెను భర్త వేధిస్తుండగా విడాకులిచ్చిందకు కోర్టులో కేసు వేశానన్నారు. రమేష్ తనను అన్ని రకాలుగా వాడుకున్నాడని అన్నారు. అతని కోసం వస్తే ఇప్పుడు వద్దంటున్నాడని ఆవేదన వ్యక్తం చేసింది. గత రెండు రోజుల క్రితం వేరే అమ్మాయితో నిశ్చితార్థం చేసుకుని విషయం తెలపకుండా మోసం చేస్తున్నాడని అన్నారు. అయినప్పటికి తనతో ఉండాలని నిర్ణయించుకుంటే అవసరం లేదంటూ వేధిస్తున్నాడని తెలిపింది. 2 రోజుల క్రితం పోలీసులను ఆశ్రయించి న్యాయం చేయాలని కోరగా వారు ఇక్కడ కాదు. బెల్లంపల్లిలో కంప్లైంట్ చేయాలన్నారని తెలిపారు. బిల్ల రమేష్ తో వివాహం జరిగితే గాని వెళ్ళనని ఇంటి ముందు క్రిమిసంహారక మందుతో బైఠాయించి ఆవేదన వ్యక్తం చేశారు.

# క్షతగాత్రులను పరామర్శించిన ఎమ్మెల్యే తనయుడు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి

**యాచారం నవంబర్ 05 (తెలంగాణ పత్రిక):**-యాచారంలో నిన్న రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ బాధితులను కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ప్రస్తుత శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి తనయుడు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి,మాజీ ఎంపిపి రాచర్ల వెంకటేశ్వర్లు,బి ఎన్ ఆర్ ట్రస్ట్ అధినేత శేఖర్ రెడ్డితో కలిసి మంగళవారం రోజు పరామర్శించారు.నిన్న రాత్రి యాచారం మండల పరిధిలో ఉన్న డి ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో నందివనపర్తి గ్రామానికి చెందిన కూలీలు తీవ్రంగా గాయపడడంతో అక్కడ ఉన్న స్థానికులు బాధితులను స్థానికంగా ఉన్న మాల్ లోని పీపుల్స్ ఆసుపత్రిలో చేర్పించడం జరిగింది.బాధితుల్లో మూలి బుచ్చమ్మ అనే మహిళ అక్కడికక్కడే మరణించడం జరిగింది.స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి అక్కడికి చేరుకొని బాధితులను పరామర్శించి వారికి ధైర్యాన్ని ఇచ్చి మెరుగైన వైద్యాన్ని అందించాలని వైద్యులకు సూచించారు.



# మాల్ లో జరిగిన ఆసరా పించన్ దారుల ఆవేధన సభ

## -ముఖ్య అతిథిగా పాల్గొన్న వి హెచ్ పి ఏస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ళ జంగయ్య

**యాచారం నవంబర్ 05 (తెలంగాణ పత్రిక):**-ఆసరా పించన్స్ పెంచాలని యాచారం మండలం మాల్ లో జరిగిన ఆసరా పించన్ దారుల ఆవేధన సభ కు ముఖ్య అథితిగా వి హెచ్ పి ఏస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ళ జంగయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాళ్ళ జంగయ్య మాట్లాడుతూ పించన్లు పెంచకపోతే నవంబర్ 26న చలో హైద్రాబాద్ నిర్వహించి ప్రభుత్వంపై తాడోపేడో తేల్చుకుంటామని హెచ్చరించారు.కనుక నవంబర్ 26న చలో హైద్రాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆసరాపించన్ దారులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమములో వి హెచ్ పి ఏస్ రాష్ట్ర సీనియర్ నాయకులు శ్రీరామదాసు వెంకటాచారి,గుద్దేటి సైదులు,జిల్లా అధ్యక్షులు కరంటోత్ శ్రీనివాస్,మండల అధ్యక్షులు దేరంగుల ఈశ్వర్,జిల్లా ప్రధాన కార్యదర్శులు,యాచారం జంగయ్య,గువ్వల యాదయ్య,మద్దెల బాల్ రాజు,జిల్లా ఉపాధ్యక్షులు మహ్మద్ సలీం,కొమ్ము రాములు,జిల్లా సహాయ కార్యదర్శి ఆకుల సంజీవ,మాల్ మాజీ సర్పంచులు సుబాన్,బెల్లి జంగయ్య,ఎం ఏస్ పి మండల అధ్యక్షులు బోడ ముత్యాలు,ఎమ్మార్పిఏస్ మండల నాయకులు,మంద లింగం,వి హెచ్ పి ఏస్ గ్రామ శాఖ అధ్యక్షులు పోచయ్య,కళాకారులు కుమార్,ఝాన్సి తదితరులు పాల్గొన్నారు.



# ఎయిర్పోర్ట్ కాలనీలో ధ్వంసమైన ప్రదేశంలోనే నవగ్రహ విగ్రహాల పునఃప్రతిష్ఠ హనుమాన్ దేవాలయ కమిటీ నిర్ణయం



**తెలంగాణ పత్రిక /రంగా రెడ్డి బ్యూరో శంషాబాద్** మున్సిపాలిటీ పరిధిలోని ఎయిర్పోర్ట్ కాలనీలో హనుమాన్ దేవాలయంలో ధ్వంసం చేయబడ్డ నవగ్రహ విగ్రహాల ఘటన భక్తుల్లో ఆందోళన కలిగించింది. ఈ ఘటనపై తీవ్ర నిరసనలు వ్యక్తమవుతుండగా, కాలనీవాసులు దేవాలయ భద్రతను పెంచాలని డిమాండ్ చేస్తున్నారు.ఈ నేపథ్యంలో హనుమాన్ దేవాలయ కమిటీ ప్రత్యేక సమావేశం నిర్వహించి, ధ్వంసమైన విగ్రహాల స్థానంలోనే నవగ్రహ విగ్రహాలను పునఃప్రతిష్ఠ చేయాలని నిర్ణయం తీసుకుంది. ఈ చర్యతో సమస్యకు ముగింపు లభిస్తుందని, భక్తుల మనోభావాలకు గౌరవం చేకూరుతుందని కమిటీ సభ్యులు తెలిపారు.ఈ సమావేశంలో కాలనీ ప్రెసిడెంట్ వై. సురేష్ గౌడ్, దేవాలయ కమిటీ అధ్యక్షులు నాగిళ్ల బిక్షపతి, గోపాల్ యాదవ్, అనిల్ గౌడ్, బబ్బురు దర్శన్ గౌడ్, బూడిది రమేష్ తదితరులు పాల్గొన్నారు.





# మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన బి ఎన్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ శేఖర్ రెడ్డి

యాచారం నవంబర్ 05 (తెలంగాణ పత్రిక): -నందివనపర్తి గ్రామానికి చెందిన మూళి బుచ్చమ్మ నిన్న రాత్రి రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది.గ్రామస్తుల ద్వారా విషయం తెలుసుకున్న బి ఎన్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ శేఖర్ రెడ్డి అక్కడికి చేరుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,వారి ఆత్మకు శాంతి చేకూరాలని,మరణం పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు.అలాగే వారి కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని ఇచ్చి,ఎల్లప్పుడూ బి ఎన్ ఆర్ ట్రస్ట్ అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలియజేసి 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.



# ఆకుల నాగరాజు ఇంట్లో భోజనం చేసిన సిపిఐ నారాయణ

**పాలకుర్తి నవంబర్05 (తెలంగాణ పత్రిక):** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రం లో నల్ల నరసింహులు విగ్రహావిష్కరణ కార్యక్రమంలోసిపిఐ ఆల్ ఇండియా కార్యదర్శి నారాయణ పాల్గొన్నారు. ఆకుల లక్ష్మి నాగరాజు ఆహ్వానం మేరకు మధ్యాహ్నం వారి ఇంట్లోభోజనం చేసిన సిపిఐ ఆల్ ఇండియా కార్యదర్శి డాక్టర్ ఎల్ నారాయణ. జనగామ మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి

# రుడాకు పచ్చజెండా జిల్లాకు మహర్దశ



గోదావరిఖని:అందరూ ఊహించినట్టుగానే రామగుండం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ(రుడా) ఏర్పాటు చేస్తూ గెజిట్ నోటిఫికేషన్ విడుదలైంది. దీంతో జిల్లాకు మహర్దశ చేకూరనుంది. పట్టణీకరణ వేగంకానుంది. అలాగే గ్రామాల్లో మౌలిక సదుపాయాలు సైతం పెరగనున్నాయి. ఏకంగా జిల్లా రూపురేఖలు మారే అవకాశం ఏర్పడింది. రుడాతో గ్రామాల్లో మౌలిక సదుపాయాలు మెరుగపడనున్నాయి. రహదారులతోపాటు విద్యుద్దీకరణ, నీటి సౌకర్యం మరింత మెరుగయ్యే అవకాశం ఉంది. దీంతో గ్రామాలన్ని పట్టణీకరణ దిశగా అడుగులు వేయనున్నాయి. రుడాతో గ్రామ పంచాయతీలు కొనసాగుతూనే పట్టణీకరణకు విడుదలయ్యే ప్రత్యేక నిధులను కూడా వెచ్చించుకునే అవకాశం ఉంటుంది. ఈ ప్రాంతంలో చెల్లించే పన్నులను కూడా స్థానికంగా ఖర్చు చేసుకునే వెసులుబాటు ఉంటుంది. దీంతోపాటు కొన్ని పట్టణాలు బీ-కేటగిరి నగరాలుగా గుర్తించే అవకాశం ఉంటుంది. జిల్లా మొత్తం రుడాగా మారడంతో వేగంగా అభివృద్ధి జరిగే అవకాశం ఉంది. జిల్లాలోని భారీ పరిశ్రమలతో మరింత ఉపాధి అవకాశాలు పెరగనున్నాయి. జిల్లాలో ఉన్న సింగరేణి, ఎన్టీపీసీ, ఆర్ఎఫ్‌సీఎల్, జెన్కో, కేశోరాం సిమెంటు ఫ్యాక్టరీలతోపాటు రైసు మిల్లుల ద్వారా పన్నులు భారీగానే రానున్నాయి.

వీటిద్వారా వచ్చే పన్నులను రుడా ప్రాంతంలో ఖర్చు చేసుకునే అవకాశం ఉంది. ఇటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులతోపాటు పరిశ్రమల పన్నుల ద్వారా చేకూరే నిధులతో జిల్లా రూపురేఖలు మారే అవకాశం ఉందని భావిస్తున్నారు. జిల్లాను రామగుండం అర్బన్ డెవలప్‌మెంటు అథారిటీ(రుడా)గా ఏర్పాటు చేయ డం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమైందని ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ అన్నారు. రామగుండం కార్పొరేషన్ కూడా కాంగ్రెస్ హయాంలోనే ఏర్పడిందని గుర్తుచేశారు. ఎన్నికలముందు ఇచ్చిన హామి మేరకు రుడా ఏర్పాటుకు జీవో విడుదల చేయించామని పేర్కొన్నారు.

# చన్నీటి స్నానం..అందని దుప్పట్లు!

## వసతి గృహాల్లో సమస్యలు..?



మెట్‌పల్లి:జిల్లాలో చలి మొదలైంది. కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యే శీతాకాలంలో గురుకుల పాఠశాలలు, కస్తూర్బా విద్యాలయాలు, వసతి గృహాల విద్యార్థులకు ఇబ్బందులు తప్పేలా లేవు. బీసీ, ఎస్సీ, ఎస్టీ వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలలు సుమారు 50 వరకు ఉండగా, 20 వేల వరకు విద్యార్థులు ఉన్నారు. ఇక్కడ పేద, మధ్య తరగతి వర్గాల విద్యార్థులే ఉంటుండగా, చాలా చోట్ల విద్యార్థులకు సరైన దుప్పట్లు లేక తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఈ ఏడాది దుప్పట్లు పంపిణీ చేయకపోవడంతో కొన్ని చోట్ల పాతవాటినే సర్దుబాటు చేస్తుండగా, ఇంకొందరు విద్యార్థులు ఇంటి నుంచి తెచ్చుకుంటున్నారు. విద్యార్థులకు చన్నీటి స్నానమే దిక్కవుతోంది. సంక్షేమ ఆశ్రమ పాఠశాల పేరు : సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల, కోరుట్ల విద్యార్థుల సంఖ్య : 465 దుప్పట్లు ఇచ్చారా : లేదు తలుపులు, కిటికీలు ఎలా ఉన్నాయి : ఉన్నాయి స్నానానికి వేడి నీటి సదుపాయం ఉందా : లేదు సమస్యలు : పడక మంచాలు లేక నేలపైనే పడుకుంటున్నారు. దుప్పట్లు అందరికీ అందకపోవడంతో మిగతా వారు ఇళ్ల నుంచి తెచ్చుకోవాల్సి వస్తోంది. వేడి నీటి సదుపాయం లేక చల్లని నీటితోనే స్నానాలు చేస్తున్నారు. స్నానానికి వేడి నీటి సదుపాయం ఉందా : ఉందిసమస్యలు : రెండేళ్లుగా దుప్పట్లు ఇవ్వకపోవడంతో విద్యార్థులు చలికి ఇబ్బందులు పడుతున్నారు. కొందరు ఇళ్ల నుంచి దుప్పట్లను తెచ్చుకున్నారు. దోమలు రాకుండా ఉండేందుకు కిటికీలకు జాలీలు ఏర్పాటు చేయలేదు.తలుపులు, కిటికీలు ఎలా ఉన్నాయి : ఇనుప తలుపులు, కిటికీలు ఏర్పాటు చేశారుస్నానానికి వేడి నీటి సదుపాయం ఉందా : లేదుసమస్యలు : డార్మిటరీ హాలుకు ఏర్పాటు చేసిన కిటికీలకు ఇనుప గ్రిల్స్, దోమ తెర ఏర్పాటు చేయలేదు. వేడినీటి కోసం ఏర్పాటు చేసిన సౌరఫలకాల వద్ద పైపులను కోతులు విరగ్గొట్టడంతో వేడి నీటి సరఫరా జరగడం లేదు.

# దసరా పాయె..దీపావళి వచ్చే.. ధాన్యం కొనరాయె!



కరీంనగర్ : ఆ డబ్బులు ఖాతాలో పడినప్పుడే రైతన్న ఇంట అసలైన పండుగ. కానీ ప్రభుత్వం కొనుగోళ్లలో ఆలస్యం చేస్తుండటంతో పండుగ సంబరం లేకుండా పోతోంది. ప్రభుత్వం కూడా దసరా అనంతరం కొంటామని చెప్పింది. ప్రకటించినట్లుగానే పండుగ అనంతరం నాలుగు రోజులకు అక్టోబరు 16 నుంచి జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు అధికారులు, పాలకులు ప్రారంభిస్తున్నారు. కానీ ఎక్కడా కాంటాలు పెట్టలేదు. గింజ కొనలేదు. దీపావళి వస్తున్నా రైతన్న ముఖంలో ఆనందం లేకుండా పోతోంది. రోజుకు రెండు, మూడు సార్లు రైతులు ధాన్యం కింద మీద చేసి ఆరబెడుతూ.. కేంద్రాల్లోనే పడిగాపులుగా స్తున్నారు. ఎండలు కూడా బాగానే కొడుతుండటంతో ధాన్యం తేమ శాతం తగ్గి కొనుగోలుకు సిద్ధంగా ఉంది. చాలా మంది రైతులు వ్యాపారులు, రైస్‌మిల్లర్లను ఆశ్రయించి తక్కువ ధరకే విక్రయించుకుంటున్నారు. మూడు ఎకరాల్లో వరి సాగు చేశా. 15 రోజుల కిందట కోసిన ధాన్యాన్ని హుజూరాబాద్ వ్యవసాయ మార్కెట్‌యార్డుకు తీసుకొచ్చా. వారం కిందట కురిసిన వర్షానికి ధాన్యం తడిసింది. మళ్లీ ఎండబెట్టాను. రోజూ ఉదయం నుంచి సాయంత్రం వరకు సుమారు ఆరు గంటలపాటు ధాన్యాన్ని నేర్పుతూ ఎండబెడుతున్నా. తేమ శాతం తగ్గింది. అయినా ఇంకా కొనడంలేదు. మార్కెట్ యార్డు నుంచి మా ఇల్లు నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉంది. ఎప్పుడు వర్షం పడుతుందో చెప్పలేని పరిస్థితిలో ఉన్నాం. నేను 12 ఎకరాల్లో వరి సాగు చేశా. తొమ్మిది ఎకరాల ధాన్యం సింగిల్‌విండో ఆధ్వర్యంలో కొత్తగట్టులో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రానికి తరలించి వారం రోజులైంది. కాంటాలు వేయకపోవడంతో నిత్యం ఆరబెట్టడానికి అవస్థలు పడుతున్నా. అర కిలోమీటర్ దూరం నుంచి రోజూ వస్తున్నా. ఉదయం ఏడు గంటల నుంచి రాత్రి ఏడు గంటల వరకు ధాన్యం వద్ద పడిగాపులు కాస్తున్నా. ఉన్నతాధికారులు కేంద్రాలలో ధాన్యం కాంటాలు జరిగేలా చర్యలు తీసుకోవాలి.ఆరు ఎకరాల్లో వరి సాగు చేశా. జమ్మికుంట వ్యవసాయ మార్కెట్‌లోని కొనుగోలు కేంద్రానికి 14 రోజుల కిందట ధాన్యాన్ని తీసుకొచ్చా. రోజంతా ఆరబెట్టేందుకు ఇబ్బందులు పడుతున్నా. తేమ శాతం తగ్గిందని ఎప్పుడు కొంటారని మార్కెట్ అధికారులు, సింగిల్‌విండో కేంద్రం సిబ్బందిని రోజూ అడుగుతున్నా. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల దాకా మార్కెట్‌లోనే ఉంటున్నా. కేంద్రం ఏర్పాటుకు ఫ్లెక్సీలు కట్టారు. కానీ కొనడంలేదు. నాలుగు కిలోమీటర్ల నుంచి రోజూ వచ్చి వెళ్లడం ఇబ్బందిగా ఉంది. రైస్‌మిల్లుల కేటాయింపు ప్రక్రియ సాగుతోంది. రెండు, మూడు రోజుల్లో కొనుగోళ్లు చేపడతాం. తేమ శాతం తగ్గింపుతోపాటు ధాన్యం శుభ్రం చేయాలి. కేంద్రాలకు ప్యాడీక్లీనర్లు కూడా కేటాయించాం. చాలా కేంద్రాల్లో విద్యుత్తు సదుపాయంలేదని మా దృష్టికి రాగా.. ఉన్న చోటనైనా ధాన్యం శుభ్రం చేయాలని సూచించాం. గన్నీ సంచుల కేటాయింపు, హమాలీల కేటాయింపు పూర్తి చేశాం.

# అరకొర వసతులు అడ్డగోలు వసూళ్లు..?

కరీంనగర్:కరీంనగర్‌లోని ఓ కాలనీలో 200 చ.మీ.ల విస్తీర్ణంలో ఇంటిని నిర్మించుకుంటే ఏటా నగరపాలక సంస్థకు రూ.4,650 ఆస్తి పన్ను చెల్లించాల్సి ఉంటుంది. అదే భవనాన్ని అద్దెకు ఇస్తే పన్ను రూ.6,975 చెల్లించాలి. కరీంనగర్‌లో నిర్మాణ ప్రదేశం, అంతస్తులను బట్టి అధికారులు పన్ను వసూలు చేస్తున్నారు. నగరానికి ఆనుకొని ఉన్న కొత్తపల్లి పురపాలికలో మాత్రం ఇందుకు భిన్నమైన పరిస్థితి. 150 చ.మీ.ల పరిధిలో రెండంతస్తుల ఇల్లు నిర్మించుకున్న యజమాని ఏడాదికి రూ.11 వేలు చెల్లించాల్సి వస్తోంది. అదే 100 చ.మీ.ల పరిధిలోని ఇంటికి రూ.5,300 చెల్లించాలంటున్నారని వాపోతున్నారు. కరీంనగర్ కార్పొరేషన్ కన్నా ఎక్కువ పన్ను వసూళ్లపై పట్టణవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సుల్తానాబాద్ పురపాలికలో ఏడాది కిందట నిర్మించిన 200 చ.మీ.ల భవనానికి ఆస్తి పన్ను రూ.25 వేలు చెల్లించాలని ఇటీవల బల్దియా నుంచి లేఖ రావడంతో యజమాని కంగుతిన్నారు. హైదరాబాద్, వరంగల్ వంటి నగరాల్లో కూడా లేని పన్ను సుల్తానాబాద్‌లో ఎలా ఉంటుందని ప్రశ్నిస్తున్నారు. పన్ను భారం తగ్గించాలంటూ పట్టణానికి చెందిన దాదాపు 200 మంది నెల రోజుల కిందట మంత్రి శ్రీధర్‌బాబుకు విన్నవించారు. జగిత్యాల జిల్లా రాయికల్, ధర్మపురి బల్దియాల్లోనూ ఇంటి పన్నుల భారం స్థానికులకు ఆందోళన కలిగిస్తోంది. పంచాయతీల నుంచి పురపాలికలుగా మారినప్పటి నుంచి ఎక్కువ పన్ను చెల్లించాల్సి వస్తోందని యజమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో కొత్తగా ఏర్పాటైన అన్ని పురపాలికల్లో ఇదే పరిస్థితి ఉండటంతో ఆవేదన చెందుతున్నారు.2019లో ఏర్పాటైన



కొత్త పురపాలికల్లో విలీనమైన గ్రామాల్లోనూ ఇదే ఆవేదన వినిపిస్తోంది. పంచాయతీగా ఉన్నప్పుడు ఏడాదికి రూ.800-1000 చెల్లించిన ప్రాంతంలోనే ప్రస్తుతం కొత్త ఇళ్లతో పాటు పాత వాటికి కట్టాల్సిన మొత్తం మూడింతలు పెరిగింది. వసతుల పరంగా ఎలాంటి పురోగతి లేకున్నా చెల్లించాల్సినపన్ను ఇంత భారీగా పెరగడాన్ని స్థానికులు జీర్ణించుకోలేక పోతున్నారు. ఉమ్మడి జిల్లాలో 2019లో ఏర్పాటైన కొత్త పురపాలికల్లో అక్కడి భూమి మార్కెట్ విలువ ఆధారంగా ఆస్తి పన్ను మదింపు చేస్తున్నారు. రిజిస్ట్రేషన్ శాఖ గుర్తించిన భూముల ధరలను బట్టి బల్దియాలు పన్ను నిర్ణయిస్తూ తీర్మానాలుచేశాయి. కొత్తపల్లి, చొప్పదండి, రాయికల్, ధర్మపురి, సుల్తానాబాద్, మంథని పట్టణాల్లో పాత పురపాలికల కన్నా ఎక్కువగా ఆస్తి పన్ను చెల్లించాల్సి వస్తోంది.పాత మున్సిపాలిటీలకు గతంలో ఉన్న గెజిట్ ప్రకారం చదరపు మీటరు ఆధారంగా పన్ను రేటు నిర్ణయించారు.

# సర్కారు బడుల తడబాటు..!




ఖమ్మం : కొన్నిచోట్ల సమస్యల మధ్యే విద్యార్థులు చదువులను ప్రారంభించాల్సిన దుస్థితి నెలకొంది. గత ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన 'మన ఊరు- మన బడి' పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. చేసిన పనులకు ఏడాది దాటినా బిల్లులు చెల్లించకపోవటంతో గుత్తేదారులు మధ్యలోనే వదిలేశారు. 'అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ' పేరిట ప్రభుత్వ పాఠశాలల్లో తాగునీరు, విద్యుత్తు సదుపాయం, మరుగుదొడ్ల నిర్మాణంతో పాటు మరమ్మతులు చేపట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం 2024 మార్చిలో ఆదేశించింది. ఈ పనులూ చాలాచోట్ల పూర్తికాలేదు. మరోవైపు ఉపాధ్యాయ బదిలీ, ఉద్యోగోన్నతుల ప్రక్రియతో 'బడిబాట' కుంటుపడుతోంది. సర్కారు బడుల్లో సకల సదుపాయాలు కల్పించాలనే ఉద్దేశంతో 2022 మే నెలలో ఖమ్మం జిల్లా వ్యాప్తంగా తొలిదఫాలో 426 విద్యాలయాల్లో రూ.62.65కోట్లతో 12 రకాల పనులు ప్రారంభించారు. 234 పాఠశాలల్లో పనులు పూర్తయ్యాయి. ఇందుకోసం రూ.23.21 కోట్లు ఖర్చయ్యాయి. గుత్తేదారులకు రూ.9.52 కోట్లు చెల్లించారు. మిగిలిన పాఠశాలల్లో పనులు అర్ధాంతరంగా ఆగిపోయాయి. 2024 మార్చిలో 'అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ' పథకంలో భాగంగా జిల్లాలో 917 పాఠశాలల్లో రూ.30.18 కోట్లతో తాగునీరు, విద్యుత్తు సౌకర్యం, చిన్నపాటి మరమ్మతులతో పాటు బాలికలకు కొత్తగా మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టారు. ఇప్పటివరకు 371 పాఠశాలల్లో పనులు పూర్తయ్యాయి. మిగతాచోట్ల పనులు సాగుతున్నాయి. ఇప్పటికే సుమారు రూ.14.49 కోట్లను గుత్తేదారులకు అధికారులు చెల్లించారు. బడులు లేని గ్రామాలు ఉండొద్దని సీఎం రేవంత్‌రెడ్డి పలుమార్లు ఆదేశించారు. అయినా సంబంధిత అధికారులు ఆ దిశగా అడుగులు వేయకపోవటంతో ఖమ్మం జిల్లాలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల(ఎంపీపీఎస్)లు ఆరు మూతపడ్డాయి. ఆయా గ్రామాల విద్యార్థులు దూరప్రాంతాలకు వెళ్లి చదువుకోవాల్సి వస్తుంది. మరికొందరు బడులకు దూరమవుతున్నారు. ఉపాధ్యాయులు ఉన్నప్పటికీ విద్యార్థులు లేరంటూ బోనకల్లు మండలం గార్లపాడు, కూసుమంచి మండలం కొత్తూరు, చింతలతండా, గోపాలరావుపేట, తల్లాడ మండలం అంబేద్కర్‌నగర్, రఘునాథపాలెం మండలం పువ్వాడనగర్‌లోని ఎంపీపీఎస్‌లకు తాళాలు వేశారు. సంబంధిత ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు దృష్టిసారిస్తే బడులు తెరుచుకుంటాయి. 'మన ఊరు- మన బడి' పనులు పూర్తిస్థాయిలో చేయకపోతే 'అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ' ద్వారా వాటిని చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. 'అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ' పనులు కొనసాగుతున్నాయి. నెల రోజుల్లో 100 శాతం పనులు పూర్తవుతాయి. విద్యార్థులను చేర్పించి మూతపడిన పాఠశాలలనూ తెరిపిస్తాం.

# కుల గణన సంప్రదింపుల సదస్సులో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ నాయకులు

నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 05 హైదరాబాద్ లో పీసీసీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కుల గణన - సకల జనులకు ఆదరణ సామాజిక,ఆర్థిక,విద్య,ఉపాధి,రాజకీయ,కుటుంబ సర్వేపై కుల గణన సంప్రదింపుల సదస్సులో ముఖ్య అతిథిగా జాతీయ కాంగ్రెస్ అగ్ర నాయకులు,ఎంపీ రాహుల్ గాంధీ పాల్గొన్న సదస్సులో నిజామాబాద్ జిల్లాకు చెందిన మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి,రాష్ట్ర ఎండిసి చైర్మన్ ఈరవత్రి అనిల్,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు,రాష్ట్ర సహకారా యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి,రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి,వితనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి,ఆర్మూర్ కో ఆర్డినేటర్ వినయ్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ చైర్మన్ కు వినతి పత్రాన్ని అందజేసిన పుడా సాధన సమితి

సుల్తానాబాద్,నవంబర్-05 (తెలంగాణ పత్రిక): సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ గాజుల లక్ష్మీ రాజమల్లు ను పెద్దపల్లి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (పుడా) సాధన సమితి సభ్యులు, వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీ.ఓ నం.165 లో పెద్దపల్లి నియోజకవర్గాన్ని కలుపుకొని రుడా( రామగుండం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ)ని ఏర్పాటు చేయడం వల్ల, పెద్దపల్లి అస్తిత్వానికి అభివృద్ధికి గొడ్డలిపెట్టుగా భావిస్తున్నామని,పుడా కోసం వారు చేస్తున్న పోరాటాన్ని వివరించి సుల్తానాబాద్ పురపాలక సంఘం అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేసి, అందులో రుడా ను పెద్దపల్లి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ(పుడా)గా మార్చాలని బలపరుస్తూ తీర్మానం చేసి, ప్రభుత్వానికి నివేదిక పంపించాలని కోరుతూ, పుడా సాధన సమితి సభ్యులు చైర్మన్ కు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ విషయమై సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ గాజుల లక్ష్మీ రాజమల్లు



సానుకూలంగా స్పందించి తనవంతు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో పుడా సాధన సమితి సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# బాలికల గురుకులంలో వైద్యశిబిరం....

( తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి నవంబర్ 5: స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహంలో ఆర్ బి ఎస్ డా.శివరాం ఆధ్వర్యంలో మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏనిమియా ముక్తభారత్ కార్యక్రమంలో భాగంగా 8,9,10 తరగతుల విద్యార్థినిలకు రక్తహీనత లోపాన్ని గుర్తించేందుకు క్యాంపు నిర్వహించామన్నారు.122 మందికి హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించి తగిన సూచనలు చేసినట్లు తెలిపారు. కొందరికి అవసరమైన మందులు అందించి మరికొందరిని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రానికి రిఫర్ చేసినట్లు చెప్పారు. పాఠశాల ప్రిన్సిపల్ జి. జయశ్రీ, వైస్ ప్రిన్సిపల్ ఆర్.బి.సి సిబ్బంది సునీత, ఏ.ఎన్. ఎం లు సుమలత, హేమలత, ఆశా కార్యకర్తలు పద్మ, రజిత, నాగమణి పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి పోటీలకు నాగపురి విద్యార్థిని ఎంపిక

చేర్యాల, నవంబర్ 05, (తెలంగాణ పత్రిక): ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయి అథ్లెటిక్స్ బాలికల అండర్ 17 విభాగంలో 400 మీటర్ల పరుగు పందెంలో జెడ్పిహెచ్ఎస్ నాగపురి పాఠశాల 9వ తరగతి విద్యార్థిని మౌనిక రెండవ బహుమతి సాధించి రాష్ట్ర పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎలికట్టె ఐలయ్య, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన పీడీ శ్రీధర్ ను అభినందించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు ఐలయ్య మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలని దానికి ఉపాధ్యాయుల సహకారం ఉంటుందని అన్నారు. అనంతరం రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన మౌనికను ఉపాధ్యాయులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణమూర్తి, పద్మ, నిరుపమా, అందె విజయ్ కుమార్, మనోజ్ కుమార్, ప్రకాశ్



రెడ్డి, యాదగిరి, మాధవి, స్వర్ణ కుమార్, కనక లింగం, ఫాహీమ్ సుల్తానా, రాజేశ్వరి, స్వామి పాల్గొన్నారు.

# విద్యార్థులకు పుస్తకాలు బ్యాడ్జీలు పంపిణీ

జహీరాబాద్ తెలంగాణ పత్రిక నవంబర్ 05న్యాల్ కల్. మండల పరిధిలోని చిక్కుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థులకు పార్ట్ 2 పుస్తకాలు, తరగతి వారిగా తరగతి ఫస్ట్, తరగతి సెకండ్ మరియు తరగతి లీడర్ బ్యాడ్జ్ లను ఇవ్వడం జరిగిందని ఎచ్ ఎం రేష్మ యాస్మిన్ తెలిపారు. హెచ్ఎం మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదువుకొని వచ్చే పరీక్షల్లో కూడా తరగతి ఫస్ట్ మరియు సెకండ్ రావాలని ఆమె అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వరూప రాణి, హంస ,రాజేశ్వరి ,నీలకంఠయ్య స్వామి ,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు



# వసతి గృహ విద్యార్థులకు కాస్మోటిక్ డైట్ చార్జీలు పెంచిన ప్రభుత్వం

జహీరాబాద్ తెలంగాణ పత్రిక నవంబర్ 05 రాయికోడ్ మండల కేంద్రంలో గల ఎస్సీ వసతి గృహంలో ఉపసంచాలకుల ఆదేశానుసారం ఎస్సీ వసతి గృహము నందు విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం గృహ సంక్షేమాధికారి కృష్ణవంశీ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది.ఇట్టి సమావేశం యందు ప్రభుత్వం వసతి గృహ విద్యార్థుల కాస్మోటిక్ , డైట్ చార్జీలను నవంబర్ మాసం నుండి పెంచిన విషయం తెలియజేయడం జరిగింది.విద్యార్థులకు అందించే సౌకర్యాలు మరింత మెరుగు పరుచుటకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలపడం జరిగింది. వసతి గృహంలో ఉన్న రిపేర్ పనులను త్వరలో పూర్తి చేయడం జరుగుతుందని తెలపడం జరిగింది.ప్రభుత్వం అందజేస్తున్న ప్రి మెట్రిక్ స్కాలర్షిప్ సౌకర్యాన్ని



వినియోగించుకోవాలని దానికి కులము,ఆదాయం మరియు బ్యాంకు ఖాతా పుస్తకము ఇచ్చినట్లైతే ఉచితంగా దరఖాస్తు చేయడం జరుగుతుందని తెలపడం జరిగింది. విద్యార్థుల కనీస సామర్థ్యల గురించి తెలుసుకోవడం గురించి పరీక్షలు నిర్వహించడం జరిగింది.వసతి విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం పెపొందించుటకు కృషి చేయడం జరుగుతుంది అని,పిల్లలను ప్రతి పండుగ అని శుభకార్యము అని తీసుకోని వెళ్ళవద్దని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేయడం జరిగింది.అదే మాదిరిగా వారికి సెల్ ఫోన్ ఇవ్వవద్దని దాని వల్ల పిల్లలు పెడదారి పడుతున్నారని చెప్పడం జరిగింది.మెస్ ఛార్జీలు, కాస్మోటిక్ చార్జీల పెంపు పట్ల విద్యార్థుల, తల్లిదండ్రుల సిబ్బంది హర్షం వ్యక్తం చేసినారు.ఇట్టి కార్యక్రమంలో తల్లిదండ్రులు, ట్యూటర్స్, వసతి గృహ సిబ్బంది పాల్గొన్నారు.

# బిల్లులు బకాయి పెట్టిన వాళ్ళే ధర్నాలు చేయడమా....!

## - సర్పంచుల చావు కారణమైన వారు మాట్లాడడం దయ్యాలు వేదాలు వల్లించడం ఒక్కటే

## -టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి

నంగునూరు, నవంబర్ 5 (తెలంగాణ పత్రిక):అధికారంలో ఉన్నప్పుడు సర్పంచుల బిల్లులు ఆపిన బిఆర్ఎస్ నేతలు అధికారం పోయినంక నేడు ధర్నాలు చెయ్యడం దయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉందని టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి ఎద్దేవా చేశారు. మంగళవారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో విలేఖరులతో మాట్లాడుతూ పదేళ్ళు అధికారంలో కొనసాగడమే కాక ఆర్థిక మంత్రిగా పని చేసిన హరీశ్ రావు హయాం లోనే సర్పంచుల బిల్లులు బకాయి పడ్డాయని చెప్పారు. దీనివల్ల కొందరు సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్నారని, దీనికి హరీశ్ రావు కారణం కాదా అని ప్రశ్నించారు. అధికారం దూరం కాగానే మాజీ సర్పంచులను రెచ్చగొట్టి, వారితో కలిసి రోడ్డు ఎక్కి ధర్నాలు చేయించడం చంపిన వాళ్ళే తద్దినం పెట్టినట్లుగా ఉందన్నారు. మాజీ సర్పంచుల బాధలు తెలిసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏళ్ల తరబడి బకాయి పడిన బిల్లులను చెల్లిస్తూ వస్తున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో సర్పంచ్ లతో బలవంతంగా పనులు చేయించి వారికి బిల్లులు చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేసి వారి ఆత్మహత్యలకు



కారణమైన కేసీఆర్, హరీశ్ రావుల నివాసాల ముందు మాజీ సర్పంచ్ లు ధర్నాలు చేయాలని సూచించారు. హరీశ్ రావు ఆర్థిక మంత్రిగా ఉన్నపుడే బిల్లులు పెండింగ్ లో పెట్టారని, ఆర్థిక శాఖను, అధికారాన్ని చేతిలో పెట్టుకొన్న హరీష్ రావే సర్పంచుల ఆత్మహత్యలకు కారణమని ఆరోపించారు. ఏళ్లతరబడి బిల్లులు చెల్లించకుండా ఇబ్బంది పెట్టిన బీఆర్ఎస్ నాయకులు ఇప్పుడు మాజీ సర్పంచులను రెచ్చగొట్టడం దివాళాకోరు తనానికి నిదర్శనమన్నారు. ప్రస్తుతం సర్పంచ్ ల పరిస్థితికి కారణమైన ఆ పార్టీ నేతలు మాట్లాడటం సిగ్గుచేటన్నారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తప్పెట శంకర్, జిల్లా నాయకుడు పూల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ పేరుతో దళితుల మధ్య చిచ్చు పెట్టే కుట్రలను చేదించాలి

## - తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్

నర్సంపేట నవంబర్ 5( తెలంగాణ పత్రిక ప్రతినిధి)దళితుల ఐక్యత కోసం ఎస్సీ ఎబిసిడి వర్గీకరణ కు వ్యతిరేకంగా తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ , మాలల మహా పాదయాత్ర ఖమ్మం జిల్లా భద్రాచలం నుండి ప్రారంభమై నర్సంపేట పట్టణానికి చేరుకున్నారు వారికి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు పెరుమల్ల రవి గారి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు.నర్సంపేట పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ కు చేరుకున్న మాల మహానాడు నాయకులు అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి రాజ్యాంగంలో పొందుపరిచిన 341 ఆర్టికల్ లోని రిజర్వేషన్ కు వ్యతిరేకంగా సుప్రీంకోర్టు ఏడుగురి ధర్మాసనం ఎస్సీ ఎబిసిడి వర్గీకరణ మాల జాతి అణిచివేత కు కారణం అవుతుందని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పునాన్ని వెనక్కి తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ , రాష్ట్ర నాయకులు గుంటి ప్రకాష్ , కౌన్సిలర్ దాల రమాదేవి , న్యాయవాది మోటూరి రవి , మాట్లాడుతూ.. దళితులను ప్రస్తుత రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకుగా ఉపయోగించుకుంటున్నాయని, దళితుల మధ్య అనైక్యతను ఏర్పరిచి రాజ్యాధికారానికి దూరం చేస్తున్నాయని,



పెరుగుతున్న జనాభాకు ఎస్సీ రిజర్వేషన్లను పెంచాలని, ప్రైవేటు రంగాలలో రిజర్వేషన్లు కల్పించాలని అన్నారు.డిసెంబర్ 1 తేదీన హైదరాబాదులో జరగబోయే మాల మహానాడు సభకు అధిక సంఖ్యలో ప్రజలందరూ పాల్గొనాలని పిల్లి సుధాకర్ పిలుపునిచ్చారు.కార్యక్రమంలో నర్సంపేట లోని అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు లో ముఖ్య భాగస్వామిగా ఉన్న రిటైర్డ్ ఎంఈఓ గంజి లక్ష్మీనారాయణ కి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర జిల్లా మరియు మండల నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ లో ఎస్సీ వర్గీకరణ అమలు ఆలస్యానికి రేవంత్ రెడ్డే కారణం

## -మరో యుద్దానికి మాదిగ జాతిని సిద్ధం చేస్తాం...

## -మంథని సామ్యెల్ మాదిగ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి 5. తెలంగాణ పత్రికఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చేసే హక్కు అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉందని గత ఆగష్టు 1 న భారత అత్యున్నత న్యాయస్థానం గౌరవ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఇప్పటి వరకు తెలంగాణ లో అమలు కాక పోవడానికి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డే కారణం అని గుర్తు చేస్తున్నాం.ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు చేయడంలో తెలంగాణను దేశంలో మొట్టమొదటి స్థానం లో నిలబెడతానని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన వెంటనే నిండు శాసనసభలో ప్రగల్బాలు పలికిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటి వరకు అమలు చేయకుండా కమిటీ లు, కమీషన్ ల పేరుతో కాలయాపన చేస్తున్నాడని తెలియజేస్తున్నాం.మరోవైపు మాదిగలు ముప్పై ఏండ్లుగా ఎన్నో ఉద్యమాలు, త్యాగాలు చేసి వర్గీకరణ సాధించుకున్న తర్వాత కూడా రాష్ట్రంలో అమలు చేయకుండా 1162 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసి మాదిగ జాతికి తీరని ద్రోహం చేసిన మొదటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని గుర్తు చేస్తున్నాం.ఎలాంటి మాటలు చెప్పకుండా ఆచరణలో చిత్తశుద్ధి ప్రదర్శించి ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు లోకి తీసుకు వచ్చిన మొదటి రాష్ట్రం గా హర్యానా ను నిలబెట్టిన ముఖ్య మంత్రి నయాబ్ సింగ్ సైనీ నిబద్ధత కలిగిన నాయకుడు అని ఆయన కు మాదిగ జాతి పక్షాన కృతజ్ఞతలు,ధన్యవాదాలు



తెలుపుతున్నాం.ఇకనైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ లో ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని, వర్గీకరణ అమలు అయ్యేంతవరకు ఉద్యోగ నియామకాలు నిలిపి వేయాలని గుర్తు చేస్తున్నాం. ఇంకా కాలయాపన చేస్తూ రేవంత్ రెడ్డి మోసాల చరిత్ర తిరగరాయాలనుకుంటే.. మాదిగల ది త్యాగాల చరిత్ర అనే విషయం మర్చిపోవద్దని గుర్తు చేస్తున్నాం. మంగళవారం కామారెడ్డి జిల్లా ఎమ్మార్పీఎస్ ఎమ్మెస్పీ ముఖ్య నాయకుల అత్యవసర సమావేశం జరిగింది. ఈసమావేశానికి జాతీయ నాయకులు మంథని సామ్యెల్ మాదిగ ముఖ్య అతిథిగా హాజరు కాగా సీనియర్ నాయకులు బట్ట వెంకటరాములు మాదిగ,కంతి పద్మారావు మాదిగ, సత్తి గారి లక్ష్మి మాదిగ, బాలరాజు మాదిగ, లావణ్య మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# విక్టర్ ఎ- జోన్ స్పోర్ట్స్ సెంటర్ ఓపెన్ చేసిన ఎక్స్ ఎంపి జితేందర్ రెడ్డి

శేర్లింగంపల్లి నియోజకవర్గం, నవంబర్ 05,తెలంగాణ పత్రిక కొండాపూర్ లో నూతన విక్టర్ ఎ - జోన్ స్పోర్ట్స్ సెంటర్ ప్రారంభోత్సవానికి అతిథిగా విచ్చేసిన ముఖ్యఅతిథి క్రీడా శాఖ ప్రత్యేక ప్రతినిధి %d% సలహాదారుడు శ్రీ ఎక్స్ ఎంపీ జితేందర్ రెడ్డి , తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శ్రీ శివసేన రెడ్డి , కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రఘునాథ్ యాదవ్ . కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే టాప్-2 బ్యాడ్మింటన్ బ్రాండ్ "విక్టర్ రాకెట్స్ సెంటారు" కొండాపూర్, హైదరాబాద్ లో ప్రారంభించినందుకు ఆనందంగా ఉందని, తెలంగాణ నుండి మన భారతదేశానికి ప్రాతినిధ్యం వహించే ప్రతి క్రీడాకారునికి కాంగ్రెస్ ప్రభుత్వం తరఫున ప్రోత్సాహం ఉంటుందన్నారు. క్రీడాకారులందరూ కష్టపడి మన రాష్ట్రానికి అలాగే మన దేశానికి క్రీడల్లో మంచి గుర్తింపు తీసుకురావాలని



కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఒలంపిక్ బ్యాడ్మింటన్ స్టార్స్ అశ్విని పొన్నప్ప, హెచ్ఎస్ ప్రణయ్ మరియు నటి రెజీనా కసాండ్రా తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఉమా నాగలింగేశ్వర దేవాలయంలో నాగుల చవితి వేడుకలు




నూతనకల్ నవంబర్5 (తెలంగాణ పత్రిక) నూతనకల్ మండలంలోని పెద్దనెమలి గ్రామంలో నాగుల చవితి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శ్రీ ఉమా నాగలింగేశ్వర దేవాలయంలో సుబ్రహ్మణ్యం స్వామి వద్ద శివ భక్తులు,గ్రామ మహిళలు నాగుల చవితి పర్వదినాన కార్తీక మాసంలో ప్రజలందరికీ శుభం కలగాలని ఆయురారోగ్యాలతో ఉండాలని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంల గుండా వీరన్న,వెంకన్న,ఉపేందర్, చంద్రయ్య,గణేష్ స్వాములు గ్రామ పెద్దలు గుండా విశ్వనాథం,సురికంటి నర్సిరెడ్డి,గ్రామ మహిళలు పాల్గొన్నారు

# మంత్రి కొండా సురేఖతో సమావేశమైన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

పాలకుర్తి, నవంబర్05(తెలంగాణ పత్రిక): మంత్రి కొండా సురేఖతో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి సమావేశ మయ్యారు. పాలకుర్తి నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి పనుల వివరాలను మంత్రికి ఎమ్మెల్యే వివరించి, పలు అంశాలపై చర్చించారు. నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తూ ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని మంత్రిని కోరారు.



# శ్రీ పరంజ్యోతి భగవతి భగవాన్ ఆలయంలో అన్నదానం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 5. తెలంగాణ పత్రిక శ్రీ పరంజ్యోతి భగవతి భగవాన్ శరణం స్వర్ణయశ్రీ కల్కి దేవాలయం కామారెడ్డిలో కార్తీక మాసం మంగళవారం రోజున ఆరోగ్య పూజ సందర్భంగా శ్రీ పరంజ్యోతి భగవతి భగవాన్ల దివ్యపాదుకలకు అభిషేకం మరియు అర్చన నిర్వహించడం జరిగింది. మరియు పూజ అనంతరం భక్తులకు పరంజ్యోతి భగవతీ భగవానులకు సమర్పించిన సోమజలాలను ఆరోగ్య తీర్థముగా భక్తులకు అందజేయడం జరిగింది పూజ అనంతరం భగవతి భగవాన్ల దివ్య ప్రసాదం (అన్న ప్రసాదాన్ని )భక్తులకు వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దాదాపుగా 300 మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించడం జరిగింది నేటి అన్న ప్రసాద వితరణగా కామారెడ్డి వాస్తవ్యులు సిద్ధంశెట్టి శ్రీనివాస్ లావణ్య దంపతులు అన్న ప్రసాద వితరణ దాతలుగా ముందుకు రావడం జరిగింది ఇట్టి మహత్కార్యంలో అన్న ప్రసాద వితరణ దాతగా ఈ దంపతులు ముందుకు వచ్చి అన్న ప్రసాద వితరణచేయడం అభినందనీయంశ్రీ పరంజ్యోతి మానవ సేవా సమితి పక్షాన వారికి వారి కుటుంబ



సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది ఇలాంటి మహత్కార్యం లో పాల్గొనడానికి దాతలు ముందుకు రావలసిందిగా మానవ సేవ సమితి పక్షాన దాతలకు ఇదే మా ఆహ్వానంఅన్నదాత సుఖీభవ ఈ కార్యక్రమంలో భక్తులు సేవకులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయురాలికి ఘనంగా సన్మానం

తెలంగాణ పత్రిక నవంబర్ 05 రాయికోడ్. మండల పరిధిలోని మహబాథి పూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల లో పనిచేసి బదిలీపై మండలంలోని రాయికోడ్ ప్రాథమిక పాఠశాల కు వెళ్లిన శ్రీమతి శోభ టీచర్ కు గ్రామ ప్రజలు, చైర్మన్ ఘనంగా సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బీ విజయ్ , చైర్మన్, విద్యార్థుల తల్లిదండ్రులు ,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# ఎర్ర జెండా తోనే ఏదైనా సాధ్యం...

**- కార్పొరేట్లకు దోచిపెడుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు**

**- కార్మిక, కర్షక అనుకూల విధానాలపై సిపిఎం నిరంతర పోరాటం**

కొండపాక, నవంబర్ 05, (తెలంగాణ పత్రిక):ఎర్ర జెండాతోనే ఏదైనా సాధ్యమని సిపిఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని దుద్దెడ గ్రామంలో పార్టీ మండల మూడవ మహాసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఏదైనా సాధించాలంటే ఎర్రజెండాతోటే సాధ్యమని తెలిపారు. ఆనాటి నిరంకుశ నైజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేసింది ఎర్రజెండా పార్టీ అని గుర్తు చేశారు. నేడు సంపద సృష్టించే కార్మిక, కర్షక అనుకూల విధానాలను వీడి పెట్టుబడిదారీ కార్పొరేట్ విధానాలను ప్రోత్సహించే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ కంపెనీలకు వేలాది కోట్లు దోచి పెడుతుందని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మతోన్మాదాన్ని రెచ్చగొడుతుందన్నారు. వేలాది కోట్ల రూపాయలు కార్పొరేట్ కంపెనీలకు దోచిపెట్టి దేశానికి ప్రమాదాన్ని సృష్టిస్తుందన్నారు. కలిసి ఉన్న ప్రజల మధ్య గొడవలు సృష్టిస్తుందని తెలిపారు. అదేవిధంగా రాజ్యాంగాన్ని కూడా మార్చాలని చూస్తున్నట్లు తెలిపారు. నేడు దేశంలో ఉన్న బూర్జువా పార్టీలను ప్రతిఘటించిన నాడే కార్మికుల, కర్షకులకు అనుకూల పరిస్థితులు సాధ్యమైతాయని, దోపిడి విధానం పోయి సమ సమాజం సిద్ధిస్తుందని, నిత్యం కార్మికుల కోసం, కర్షకుల కోసం నిర్వహించే పోరాటాల్లో శ్రామికులు, కర్షకులు పాల్గొనాలని కోరారు. నేడు దేశంలో కార్మిక వర్గం, రైతులు, శ్రామిక ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని, నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాల వల్ల రైతుల, కార్మికుల, శ్రామిక ప్రజల బతుకులు రోజురోజుకు దుర్భరంగా తయారవుతున్నాయని అన్నారు. ఈ కార్పొరేటు అనుకూల విధానాలను అమలు చేసే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడా సంపన్న కార్పొరేట్ లకే కొమ్ము గాస్తున్నాయని, దీనిపై శ్రామికులు, రైతులు, ప్రజలు పెద్ద ఎత్తున సిపిఎం నిర్వహించే పోరాటాల్లో




భాగస్వాములు కావాలని, మహిళలు, యువకులు, సిపిఎం నిర్వహించే పోరాటాల్లో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వము ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలపర్చడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు రైతులకు అందవలసిన రైతు భరోసా రైతు రుణమాఫీ పూర్తిగా అమలు చేయకుండానే ఒక లక్ష 50 వేల కోట్ల రూపాయలు మూసి పేరుతో వృధా చేస్తున్నారని మండిపడ్డారు. మండలంలోని గ్రామాలన్నింటికీ దేవాదుల తపస్ పల్లి మల్లన్న సాగర్ రిజర్వాయర్ ద్వారా చెరువు కుంటలు నింపే సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు భవిష్యత్తులో జరిగే పోరాటాలకు ప్రజలు ఐక్యమత్యంతో రావాలని అన్నారు . డిసెంబర్ ఒకటి, రెండవ తేదీన గజ్వేల్ పట్టణంలో జరిగే జిల్లా మహాసభను విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాడోజు కనకచారి, నాగరాజు, సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు తాటోజు రవీంద్ర చారి, జగపతి నాగరాజు, ప్రభాకర్, నర్ర ప్రతాపరెడ్డి, సిపిఎం పార్టీ నాయకులు గజబింకర్ బాలకిషన్, దాసరి బాలమల్లు, కొమురయ్య, దొమ్మాట బెల్లమయ్య, అమ్ముల బాలలక్ష్మి, బర్మా భారతి, కళావతి, మరపడగా ఎల్లయ్య, మల్లేశం, పోశయ్య, యాదగిరి, లచ్చవ్వ, మల్లమ్మ భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కులగణన దేశంలోనే చారిత్రాత్మకం....

**- సర్వేను ప్రజలంతా విజయవంతం చేయాలి**

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంగిలే రామారావు**



హుజురాబాద్ నవంబర్ 5 (తెలంగాణ పత్రిక)కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు ఈనెల 6 నుంచి తెలంగాణ వ్యాప్తంగా కులగణన ప్రారంభం కానుందని, ఈ సర్వే దేశంలోనే చారిత్రాత్మకంగా నిలుస్తుందని రామారావు అన్నారు.. ఒక ప్రకటన లో మీడియాతో మాట్లాడుతూ ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, నాయకులు ఈ సర్వేను విజయవంతం చేసేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రజల జీవితాల్లో మరింత వెలుగులు నింపేందుకే ఈ సర్వేను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారు , రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నదని తెలిపారు. సర్వేకు ప్రజలంతా సహకరించాలని, ప్రతి ఒక్కరి వివరాలు నమోదు చేసుకోవాలని కోరారు. సమాజంలోని సంపదను అన్ని వర్గాలకు సమానంగా పంచాలన్నదే రాహుల్ గాంధీ సిద్ధాంతమని, అందుకోసమే కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేపడుతున్నదని చెప్పారు. తెలంగాణలో నిర్వహిస్తున్న కుల గణన దేశంలోనే రోల్ మోడల్ గా నిలవబోతున్నదని తెలిపారు. పెండింగ్ లో ఉన్న దశాబ్దాల ప్రజల కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తున్నదని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం సంవత్సరాలుగా జన గణన చేపట్టకుండా నిర్లక్ష్యం చేస్తున్నదని మండిపడ్డారు. తెలంగాణ ప్రభుత్వం కులగణన నిర్వహిస్తుండడంతో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెరుగుతుందని తెలిపారు. తప్పకుండా కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి దేశవ్యాప్తంగా కులగణన చేపట్టే పరిస్థితి వస్తుందని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క గారు ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నారని పేర్కొన్నారు. సర్వే తో సమాజంలో ఉన్న అన్ని వర్గాలకు సమన్యాయం, సమాన హక్కులు లభిస్తాయని, ఏ ఒక్కరికీ నష్టం కలుగకుండా చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. ఇల్లంతకుంట మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, ప్రజా ప్రతినిధులు ఈ సర్వేలో భాగస్వాములు కావాలని సూచించారు. ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా సహాయ సహకారాలు అందించాలని ఇంగిలే రామారావు కోరారు.

# పట్టభద్రుల సమస్యలను పరిష్కరించుకోవడానికి మనమే ఎన్నికల్లో నిలబడదాం..

**- పట్టభద్రుల మండల అధ్యక్షులు మల్యాల రాజ్ వీర్..**



గంభీరావుపేట, తెలంగాణ పత్రిక నవంబర్ 5:రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట పట్టభద్రుల మండల అధ్యక్షులు మల్యాల రాజ్ వీర్ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తూ ఆదిలాబాద్ నిజామాబాద్ కరీంనగర్ మరియు మెదక్ ఉమ్మడి జిల్లాలో త్వరలో జరిగే %మీాజ% ఎన్నికల్లో మన పట్టభద్రుల యొక్క శక్తిని చాటుదాం అవసరమైతే పోటీ చేద్దాం మనము డిగ్రీలు, పీజీ లు, పీహెచ్డీ లు చేసి నేడు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక రోడ్లమీద తిరిగే పరిస్థితి దాపురించింది విద్యతో పాటు ఉపాధి కల్పించే కోర్సులను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టడానికి ఒత్తిడి తీసుకురావడానికి నిరుద్యోగులమంతా సంఘటితమై మనకు ఉన్న సమస్యలు ఉపాధి చూపించలేని పరిస్థితిలు కుటుంబాన్ని పోషించుకోలేని కన్న తల్లిదండ్రులకు తిండి పెట్టలేని దౌర్భాగ్య స్థితిలో మనం ఉన్నందున తక్షణమే ప్రభుత్వం నిరుద్యోగ భృతి లేదా ఉద్యోగం లేదా ఉపాధి చూపించే బాధ్యత ప్రజా ప్రభుత్వాలపై ఉంటుందని కానీ ప్రభుత్వాలు వాటిని పట్టించుకోనందున అందుకే అవసరమైతే మనలో నుండి ఒకరు నిరుద్యోగుల పక్షాన పోటీ చేసి గెలిచి మన యొక్క హక్కులను ఆశయాలను ఆకాంక్షలను చదువుకున్న సార్థకాన్ని సాధించుకుందామని రాజ్ వీర్ అన్నారు ఇట్టి కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి లక్కిరెడ్డి రాజిరెడ్డి పబ్బా కుమార్ తదితరులు పాల్గొన్నారు

# ప్రమాదాలు జరిగే ప్రదేశాన్ని పరిశీలించిన పోలీసులు

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 05 (తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కరీంనగర్ రాజీవ్ రహదారిపై తరచుగా ప్రమాదాలు జరిగే ప్రదేశంగా గుర్తించిన కుంకుమ మిల్లు చౌరస్తా వద్ద బ్లాక్ స్పాట్ ను టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, హెచ్ కె ఆర్ బృందం వివిధ డిపార్ట్మెంట్ అధికారులు కలసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సిద్దిపేట టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి సమీక్షించారు. మానవ తప్పిదం, అధిక వేగం వల్లనే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి వివిధ డిపార్ట్మెంట్ అధికారులతో కలసి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రెండు రోజులలో సైడ్ బారికేటింగ్ ఏర్పాటు చేస్తామన్నారు. మద్యం సేవించి



వాహనాలు నడపడం, అవగాహన రాహిత్యంతో వాహనాలు నడపడం వల్ల తరచుగా ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. హెచ్ కె ఆర్, ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ అధికారుల సమన్వయంతో థర్మో ప్లాస్టిక్ పెయింట్స్, హజ్డాడ్ మార్కర్, రేడియం స్టెడ్స్, బ్రింగ్ లెటర్స్, సైనింగ్ బోర్డ్స్, వేగ నియంత్రణ బోర్డు త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు.

# పలు గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం...

గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 5: రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని శ్రీగాధ రాజుపేట ముచ్చర్ల గ్రామాల తోపాటు కొత్తపల్లి ప్రాథమిక వ్యవసాయ కమిటీ పాక్స్ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ పాతూరి అంజిరెడ్డి డైరెక్టర్లు జిల్లా ఉపాధ్యక్షులు కొమరిశెట్టి తిరుపతి గ్రామ శాఖ అధ్యక్షులు ప్రారంభించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.... రైతులు వరి ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో భాగంగా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు సెంటర్లకు వడ్లు అమ్ముకొని సరైన మద్దతు ధరలు పొందాలని రైతులను కోరారు, తూకం విషయంలో ఒక బస్తాకు 40 కిలోల 600 గ్రాములు వేయబడును అన్నారు... కొనుగోలు సెంటర్లలో రైతులకు అన్ని రకాల వసతులను ఏర్పాట్లు ఉంటాయని మరియు సన్న వడ్లకు 500 రూపాయలు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బోనస్ గా ప్రకటించారు కాబట్టి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులను కోరారు రైతులు పండించిన వరి ధాన్యాన్ని చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని భరోసా కల్పించారు దళార్లు రైస్ మిల్లర్లు రాజకీయ నాయకులు రైతులను మోసాలు చేసే ప్రయత్నం చేస్తే వారిపై కఠినమైన చర్యలు చేపడతామని ఘాటుగా హెచ్చరించారు ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు లక్ష్మణరావు, రాజారాం రెడ్డి, అల్లె రాజాం, గెరుగంటి రాజనర్స, యండి అజాం పాక్స్ డైరెక్టర్ భగవంత రావు, సీఈఓ రాజం, కార్యవర్గం మండల బీసీ సెల్ అధ్యక్షులు రాజు గౌడ్, సెస్ డైరెక్టర్ నారాయణరావు, పార్టీ సోషల్




మీడియా కన్వీనర్ గౌరీశంకర్, గ్రామ శాఖ అధ్యక్షులు వంగ రాఘవేంద్రరెడ్డి గాడిచర్ల శ్రీనివాస్ ఆవునూరి లక్ష్మయ్య గుమ్ము రాజం ఆవునూరి రమేష్ బి రామయ్య ఒలాద్రి సురేందర్ రెడ్డి నర్మల లచ్చయ్య మేత నర్సింలు కల్వకుంట్ల వెంకట్రావు వేముల గంగ గౌడ్ దినవేణి పరుశరాములు పల్లె దేవయ్య పాల్గొన్నారు అనంతరం స్థానికులు రైతులు కాంగ్రెస్ నాయకులు వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ తోపాటు డైరెక్టర్ లకు పాలక వర్గానికి శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి మార్కెట్ కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు

# ఎస్ జి ఎఫ్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు కొత్తపెల్లి విద్యార్థి ఎంపిక

గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 5: ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి అండర్ 14 సంవత్సరాల బాయ్స్ కబడ్డీ టోర్నమెంట్ హుజురాబాద్ లో నిర్వహించగా దీనిలో రాజన్న సిరిసిల్ల కబడ్డీ టీం అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మొదటి స్థానం సాధించడం జరిగింది. రాజన్న సిరిసిల్ల టీం లో జడ్.పి.హెచ్.ఎస్ కొత్తపల్లి ఏ శశిధర్ 9వ తరగతి విద్యార్థి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక కావడం జరిగిందని జడ్పీహెచ్ఎస్ కొత్తపల్లి పాఠశాల పిడి భాను తెలియజేశారు అదేవిధంగా కొత్తపెల్లి స్కూల్ ప్రధానోపాధ్యాయులు వెంకట రామారావు మరియు ఉపాధ్యాయ బృందం కోచ్ భాను మరియు క్రీడాకారుడు శశిధర్ అభినందించారు ఈ విద్యార్థి ఈనెల 7 నుండి 9 వరకు యాదాద్రి భువనగిరి జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ప్రాతినిధ్య వహించనున్నాడు. ఇట్టి విద్యార్థిని తల్లిదండ్రులు తో పాటు గ్రామస్తులు పాఠశాల



ఉపాధ్యాయ బృందం క్రీడాకారునికి మరియు కోచ్ కి అభినందనలు తెలిపి రాష్ట్రస్థాయి క్రీడలలో అద్భుతంగా రాణించాలని కోరారు.

# ఎదురెదురుగా ఢీకొన్న ద్విచక్ర వాహనాలు...

**- భార్య, భర్తలకు గాయాలు.**

నిర్మల్ జిల్లా లోకేశ్వరం నవంబర్ 05 (తెలంగాణ పత్రిక): రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొని భార్యాభర్తలు గాయపడ్డ సంఘటన సోమవారం లోకేశ్వరం మండల పరిదిలో చోటుచేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నందిపేట్ మండలం బాదుగుణ గ్రామానికి చెందిన తారు సాయన్న తన ద్విచక్ర వాహనంపై అతివేగంగా,అజాగ్రత్తతో ఎదురుగా వస్తున్న లోకేశ్వరం గ్రామానికి చెందిన జంగం రాజేశ్వర్ వాహనాన్ని మొహల గ్రామ సమీపంలో బలంగా ఢీకొనడంతో రాజేశ్వర్ తో పాటు అతని భార్య స్వప్న తీవ్రంగా గాయపడ్డారు. ఇట్టి విషయమై బాధిత కుటుంబ సభ్యుడు జంగం శివప్రసాద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని స్థానిక ఎస్సై అశోక్ తెలిపారు.



# భీమారంలో జ్యోతి వికాస కార్యక్రమం

భీమారం, నవంబర్ 05 (తెలంగాణ పత్రిక): భీమారం మండల కేంద్రంలో జ్యోతి వికాస ఆధ్వర్యంలో మంగళవారం గ్రూపు లీడర్ కు సంవత్సర మొత్తంలో జరిగే ప్రోగ్రాముల గురించి డాక్టర్, దివ్య వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గ్రూపులో ఉన్న నెంబర్ ఒక మార్గదర్శకంగా ఉండాలని, ముఖ్యంగా బాధ్యతతో సహాయ సహకారాలు సంస్థకు అందించాలని, అన్ని విధాలుగా వారిని ప్రోత్సహించాలని అన్నారు. ముఖ్యంగా మహిళలు వారి బాధ్యతలే కాకుండా ఆరోగ్యపరంగా సమస్యలతో బాధపడే వారికి మండలంలో గల సుమ హాస్పిటల్ గురించి తెలిపారు. ఈ ప్రోగ్రాంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ ఏమ్మి, ఎస్ ఆర్ ఫ్లావలెట్, సునీత, రాజేశ్వరి, శిరీష, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



# బికె పల్లి యుపిఎస్ ఎంఇఒ విజిట్...

**- నెల్లికుదురు ఎనిమినేటర్లకు మెటీరియల్ పంపిణి..**

( తెలంగాణ పత్రిక) నెల్లికుదురు నవంబర్ 5:మండలంలోని బ్రాహ్మణ కొత్తపల్లి ప్రాథమికోన్నత పాఠశాలను ఎంఈఓ రాందాస్ మంగళవారం విజిట్ చేశారు.విద్యార్థుల తో మాట్లాడారు. సామర్థ్యలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసారు. ప్రభుత్వ పాఠశాలలోని సౌకర్యాలు, విద్యా బోధన తీరు తల్లిదండ్రులకు అర్థమయ్యేలా చెప్పగలిగితే ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులకు నమ్మకం కలుగుతుందని ఉపాధ్యాయులకు సూచించారు.విద్యార్థుల నమోదు మరింత పెరుగుతుందన్నారు. కాగా పాఠశాలకు ఉపాధ్యాయులందరూ హాజరయ్యారు.కార్యక్రమంలో హెచ్ ఎం వెంకటేష్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అంతకుముందు నెల్లికుదురు జిపి వద్ద ఎనిమినేటర్లకు ఎంఈఓ రాందాస్ చేతుల



మీదుగా మెటీరియల్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మణ్,ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్ మస్కపురి సుధాకర్ ఎనిమినేటర్లు పాల్గొన్నారు.

# డీఎస్పీ నేతృత్వంలో కార్డెన్ సర్చ్

జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిది : జహీరాబాద్ మండలంలోని షేకపూర్ తండాలో డిఎస్పి ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు తండాకు చెందిన గంజాయి స్మగ్లర్లు కదలికలు పెరగడంతో డిఎస్పి రామ్మోహన్ రెడ్డి నేతృత్వంలో సోదాలు చేపట్టారు గంజాయి అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు ఎవరైనా అలాంటి కార్యకలాపాలకు పాల్పడితే తక్షణమే లొంగిపోవాలని కోరారు లేనిపక్షంలో కీడు యాక్ట్ కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు లేనిపక్షంలో వాళ్లకి రావాల్సిన రిజర్వేషన్లు కూడా తిరస్కరిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జహీరాబాద్ పట్టణ సీఐ శివలింగం మరియు పోలీస్ సిబ్బంది



# దళిత బంధు రెండో విడతపై మంత్రి శ్రీధర్ బాబుకి వినతి పత్రం

**- వినతిపత్రం అందజేసిన తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు**



హుజురాబాద్ నవంబర్ 5 (తెలంగాణ పత్రిక)తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం హుజరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ రాచపల్లి సాగర్ అధ్వర్యంలోమంగళవారం నాడు హైదరాబాదులోని స్థానిక ఐటీ శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు నీ మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారులు నరేందర్ రెడ్డి ని మరియు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగగిరి ప్రీతం నీ కలిసి వినతిపత్రం అందజేసిన తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘ నాయకులు మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గంలో అపుడువున్నటువంటి బి.ఆర్.ఎస్. ప్రభుత్వం దళితబంధు పైలేట్ ప్రాజెక్టుగా ఎంచుకోవడం జరిగినది. అందులో బాగంగా మొత్తం నియోజవర్గంలో దళితుల అకౌంట్లో డబ్బులు జమా చేయగా ఫస్ట్ విడుతగా షాపులు పెట్టుకున్నవారికి రూ.5,00,000/- మంజూరు చేయడం జరిగినది. మిగిత రెండోవిడుతగా 5,600 కుటుంబాలలో రూ.4,90,000/-లు వుండగా గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం వల్ల రెండో విడుత అగడం జరిగింది.కావున ఇపుడు వున్నటువంటి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం హుజురాబాద్ నియోజవర్గంలో రెండో విడుత రాని లబ్ధిదారులకు 5600 కుటుంబాలకు ఈ నిధులు మంజూరు చేసి దళితుల ప్రక్షన కాంగ్రెస్ ప్రభుత్వం వుందని మరోసారి తెలియజేయవలసిందిగా కోరడం జరిగిందిఇట్టి విషయంపై పై నాయకులు స్పందించి రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగిందిఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పుల్యాల నరేష్ జిల్లా కార్యదర్శి సలిగంటి సతీష్ మండల నాయకులు బండారి ప్రశాంత్ రాచపల్లి అశ్విన్ రాసపల్లి గణేష్ సిరికొండ రమేష్ రాచపల్లి సాయి తదితరులు పాల్గొన్నారు.

# రెండు వేరు వేరు కేసులలో నిందుతులకు జైలు శిక్షలు, జరిమానాలు విధించిన జిల్లా కోర్టు



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక నవంబర్ 05: రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని దొంగతనం కేసులో ఒక నిందుతుని మూడు సంవత్సరాలు జైలు శిక్ష 5,000/- రూపాయల జరిమానామరియు గంజాయి కేసులో పట్టుబడ్డ నిందుతునికి ఒక సంవత్సర%శీ% జైలు శిక్షతో పాటు ఐదు వేయిల రూపాయల జరిమాన విధిస్తూ సిరిసిల్ల ప్రథమశ్రేణి న్యాయమూర్తి ప్రవీణ్ మంగళవారం తీర్పు వెల్లడించినట్లు జిల్లా ఎస్పీ అఖిల మహాజన్ ఒక ప్రకటనలో తెలిపారు.కేసుల వివరాలు. 1.దొంగతనం కేసులో నిందుతుని మూడు సంవత్సరాల జైలు శిక్ష,5,000/- రూపాయల జరిమానా.సిరిసిల్ల పట్టణం జయనగర్ కి చెందిన పుదారి రాజు అనే వ్యక్తి తేది:- 11.11.2017 రోజున అంబికనగర్లో ఒక ఇంటి తాళం పగలగొట్టి ఇంట్లోకి దూరి 97,000/- రూపాయల విలువగల వస్తువులు ఎత్తుకపోగా ఇంటి యజమాని పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పుదారి రాజును అరెస్ట్ చేసి పట్టణ ఎస్.ఐ ఏం.డి.లియకత్ రిమాండ్ కి తరలించడం జరిగింది.విచారణ అనంతరం విచారణ అధికారి శేఖర్ కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయగా %జమీా% ఎస్. ఐ. రవీందర్ నాయుడు ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ వేముల నరేష్ , ఏడు(7) మంది సాక్షులను ప్రవేశపెట్టినారు. ప్రాసిక్యుశన్ తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెలుముల సందీప్ వాదించగా కేసు పూర్వపరాలు పరిశీలించిన న్యాయమూర్తి ఏ.ప్రవీణ్ నేరస్తుడు అయిన పుదరి రాజు కు మూడు (3) సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష తో పాటు ఐదు వేయిల రూపాయల జరిమానా విధించడం జరిగింది. 2.గంజాయి కేసులో నిందుతుని ఒక సంవత్సరం జైలు శిక్ష,5,000/- రూపాయల జరిమాన.సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో సిరిసిల్ల పట్టణం శివనగర్ కి చెందిన ఐలవేణి సుమన్ అలియాస్ అర్జున్ అనే వ్యక్తి గంజాయి కి అలవాటు పడి గంజాయి తాగుతూ అవసరం ఉన్నవారికి అమ్ముతూడే వాడు అదే క్రమంలో తేదీ 08.09.2023 రోజున సాయంత్రం సిరిసిల్ల పట్టణ పరిధిలోని కార్గిల్ లేక వద్ద గంజాయి కి అలవాటు పడిన వారికి అమ్మడానికి వస్తున్నదన్న సమాచారం మేరకు పట్టణ పోలీస్ వారు అదుపులోకి తీసుకొని ఐలవేణి సుమన్ అలియాస్ అర్జున్ పై కెసు నమోదు చేసి రిమాండ్ కి తరలించడం జరిగింది.విచారణ అనంతరం విచారణ అధికారి ఉపేందర్ సీఐ కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయగా %జమీా% ఎస్. ఐ. రవీందర్ నాయుడు ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ వేముల నరేష్ , తొమ్మిది (9) మంది సాక్షులను ప్రవేశపెట్టినారు. ప్రాసిక్యుశన్ తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెలుముల సందీప్ వాదించగా కేసు పూర్వపరాలు పరిశీలించిన న్యాయమూర్తి ప్రవీణ్ నిందుతుడు ఐలవేణి సుమన్ కు ఒక సంవత్సర%శీ% జైలు శిక్ష, ఐదు వేయిల రూపాయల జరిమానా విదించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకొలేరని,శిక్షలతోనే సమాజంలో మార్పు వస్తుందని, పోలిసులు మరియు ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ మరియు న్యాయ నిరూపణ జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచించారు.పైకేసులలో నిందితులకి శిక్ష పడటం లో కృషి చేసిన పీపీ చెలుమల సందీప్,%జమీా% ఎస్.ఐ రవీంద్రనాయుడు, కోర్ట్ కానిస్టేబుల్ లు నరేష్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రత్యేకంగా అభినందించారు.లి

# రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు గజసింగవరం విద్యార్థిని ఎంపిక

గంభీరావుపేట, తెలంగాణ పత్రిక నవంబర్ 5 : రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం గజసింగవరం జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలోని 8వ తరగతి చదువుతున్న సిహెచ్ సాహితీ అనే విద్యార్థిని రాష్ట్రస్థాయిలో జరిగే కబడ్డీ పోటీలకు ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఆమెకు అభినందనలు తెలియజేశారు రేపు రాష్ట్రస్థాయిలో జరగబోయే కబడ్డీ పోటీలలో పాల్గొనే విద్యార్థినికి లయన్స్ క్లబ్ ఆఫ్ ఎల్లారెడ్డిపేట ప్రెసిడెంట్ కోట సతీష్ కుమార్ లయన్స్ క్లబ్ జిల్లా చైర్ పర్సన్ పయ్యావుల రామచంద్రం చేతుల మీదుగా క్రీడలకు సంబంధించిన షూస్, డ్రెస్ బ్యాగ్ అందించారు ఈ కార్యక్రమంలో గంభీరావుపేట్ లయన్స్ క్లబ్ బాధ్యులు పాలోజి నారాయణ ఉపాధ్యాయులు శీలం సోమయ్య తో



# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

తెలంగాణ పత్రిక, ఏటూరునాగారం /కన్నాయిగూడెం నవంబర్ 05: కన్నాయిగూడెం మండలం ముప్పనపల్లి గ్రామ పంచాయితీ పరిధిలో బోరుగూడెంకు చెందిన సెగ్గెం కిష్టయ్య(65) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబాన్ని పరామర్శించి 50కిలోల సన్నబియ్యంతో పాటు వంట సామాగ్రిని సాయంగా అందించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండీ అప్సర్ పాషా, మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జాడి రాంబాబు, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తాటి రాజబాబు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చిదరి సుమన్, జిల్లా సోషల్ మీడియా కో-కన్వీనర్ సాంబశివ, జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అబ్బు రమేష్, కార్యక్రమంలో మండల కో-ఆర్డినేటర్ దుర్గం ప్రభాకర్, ముప్పనపల్లి గ్రామ అధ్యక్షుడు దాసరి నర్సింగరావు, జిల్లా బీసీ నాయకులు కటకం మల్లయ్య, ఎండి. సాయక్, మండల నాయకులు వనపర్తి రామయ్య, చింతకుట్ల వెంకటయ్య, ధర్మోకోళ్ల బిక్షపతి, మంచాల సత్యం, కంచె రమేష్, స్థానికులు సెగ్గెం సుధాకర్,



బొడ్డు సమ్మయ్య, ఆదినారాయణ, బత్తుల నవీన్, పెద్ది లక్ష్మీనారాయణ, సెగ్గెం నర్సింగరావు, గంప గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల గణన సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

**-జిల్లా కలెక్టర్ ఆశిష్ సా%శీ%గ్వాన్**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 5. తెలంగాణ పత్రికనేటి (06-11-24) నుండి ప్రారంభమయ్యే సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణన సర్వే పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం రోజున తాడ్వాయి మండల కేంద్రం, కామారెడ్డి పట్టణంలోని కళాభారతి లో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో చేపట్టే సర్వే పక్కాగా ఉండాలని, ఏ ఒక్క ఇల్లు , వ్యక్తి కూడా తప్పిపోకుండ పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ప్రభుత్వం జారీచేసిన బుక్లెట్స్ ఆధారంగా గణన చేపట్టాలని తెలిపారు. ఇప్పటికే ఎన్యూమ రేటర్ ల నియామకాలు పూర్తిచేయడం జరిగిందని, ప్రతీ మండల కేంద్రం, మున్సిపల్ కేంద్రాల్లో శిక్షణ కార్యక్రమాలు పవార్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఇవ్వడం జరుగుతున్నాయని తెలిపారు. జిల్లాలో చేపట్టే సర్వే తప్పులు లేకుండా పూర్తి సమాచారంతో సేకరణ



జరగాలని అన్నారు. ఏమైనా సందేహాలు ఉంటే ముందే నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, సీపీఒ రాజారాం, ఆయా మండల తహసీల్దార్, ఎంపీడీఓ లు, తదితరులు పాల్గొన్నారు.

# డి డి ఎస్ చిరుధాన్యాల సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే మాణిక్ రావు

జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి :డెక్కన్ డెవలప్మెంట్ సొసైటీ వారి ఆహ్వానం మేరకు జాతీయ చిరుధాన్యాల సమాఖ్య వారి అధ్వర్యంలో జరిగిన సదస్సులో పాల్గొన్న గౌరవ శాసనసభ్యులు శ్రీ కోనింటి మాణిక్ రావు గారు ఈ సంధ్బంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ చిరు ధాన్యాలతో ఆరోగ్యంతో పాటు ఆర్థికంగా బలపడేందుకు ప్రభుత్వం చిరు ధాన్యాల సాగును ప్రోత్సాహకాలు అందించి పంటలకు మద్దతు ధరను పెంచాలని కోరారు గత 40 సంవత్సరాలుగా చిరు ధాన్యాల సాగుకు డి డి ఎస్ సంఘం వారు చేస్తున్న కృషి అభినందనీయం అని అన్నారు ....ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ,ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం



మిల్లెట్ సిస్టర్స్ తదితరులు పాల్గొన్నారు

# లేఔట్ క్రమబద్ధీకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**- నవంబర్ 15 నాటికి రెండవ స్థాయి లాగిన్ లో దరఖాస్తులను పూర్తి చేయాలి**
**- ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల పరిష్కారంపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, నవంబర్ -05 (తెలంగాణ పత్రిక):జిల్లాలో పెండింగ్ లే ఔట్ క్రమబద్ధీకరణ దరఖాస్తులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల పరిష్కారంపై అదనపు కలెక్టర్ అరుణ శ్రీ తో కలిసి సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లాలో ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల ఎల్ 1 లాగిన్ ప్రక్రియ చివరి దశకు చేరుకుందని, పెండింగ్ ఉన్న దరఖాస్తులను వారం రోజుల లోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెండవ స్థాయి లాగిన్ ఎల్ 2లో ఉన్న దరఖాస్తులను నవంబర్ 15 నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. స్క్రూటినీ పూర్తి చేసుకున్న ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులకు క్రమబద్ధీకరణ ఫీజు వివరాలను దరఖాస్తుదారులకు తెలియజేసి వారిని ఫాలో అప్ చేస్తూ వేగవంతంగా ప్రభుత్వానికి క్రమబద్ధీకరణ రుసుము చెల్లించేలా చూడాలని, రుసుము చెల్లించిన దరఖాస్తుదారులకు క్రమబద్ధీకరణ ప్రొసీడింగ్స్ లను పంపిణీ చేయాలనికలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, డి.ఎల్.పి. ఓ.లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే పెన్షనర్స్ కొరకు సేవ కేంద్రం ఏర్పాటు..



హుజురాబాద్ నవంబర్ 5 (తెలంగాణ పత్రిక) ఆల్ ఇండియా రైల్వే పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జమ్మికుంట శాఖ యందు రైల్వే పెన్షనర్స్ కొరకు లైఫ్ సర్టిఫికెట్ నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జమ్మికుంట శాఖ అధ్యక్షులు దాసరి రాజేశ్వర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా లైఫ్ సర్టిఫికెట్ ప్రచారం 3.0 ప్రెస్ "అదేంటికేషన్ టెక్నాలజీ ప్రమోషన్" లో భాగంగా జమ్మికుంట రైల్వే స్టేషన్ ఆవరణలోని పెన్షనర్స్ కార్యాలయంలో లైఫ్ సర్టిఫికెట్ నమోదు కార్యక్రమం సేవా కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు ప్రతి ఒక్క రైల్వే విశ్రాంత ఉద్యోగి కి తమ సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. రిటైర్డ్ ఉద్యోగులు బ్యాంకులోకి వెళ్లి ఇబ్బందులు పడకుండా నేరుగా కార్యాలయానికి వస్తే వేలిముద్రలు స్వీకరించి డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ నమోదు చేస్తామని, ఒకవేళ ముఖం సరిగా రాక వేలిముద్రలు పడని వారికి మాన్యువల్ గా రాసి బ్యాంకులకు పంపిస్తామని అన్నారు. ఈ సందర్భంగా 96 సంవత్సరాల వయసు గల మాణిక్యాలరావు కు, 83 సంవత్సరాలు గల విద్యాసాగర్ కు లైఫ్ సర్టిఫికెట్ నమోదు చేశామని తెలిపారు.నవంబర్ 30 లోపు ప్రతి ఒక్క రిటైర్డ్ రైల్వే ఉద్యోగి లైఫ్ సర్టిఫికెట్ బ్యాంకులలో సమర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట బ్రాంచ్ అధ్యక్షులు దాసరి రాజేశ్వర్, వర్కింగ్ ప్రెసిడెంట్ టి వెంకటస్వామి, సెక్రటరీ మొయినుద్దీన్, మల్లేశం, ట్రెజరర్ విద్యాసాగర్, జాయింట్ ట్రెజరర్ ఖాదర్ ఖాన్, పరశురాములు పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీకి స్వాగతం పలికిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు గరిక సుధాకర్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ అక్టోబర్ 5 ( తెలంగాణ పత్రిక )రాహుల్ గాంధీ కులగణ సమీక్ష సమావేశానికి వస్తున్న సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు గరిక సుధాకర్ స్వాగతం పలకడానికి రామంతపూర్ నుండి బయలుదేరారు అనంతరము బోయిన్పల్లి గాంధీ ఐడియాలజీ లో కులగన సదస్సు ప్రోగ్రామ్ మల్కాజ్గిరి నియోజకవర్గ ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డిని కలిసిన రాష్ట్ర ఓబిసి కన్వీనర్ ..గరిక సుధాకర్.. రామంతపూర్ డివిజన్ నాయకులు ఏరువ అశోక్.. వినేష్ . శ్రీధర్ రెడ్డి.. శ్రీలత. అనిత.. ధనుష్ . సాయి తేజ. తిలక్ .తదితరులు

# ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయండి

**- కొనుగోలు కేంద్రాలలో అన్ని వసతులు కల్పించాలి**
**- ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి కృష్ణ ఆదిత్య- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



నిర్మల్ జిల్లా ప్రతినిధి నవంబర్-5-తెలంగాణ పత్రిక:- వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రత్యేక అధికారి కృష్ణ ఆదిత్య అధికారులను ఆదేశించారు. మంగళవారం సోన్ మండల కేంద్రంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తో కలిసి సందర్శించి, ధాన్యం కొనుగోలు ప్రక్రియను ఆయన పరిశీలించారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాలలో అన్ని వసతులు కల్పించాలని సూచించారు. త్రాగునీరు టెంట్, తూకపు, తేమ యంత్రాలు, గన్ని బ్యాగ్స్, టార్పాలిన్ లు, అందుబాటులో ఉంచాలని సూచించారు. కొనుగోలు చేసిన వెంటనే ధాన్యం కేటాయించిన మిల్లులకు తరలించాలని, ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని, అన్ని రకాల రిజిస్టర్ లను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కిషోర్ కుమార్, తహసిల్దార్ మల్లేష్, డిఎస్ఓ కిరణ్ కుమార్, డిఎం సివిల్ సప్లయిస్ వేణుగోపాల్, రైతులు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# స్కాలర్షిప్లు,ఫీజురీయింబర్స్మెంట్ తక్షణం విడుదల చేయాలి

**- మహా ధర్నాతో రాకపోకలకు తీవ్ర ఆటంకం**



నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గం ఏబీవీపీ నాయకులు పెండింగ్లో ఉన్న7800 కోట్ల స్కాలర్షిప్లు ఫీజు రీయింబర్స్మెంట్ లను వెంటనే విడుదల చేయాలని మహా ధర్నా తో రాకపోకలకు తీవ్ర ఆటంకం కలిగింది.అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు మంగళవారం వర్ని నగరంలొ ర్యాలీ తో వెళ్లి నేతాజీ సుభాష్ చంద్రబోస్ చౌక్లో నిరసన ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఇందూర్ విభాగ్ కన్వీనర్ కైరి శశిందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న 7800 వేల కోట్లు స్కాలర్షిప్స్,ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని,అదే విధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉచితలకు కాకుండా విద్యార్థులకు పక్షాన ఉండి ఈ ప్రభుత్వం వెంటనే ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది.రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించడం జరిగింది.ఏరి కోరి తెచ్చుకున్న తెలంగాణలో రాజకీయ నాయకుల స్వార్థాల కోసం విద్యార్థి జీవితాలతో చెలగాటాలు ఆడితే ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు.రాష్ట్రం సాధించుకుంది విద్యార్థుల జీవితాలు బాగుపడతాయని ఉద్యోగాలు వస్తాయని కానీ రాష్ట్రాలు ప్రభుత్వాలు మారుతున్నాయి. కానీ విద్యార్థుల జీవితాలు మారడం లేదు అంటూ ఆయన ఆరోపించారు.ఇది ఇలాగే కొనసాగితే రాష్ట్ర ప్రభుత్వాలకు గుణపాటం చెప్తామని తెలిపారు. ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ మీరు ఇచ్చే భిక్ష కాదని అది మా హక్కు అని అవి విడుదల చేయకపోతే ఉద్యమాలు ఉద్రిక్తమైతాయని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వర్ని నగర కార్యదర్శి ప్రవీణ్ బోధన్ నగర కార్యదర్శి కునాల్ సంజయ్ జగదీష్ దత్తు అనిల్ ప్రభు పవన్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# డెడికేటెడ్ కమీషన్ స్వాగతిద్దాం

**- రిజర్వేషన్లు సాధించే వరకు పోరాడుదాం**
**- ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్**



హన్మకొండ జిల్లా ప్రతినిధి : నవంబర్ 05(తెలంగాణ పత్రిక)తెలంగాణలోని బి సి సంఘాలు చేసిన ఎన్నో పోరాటాల ఫలితంగా తెలంగాణ ప్రభుత్వం డెడికేటెడ్ కమీషన్ ను నియమించి సమగ్ర కుల జనగణన జరిపి తద్వారా స్థానిక సంస్థల్లో బి సి లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి ముందుకు వచ్చినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆల్ ఇండియా ఒబిసి జాక్, తెలంగాణ పూలే యువజన సంఘాల సమాఖ్య లు కృతజ్ఞతలు తెలిపారు. హన్మకొండ జిల్లా కేంద్రం బాల్సముద్రం సిపిఐ కార్యాలయంలో జరిగిన బి సి సంఘాల సమావేశంలో ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్, వైస్ చైర్మన్ పటేల్ వనజ, తెలంగాణ పూలే యువజన సంఘాల సమాఖ్య అధ్యక్షులు తాడిశెట్టి క్రాంతికుమార్ లు మాట్లాడుతూ డెడికేటెడ్ కమీషన్ ను స్వాగతిస్తూనే ఆ కమీషన్ పనితీరుపై బి సి సమాజం అప్ర మత్తంగా ఉండి సర్వే సక్రమంగా జరిగి, బి సి స్థితిగతులు నమోదు అయ్యేట్లు చూడాలని అన్నారు. వేల సంవత్సరాల అణచి వేత, వందల సంవత్సరాల పోరాటం, ఎంతో మంది త్యాగాలు అయినా విముక్తి కానీ బి సి సమాజానికి కొంత మేలు చేసే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కుల జనగణన జరిపి తద్వారా స్థానిక సంస్థల్లో బి సి లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే కొరకు జరిగే ప్రక్రియలో భాగంగా నియమించిన డెడికేటెడ్ కమీషన్ మేలు చేస్తుందని బి సి సమాజం ఆశాబావంగా ఉందని వారన్నారు. తరతరాలుగా దోపిడీకి గురైన మెజార్టీ సమాజాన్ని గుర్తించాలని ఎన్నో పోరాటాలు జరిగిన ఫలితంగా గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా జోడొ యాత్ర కొనసాగించిన సందర్భంగా సమగ్ర కుల జనగణన జరిపి ఎవరు ఎంత మందో వారికి అంత వాటా (ఇస్సేదారి) కల్పిస్తామని, అదే నిజమైన సామాజిక న్యాయమని ప్రకటించారు. అందులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల ముందు కామారెడ్డి లో బి.సి డిక్లరేషన్ చేసారు. ఆ డిక్లరేషన్ లో కూడా తెలంగాణలో సమగ్ర కుల జనగణన చేస్తామని, స్థానిక సంస్థల్లో బి.సి లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడంతో పాటు మరెన్నో అభివృద్ధి పథకాలు ప్రకటించినప్పటికి వాటి అమలులో నిర్లక్ష్యం చేసిన ప్రభుత్వాన్ని ఆల్ ఇండియా ఒబిసి జాక్, తెలంగాణ పూలే యువజన సంఘాల సమాఖ్య తరుపున కూడా ఎన్నో సమావేశాలు నిర్వహించి, నిరసన ధర్నాలు చేయడం జరిగిందని అన్నారు. బి సి కమీషన్ నియమించిన్నప్పుడు ఆ కమీషన్ కు చట్టబద్ధత లేదని సుప్రీం కోర్టు సూచనల ప్రకారం డెడికేటెడ్ కమిటీ వేయాలని డిమాండ్ చేసామని, బి.సి కమీషన్ బహిరంగ విచారణ చేపట్టినప్పుడు బి.సి ప్రజలకున్న సమస్యలను సవివరంగా వివరించడం జరిగిందన్నారు. ఇలాంటి ఎన్నో పోరాటాల ఫలితంగా తెలంగాణ ప్రభుత్వం సమగ్ర కుల జనగణన ప్రక్రియ జరపడానికి డెడికేటెడ్ కమీషన్ నియమించిందని అన్నారు. ఉద్యమంలో పాల్గొన్న ప్రతి బి.సి రక్త బంధువులకు మద్దతుగా నిలిచిన బహుజన, ప్రగతిశీల శక్తులకు కృతజ్ఞతలు తెలిపారు. బి సి సంఘాలుగా డెడికేటెడ్ కమీషన్ ను స్వాగతిస్తూనే, ఆ కమీషన్ పని తీరును గమనించాల్సిన అవసరముందని, సమగ్ర కుల జనగణన అనంతరం ఆలస్యం లేకుండా స్థానిక సంస్థల్లో బి.సి లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు కోసం పోరాటం చేయాల్సిన అవసరం ఉందని, కామారెడ్డి డిక్లరేషన్ లో మిగతా అంశాల అమలుపై కూడా పోరాటం చేయాల్సిన అవరముందని అన్నారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్స్ ఫోరం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు వేణుమాధవ్, టి జె ఎస్ జిల్లా అద్యక్షులు, న్యాయవాది చిల్లా రాజేంద్రప్రసాద్, సగర సంఘం నాయకులు నలుబాల రవికుమార్, వివిధ సంఘాల నాయకులు నలుబోల అమరేందర్, పి వెంకటచారి, తాటికొండ సద్గుణ, కాసుల సరోజన, ఎర్రోజు అశ్విని, కర్రే చంద్ర శేఖర్, అనిశెట్టి సాయితేజ, మామిడి రాఖీ, మాధవి స్వప్నరాణి, స్వప్న, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపుపై విద్యార్థినీల హర్షం



పాలకుర్తి,నవంబర్05(తెలంగాణ పత్రిక):పాలకుర్తి మండలం గూడూరు గ్రామములోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ అర్బన్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ వసతి గృహల విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ చార్జీలను పెంచినందుకు సోమవారం ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల విద్యార్థినిలు, ప్రిన్సిపల్ రేణుక రాథోడ్ తో కలిసి, హర్షం వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశంకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. 2017 నుండి ఇప్పటివరకు విద్యార్థులకు కాస్మెటిక్, డైట్ చార్జీలు పెంచకపోవడం మేము ఎంతో ఇబ్బందులకు గురయ్యామని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం కాస్మోటిక్, మిస్ చార్జిలు పెంచడంతో విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థులమైన మాకు సరైన పౌష్టికాహారం అందించే విధంగా అన్ని వసతి గృహాల్లో సక్రమంగా అమలయ్యే విధంగా తీసుకున్నందుకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయు రాలు అసిక, మాధవి, కవిత, సుస్మిత, తదితరులు పాల్గొన్నారు,

# రెండవ ఏఎన్ఎం ల రాష్ట్ర మహాసభ విజయవంతం చేయండి - పానుగంటి పర్వతాలు



తెలంగాణ పత్రిక /రంగా రెడ్డి బ్యూరో నవంబర్ 17న షంషాబాద్ లో జరగనున్న రెండవ ఏఎన్ఎంల తెలంగాణ రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు పిలుపునిచ్చారు. ఈ మహాసభకు సంబంధించిన వాల్ పోస్టర్లు శంషాబాద్ లోని ఎలైట్ హోటల్ ఆవరణలో విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా పర్వతాలు మాట్లాడుతూ, సెకండ్ ఏఎన్ఎంలను ప్రభుత్వం అనేక రకాల పనులు చేయిస్తూ, వారి సేవలను గుర్తించకుండా ఇబ్బందులకు గురి చేయడం బాధాకరమని విమర్శించారు. సెకండ్ ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ, రాత పరీక్షలు లేకుండా వారు చేసిన పనిని గుర్తించి, దేశారతంగా వారికి ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. గత 15 సంవత్సరాలుగా సేవలు అందిస్తున్న సెకండ్ ఏఎన్ఎంలను ప్రభుత్వం గౌరవించకపోవడం విచారకరమని అన్నారు.మహాసభలో సెకండ్ ఏఎన్ఎంల సమస్యలపై చర్చించి, భవిష్యత్తు పోరాటాలకు కార్యాచరణ రూపొందించనున్నట్లు పర్వతాలు తెలిపారు. ఈ పోస్టర్ విడుదల కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కే రామస్వామి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సామిడి శేఖర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి దత్తు నాయక్, కే చందు యాదవ్, వనంపల్లి జైపాల్ రెడ్డి, వడ్ల సత్యనారాయణ, ఎస్ మల్లేష్, ఏఎన్ఎం సంఘం నాయకురాలు అరుణ, పద్మ, సువర్ణ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లర్లు అన్ని రకాల ధాన్యం కొనుగోలు చేసే విధంగా చర్యలు



**- రైతు పండించిన ప్రతి గింజకు గిట్టుబాటు ధర కల్పించాలి**
**- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ - డిఎస్ చౌహాన్**

తెలంగాణ పత్రిక,నల్లగొండ నవంబర్ 05:రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా ధాన్యం సేకరణ చేస్తామని, రైతు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రాష్ట్ర పౌర సరఫరాల ప్రిన్సిపల్ సెక్రటరీ, కమిషనర్ డిఎస్ చౌహన్ తెలిపారు.డిఎస్ చౌహన్ మంగళవారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి తో సమావేశం నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో రైతులకు ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.అవసరమైన మేరకు మండలాల్లో నూతన ఐ కే పి సెంటర్ ఏర్పాటు చేయాలన్నారు. రైస్ మిల్లర్లు రైతులు పండించిన అన్ని రకాల ధాన్యం కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రతి గింజకు గిట్టుబాటు ధర కల్పించాలని అన్నారు. ధాన్యం సేకరణలో రైతులు, మిల్లర్ల సహకారం అవసరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఈ సంవత్సరం కొత్తగా సన్నధాన్యానికి 500 రూపాయల బోనస్ ఇస్తున్నదని,సిఎంఆర్ చెల్లించిన వెంటనే బ్యాంకు గ్యారంటీని రిలీజ్ చేస్తామని, మిల్లర్లు బ్యాంకులో ఉన్న బాకీలతో ఎలాంటి సంబంధం లేదని ఈ విషయాన్ని మిల్లర్లు గుర్తించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన విధానం వల్ల ఇటు రైతులు, అటు మిల్లర్లు, రేషన్ కార్డుదారులు అందరూ లాభపడతారని ఆయన తెలిపారు.వారి వెంట జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,జెసి లు ఉన్నారు.

# ప్రతి బూత్ లో యాభై సభ్యత్వాలు చేయాలి

**- బీజేపీ మండల అధ్యక్షులు అశోక్ గౌడ్**



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 05, (తెలంగాణ పత్రిక):ప్రతి పోలింగ్ బూత్ లో యాభైకి తగ్గకుండా బీజేపీ సభ్యత్వాలను ప్రజలతో చేయించాలని బీజేపీ గజ్వేల్ మండల అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్ తెలిపారు.మంగళవారం ఆయన గజ్వేల్ మండల బీజేపీ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారితో ప్రతి గ్రామంలో సభ్యత్వం జరగాలని, ప్రతి బుత్ లో యాభై సభ్యత్వాలు తప్పనిసరిగా చేయాలని, వంద సభ్యత్వాలు పూర్తి చేసిన వారికీ పార్టీలో క్రియాశీల సభ్యత్వం ఇస్తుందన్నారు. కావున ప్రతి ఒక్కరు వంద సభ్యత్వాలు పూర్తి చేసి క్రియాశిల సభ్యత్వం పొందాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి వంజరి రాజు మండల ఉపాధ్యక్షులు బారు అరవింద్, కిసాన్ మోర్చ అధ్యక్షులు పంజా బాలయ్య సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హరీశ్ తీరు దొంగే.. దొంగా అని అరిచినట్టుంది...

**- సర్పంచుల ఆత్మహత్యలకు కారణం బిఆర్ఎస్సే**

**- గత 10 ఏండ్లలో గ్రామ పంచాయితీల పాలనా అస్తవ్యస్తమైంది**

**- తన అబద్దలతో సర్పంచ్ లను మోసం చేస్తున్న హరీష్ రావ్**

**- కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్**



సిద్దిపేట/ చిన్నకోడూరు, నవంబర్ 05 (తెలంగాణ పత్రిక): గడిచిన 10 ఏండ్ల బీఆర్ఎస్ పాలనలో గ్రామ పంచాయతీల పాలన చాలా అస్తవ్యస్తంగా మారిందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ విమర్శించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ నిజమైన దొంగనే... దొంగ దొంగ అరిచినట్టు స్థానిక ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు వ్యవహరిస్తున్న తీరు చూస్తుంటే ఆశ్చర్యంగా ఉందన్నారు. గత ప్రభుత్వ హాయంలో ఒక మంత్రిగా ఉండి నిధులు ఇవ్వనందుకు సర్పంచులకు బకాయి బిల్లుగా మిగిలిందని గుర్తుచేశారు. బీఆర్ఎస్ హాయంలో కనీసం గ్రామపంచాయతీలో పని చేసే సపాయి, ఇతర కార్మికులకు కూడా జీతాలు ఇవ్వలేదని... నిధులు మంజూరు చేయలేదని ఆరోపించారు. సర్పంచుల జీతాలు, బిల్లులు చెల్లించనందుకు రాష్ట్రంలో ఎందరో సర్పంచుల ఆత్మహత్యకు బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ కుటుంబమే కారణమన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడవకముందే సర్పంచుల జీవితాలు బిల్లులు రాక ఆగమాయ్యాయని మాజీ మంత్రి హరీష్ రావ్ మాట్లాడడం సిగ్గు చెటన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో వున్నప్పుడు చేసిన పనులకు బిల్లులు రాక అప్పులపాలై సర్పంచులు ఆత్మహత్యలు చేసుకుంటే మామ కేసీఆర్.. అల్లుడు హరీశ్ రావు.. కనుసం ఏ ఒక్కరి కుటుంబన్ని పరామర్శించలేదన్నారు. అధికారం కోల్పోయాక సర్పంచుల పట్ల మొసలి కన్నీరు కారుస్తూ మరోసారి తన అబద్దలతో సర్పంచ్ లను మోసం చేస్తున్న హరీష్ రావ్ కాంగ్రెస్ ప్రభుత్వం పై బురద చల్లే రాజకీయలు మానుకోవాలన్నారు. ఉద్యమం కోసం పుట్టిన పార్టీ, ఉద్యమంలో పెరిగిన పార్టీ అని గొప్పలు చెప్పుకునే హరీశ్ రావు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ధర్నా చౌక్ ఎత్తివేసి.. నిరసన తెలియజేయకుండా హౌస్ అరెస్టులు చేసి.. ప్రశ్నిస్తే దేశద్రోహం కేసులు పెట్టి ఒక నయ నిజాం లాగా రైతుల చేతులకు బేడీలు వేసిన చరిత్ర మీదన్నారు. ఈ అబద్దాలా హరీశ్ రావును, బీఆర్ఎస్ నాయకులను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి పొన్నాల రాజేష్, మండల కన్వీనర్ కొమ్ము ప్రశాంత్, ఎస్సీ సెల్ మాజీ మండల అధ్యక్షులు కోర్రి శంకర్, నాయకులు నముండ్ల వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వేకు ప్రజలు సహకరించాలి....



**- నంగునూరు మండల తహసీల్దార్ సరిత**

నంగునూరు, నవంబర్ 5 (తెలంగాణ పత్రిక):రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ, కుల గణన సర్వేను విజయవంతంగా పూర్తి చేసేందుకు ప్రజలు సహకరించాలని తహశీల్దార్ జి. సరిత పేర్కొన్నారు. మంగళవారం నంగునూరు తహశీల్దార్ కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ సర్వేలో భాగంగా ఈ నెల 6, 7 తేదీల్లో కుటుంబాల వివరాలు సేకరించి, గ్రామంలోని ప్రతి కుటుంబానికి కుటుంబ యజమాని పేరుతో స్టిక్కర్ అంటిస్తారని చెప్పారు. ఈ నెల 8వ తేదీ నుంచి సర్వే ప్రారంభిస్తారని తెలిపారు. ఉపాధ్యాయేతర గణకులు ఉదయం, మధ్యాహ్నం, ఉపాద్యాయ గణకులు మద్యాహ్నం సర్వే చేస్తారని చెప్పారు. గణకులు ఇంటికి వచ్చి అడిగిన వివరాలు తెలియపరిచి సహకరించాలని కోరారు. గ్రామంలో నివాసం లేని కుటుంబ సభ్యులకు ఇంటిపక్కన ఉన్నవారు సమాచారం ఇవ్వాలని కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకునే వారికి ఈ నెల ఆరవ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 2021 నవంబర్ కంటే ముందు డిప్లొమా, డిగ్రీ, డిగ్రీకి సమానమైన కోర్సులు పూర్తి చేసిన పట్టభద్రులు పట్టభద్రుల ఎం ఎల్ సి ఎన్నికలో ఓటు వేసేందుకు, 2021 నవంబర్ కంటే ముందు నుంచి ఉన్నత పాఠశాలలు, కళాశాలల అధ్యాపకులు ఉపాద్యాయ ఎం ఎల్ సి ఎన్నికలో ఓటు వేసేందుకు అర్హులు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ పర్యవేక్షకులు లింగం, జయసూర్య, సీనియర్ సహాయకుడు ప్రవీణ్ కుమార్, సహాయ గణాంక అధికారి సంతోష్ పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు సాఫీగా సాగాలి....

**- ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి కృష్ణ ఆదిత్య**

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

నిర్మల్ జిల్లా ప్రతినిధి–నవంబర్–5–తెలంగాణ పత్రిక:– ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ సాఫీగా జరిగేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రత్యేక అధికారి కృష్ణ ఆదిత్య అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాలకు సంబంధించి దాన్యం కొనుగోళ్లపై కలెక్టర్లు అభిలాష అభినవ్, రాజార్శి షా,అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, శ్యామలాదేవి లతో కలిసి ఆయన అధికారులతో ధాన్యం కొనుగోళ్లపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ, వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలో ఇప్పటివరకు ప్రారంభించిన కొనుగోలు కేంద్రాలు, సేకరించిన ధాన్యం, కొనుగోలు కేంద్రాల్లోని వసతులు, తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాల్లో త్రాగునీరు, టెంట్, తేమ, తూకపు యంత్రాలు, టార్పాలిన్లు, సన్న వరి ధాన్యం నిర్ధారణ పరికరాలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. వరి ధాన్యానికి సంబంధించి మద్దతు ధర, ఇతర వివరాలు తెలిపేలా బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యము వెంటనే కేటాయించిన మిల్లులు, గోదాములకు తరలించాలని సూచించారు. ప్రతి గోదాంలో సిసిటీవీలను ఏర్పాటు చేయాలన్నారు.రిజిస్టర్ లను పకడ్బందీగా నిర్వహిస్తూ, ఎప్పటికప్పుడు వివరాలను అధికారులకు అందజేయాలన్నారు. ప్రత్యేక అధికారులంతా క్షేత్రస్థాయిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేయాలని, కొనుగోలు జరుగుతున్న తీరును పరిశీలించి ఏవైనా సమస్యలు ఉంటే అక్కడికక్కడే పరిష్కరించాలని సూచించారు. ధాన్యం అమ్మిన వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యే విధంగా బ్యాంకర్లు గ్యారెంటీ కల్పించాలని ఆదేశించారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 287 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 1 లక్ష 35 వేల ఎకరాలలో వరి ధాన్యం పండించినట్లు తెలిపారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో సరిపడినన్ని తూకపు, తేమ యంత్రాలు, గన్ని బ్యాగ్స్, టార్పాలిన్లతో సహా 40 శాతం అధికంగా సన్న వరి ధాన్యం నిర్ధారణ పరికరాలు అందుబాటులో ఉంచడం జరిగిందని అన్నారు. ఇప్పటికే బ్యాంకు, రెవెన్యూ అధికారులు, రైస్ మిల్లర్లతో పలుమార్లు సమావేశం నిర్వహించడంతో పాటు ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, శ్యామల దేవి, ఉట్నూర్ సబ్ కలెక్టర్ యువరాజ్, ఆదిలాబాద్ శిక్షణ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియా, నిర్మల్ ఆర్డిఓ రత్న కళ్యాణి, డి.ఎస్.ఓ కిరణ్ కుమార్, డిఎం వేణుగోపాల్, రెవెన్యూ, పౌరసరఫరాల అధికారులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# చిల్కానగర్ డివిజన్లోని బీరప్ప గడ్డలో విస్తృతంగా పర్యటించిన కార్పొరేటర్ బన్నాల

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ అక్టోబర్ 5 (తెలంగాణ పత్రిక )చిల్కానగర్ డివిజన్లోని బీరప్ప గడ్డ ప్రాంతంలో బస్తీ పర్యటన కార్యక్రమంలో భాగంగా మంగళవారం చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ విస్తృతంగా పర్యటించారుబీరప్ప గడ్డ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కార్యదర్శులు కోకొండ జగన్ పిట్టల రామచందర్ అభ్యర్థన మేరకు కార్పొరేటర్ గీతా ప్రవీణ్ వివిధ శాకాల అధికారుల మరియు సిబ్బందితో కలిసి బస్తి పర్యటనలో భాగంగా పలు సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చి వాటి పరిష్కార దిశగా ప్రతిపాదనలు రూపొందించాలని ఆదేశించడం జరిగింది. పర్యటనలో భాగంగా వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కార్పొరేటర్ దృష్టికి 1)ఎలక్ట్రికల్ ఐరన్ పోల్స్ ని తొలగించి సిమెంట్ పోల్స్ వేయాల్సిందిగా అభ్యర్థించడం జరిగింది, 2) అదేవిధంగా పోల్స్ కి పోల్స్ కి మధ్యలో చాలా దూరం ఉండి కరెంట్ తీగలు బాగా కిందికి ఉండడం చేత ఇంటర్పోల్స్ వేయాల్సిందిగా కోరడం జరిగింది, 3) బాగా దెబ్బతిన్న ఎలక్ట్రికల్ పోల్స్ ని మార్చి నూతన పోల్స్ ఏర్పాటు చేయాల్సిందిగా కోరడం జరిగింది, 4) అదేవిధంగా కొన్ని వీధుల్లో వాటర్ లో ప్రెషర్ రావడంతో కొత్త వాటర్ పైపులను వేయాల్సిందిగా కోరడం జరిగింది, 5) రెండు చోట్ల చెత్త డంపింగ్ పాయింట్ గా మారిందని వాటిచోట కెమెరాను ఏర్పాటు చేయాల్సిందిగా అసోసియేషన్ సభ్యులు కార్పొరేటర్ ను ని కోరడం జరిగింది, 6) అదేవిధంగా రెండు వీధుల్లో సీవరేజ్ పైప్ లైన్ బాగా దెబ్బతిన్నదని నూతన సేవరేజ్ పైప్ లైన్ ఏర్పాటు చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు, 7) బాగా దెబ్బతిన్న సిసి రోడ్లను కొత్త సిసి రోడ్లుగా మార్చాల్సిందిగా సభ్యులు కోరడం జరిగింది, కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ పైన చెప్పిన ప్రతిపాదనలు వివిధ శాఖల అధికారులకు నూతన ప్రతిపాదనలు తయారు చేయాలని వెంటనే అవన్నీటిని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో శాంక్షన్ చేయించి పనులు పూర్తి చేయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ,జిహెచ్ఎంసి డి ఇ వినీల్ కుమార్ గౌడ్, ఏఈ వినీత్ రావు, శానిటేషన్ సూపర్వైజర్ జగన్, వాటర్ వర్క్స్ లైన్మెన్ శ్రీశైలం, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ అశోక్, జిహెచ్ఎంసి ఎలక్ట్రికల్ బాలరాజ్, ఆర్టికల్చర్ డిపార్ట్మెంట్ బాలు, శివరేజ్ సిబ్బంది ఉపేందర్, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు , టిఆర్ఎస్ పార్టీ నాయకులు మొదలగు వారు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# బీసీలకు రాజకీయ చైతన్యం చేయడమే లక్ష్యం



**- పసుపుల ప్రశాంత్ ముదిరాజ్ నియామకం**

తెలంగాణ పత్రిక / రంగారెడ్డి జిల్లా బ్యూరోషాద్ నగర్ నియోజకవర్గంలో బీసీ సేన సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ యాదవ్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ, స్వాతంత్రం వచ్చి 70 సంవత్సరాలు గడిచినా, సగానికి పైగా ఉన్న బీసీలు అన్ని రంగాలలో వెనుకబడి ఉండడం పాలకులు సిగ్గుపడతారని అన్నారు. బీసీలు చైతన్యం కావాలని, బీసీలు ఐక్యంగా కమిటీలుగా ఏర్పడి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో బీసీ సేన రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడిగా పసుపుల ప్రశాంత్ ముదిరాజ్, షాద్ నగర్ నియోజకవర్గ అధ్యక్షుడిగా ముకొండ నరేష్, ప్రధాన కార్యదర్శిగా నరసింహచారి నియమితులయ్యారు.కార్యక్రమంలో బీసీ సేన నాయకులు మల్లేష్, శ్రీశైలం, కృష్ణ, యాదగిరి, మదన్ మోహన్, నందు, సాయి కుమార్, రమేష్ యాదవ్, శ్రీకాంత్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులు చెల్లించాలని జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా

**- ఎన్నికల్లో ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి**

**- సీఐటీయు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్**




మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 05 (తెలంగాణ పత్రిక):– పెండింగ్ బిల్లులు చెల్లించాలని, ఎన్నికల్లో ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలనిమధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ (సీఐటీయు) ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం కలెక్టర్ కార్యాలయం ఏవో, జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం సూపరిండెంట్ అజయ్ లకు వినతిపత్రలు అందజేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం భోజనం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దాసరి రాజేశ్వరి, ఎండి, రఫియా మాట్లాడుతూ, మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమయిందన్నారు. జిల్లాలో గత 8 నెలల నుండి కోడి గుడ్ల బిల్లులు, 9,10వ తరగతి బిల్లులు వెంటనే చెల్లించాలని, మెనూ చార్జీలు పెంచాలని, కార్మికులు అందరికి పీఫ్ ఈఎస్ఐ, పెన్షన్, ఉద్యోగ భద్రత సౌకర్యాలు కల్పించాలన్నారు. సీఐటీయు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ, ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని, ప్రతి కార్మికురాలికి నెలకు 10 వేల రూపాయలు వేతనం చెల్లించాలని, కోడి గుడ్డను, గ్యాస్ ను ప్రభుత్వమే ఉచితంగా సరఫరా చేయాలని, కార్మికులను పాఠశాలల హెచ్ఎంలు ఇబ్బందులకు గురి చేయవద్దని ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజనం కార్మికులు రబియా, లక్ష్మి, సరిత తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక అవసరాలకు ఇసుక అనుమతులు ఇవ్వాలి

ఇల్లంతకుంట – నవంబర్ 05 (తెలంగాణ పత్రిక) మండలంలోని అన్నీ గ్రామాల ప్రజలు స్థానిక అవసరాలకు ఇసుక అందుబాటులో లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఒక్క ట్రాక్టర్ ఇసుక కావాలన్న నెలల కొద్ది వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి సోమవారం ఇల్లంతకుంట తహశీల్దార్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పల్లె నర్సింహారెడ్డి మాట్లాడుతూ దళారుల వద్ద కొనుగోలు చేయాలంటే ఒక్కో ట్రిప్పు 4 నుంచి 5వేల రూపాయలు చెబుతున్నారని ఇసుక అందుబాటులో లేక నిర్మాణాలు నిలిసిపోయాయని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వ నిబంధనల మేరకు ఇసుక అనుమతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే ఇసుక కొరత కారణంగా మండలంలోని చాలా మంది ఇళ్ల నిర్మాణాలను నిలిపి వేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎండ్ర చందన్ మనోహర్ రెడ్డి వెంకట్రాంరెడ్డి ఎండి సలీం రఘు సొల్లు శ్రీకాంత్ దాసరి ఐలేష్ తదితరులు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బదిలీ అయినా డీఈవో దుర్గాప్రసాద్ ను సన్మానించిన: టీఎస్యుటిఎఫ్ సభ్యులు



నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 05 నిజామాబాద్ జిల్లా డిఈఓ దుర్గ ప్రసాద్ బదిలీ అయిన సందర్భంగా మంగళవారం టీఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించి వీడ్కోలు పలికిన జిల్లా అధ్యక్షులు డి. సత్యానంద్,జిల్లా ప్రధాన కార్యదర్శి ఓ.రమేష్ మరియు జిల్లా కార్యదర్శి వి.సాయన్న పాల్గొన్నారు.జిల్లా అధ్యక్షులు సత్యానంద్ మాట్లాడుతూ... డీఈవో చేసిన పనులు మరువలేమని తెలిపారు.

# షటిల్ బస్సు నడపాలని కామారెడ్డి డిపో మేనేజర్‌కి వినతి

**- దుబ్బాక డెవలప్మెంట్ ఫోరమ్ అధ్యక్షుడు శ్రీకాంత్**



దుబ్బాక ప్రతినిధి, నవంబర్05 (తెలంగాణ పత్రిక): దుబ్బాక కొత్తపల్లి కామారెడ్డి షటిల్ బస్సులు నడపాలని వినతిపత్రం అందజేత దుబ్బాక నుండి కొత్తపల్లి ద్వారా కామారెడ్డి మూడు షటిల్ బస్సులు దుబ్బాక నుండి నిజామాబాద్ ఎక్స్ ప్రెస్ బస్సు నడపాలని కామారెడ్డి డిపో మేనేజర్ కు దుబ్బాక డెవలప్మెంట్ ఫోరం అధ్యక్షుడు మాడబోయిన శ్రీకాంత్ మంగళవారం వినతిపత్రం అందజేశారు.దుబ్బాక నుండి కొత్తపల్లి కామారెడ్డి రూట్ గతంలో కామారెడ్డి డిపోకు కేటాయించినందున దుబ్బాక డిపో నుండి బస్సులు నడపడం లేదన్నారు. ఈ రూట్ లో కామారెడ్డి కి మూడు షటిల్ బస్సులు, దుబ్బాక- నిజామాబాద్ ఎక్స్ ప్రెస్ బస్సు నడిపిస్తే దుబ్బాక నుండి మాచారెడ్డి వరకు 20 గ్రామాల ప్రయాణీకులకు ఆర్టీసి బస్సు సేవలు అందుబాటులోకి వస్తాయని అన్నారు.

# మున్సిపల్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్

**- రంగారెడ్డి జిల్లా మున్సిపల్ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి**




తెలంగాణ పత్రిక / రంగారెడ్డి జిల్లా బ్యూరోరంగారెడ్డి జిల్లా మున్సిపల్ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి బుధవారం మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలో జరిగిన మున్సిపల్ కార్మికుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశాన్ని మండల కార్యదర్శి టి. ఆనంద్ ఆధ్వర్యంలో దుర్గా కన్వెన్షన్ దగ్గర నిర్వహించారు.ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి మాట్లాడుతూ, మున్సిపల్ శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ మరియు ఔట్ సోర్సింగ్ విధానాన్ని రద్దు చేసి, కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు "సమాన పనికి సమాన వేతనం" పద్ధతి పాటించాలనే ఆదేశాలను తక్షణం అమలు చేయాలని కోరారు. కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలుగా అమలు చేయడం, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు సవరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. అలాగే, కార్మికులకు క్యాజువల్ లీవ్‌లు మరియు జాతీయ పండుగల సెలవులు కల్పించాలన్నారు. పారిశుధ్య కార్మికులను చిన్నచూపు చూడకుండా వారికి సముచిత గౌరవం ఇవ్వాలని సూచించారు.ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి, మైలార్ దేవ్ పల్లి డివిజన్ మున్సిపల్ సంఘం కమిటీని 21 మంది సభ్యులతో ప్రతిపాదించారు. ఏకగ్రీవంగా ఎన్నుకున్న కమిటీ సభ్యులు:అధ్యక్షుడు: వై. సాయిలుఉపాధ్యక్షులు: శేఖర్, పెంటయ్య, సంతోష, చంద్రయ్యప్రధాన కార్యదర్శి: ఏ. రాజుసహాయ కార్యదర్శులు: రంజిత్, ఉషారాణి, మహేష్కౌన్సిల్ సభ్యులు: శ్యామలమ్మ, రాజు, శంకరమ్మ, మోహన్, ఐలేష్, యాదమ్మ, దేవేందర్, రాములమ్మ, నరేందర్, స్వరూప, రమేష్, కే. లక్ష్మిఈ కమిటీతో మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు.

# రసవత్తరంగా ఉమ్మడి మెదక్ జిల్లా రగ్బీ పోటీల ఎంపికలు



నవంబర్ 05 ( తెలంగాణ పత్రిక) చేగుంట :చేగుంట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో జరిగిన మెదక్ ఉమ్మడి జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 14,అండర్ 17, అండర్ 19 బాల బాలికల రగ్బీ పోటీలకు మెదక్ ఉమ్మడి జిల్లా నుండి 350 మంది క్రీడాకారిణులు, క్రీడాకారులు పాల్గొనగా అందులో నుండి మంచి ప్రతిభ కనబరిచిన 36 మంది బాలికలను 36 మంది బాలురను రాష్ట్రస్తాయి పోటీలకు ఎంపిక చేయడం జరిగిందని కోచ్ కరణం గణేష్ రవికుమార్, మెదక్ జిల్లా ఎస్జీఎఫ్ కార్యదర్శి రమేష్,జిల్లా పీ.ఈ.టి ల సంఘం అధ్యక్షుడు నాగరాజు, సెలక్షన్ కమిటీ ఇన్చార్జ్ శారద తెలిపారు. అండర్ 17 బాల,బాలికల రాష్ట్రస్తాయి పోటీలు ఈనెల 10వ తేదీ నుండి 12వ తేదీ వరకు మేడ్చల్ జిల్లా కేఎల్ఆర్ క్రికెట్ గ్రౌండ్లో రాష్ట్ర ఎంపిక పోటీలు జరుగుతాయని వారు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కృష్ణారెడ్డి పాల్గొని క్రీడాకారులు క్రీడాకారునిలు ప్రతినిత్యం శ్రద్ధతో ప్రాక్టీస్ చేసి జాతీయ అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పథకాలు సాధించి చదువుకునే స్కూల్ కి, కాలేజీకి, తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని అలాగే క్రీడల వల్ల రెండు శాతం కోటతో ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధి, ఉన్నత చదువులకు ఉపయోగపడుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రగ్బీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మల్లీశ్వరి,సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ అధ్యక్షులు భరత్ రెడ్డి,ప్రధాన కార్యదరిది అజయ్,,రగ్బీ రెఫరీలు నవీన్,మహేష్,శ్రీనాథ్,పీ. ఈ.టి లు నరేష్,ప్రవీణ్,శేఖర్,శంకర్,నర్సింలు,సరితా,మంజుల,,ప్రభు, చింటూ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరాపార్క్ వద్ద జరిగిన ఆటో కార్మికుల మహా ధర్నాలో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**- మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ అక్టోబర్ 5 ( తెలంగాణ పత్రిక)ఈ ధర్నాలో కేటీఆర్ మాట్లాడుతూ రైతులు, నేత కార్మికులు, ఆటో డ్రైవర్ల ఆత్మహత్యలు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రారంభమయ్యాయి. రైతులు, నేత కార్మికులు, ఆటో డ్రైవర్ల ఆత్మహత్యలు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రారంభమయ్యాయి. ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వస్తుందని ఎప్పుడూ అనుకోలే.ఆత్మహత్యలు చేసుకున్న వారి పేర్లతో సహా మేము అసెంబ్లీలో చెప్పాం. ఇప్పటివరకు వారి కుటుంబాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకోలేదు. గతేడాది రాహుల్ గాంధీ వచ్చి ఆటో ఎక్కి, నెలకు వెయ్యి రూపాయలు ఇస్తామని, ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఆటో డ్రైవర్ల సమస్యలు తీరుస్తానని రంగుల కల చూపించాడు. కానీ గత 11 నెలల్లో వాళ్ళు చెప్పిన దానికి, చేసిన దానికి ఎంత తేడా ఉందో.. ఏం మార్పు వచ్చిందో ఒక్కసారి ఆలోచించాలని ఆటో అన్నలను కోరుతున్నా..నల్గొండ లో కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి హాజరైన కాంగ్రెస్ పార్టీ సభలో మనం బయటకు వెళితే తన్నే పరిస్థితి ఉందని స్టేజి మీదే ఒక కాంగ్రెస్ నాయకుడు చెప్తున్నాడు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా నెరవేర్చలేదని కాంగ్రెసోళ్ళే అంటున్నారు..

# అక్రమ మద్యం పట్టివేత



నిర్మల్ జిల్లా లోకేశ్వరం నవంబర్ 05 (తెలంగాణ పత్రిక): లోకేశ్వరం మండలంలోని వాస్తాపూర్ గ్రామానికి చెందిన బొమ్మన భోజన్న అనే వ్యక్తి గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నట్టు వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు లోకేశ్వరం ఎస్సై అశోక్ సోమవారం దాడి చేసి పట్టుకున్నారు. అతని వద్ద నిల్వ ఉంచిన 5910 రూపాయల విలువచేసే 12 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకొని సదరు వ్యక్తి పై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ అశోక్ తెలిపారు.

# పెరిగిన రేట్లకు అనుగుణంగా భూములకు పరిహారం ఇవ్వాలి

**- ఎంత ఇస్తారో క్లారిటీ లేకుండా గ్రామసభ నిర్వహిస్తే ఎలా అంటూ రైతుల ఆందోళన...**

**- రైతులు సహకరిస్తే యుద్ధ ప్రాతిపదికన కాలువల నిర్మాణం..**

**- గ్రామ సభలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కిరణ్ ప్రకాష్..**



చిగురుమామిడి,నవంబర్ 05(తెలంగాణ పత్రిక):గౌరవెల్లి ప్రాజెక్టులో కెనాల్ నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోతున్న బాధిత రైతులకు ప్రస్తుతం ఉన్న రేట్లకు అనుగుణంగా పరిహారం ఇవ్వాలని,పాత పద్ధతిలో నష్టపరిహారం ఇస్తే తాము తీవ్రంగా నష్టపోతామని బాధిత రైతులు మంగళవారం జరిగిన గ్రామ సభలో అధికారులకు విజ్ఞప్తి చేశారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామంలో కరీంనగర్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కిరణ్ ప్రకాష్ అధ్యక్షతన గౌరవెల్లి ప్రాజెక్టు కెనాల్ భూ సేకరణ నోటిఫికేషన్ పై గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ కెనాల్ లో భాగంగా భూమి కోల్పోతున్న రైతులకు ఎకరాకు ఎంత ఇస్తారో చెప్పకుండా గ్రామ సభ నిర్వహించి సంతకాలు పెట్టమంటే ఎలా పెడతామంటూ మొదటగా రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.అనంతరం అధికారులు మాట్లాడుతూ గౌరవెల్లి ప్రాజెక్టు కాలువ నిర్మాణం కోసం చేపట్టిన సర్వేకు అనుగుణంగా రైతులు సహకరించాలని,రైతులు సహకరిస్తే ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన కాలువల నిర్మాణం చేపట్టి రైతులకు సాగునీరు అందించేందుకు ఏర్పాట్లు చేస్తుందని తెలిపారు.నవాబుపేట గ్రామ పరిధిలో కాలువల నిర్మాణం కోసం 44ఎకరాల భూమిని సర్వే చేశామని అధికారులు పేర్కొన్నారు.ప్రథమ దశలో గ్రామసభ ఏర్పాటు చేసి ఎవరైతే రైతులు భూములు కోల్పోతున్నారో వారి పేర్లను చదువుతూ ఆయా సర్వే నెంబర్లలో ఎవరి భూమి ఎంత పోతుందో,పోయిన భూముల్లో రైతులకు సంబంధించిన బావులు, చెట్లు,షెడ్లతోపాటు పేర్లు తప్పుగా నమోదు అయిన వారివి సరిచేసి రాసుకున్నట్లు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎస్ కిరణ్ ప్రకాష్ తెలిపారు.గ్రామ సభలో కేవలం రైతుల నుండి అభిప్రాయాలు,తప్పుగా నమోదైన వివరాలు మాత్రమే సేకరించి సరి చేశామని,మరోసారి పూర్తిస్థాయిలో సర్వే చేస్తామని చెప్పారు.కెనాల్ నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోతున్న రైతులకు ఏమైనా సందేహాలు, సమస్యలు ఉంటే రాతపూర్వకంగా రాసిస్తే పరిష్కరిస్తామని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ముద్దసాని రమేష్, స్పెషల్ డిటి నిఖిల రెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రశాంత్,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**- నర్సంపేట పట్టణ 16వ వార్డు కాంగ్రెస్ పార్టీ కమిటీ**

**- ఇందిరమ్మ పాలనలో పేద ప్రజలకు అండగా రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం**



నర్సంపేట నవంబర్ 5( తెలంగాణ పత్రిక ప్రతినిధి)అనారోగ్యం కారణంగా ప్రైవేట్ హాస్పటల్లో ఖర్చు చేసుకున్నటువంటి డబ్బుల చెక్కులు మన ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి చొరవతో మంజూరైన సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ నాయకులు బాణాల శ్రీనివాస్ మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ గండి గిరిధర్ ఆధ్వర్యంలో లబ్ధిదారులైన తోట సిద్దు, పాలడుగుల సాంబయ్య గార్లకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో 16వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు, పోగుల ప్రవీణ్, బాణాల భాస్కర్, హనుమకొండ రాము, పోగుల రాకేష్ ,అనపర్తి సతీష్ ,బరిగెల సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు తమకు అండగా నిలబడ్డ ఎమ్మెల్యే ద్యూటీ మాధవ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సర్వేను ప్రజలంతా విజయవంతం చేయాలి

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బాలాజీ నర్సింహులు**



తెలంగాణ పత్రిక నవంబర్ 5 కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు ఈనెల 6 నుంచి తెలంగాణ వ్యాప్తంగా కులగణన ప్రారంభం కానుందని, ఈ సర్వే దేశంలోనే చారిత్రాత్మకంగా నిలుస్తుందని రాయికోడ్ మండలం పార్టీ అధ్యక్షులు బాలాజీ నర్సింహులు అన్నారు. ఒక ప్రకటన లో మీడియాతో మాట్లాడుతూ ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, నాయకులు ఈ సర్వేను విజయవంతం చేసేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రజల జీవితాల్లో మరింత వెలుగులు నింపేందుకే ఈ సర్వేను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నదని తెలిపారు. సర్వేకు ప్రజలంతా సహకరించాలని, ప్రతి ఒక్కరి వివరాలు నమోదు చేసుకోవాలని కోరారు. సమాజంలోని సంపదను అన్ని వర్గాలకు సమానంగా పంచాలన్నదే రాహుల్ గాంధీ సిద్ధాంతమని, అందుకోసమే కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేపడుతున్నదని చెప్పారు. తెలంగాణలో నిర్వహిస్తున్న కుల గణన దేశంలోనే రోల్ మోడల్ గా నిలవబోతున్నదని తెలిపారు. పెండింగ్ లో ఉన్న దశాబ్దాల ప్రజల కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తున్నదని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం సంవత్సరాలుగా జన గణన చేపట్టకుండా నిర్లక్ష్యం చేస్తున్నదని మండిపడ్డారు. తెలంగాణ ప్రభుత్వం కులగణన నిర్వహిస్తుండడంతో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెరుగుతుందని తెలిపారు. తప్పకుండా కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి దేశవ్యాప్తంగా కులగణన చేపట్టే పరిస్థితి వస్తుందని చెప్పారు.